నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 28^{0}
కనిష్ఠం 16^{0}

హైదరాబాద్

బుధవారం 3, జనవరి 2018 | ntnews.com nthyd.com | పేజీలు : 20

జీహెచ్‌ఎంసీకి మరో ముగ్గురు ఐఏఎస్‌లు



భారతీ హోళికెరి

సిక్త పట్నాయక్

ముషారఫ్ అలీ

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : ప్రభుత్వం మంగళవారం నిర్వహించిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా ముగ్గురిని జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్లుగా నియమించింది. మెదక్ జిల్లా కలెక్టర్ భారతీ హోళికెరి(2010బ్యాచ్), జగిత్యాల జిల్లా మెట్‌పల్లి సబ్‌కలెక్టర్ ముషారఫ్ అలీ ఫరూకీ(2014), నిజామాబాద్ జిల్లా బోధన్ సబ్ కలెక్టర్ సిక్త పట్నాయక్(2014) తదితరులు ఇందులో ఉన్నారు. ప్రస్తుతం జీహెచ్‌ఎంసీలో కమిషనర్ సహా ముగ్గురు ఐఏఎస్ అధికారులు పనిచేస్తుండగా, వీరి నియామకంతో ఐఏఎస్‌ల సంఖ్య ఆరుకు చేరింది. వీరితోపాటు వాటర్‌బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ దానకిషోర్‌కు మైనారిటీ సంక్షేమశాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

తొలిఫలం నేడే ఆరంభం

ఎస్‌ఆర్‌డీపీ మొదటి ప్రాజెక్టు అందుబాటులోకి

అయ్యప్ప సొసైటీ వద్ద నేడు అండర్‌పాస్ ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్

మరో ఏడు జంక్షన్లలో వేగంగా పనులు

ఏడాదిలో మొదటిదశ పూర్తి

ఏడువేల కోట్లతో రెండోదశకు సన్నాహాలు

సెంటర్ స్ప్రెడ్‌లో..

ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు సుమారు రూ. 22వేలకోట్లతో ఎస్‌ఆర్‌డీపీ ప్రాజెక్టు చేపట్టిన విషయం విదితమే. ఈ పనుల్లో తొలిఫలం నేటి నుంచి నగరవాసులకు అందుబాటులోకి రానుంది. అయ్యప్ప సొసైటీ వద్ద నిర్మించిన అండర్‌పాస్‌ను నేడు మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. ఈ సంవత్సరం మార్చి వరకు ఈ పనులు పూర్తిచేసేందుకు గడువున్నా ముందుగానే నిర్మాణం పూర్తిచేశారు. భవిష్యత్ అవసరాలు కూడా దృష్టిలో ఉంచుకొని నిర్మించిన ఈ అండర్‌పాస్‌తో అయ్యప్ప సొసైటీ-కొండాపూర్ మార్గంలో ట్రాఫిక్ సమస్యలు తీరనున్నాయి. మిగతా చోట్ల కూడా మల్టీలెవల్ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం యేడాదిలో పూర్తి చేసి, రెండోదశ పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

- సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ



అయ్యప్ప సొసైటీ వద్ద అండర్‌పాస్

స్వచ్ఛతలోనూ.. భేష్



బహిరంగ మల విసర్జన రహిత నగరంగా హైదరాబాద్

ప్రకటించిన స్వచ్ఛభారత్ మిషన్

హైదరాబాద్‌ను కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛభారత్ మిషన్ బహిరంగ మల విసర్జన రహిత(ఓడీఎఫ్) నగరంగా ప్రకటించింది. గత నెల 27న ఆ శాఖకు చెందిన నాణ్యతా పరీక్షల విభాగం అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి స్వయంగా పరిశీలించారు. నగరాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దడానికి మేయర్, కమిషనర్ చేపట్టిన వినూత్న చర్యలు ఫలితాన్నిచ్చాయి. ఈ పరిణామం తమకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉందని బల్దియా మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, కమిషనర్ జనార్దన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు.

- సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

మెయిన్‌లో..

నుమాయిష్.. అదే జోష్

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్)లో స్టాళ్లు ఏర్పాటుచేసేందుకు పలు రాష్ట్రాల నుంచి వ్యాపారులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. దేశంలో మిగతా ప్రాంతాల్లో కూడా ఎగ్జిబిషన్లు జరుగుతాయని.. కానీ, నగరంలో మాదిరిగా పెద్ద సంఖ్యలో ప్రజలు రారని, మిగతా చోట్ల కంటే అమ్మకాలు కూడా ఇక్కడి నుమాయిష్‌లోనే ఎక్కువని ఆ వ్యాపారులు తెలిపారు. కొన్ని దశాబ్దాల నుంచి ఇక్కడ స్టాళ్లు నిర్వహిస్తున్న వారు కూడా ఉండడం గమనార్హం.

- అబిడ్స్, నమస్తే తెలంగాణ

సెంటర్ స్ప్రెడ్‌లో..



రూ.50లక్షలతో ఖైరతాబాద్ లైబ్రరీ అభివృద్ధి

త్వరలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు

మారనున్న గ్రంథాలయ రూపురేఖలు



ఖైరతాబాద్ శాఖా గ్రంథాలయం

ఖైరతాబాద్, జనవరి 2 : ఖైరతాబాద్ శాఖ గ్రంథాలయం రూపురేఖలు మారనున్నాయి. దశాబ్దాలుగా పాఠకులకు విజ్ఞానాన్ని పంచుతున్న లైబ్రరీకి మహర్ధశ పడుతుంది. హైరదాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రసన్న బాధ్యతలు చేపట్టిన తర్వాత అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. బీఎస్ మక్తాలోని నూతన భవనంలోకి లైబ్రరీని మార్చటంతో పాటు అన్ని రకాలు సౌకర్యాలను కల్పించారు. అతి పెద్ద డివిజన్ అయిన ఖైరతాబాద్ లైబ్రరీకి నూతన హంగులు దిద్దేందుకు చొరవ చూపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఖైరతాబాద్ లైబ్రరీ వద్ద తెలంగాణ ధూంధాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ క్రమంలో గ్రంథాలయాభివృద్ధికి రూ.50 లక్షల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని చైర్మన్ ప్రసన్న హామీ ఇచ్చారు.ఈ మేరకు త్వరలోనే ప్రతిపాదనలు పంపించనున్నారు.

డిజిటల్ గ్రంథాలయంగా...

ఖైరతాబాద్ లైబ్రరీకి బడా గణేశుడికి ఉన్నంత చరిత్ర ఉంది. ఈ ప్రాంగణంలో ప్రతి ఏడాది ఇక్కడ గణపతిని ప్రతిష్ఠిస్తారు. అయితే ఉన్న భవనం చాలా పురాతనమైనది కావటంతో పాఠకులకు కొంత ఇబ్బందికరంగా మారింది. మొదట రెండు అంతస్థులలో లైబ్రరీ నిర్వహించారు. కాలక్రమేణా రెండో ఫ్లోర్ శిథిలావస్థ చేరుకోవటంతో ప్రస్తుతం ఒకే అంతస్థులో లైబ్రరీని నిర్వహిస్తున్నారు. సుమారు 45 వేల విలువైన పుస్తకాలు, తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ భాషల గ్రంథాలు అందుబాటులో ఉంచారు. లైబ్రరీయన్‌తో పాటు ఒక పర్మినెంట్ సిబ్బంది, ఇద్దరు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ విధులు నిర్వహిస్తున్నారు. ఒక్క అంతస్థులో చిన్నపాటి గదిలో విలువైన పుస్తకాలను కాపాడటం కష్టతరంగా మారినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో గ్రంథాలయానికి మరమ్మతులు చేపట్టంతో పాటు డిజిటలైజేషన్ చేసి అన్ని గ్రంథాలయాలకు అనుసందానం చేయనున్నారు. అత్యాధునిక హంగులు సమకూర్చి లైబ్రరీని అభివృద్ధి చేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రసన్న తెలిపారు.



సోమాజిగూడ డివిజన్‌లని జాఫర్ అలీబాగ్‌లో ఉన్న చేతిపంపు నిరూపయోగంగా ఉంది. పుష్కలంగా అందులో భూగర్భ జలాలు ఉన్నా నిర్వహణ లోపంగా మురికి కుంటలా మారింది. బోరు ఎదుట ఇంకుడు గుంత ఉన్నప్పటికీ వ్యర్థాలను అందులో నింపటంతో కూరుకుపోయింది. జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించి ఇక్కడ ఇంకుడు గుంతను సరిచేయడంతో పాటు బోరు ఫ్లాట్‌ఫాం మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.(ఖైరతాబాద్)



ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్-2018 క్యాలెండర్‌ను మంగళవారం మాజీ గవర్నర్ రోశయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గంజి రాజమౌళి గుప్తా, తెలంగాణ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్, కార్యదర్శి ముత్యాల సత్తయ్య, బండారు సుబ్బారావు, మహిళా విభాగం అధ్యక్షురాలు మేఘమాల పాల్గొన్నారు. -ఖైరతాబాద్

కార్యకర్తకు అండగా నిల్చిన టీఆర్‌ఎస్

రూ.2లక్షల బీమా చెక్కు అందజేత



టీఆర్‌ఎస్ కార్యకర్త కుటుంబ సభ్యులకు రూ.2లక్షల చెక్కును అందిస్తున్న మన్నె గోవర్ధన్‌రెడ్డి

బంజారాహిల్స్,(నమస్తే తెలంగాణ): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి టీఆర్‌ఎస్ పార్టీ అండగా నిలిచింది. పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్త ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో రూ. 2లక్షల మేర ఇన్సూరెన్స్ మొత్తాన్ని ఆయన కుటుంబానికి అందించారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఫిలింనగర్ దుర్గాభవానీనగర్‌కు చెందిన కుమార్ గత యేడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పేదరికంతో బాధపడుతున్న కుమార్ మృతి చెందడంతో ఆయన భార్య మంగమ్మ, పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కాగా గత యేడాది టీఆర్‌ఎస్ సభ్యత్వం తీసుకున్న కుమార్‌కు పార్టీ సభ్యత్వంతో పాటు రూ.2లక్షల బీమా సౌకర్యం కల్పించడంతో ఈ మొత్తాన్ని మంజూరు చేశారు. మంగళవారం బంజారాహిల్స్ రోడ్ 12లోని టీఆర్‌ఎస్ కార్యాలయంలో టీఆర్‌ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి మృతుడు భార్య మంగమ్మకు అందజేశారు.తమ కుటుంబాన్ని ఆదుకున్న పార్టీ మేలును ఎన్నటికీ మర్చిపోమని మంగమ్మ అన్నారు.

ప్రభుత్వ అధికారులను బురిడీ కొట్టించిన మహిళ అరెస్ట్

బంజారాహిల్స్,జనవరి 2(నమస్తే తెలంగాణ): తల్లి పేరుపై ఉన్న పట్టాను అమ్ముకోవడంతో పాటు తప్పుడు పత్రాలతో రెవెన్యూశాఖ అధికారులను బురిడీ కొట్టించి అదే ఇంటికి మరో పట్టాను సంపాదించుకుని మోసానికి పాల్పడ్డ మహిళను బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్‌ఐ భరత్ భూషణ్ తెలిపిన వివరాల ప్రకారం.. యూసుఫ్‌గూడ సమీపంలోని ఎల్‌ఎన్‌నగర్‌లో నివాసం ఉంటున్న ఫాతిమాబీ అనే మహిళ 60 గజాల స్థలంలోని ఇంటికి చాలా ఏళ్ల క్రితమే ప్రభుత్వం తరపున పట్టా పొందింది. ఈ స్థలాన్ని పుష్పలత అనే మహిళకు విక్రయించగా ఆమె సరిత అనే మహిళకు అమ్మింది. ఇదిలా ఉండగా అదే ఇంట్లో నివాసం ఉంటున్న ఫాతిమాబీ కుమార్తె గౌసియా బేగం ఇంటిని ఖాళీచేయక పోగా 2014లో ప్రభుత్వం జారీ చేసిన జీవో 58 కింద స్థలాన్ని క్రమబద్ధీకరించుకుంది. తల్లిపేరుతో ఉన్న పట్టా విషయాన్ని దాచిపెట్టి మరో పట్టాను పొందిన విషయాన్ని రెవెన్యూ అధికారులు ఇటీవల గుర్తించారు. ఈ మేరకు ఖైరతాబాద్ మండల తహసీల్దార్ సైదులు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితురాలు గౌసియా బేగంపై కేసు నమోదు చేసిన పోలీసులు మంగళవారం అమెను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.



డా.బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొ.కే.సీతారామారావుకు యూనివర్సిటీ బోధనేతర సిబ్బంది సంఘం నాయకులు మంగళవారం కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.-(బంజారాహిల్స్,నమస్తే తెలంగాణ)

ఈ నెల 5 నుంచి ఉచిత ఆశ్వమేధ గాయత్రి మహా యజ్ఞం

హిమాయత్‌నగర్: లోక కల్యాణార్థం ఆశ్వమేధ గాయత్రి మహాయజ్ఞం ఈనెల 5 నుంచి 8వ తేదీ వరకు ఏపీ రాష్ట్రం, మంగళగిరిలోని వైద్య కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ వేధ మాత గాయత్రి ట్రస్ట్ ప్రతినిధి బి.సిహెచ్‌వి సుబ్బారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ సమతుల్యం ఏర్పడి పాడి పంటలతో దేశం సుభిక్షం ఉండాలనే సంకల్పంతో నాలుగు రోజుల పాటు ఉచితంగా ఈ యజ్ఞం నిర్వహిస్తు న్నామని, ఈ సామూహిక యజ్ఞంతో మనిషి సత్ప్రవర్తన, ఈర్ష, ద్వేషాలు తొలిగిపోతాయని తెలిపారు. మంగళ కలశ యాత్ర, సంస్కృతిక కార్యక్రమాలు, దేవ పూజనం, విశిష్ట ఉద్భవన యజ్ఞం, వీరాట్ యజ్ఞనం, మహాపూర్ణహుతి తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు.



డా.బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నూతన సంవత్సరం క్యాలెండర్,డైరీలను వైస్ చాన్స్‌లర్ ప్రొ.కే. సీతారామారావు మంగళవారం ఉద్యోగుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.సి.వెంకటయ్య, అకడమిక్ డైరెక్టర్ ప్రొ.కిరణ్మయితో పాటు డీన్స్,విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.-(బంజారాహిల్స్)

ఎమ్మెల్యే కాలనీలో సివరేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం

బంజారాహిల్స్,(నమస్తే తెలంగాణ): బంజారాహిల్స్ రోడ్ నెం 12 ఎమ్మెల్యే కాలనీలో మురుగునీటి సమస్యలను పరిష్కరించేందుకు రూ.33లక్షల వ్యయంతో చేపట్టిన సివరేజీ పైప్‌లైన్ పనులను ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి,బంజారాహిల్స్ కార్పొరేటర్ గద్వాల్ విజయలక్ష్మి మంగళవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే కాలనీ దారిలోని ఏసీబీ కార్యాలయం సమీపం నుంచి డీ.శ్రీనివాస్ నివాసం దాకా తరుచూ మురుగునీరు పొంగిపొర్లుతుండడంతో కొత్త గా 300 ఎంఎం డయా పైప్‌లైన్లు వేయనున్నారని ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి తెలిపారు. ఈ కొత్తలైన్ ద్వారా ఎమ్మెల్యే కాలనీలో తరుచూ మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లే సమస్య పరిష్కారం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ మేనేజర్ కృష్ణమోహన్,వార్డు కమిటీ సభ్యులు, స్థానిక టీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కాలనీలో సివరేజీ పైపులైన్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతల, కార్పొరేటర్ గద్వాల్ విజయలక్ష్మి



ఫ్లెమింగో ఫెస్టివల్!

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: విదేశాల నుంచి తరలి వచ్చే ఫ్లెమింగోలను చూసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహి స్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రచారం కోసం గృహిణి చలువాది మల్లి విష్ణు వందన వినూత్నమైన చిత్రాలకు రూపకల్పన చేసి ప్రచారం చేస్తోంది. బియ్యపు గింజలతో ఫ్లెమింగోలు, గోడబాతులు చిత్రా లను రూపొం దించింది. ఈ బియ్యపు గింజలపై నినాదాలు రాసి, చక్కని గోడ బాతుల చిత్రాలు రూపొందించింది. సూక్ష్మ అక్షరాలతో విదేశీ విహం గాల రాకను చాటి చెబుదాం, పులికాట్ సరస్సు అందాలను వీక్షిద్దాం, ఫ్లెమింగో ఫెస్టివల్‌కు స్వాగతం పలుకుదాం అనే నినాదాలతో ఆమె ఈ బియ్యపు గింజల చిత్రాలు రూపొందించారు. ఆమె రూపొందించిన చిత్రాల్లో గుడ్డలను పొదిగిన ఫ్లెమింగోలు, పిల్ల ఫ్లెమింగోలకు తర్ఫీదు ఇస్తున్న తల్లి ఫ్లెమింగోలను, పిల్లలు పెద్దవైన తర్వాత స్వదేశానికి ఎగిరి పోతున్న గుంపులను ఈ చిత్రాల వరుస క్రమంలో చూడొచ్చు.



బేగంపేట: సికింద్రాబాద్ రాంగోపాల్‌పేట మాన్యం ప్యాలెస్‌లో మంగళవారం మిస్టర్ అండ్ మిసెస్ ట్విన్ సిటీస్ అడిషన్స్ పోటీలు అట్టహాసంగా జరిగాయి. బ్రయాన ఈవెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అడిషన్స్‌కు సుమారు రెండు వందల మంది మిస్టర్ అండ్ మిస్‌లు పాల్గొన్నారు. అందులో నుండి 20 మంది ఎంపిక చేసినట్టు నిర్వాకులు శివారెడ్డి, గోవర్ధన్,విక్కి వరుణ్‌లు తెలిపారు. వీరందరితో త్వరలోనే నగరంలో ఓ ఫ్యాషన్ షో నిర్వహించనున్నారు.

సుభాష్‌నగర్‌కు రూ.8కోట్ల46లక్షలు మంజూరు

జీడిమెట్ల: మన నగరం-అప్నా షహర్ కార్యక్రమంలో భాగంగా ఐటీ, పురపాలకశాఖా మంత్రి కే తారకరామారావు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన టౌన్‌హాల్ మీటింగ్‌లో ప్రజల విజ్ఞప్తుల మేరకు సుభాష్‌నగర్ డివిజన్‌కు ఎనిమిదికోట్ల నలభైఆరు లక్షల రూపాయలు మంజూరైనట్లు స్థానిక కార్పొరేటర్ దేవగారి శాంతిశ్రీరాజేందర్‌రెడ్డిలు మంగళవారం నమస్తే తెలంగాణకు తెలియజేశారు. సుభాష్‌నగర్ హిందూ స్మశానవాటిక అభివృద్ధి కోసం ఒక కోటి 74లక్షలు, రామిరెడ్డినగర్ బస్తీలో భూగర్భడ్రైనేజీ, సిమెంట్ రహదారుల నిర్మాణం కోసం ఒక కోటి 64లక్షలు, మైత్రినగర్‌లో సిమెంట్ రహదారులు, భూగర్భడ్రైనేజీ నిర్మాణం కోసం 90లక్షలు, సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డు నుంచి సుచిత్ర చౌరస్తా వరకు తారు(బీటీ) రోడ్డు నిర్మాణం కోసం ఒక కోటి 45లక్షలు, సుభాష్‌నగర్‌లో భూగర్భడ్రైనేజీ, సిమెం ట్ రహదారుల నిర్మాణం కోసం రూ.16లక్షలు, ఎస్ఆర్ నాయక్‌నగర్, అపురూపకాలనీలలో భూగర్భడ్రైనేజీ పునర్ నిర్మాణం(రీ మోడలింగ్) కోసం ఒక కోటి 94లక్షలు, సూరారం కాలనీ, రాజీవ్‌గృహకల్ప సముదాయంలో భూగర్భడ్రైనేజీ రీమోడలింగ్ నిర్మాణం కోసం రూ.66లక్షలు మంజూరైనట్లు ఆమె వెల్లడించారు.

7న 'స్పిరిట్ ఆఫ్ హైదరాబాద్ కల్చరల్ ఫెస్ట్'

రవీంద్రభారతి : హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 7 నుంచి నిర్వహించనున్న కల్చరల్ ఫెస్ట్ ప్రచార పోస్టర్‌ను సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ రవీంద్రభారతి ప్రాంగణంలో ఘనంగా ఆవిష్కరించారు. 'స్పిరిట్ ఆఫ్ హైదరాబాద్ కల్చరల్ ఫెస్ట్' శీర్షికన జనవరి 7 న సాయంత్రం నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ఒగ్గుకథ,లంబాడీ, ఖవ్వాలీ, బోనాలు బతుకమ్మ,పీర్ల ప్రదర్శన తదితర అంశాలు ఒకేచోట చూసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరితో పాటు హైదరాబాద్ జిందాబాద్ నాయకులు శ్రీనివాస రావు,ఎన్.సంజీవరెడ్డి, ఎ.ఎ. కె. అమీన్,ఎన్ మారన్న పాల్గొన్నారు.

'స్పిరిట్ ఆఫ్ లైఫ్' ఆవిష్కరణ

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: ఉద్యోగుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే ఉద్దేశంతో 'స్పిరిట్ ఆఫ్ లైఫ్' పేరుతో ప్రతిరోజూ ఒక కొత్త సూక్తిని ప్రదర్శించే పోస్టర్‌ను మంగళవారం జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి. జనార్ధన్‌రెడ్డి బల్దియా కార్యాలయంలో ఆవిష్కరించారు. బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రూపొందించిన ఈ వాల్‌పోస్టర్ ఉద్యోగులు, సందర్శకుల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని ఈ సందర్భంగా కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



నకిలీ బేరింగ్‌ల విక్రేతలు అరెస్ట్

సుమారు రూ.40 లక్షల విలువ చేసే నకిలీ బేరింగ్‌లు స్వాధీనం


బేగంపేట : నకిలీ బేరింగ్‌లను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను సికింద్రాబాద్ మహంకాళి పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. సికింద్రాబాద్ రాణిగంజ్‌లో యోగేష్ సుప్రీం బేరింగ్స్, సత్యనారాయణ వెంకటేశ్వర ఏజెన్సీ పేరుతో బేరింగ్‌లను విక్రయిస్తున్నారు. వీరు తమ షాపుల్లో మల్టీనేషనల్ కంపెనీలకు చెందిన ఎస్‌కేఎఫ్, ఎఫ్ఏజీ, ఎన్‌బీసీ పేర్లతో నకిలీ బేరింగ్‌లు విక్రయిస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న టీపీసీటీ ఇండియా ప్రతినిధులు ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వారి దుకాణాలలో తనిఖీలు చేయ గా పెద్ద ఎత్తున నకిలీ బేరింగ్‌లు బయట పడ్డాయి. వారి నుంచి సు మారు రూ.40 లక్షల విలువ చేసే బేరింగ్‌లను స్వాధీనం చేసుకున్నారు. అనంతనం ఆ రెండు షాపుల యాజమానులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న నకిలీ బేరింగ్స్

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

జవహర్‌నగర్: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చే సుకుంది. ఎస్సై నాగరాజు కథనం ప్రకారం.. సూర్యపేట జిల్లా తిరుమలగిరి మండలం చిన్న పరిశాల గ్రామానికి చెందిన కన్నెబోయిన శ్రీనివాస్(36) బాలాజీనగర్‌లోని శ్రీ మల్లికార్జున యాదవ సంఘం లో భార్య శ్రవంతి, ఇద్దరు పిల్లలతో కలిసి జీవిస్తున్నారు. శ్రీనివాస్ ఓ బేకరీలో పని చేస్తున్నాడు. మంగళవారం తెల్లవారుజామున బేకరీకి వెళ్లడానికి అంబేద్కర్‌నగర్ ప్రధాన రోడ్డు వద్ద కేఎన్‌ఆర్ కాలనీ బస్టాప్ వద్దకు వస్తున్నాడు. అదే సమయంలో గుర్తు తెలియని వాహనం వచ్చి ఢీ కొట్టింది. దీంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



శ్రీనివాస్ (ఫైల్)

బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న
నకిలీ విద్యార్థుల ముఠా అరెస్ట్



పోలీసుల అదుపులో నకిలీ విద్యార్థులు

గోల్నాక : విద్యార్థి సంఘాల నాయకులమని నమ్మబలుకుతూ పలు ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో బలవంతపు వసూళ్లకు పాల్పతున్న ముగ్గరు నకిలీ విద్యార్థుల ముఠాను అంబర్‌పేట పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ ఆనంద్‌కుమార్ కథనం ప్రకారం...భువనగిరికి చెందిన వడ్డేపల్లి రాకేష్ (31), సూర్యపేటకు చెందిన అజారుద్దీన్(29), నాగర్‌కర్నూల్‌కు చెందిన జె.ప్రసాద్(30)లు ఓ ముఠాగా ఏర్పడ్డారు. బీసీ విద్యార్థి వేదిక రాష్ట్ర అధ్యక్షుడిగా విజిటింగ్ కార్డ్స్ తయారు చేసుకొని నగరంలోని పలు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో గత వారం రోజుల క్రితం అంబర్‌పేట రామంతాపూర్ రోడ్‌లోని ఓ ప్రైవేటు కాలేజీ యాజమాన్యాన్ని బెదిరించి రూ.లక్ష డిమాండ్ చేశారు. కాలేజీ వారు రూ.3వేలు ఇచ్చి మిగిలిన మొత్తం వారం రోజుల్లో చెల్లిస్తామని తెలపడంతో వారు వెళ్లిపోయారు. తిరిగి వారు మంగళవారం కాలేజీకి వచ్చి బెదిరింపులకు గురిచేశారు. అదే సమమంలో నిఘాలో ఉన్న పోలీసులు వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వీరు కొంత కాలంగా పలు ప్రైవేటు విద్యాసంస్థల్లో బలవంతపు వసూళ్లకు పాల్పడినట్లు తమ విచారణలో తేలిందని ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

ఒక్క ప్రమాదం జరుగలేదు..

- పోలీసుల ముందస్తు హెచ్చరికలు..అవగాహన
- వాహనదారుల్లో పెరిగిన క్రమశిక్షణ
- పకడ్బందీగా వ్యూహాలు అమలు
- రక్తం బొట్టు పడకుండా.. న్యూ ఇయర్ వేడుకలు సక్సెస్



సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: నూతన సంవత్సర వేడుకలు ఈ సంవత్సరం ప్రశాంతంగా జరిగాయి. పోలీసుల ముందస్తు హెచ్చరికలు.. అవగాహనతో ఈ వేడుకల్లో ఒక్క ప్రమాదం చోటుచేసుకోలేదు. ఒక్క రక్తం బొట్టు కూడా పడలేదు. దీంతో ఇటు పోలీసులు, అటు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నూతన సంవత్సర వేడుకలు వచ్చాయంటే అర్ధరాత్రి రోడ్డుపై రయ్‌మంటూ ర్యాష్ డ్రైవింగ్‌లు.. తాగిన మైకంలో వచ్చిపోయే వాహనాలతో గతంలో ఆందోళన పడాల్సిన పరిస్థితి ఉండేది. ఈ ఏడాది మాత్రం గతంలో జరిగిన ప్రమాదాలను, జరగడానికి గల కారణాలను విశ్లేషించిన పోలీసులు ఒక్క చుక్క రక్తపు బొట్టు కూడా పడకుండా వేడుకలను సాఫీగా జరిగేలా చేశారు. ఇంత సాఫీగా వేడుకలు పూర్తి చేయడంలో ఈ సారి హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసులు సక్సెస్ సాధించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, ర్యాష్ డ్రైవింగ్, అతివేగం, మద్యం మత్తులో వా హనాలు నడపడం వంటి నిర్లక్ష్యాలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయి. 31వ తేదీ రాత్రి రోడ్డు ప్రమాదం జరిగిందంటే ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌తోనే జరుగుతుంటాయి. వీటన్నింటిని గుర్తించిన పోలీసులు వారం రోజుల ముందు నుంచి హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని, ప్రత్యేక బృందాలతో డ్రంక్ అండ్ డ్రైవ్ ఉంటుందంటూ ప్రచారం చేశారు. దాంతో పాటు ర్యాష్ డ్రైవింగ్ చేస్తే ప్ర మాదాలు జరుగుతాయని, అతి వేగం ప్రాణాలు తీస్తుందంటూ ప్రచారం చేశారు. నిబంధనలు పాటించాలంటూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

వ్యూహాలు ఇలా అమలు చేశారు

ముందస్తు ప్రచారం మేరకు మూడు కమిషనరేట్‌ల ట్రాఫిక్ పోలీసులు, లా అండ్ అర్డర్ పోలీసులతో సం యుక్తంగా నిఘాను ఏర్పాటు చేశారు. ఇందులో పెట్రోలింగ్ మొబైల్స్ కూడా ఆయా కాలనీలు బస్తీలలో తిరుగుతూ విజుబుల్ పోలీస్‌కు ప్రాధాన్యత ఇచ్చారు. దీంతో రోడ్లపై పోలీసులు ఉండడంతో వేడుకల్లో ఎవరు కూడా అతిగా చేయలేదు. దీంతో ఎలాంటి ఘటన కూడా చోటు చేసుకోలేదు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లపై విస్తృత ప్రచారం

పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా ప్రచారం చేశారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరంగా నిర్వహిస్తూ కేసుల నమోదు చేసి తల్లిండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్‌లు ఇచ్చారు. పట్టుబడిన మందుబాబులను జైలుకు కూడా పంపించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే శిక్ష తప్పదనే నమ్మకానికి వచ్చి చాలామంది ట్రాఫిక్ నిబంధనలను పాటించారు. దీంతో ఈ కొత్త ఏడాది హైదరాబాద్ జీరో యాక్సిడెంట్ ఇయర్‌గా నమోదైయ్యి, క్రమశిక్షణ డ్రైవింగ్ కారణంగా నగరం సురక్షితమని నిర్ధారించింది.

గత ఏడాది డిసెంబరు 31 రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు పోలీసులందరూ రోడ్లపైనే ఉండడం, ప్రత్యేకంగా స్టాపర్ బోర్డ్స్, ఎస్ కర్వ్‌లు ఏర్పా టు చేసి వేగ నియంత్రణకు బ్రేక్ పెట్టడంతో వాహనదారులు క్షేమంగా కొత్త సంవత్సరం రోజు ఇంటికి చేరుకున్నారు. మూడు కమిషనరేట్‌ల పరిధిలో పోలీసుల నిబద్ధత విధులు జీరో యాక్సిడెంట్ డెత్ లక్ష్యాన్ని సాధించారు.

- డ్రంక్ అండ్ డ్రైవ్ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నగర శివారు నుంచి నగరంలోకి ఎంట్రీ అయ్యేవి, నగరం నుంచి బయటకు వెళ్లే రోడ్లన్నీ కవర్ అయ్యే లా, మద్యం బాబులు ఏ రూట్లలో ఎక్కువగా వెళ్తారు అనే అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ డ్రైవ్‌లను ఏర్పాటు చేశారు.
- అతి వేగంగా వాహనాలు వెళ్లకుండా రోడ్లపై బారీకేడ్లు ఏర్పాటు చేశారు. జుబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాలతో పాటు కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు.
- ట్యాంక్‌బండ్ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టి వాహనాలు అర్ధరాత్రి హల్‌చల్ చేయకుండా కట్టడి చేశారు. తెల్లవారుజాము వరకు ఫ్లైఓవర్లను మూసివేశారు.
- వారం రోజుల నుంచే మీడియా, సోషల్‌మీడియా, ట్రాఫిక్ పోలీసు డిజిటల్ బోర్డులు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ ద్వారా అప్రమత్తం చేశారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవు



ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించడం వల్ల ప్రమాదాలను అరికట్టవచ్చు. నిబంధనలు పాటించడంలో నగర పౌరులు చాలామంది ముందుంటున్నారు. వాహనదారుల మైండ్‌సెట్‌లో మార్పు వస్తున్నది. దాదాపు 95 శాతం మంది రూల్స్‌ను పాటిస్తున్నారు. వంద శాతం రూల్స్ పాటిస్తే ప్రమాదాలు జరగడానికి అవకాశముండదు. గత ఏడాది రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో సక్సెస్ సాధించాం. అదే స్పూర్తితో ఈ ఏడాది కూడా ముందుకు వెళ్తున్నాం. అందు కు 31వ తేదీ రాత్రి నుంచే ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో డ్రంక్ అండ్ డ్రైవ్‌కు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి భారీగా కేసులు నమోదు చేశాం.

– డాక్టర్ వి.రవీందర్, ట్రాఫిక్ జాయింట్ సీపీ

మత్తులో డ్రైవింగ్‌ను సహించం



మద్యం తాగి వాహనాలను నడిపించడాన్ని తీవ్ర నేరంగా పరిగణిస్తున్నాం. ఈ నేరంపై సహించేది లేదని పట్టుబడిన వారిపై ఖచ్చితంగా కేసు నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించాం. ముందస్తుగా ప్రణాళికను రూపొందించి రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకు న్నాం. రోడ్డు ప్రమాదాలు జరిగే స్పాట్‌లను పలుమార్లు అధ్యయనం చేసి వాటిని గుర్తించి.. 28 చోట్ల ఎస్ కర్వ్‌లను ఏర్పాటు చేశాం. ఒక్క వాహనాన్ని కూడా వదలకుండా తనిఖీ చేసేందుకు పాయింట్లను ఏర్పాటు చేసుకున్నాం. దాదాపు 10 వేలకు పైగా వాహనాలను తనిఖీ చేసి 234 మంది మందుబాబులపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేశాం.

– మహేష్ భగవత్, రాచకొండ పోలీసు కమిషనర్

తాగితే దొరికిపోతామనే భయం వచ్చింది..



మూడు రోజుల ముందు నుంచే 30 ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్‌లు చేపట్టాం. ప్రతి వాహనాన్ని తనిఖీ చేశాం. డిసెంబర్ 31న రాత్రి 9 నుంచి లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, ఏఆర్ ఇంకా మిగతా విభాగాలకు చెందిన దాదాపు 1500 మంది పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు. నేను స్వయంగా నాలుగు వాహనాల డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాను. దాదాపు 584 కేసులను నమోదు చేసి .. వాహనాలను సీజ్ చే శాం. ఈ ఏడాదిలో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్‌పై చాలా సీరియస్‌గా ఉంటాం. దాదాపు 13 వేల వాహనాల డ్రైవర్లకు బ్రీత్ ఎనలైజర్‌ల ద్వారా డీడీ పరీక్షలు చేపట్టాం.

– సందీప్ శాండిల్య, సైబరాబాద్ పోలీసు కమిషనర్

కర్ణాటక కొల్లూర్ నుంచి గుట్కాలు రవాణా

ఇద్దరు అరెస్టు.. కోటి రూపాయల విలువచేసే గుట్కాలు స్వాధీనం

శంషాబాద్ రూరల్ : గుట్కా సంచులను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను శంషాబాద్ రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి కోటి రూపాయల విలువచేసే గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం శంషాబాద్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ పద్మజ వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ అనంతపూర్ జిల్లాకు చెందిన డ్రైవర్ వడ్డెర గాంధారి, క్లీనర్ నాగరాజులు కర్ణాటక కొల్లూర్ నుంచి డీసీఎం (ఏపీ02టీసీ 6933)లో గుట్కాలను తెలంగాణ గోదావరిఖని తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్ఓటీ , శంషాబాద్ రూరల్ పోలీసులు కలిసి డిసెంబర్ 31న రాత్రి బెంగుళూర్- హైదరాబాద్ జాతీయ రహదారి శంషాబాద్ మండలం తొండుపల్లి టోల్‌గేట్ వద్ద డీసీఎంను తనిఖీ చేశారు. కోటి రూపాయల విలువచేసే 230 గుట్కా సంచులను స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ గాంధారి గతంలో ఇదే కేసులో ప్రకాశం జిల్లా అద్దంకిలో అరెస్టు అయి జైలుకు వెళ్లాడని డీసీపీ తెలిపా రు. డీసీఎం యాజమాని నర్సింహరెడ్డి, గుట్కాలు తీసుకునే వ్యక్తి నాగరాజు, పూర్ణ, గుట్కాను రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసిన్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్‌వోటీ అడిషినల్ డీసీపీ రాయనంద్‌రెడ్డి, శంషాబాద్ ఏసీపీ ఆశోక్ కుమార్, రూరల్ సీఐ కృష్ణప్రసాద్, ఎస్ఐ హైమ్మాద్‌పాషాలు ఉన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ పద్మజ

రాచకొండ కమిషనరేట్‌లో ఇక ప్రతి పీఎస్‌కు అదనపు ఇన్‌స్పెక్టర్

శాంతి భద్రతలు, నేరనియంత్రణపై పట్టుబిగించనున్న కాప్స్

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రతి పోలీసు స్టేషన్‌కు అదనపు ఇన్‌స్పెక్టర్లు రానున్నారు. ఇటీవల ఎస్ఐల నుంచి ఇన్‌స్పెక్టర్లుగా పదోదొన్నతి పొందిన 36 మందిని రాచకొండ పోలీసు కమిషనరేట్‌కు కేటాయించారు. దీంతో 44 శాంతి భద్రతల పోలీసు స్టేషన్లతో పాటు ఇతర విభాగాలకు ఈ ఇన్‌స్పెక్టర్లను కేటాయించనున్నారు. దీని ద్వారా నేర నియంత్రణపై నిఘా పెంచడంతో పాటు శాంతి భద్రతల నిర్వహణ, ప్రజల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, నేరాల అప్రమత్తతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ ఇన్‌స్పెక్టర్ల విధులను ఉపయోగించనున్నారు. అదే విధంగా విస్తీర్ణం పెద్దగా ఉండే పోలీసు స్టేషన్‌ల కు వీరిని అదనపు ఇన్‌స్పెక్టర్లుగా, మరికొన్ని పీఎస్‌లలో డీఐ(డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌లు)గా వస్తుండడంతో అధికారుల విజుబులిటీ పెరగనుంది. ఈ ఇన్‌స్పెక్టర్‌ల సేవల కారణంగా చాలా వరకు పేరుకుపోయిన పెండింగ్ కేసులు, ఇతర అంశాలు ఇక నుంచి సులభంగా పరిష్కారం కానున్నాయి. పదోన్నతి పొందిన సీఐలకు ఇప్పటికే సీపీ మహేష్ భగవత్ వారు విధుల్లో వ్యవహరించాల్సిన అంశాలపై సూచనలు చేశారు. విస్తీర్ణంలో దేశంలో అతిపెద్ద పోలీసు స్టేషన్‌గా పేరొందిన రాచకొండ కమిషనరేట్‌లో ఇప్పుడు సీఐ స్థాయిల అధికారులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండనున్నారు.

17. సర్కారియా కమిషన్
- కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ర్టాల మధ్య సంబంధాల పునఃపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. ఆర్థిక సంఘం
- 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ర్టాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. అంతర్రాష్ట్ర మండలి
- నిబంధన 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ర్టాల మధ్య సమన్వయం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.

20. నీతి ఆయోగం
- ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూలన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?

2 మార్కుల ప్రశ్నలు-జవాబులు





ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా

కేంద్రప్రభుత్వం

1. ప్రధాన మంత్రి నియామకం
- లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
- కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.
  1) క్యాబినెట్ మంత్రులు
  2) డిప్యూటీ మంత్రులు
  3) స్టేట్ మంత్రులు

3. మంత్రిమండలి అర్హతలు
- మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..
  1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
  2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. సమష్టి బాధ్యత అంటే ఏమిటి?
- పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమైనదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాంగం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. కోరం అంటే?
- సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది.

6. సమావేశాలు
- పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.
  1) ఫిబ్రవరి-మార్చి – బడ్జెట్ సమావేశాలు
  2) నవంబర్-డిసెంబర్ – శీతాకాల సమావేశాలు
  3) జూలై-ఆగస్టు – వర్షాకాల సమావేశాలు

7. స్పీకర్
- స్పీకర్ పదవిని.. బ్రిటిష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93-97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. రాజ్యసభ నిర్మాణం
- నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజేస్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. లోక్‌సభ నిర్మాణం
- ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్ఠంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్దరిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. లోక్‌సభ సభ్యుల అర్హతలు
- లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
  3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?
  1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.
  2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?
- సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పనిచేసి ఉండాలి. లేదా
  3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
  4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. కోర్ట్ ఆఫ్ రికార్డ్
- దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచేస్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబడతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

INTER SPECIAL
Sr. CIVICS

14. న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?
- న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టివేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు
- హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పనిచేసి ఉండాలి.
  3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?
  1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
  2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
  3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్తాలు, రికార్డులను పరిశీలించడం

17. హైకోర్టు
- రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమైనది. 214-231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. గవర్నర్ నియామకం గురించి రాయండి?
- రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సలహాను పాటిస్తారు.

2. గవర్నర్ వివేచనాధికారాలు?
  1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
  2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
  3) శాసనసభను రద్దుచేయడం
  4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ
- రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.
  1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
  2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. గవర్నర్ శాసననిర్మాణ అధికారాలు ఏవేనా రెండు రాయండి.
  1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయిదా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
  2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామినేట్ చేస్తాడు.

5. ముఖ్యమంత్రి
- రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
  1) ముఖ్యమంత్రి 2) క్యాబినెట్ మంత్రులు
  3) రాష్ట్రమంత్రులు

7. విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?
- విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ర్టానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనీసం 60, గరిష్ఠంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?
- విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
  3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
  4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. శాసనసభ స్పీకర్
- శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. శాసనమండలి/విధాన పరిషత్తు
- విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ర్టాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్రప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?
  1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
  2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?
  1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
  2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
  3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
  4) 1/12వ వంతు పట్టభద్రులు
  5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?
- జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి. ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతితపాలా మొదలైనవి.

14. రాష్ట్ర జాబితా
- ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధికారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.
  ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. ఉమ్మడి జాబితా
- ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.
  ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. అవశిష్ట అంశాలు
- అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.
  ఉదా: అంతరిక్ష యానం.

Find the value of 13_{c_r}?



10th Class MATHS SPECIAL

BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}.a^2 + \cdots \ldots \ldots nc_r x^{x-2} \cdot a^2 + \cdots . + n_{c_n a^2}$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2} \ldots . x_{c_n}$ are called binomial coefficients and these are simply denoted by $c_0, c_1, c_2 \ldots\ldots c_n$

→ $T_{r+1} = n_{c_r} x^{n-r} a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then
(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \ldots\ldots + (-1)^r x^r + \ldots\ldots$
(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \ldots\ldots + x^r$
(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \ldots\ldots + (-1)^r (r+1)x^r \ldots\ldots$
(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \ldots .(r+1)x^2 + \ldots\ldots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)\frac{p}{q} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\ldots\ldots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots\infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \ldots \frac{(-1)^r p(p-q)}{r!} \ldots\ldots \frac{(p-(r-1)q)}{r1}\left(\frac{x}{q}\right)^r \ldots\ldots\infty$

(iii) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots .\infty$

(iv) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots . + \frac{p(p+q)\ldots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots\infty$

2 Marks

1) If 22 $_{cr}$ is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13 $_{cr}$

Sol: - n = 22 or an even number
[largest binomial coefficient is $^nC_{\frac{n}{2}}$]
i.e., 22 c = 22$_{cr}$

$\frac{22^{11}}{2_1}$

22 c$_{11}$ = 22 $_{cr}$

$[n_{c_r} = n_{c_s}\ then\ [r = s]]$ $\boxed{11 = r}$

∴ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13\times 12^6}{2_1\times 1} = 78$

Value of $13_{c_{11}} = 78$

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion
$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4\times 9 = 36$
∵The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)\frac{-2}{3}$ is valid

Sol: - Given $(2+3x)\frac{-2}{3} = 2\frac{-2}{3}\left[1+\frac{3n}{2}\right]^{\frac{-3}{2}}$ here $x = \frac{3x}{2}$
[Binomial expansion is valid $|x| < 1$]
$\therefore \left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$
∴ For $x \in \left(-\frac{2}{3}, \frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$ n = 10
If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{l_{12}}{2}T_6$
$T_{r+1} = n\left(r^{x^{n-2}}a^r\right) = T_6 = T_5 + 1$
$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$
$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 \Rightarrow r = \frac{(9)(2)}{2+1} = 6$
$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$
$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_9 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \ldots . + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_9 + C_1x + C_2x^2 + \ldots . + C_nx^n$
Put $x = 2$
$(1+2)^n = C_0 + C_12 + C_22^2 + \ldots\ldots + C_n2^n$
$\therefore C_0 + 2C_1 + 4C_2 + \ldots\ldots + 2nC_n = 3^n$



7) If $(1+x+x2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots . . + a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots . . + a_{2n}$

Sol: Let $(1+x+x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots . . + a_{2n}x^{2n}$ .... (1)

Put $(x-1)$ in equal (1) we get
$3^n = a_0 + a_1 + a_2 + \ldots . . + a_{2n\rightarrow} \ldots\ldots\ldots . .(2)$
Put $x = -1$ in equation (1) we get
$1 = a_u - a_1 - a_3 + \ldots . . + a_{2n} \ldots\ldots\ldots (3)$
Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots . + a_{2n})$
$\therefore a_0 + a_2 + \cdots . + a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when $2\cdot^{2013}$ is divided by 17

Sol: $2^{2013} = (2^A)^{503}\cdot 2$
$= (17-1)^n\cdot 2$ where n = 503
$= ({}^nC_0\,17^n - {}^nC_1\,17^{n-1} + {}^nC_2\,17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1}\,17\text{-}1)\,.\,2$
$= 2\,[{}^nC_0\,17^n - {}^nC_1\,17^{n-1} + {}^nC_2\,17^{n-2} - \ldots\ldots + {}^nC_{n-1}{}^{17})\text{-}2$
$= 17\,[2({}^nC_0\cdot 17^{n-1} - {}^nC_1\,17^{n-2} \ldots . + {}^nC_{n-1}\,17)]\ \text{-}2$
= 17q -2 where q is integer
= 17q - 17 + 17 -2 = 17 (q - 1) +15
∴ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$
Coefficient of T_{r+1} is 21_{C_r} Now the coefficient of $(2r+4)^{th}$ term 21 C_{2r} + 3.Now the coefficient of $(3r+4)^{th}$ term 21 C_{3r} +3 given coefficient are casual
→ $^{21}C_{22} = 21\,C_{3r} + 3$
2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21
r = 0 (or) 5r = 5
r = 3 ∴ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$
multiplying with s on both sides we get
$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^5} + \ldots\ldots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$
$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1 + \frac{3}{11}$ on both sides we get
$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots . \ldots\ldots\infty$
R.H.S is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$
Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \rightarrow x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots (1+x)\frac{-P}{q}$
$\therefore 1 + \frac{3}{1!} + x = \left(1\ \frac{-2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$
Adding 1 on both sides
$\rightarrow 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$
$\rightarrow 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$
$\rightarrow 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$
RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$
Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \rightarrow x = \frac{2}{5}$
$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-P}{q}$
$\therefore 1 + \frac{P}{1!}x = \left(1 - \frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$
$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides
$\rightarrow (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \rightarrow 1 + x^2 + 2x = \frac{5}{3}$
$\rightarrow x^2 + 2x = \frac{5}{3} - 1 \rightarrow x^2 + 2x = \frac{2}{3}$
$\rightarrow 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$
RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1 , p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$
$\rightarrow x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-D}{q}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

$\therefore \frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let $T_r\ T_{r+1}\ T_{r+2}\ T_{r+3}$ are 4 consecutive terms in expansion of $(1+x)^n$
Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively
Let $a_1 = {}^nC_r \cdot a_2 = {}^nC_r \cdot a_3 = {}^nC_{r+1} \cdot a_4 = C_{r+2}$
LHS = $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} =$

K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214



$\frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

R.H.S = $\frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nc_r+1}{{}^nc_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2^{nd} and 4^{th} terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is
$T_{r+1} = {}^nC_r\,a^{n-r}x^x$

2^{nd} term = $T_2 = T_{1+1} = {}^nC_1\,a^{(n-1)}x^x = 240$ ….(1)

3^{rd} term = $T_3 = T_{2+1} = {}^nC_2\,(a)^{n-2}(x)^2 = 720$ ….(2)

4^{th} term = $T_4 = T_{3-1} = {}^nC_3\,(a)^{n-3}(x)^3 = 1080$ ….(3)

Now $\frac{(ii)}{(i)} \rightarrow \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\rightarrow \frac{n-1}{2} \times a^{-1} \times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{r}{a}\right) = 3$

$\rightarrow \frac{x}{a} = \frac{6}{n-1} \ldots . (iv).\ \frac{{}^nc_r}{{}^nc_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{n_{c_3}a^{n-3}}{n_{c_2}a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3} \times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right] \times \left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)} \ldots\ldots . (v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{s}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

$From\ (iv)\frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2} \ldots (vi)$

Substitute x values in equally (i)

$S_{C_1}(a)57\left[\frac{39}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$
$\therefore a = 2$
Substitute $a = 2$ in equation (vi)
$\Rightarrow x = \frac{6}{2} = 3$ $\quad\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:


6) The coefficient of r^{th}, $(r+1)^{th}$ and $(r+2)^{rd}$ term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r+1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\sum_{r=1}^{n} r^3\left(\frac{n_{c_r}}{n_{c_{r-1}}}\right)^2 = \frac{n(x-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2 + \frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax = \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE



★**చౌటుప్పల్ హైవే NH9కి 1/2 కి.మీ.** దూరంలో ఎర్రచందనం వెంచర్‌లో ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ విత్ లీగల్ అగ్రిమెంట్. Ph: 8801576948
NT-195320

★**భూమి పూజ ఆఫర్ : కొల్లూరు భాష్యం వారి న్యూవిల్లాస్ & ఓపెన్** ప్లాట్స్ ఔటర్ రింగ్ రోడ్‌కి 1.5 Km 100' రోడ్ ఫేసింగ్, గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్స్ LP No. 34 డెవలప్‌మెంట్స్, 15 Mnts డ్రైవ్ ఫ్రమ్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్, బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. Ph: 9849588299.
NT-194281

★**యాదాద్రి: మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు** ఎర్రచందనం చెట్లు ఉన్న 55 ఎకరాల DTCP అప్రూవ్డ్ లే అవుట్‌లో మీ ప్లాట్ బుక్ చేసుకొని వారికి ఆర్థిక భరోస ఇవ్వండి సంప్ర: 9849851044
NT-195106.

★**కంపెనీ డైరెక్ట్ సేల్ బీబీనగర్ టౌన్‌కి HMDA** అప్రూవల్‌తో 100 సిటీ బస్‌రోడ్ ఫేసింగ్ RRR ప్రక్కన AIMS, NIMS, CCMB, METRO రైల్వే స్టేషన్‌కి దగ్గర్లో Open ప్లాట్లు కలవు. EMI సౌ||. Ph: 8985546549
NT-195325

★**ప్రపంచంలో అతిపెద్ద ముచ్చర్ల ఫార్మా సిటీ శ్రీశైలం** హైవే కడ్తల్ దగ్గర ఇల్లు కట్టుకోవడానికి 150 గ||. 4,80,000/- కే, DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో ఓపెన్ ప్లాట్స్ కలవు. లోన్స్ 8340806578
NT-195438

★**షాద్‌నగర్ టౌన్‌లో 100 గజాలు** 1,50,000/- మాత్రమే, (నెలకు 5 వేలు EMI) ఫ్రీ రిజి|| & సైట్ విజిట్ ఫ్రీ. Maathrubhoomi Housing Pvt.Ltd. ఫోన్: 8185936389
NT-7071

★**రాజేంద్రనగర్ రింగురోడ్ (హిమాయత్‌సాగర్)కు** 24 మినిట్స్ డ్రైవ్‌లో మరియు శంషాబాద్ టౌన్ (బస్టాండ్‌కు) 20 మినిట్స్ డ్రైవ్‌లో లోకల్ బస్సుల సౌకర్యంతో ఇండ్లకు దగ్గరలో రెసిడెన్షియల్ Plots కలవు. 100 గజాలు 1,50,000/- (EMI కలదు). స్పాట్ రిజి||, సైట్ విజిట్ ఫ్రీ, డైరెక్ట్ కంపెనీ ఆఫర్, Maathrubhoomi Housing Pvt Ltd. Ph: 8374445619
NT-7072

★**SSR** డెవలపర్స్ వారి యాదగిరిగుట్ట పాత లక్ష్మినరసింహ గుడికి దగ్గరలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ అన్ని డె|| తక్కువ ధరలో ప్లాట్స్ కలవు. స్పా||రి||. Ph: **9948033142, 8885731233.**
NT-194280

★**శంషాబాద్‌కు దగ్గర 200 చ|| గ||** ప్లాటు 3,00,000 మాత్రమే "EMI, 30 X 7000" RTC BUS రోడ్ ఫేసింగ్ డైరెక్ట్ కంపెనీ ఆఫర్. M.S.ఎస్టేట్. Ph: 9949695027
NT-7064

★**999/- గజం బెంగళూర్ హైవే, కొత్తూరు JP** దర్గా దగ్గరలో 200, 400 గ|| Nr. Amazon, J&J, P & G, L.V. ప్రసాద్, Eye Instt. Natco, స్పాట్ రిజి|| Ph: 9963855779.
NT-186383

★**Gated Commercial/ Residential DTCP** Approved plots for sale @ Pharmacity Kadthal, RR District, For just Rs 4 Lack onwords. Ph: 8885577639/9032005658
NT-197076

అబిడ్స్ నమస్తే తెలంగాణ : దేశంలోని పలు రాష్ట్రాలలో జరిగే ఎగ్జిబిషన్‌లతో పోలిస్తే నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన ద్వారా ప్రతీయేడాది వ్యాపారులు పెద్ద మొత్తంలో లాభాలను ఆర్జిస్తున్నారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఏడాదికి ఒకసారి ఎగ్జిబిషన్ నిర్వహిస్తారు. ఐతే ఆ ప్రాంతాల్లో తక్కువ రోజుల పాటు నిర్వహించడంతో పాటు సందర్శకుల సంఖ్య అంతంత మాత్రంగానే ఉంటుంది. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను 46 రోజుల పాటు నిర్వహించడంతో పాటు సందర్శకుల సంఖ్య కూడా అధికంగా ఉంటున్నది. అందుకే ఈ ఎగ్జిబిషన్‌లో స్టాల్‌లను ఏర్పాటు చేయడం వలన లాభాలు అధికంగా ఉంటాయని, దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వ్యాపారులు ఇక్కడికి రావడానికి ఆసక్తి చూపుతున్నారు. బెంగళూరు, విజయవాడ, గోవా, లక్నో, చెన్నై, కోయంబత్తూరు, త్రివేండ్రం, కొచ్చిన్‌తో పాటు పలు ప్రధాన నగరాలలో ఎగ్జిబిషన్‌లను నిర్వహిస్తారని, ఐతే నగరంలో నిర్వహించే ఎగ్జిబిషన్‌కు ఎంతో ప్రఖ్యాతి ఉందని, అందుకే ఇక్కడ స్టాళ్లను ఏర్పాటు చేశామని వ్యాపారులు పేర్కొంటున్నారు.

ఇక్కడే అధిక వ్యాపారం

నాంపల్లిలో నిర్వహించే ఎగ్జిబిషన్ ఘనంగా కొనసాగుతున్నది. ఇక్కడ నిర్వహించే ఎగ్జిబిషన్‌కు సందర్శకులు అధికంగా రావడంతో పాటు లాభాలు కూడా బాగా వస్తాయి. దేశంలోని పలు రాష్ట్రాలలో ఎగ్జిబిషన్‌లలో మేము ప్రతీఏడాది స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నా ఈ ఎగ్జిబిషన్‌లో సందర్శకుల నుంచి వచ్చిన స్పందన ఎక్కడా కనిపించదు. ఇతర ఎగ్జిబిషన్‌లలో రెండు లక్షల రూపాయల వ్యాపారం చేస్తే ఇక్కడ దాదాపు ఇరవై నుంచి ముప్పై లక్షల వ్యాపారాన్ని చేస్తున్నాం. గత 42 సంవత్సరాలుగా ఇక్కడ స్టాల్ ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తున్నాం.
-సాహిల్,
శ్రీనగర్, జమ్మూ కశ్మీర్
ఎస్‌ఏ షాల్స్ స్టాల్



వ్యాపారం బాగుంటుంది



దేశంలోని ఇతర రాష్ట్రాలలో ఎగ్జిబిషన్‌లు కేవలం 10నుంచి 15 రోజుల పాటే కొనసాగుతాయి. గత సంవత్సరం నోట్ల రద్దు ప్రభావం కారణంగా వ్యాపారం మందకొడిగా సాగినా లాభాలను ఆర్జించాం. నగరంలోని నుమాయిష్ ద్వారా లాభాల ఎక్కువగా వస్తాయి.
-సంజయ్, బెంగుళూరు,న్యూ ఎరా హ్యాండ్లూమ్స్ స్టాల్

డ్రై ఫ్రూట్స్‌కు మంచి గిరాకీ



నుమాయిష్ ప్రారంభం నుంచి మా కుటుంబం డ్రై ఫ్రూట్స్ స్టాల్‌ను ఏర్పాటు చేస్తూ వస్తున్నాం. ఎగ్జిబిషన్‌లో డ్రై ఫ్రూట్స్‌కు బాగా గిరాకీ ఉంటున్నది. నుమాయిష్ హైదరాబాద్‌కు తలమానికం. దేశంలో నిర్వహించే ఏ ఎగ్జిబిషన్‌లో లేని విధంగా నగరంలోని నుమాయిష్‌లో గిరాకీ అధికంగా ఉంటున్నది. కర్ణాటక,గుజరాత్,ఢిల్లీ,బెంగుళూరు తదితర రాష్ట్రాలలో ఎగ్జిబిషన్‌ల కంటే ఇక్కడి నుమాయిష్ ఎంతో బాగుంటుంది.
-రయీజ్ మగ్దూం, మగ్దుమియాస్ కాశ్మీరి డ్రై ఫ్రూట్స్

చాలా బాగుంది

నుమాయిష్‌లో జమ్మూ ఉత్పత్తులతో స్టాల్‌ను ఏర్పాటు చేశాం. మా తండ్రి వారసత్వం తీసుకుని 1965 నుంచి ఇక్కడ స్టాల్‌ను ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడ స్టాల్‌ను ఏర్పాటు చేసి మంచి లాభాలను ఆర్జిస్తున్నాం. సౌకర్యాలు కూడా ఇక్కడే బాగుంటున్నాయి.
-సురేందర్ కోల్,
కాశ్మీర్ ,కెనాడ్ హౌజ్





సనత్‌నగర్
ntnews.com nthyd.com

అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



మంత్రి తలసానికి వినతిపత్రం అందజేసిన సీసీనగర్ బస్తీవాసులు

గాంధీ దవాఖాన, జనవరి 2: అర్హులందరికి డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పాడిపరిశ్రమ, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం బన్సీలాల్‌పేట్ డివిజన్ సీసీ నగర్ బస్తీవాసులు మారేడ్‌పల్లిలోని ఆయన నివాసంలో మంత్రిని కలిశారు. ముందుగా మంత్రికి బస్తీవాసులందరు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం సీసీనగర్‌లో డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి ఇవ్వాలని మంత్రిని కోరారు. దీనికి స్పందించిన మంత్రి డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మిస్తామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించేందుకు సంసిద్ధంగా ఉందని అన్నారు. అయితే అందుకు ప్రజలందరు స్వచ్ఛందంగా తమ ఇండ్లను ఖాళీ చేసి బస్తీని అధికారులకు అప్పగించాలని తెలిపారు. ఇప్పటికే ఇక్కడి డివిజన్‌లోని పొట్టి శ్రీరాములు నగర్, బండమైసమ్మ నగర్, జీవై ఆర్ కాంపౌండ్‌లో పనులు ప్రారంభించి వాటిని వేగవంతం చేయడం జర్గుతుందన్నారు. అనతి కాలంలోనే వాటి నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందించడం జర్గుతుందన్నారు. అలాగే ఏ బస్తీలోనైనా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం జరగాలని కోరుతారో వారందరికి తప్పకుండా ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం చేపట్టి ఇస్తుందని మంత్రి ప్రజలకు హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ కె.హేమలత, టీఆర్ఎస్ డివిజన్ అద్యక్షుడు లక్ష్మీపతి, బస్తీ అద్యక్షుడు దేవన్న, వెంకటేష్‌యాదవ్, వెంకట్, నాయకులు ఎండీ అబ్బాస్‌తో పాటు స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం 'కల్యాణ లక్ష్మి'



చెక్కులను అందజేస్తున్న మంత్రి తలసాని,
చిత్రంలో కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి

అమీర్‌పేట్, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : నిరుపేదల ఇండ్లల్లో కుమార్తెల పెండ్లీలు ఎంతో వ్యయప్రయాసలతో కూడుకున్నవని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. అందుకే సీఎం కేసీఆర్ నిరుపేదల యువతుల పెళ్ళిళ్ళకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు కల్యాణలక్ష్మీ వంటి మహోన్నత పథకాన్ని ప్రారంభించారన్నారు. అత్యధిక మొత్తంలో నిధులు సమకూరుస్తూ.. ఈ పథకాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న సీఎం కేసీఆర్‌ను లబ్దిదారులు ఏనాటికీ మరువలేరని పేర్కొన్నారు. మంగళవారం మంత్రి నివాసంలో జరిగిన ఓ కార్యక్రమంలో బాపూనగర్ బస్తీకి చెందిన నలుగురు యువతులకు.. ఓ ముస్లిం యువతికి కలిపి మొత్తం అయిదు చెక్కులను లబ్ధిదారు కుటుంబాలకు మంత్రి తలసాని అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట్ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, ఖైరతాబాద్ తహసీల్దార్ సైదులు, బాపూనగర్ బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాకేష్‌జాదవ్, టీఆర్ఎస్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, హరిసింగ్‌జాదవ్, కూతురు నర్సింహ, గోపీలాల్ చౌహాన్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



గాంధీ దవాఖాన, జనవరి 2: మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ)ని రద్దు చేసి నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎమ్‌సీ)ని అమలు చేస్తామని కేంద్రం చెప్పడం విద్యార్థుల భవిషత్తును నాశనం చేయడమేనని గాంధీ దవాఖాన జూనియర్ డాక్టర్ల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. మంగళవారం వైద్య విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్ఎంసీకి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీ మెడికల్ కళాశాల మీదుగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం అత్యవసర విభాగం ఓపీల మీదుగా గాంధీ విగ్రహం వరకు చేరింది. అక్కడ కేంద్రానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ విధానంతో ప్రయివేట్ సంస్థలకు అప్పగించి ధనార్జన చేయడం జరుగుతుందని వైద్య విద్యార్థులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైద్యవిద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

డ్రైనేజీ మరమ్మతు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్



బస్తీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ శేషుకుమారి

అమీర్‌పేట్, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : కొద్ది రోజులుగా బీకేగూడ ఓరియంట్ కేఫ్ చౌరస్తా సమీపంలోని మసీదు బస్తీలో కలుషిత నీటి సరఫరా జరుగుతోంది. ఇదే విషయమై అమీర్‌పేట్ కార్పొరేటర్‌కు వరుస ఫిర్యాదులు అందడంతో ఆమె స్పందించారు. మంగళవారం ఉదయం కార్పొరేటర్ శేషుకుమారి సంబంధిత జలమండలి ఎస్ఆర్‌నగర్ సెక్షన్ మేనేజర్ స్ఫూర్తితో కలిసి మసీదు బస్తీ సమీపంలో కలుసిత నీటి సరఫరా జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు తమకు సరఫరా అవుతున్న కలుషిత నీటిని కార్పొరేటర్‌కు చూపించారు. అదేవిధంగా మరుగునీరు మంచినీటి పైపులైన్లతో కలిసి వస్తుండడం వల్ల కలుషిత నీటి సంపుల్లో నిండిపోతుండడం వల్ల చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందని స్థానకులు కార్పొరేటర్‌కు వివరించారు. స్థానికుల ఫిర్యాదుకు స్పందించిన కార్పొరేటర్ శేషుకుమారి వెంటనే మినీ ఎయిర్‌టెక్ మెషీన్‌ను రప్పించి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు. ఈ బస్తీలో డ్రైనేజీ, మంచినీటి పైపులైన్లు దగ్గరుగా ఉండడం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను మేనేజర్‌తో చర్చించారు. ఈ విషయాన్ని అధికారులతో చర్చించి పరిష్కారమార్గాన్ని కనుగొంటామని కార్పొరేటర్ శేషుకుమారి బస్తీవాసులకు హామీ ఇచ్చారు.

దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు



పోటీల్లో పాల్గొన్న దివ్యాంగ విద్యార్థులు

బన్సీలాల్‌పేట్ : శారీరక, మానసిక దివ్యాంగులైన చిన్నారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సాహించాలని స్పెషల్ ఒలింపిక్స్ భారత్ సంస్థ డైరెక్టర్ రాజశేఖర్ అన్నారు. సర్వ శిక్షా అభియాన్ ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో పద్మారావునగర్‌లోని హమాలిబస్తీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లల కేంద్రంలో మంగళవారం నూతన సంవత్సర ఆహ్వాన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం మాధవి, ప్రత్యేక టీచర్ సుధామాధవిలు పిల్లల చేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా పలు రకాల దివ్యాంగులైన 25 మంది చిన్నారులకు స్పెషల్ ఒలింపిక్స్ భారత్ సంస్థ ఆద్వర్యంలో ఆటల పోటీలను నిర్వహించారు. విద్యా వాలంటీర్ సంతోశి, సహయకురాలు సుజాత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోలీసులు క్రమం తప్పకుండా

వైద్య పరీక్షలు చేయించుకోవాలి



ఉచిత వైద్య శిబిరంలో చికిత్సలు చేయించుకుంటున్న పోలీసులు

అమీర్‌పేట్, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : విధి నిర్వహణలో తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొనే పోలీసులు తమ ఆరోగ్యాన్ని ఎంత మాత్రం నిర్లక్ష్యం చేయరాదని ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వాహెదుద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం హైటెక్‌సిటీ మ్యాక్స్‌క్యూర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఎస్ఆర్‌నగర్ పీఎస్‌కు చెందిన అధికారులు, సిబ్బంది, హోంగార్డులు పాల్గొని తమ రక్తపోటు, మధుమేహ పరిక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో ఎస్ఐ అజయ్‌కుమార్, మ్యాక్స్ క్యూర్ వైస్‌ప్రెసిడెంట్ రంగారావు, జీఎం శ్రీధర్, ఏజీఎం ఖాజా రావు, సమన్వయకర్త రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్. గురువయ్యచారి



గురవయ్యచారికి స్వీట్లు తినిపిస్తున్న సంఘం నాయకులు

అమీర్‌పేట్, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బీకేగూడకు చెందిన నల్లనాగుల గురవయ్యచారి నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం వ్యవస్థాపకులు గురుచరణం, రాష్ట్ర అధ్యక్షులు కుందారం గణేషాచారిలు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా గురవయ్యచారిని సంఘం నాయకులు టి.వెంకటాచారి, చెన్నోజు రామాచారిలతో పాటు బీకేగూడకు చెందిన మురళీగౌడ్‌లు సన్మానించారు. ఈ సందర్భంగా గురవయ్యచారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో కీలకమైన రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ.. సంఘం రాష్ట్ర కమిటీ సలహాలు, సూచనల మేరకు పని చేస్తానని చెప్పారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అమీర్‌పేట్, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : ఫీడర్ మరమ్మతుల కారణంగా సనత్‌నగర్, ఎర్రగడ్డ, భరత్‌నగర్‌లోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఉంటాయని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. భరత్‌నగర్ ఫీడర్ పరిధిలోని భరత్‌నగర్‌కాలనీ, మహేశ్వరినగర్‌కాలనీ, శక్తినగర్, ఎల్ఐజీ, ఈడబ్ల్యుస్, ఎంఐజీ, ఎల్ఐజీ క్వార్టర్లు, ఎస్పినగర్ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, ఐవోఎల్ ఫీడర్ పరిధిలోని బంజారానగర్, ఓల్డ్ అండ్ న్యూ శాస్త్రినగర్, పీఆర్‌నగర్, ఓల్డ్ సుల్తాన్‌నగర్, ఇండస్ట్రియల్ లైన్ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, ఎర్రగడ్డ ఫీడర్ పరిధిలోని బీఎస్‌పురి కాలనీ, సుల్తాన్‌నగర్, శంకర్‌లాల్‌నగర్, నటరాజ్‌నగర్, నేతాజీనగర్ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, మోతీనగర్ ఫీడర్ పరిధిలోని ఎర్రగడ్డ, ప్రేమ్‌నగర్, ఛత్రపతిశివాజీనగర్, బ్రహ్మశంకర్‌నగర్ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, శంకర్‌లాల్‌నగర్ ఫీడర్ పరిధిలోని పూజా స్టోర్ లైన్, పోస్ట్‌ఫీస్ లైన్, శంకర్‌లాల్‌నగర్, పోచమ్మ దేవాలయం, వెంకటేశ్వరకాలనీ, ఆంధ్రా స్టీల్ ఏరియా, ఎర్రగడ్డ మెంటల్ దవాఖాన వెనుక ప్రాంతంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, జనప్రియ ఫీడర్ పరిధిలోని జనప్రియ అపార్ట్‌మెంట్స్‌లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, శ్రీముఖి ఫీడర్ పరిధిలోని శ్రీముఖి అపార్ట్‌మెంట్స్‌లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

డివిజన్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



మల్లాపూర్‌లో రూ.40లక్షలతో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్లు తదితరులు

- ప్రజలకు అందుబాటులో మోడల్ మార్కెట్లు
- కాప్రాసర్కిల్‌లో రూ.1.38 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభోత్సవంలో మంత్రి మహేందర్‌రెడ్డి, మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యే ప్రభాకర్

కాప్రా/మల్లాపూర్, జనవరి 2 : జీహెచ్ ఎంసీ పరిధిలోని అన్ని డివిజన్ల సమగ్రాభివృద్ధియే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కాప్రా సర్కిల్ పరిధిలోని ఏఎస్‌రావునగర్‌డివిజన్‌లో దోమినార్ మజీదు నుంచి ఫ్లోరా హోటల్‌వరకు రూ.40 లక్షలతో చేపట్టిన భూగర్భడ్రైనేజీ పనులను, మల్లాపూర్ డివిజన్ బాబానగర్‌లో రూ.40లక్షలతో చేపట్టిన రోడ్డుపనులను మంత్రి ప్రారంభించారు. వీటితో పాటు హెచ్‌బీకాలనీలో రూ. 50 లక్షలతో నిర్మించిన మోడల్ మార్కెట్ భవనం, వార్డు కార్యాలయం ఆవరణలో రూ.8లక్షలతో నిర్మించిన థర్మాకోల్ గది ప్రారంభోత్సవ కార్యక్రమాలకు మంత్రి మహేందర్ రెడ్డి, నగర మేయర్ బొంతు రామ్మోహన్, ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, ఉప్పల్ టీఆర్‌ఎస్ ఇన్‌చార్జి బేతిసుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు పావనీరెడ్డి, గొల్లూరి అంజయ్య, పన్నాల దేవేందర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్, నగర మేయర్ బొంతు రామ్మోహన్‌లు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులను వారికి దగ్గరలోనే అందుబాటులో ఉంచేందుకు మోడల్ మార్కెట్ భవనాలను ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. కార్పొరేటర్లు పావనీరెడ్డి, గొల్లూరి అంజయ్య, పన్నాల దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా డివిజన్ల అభివృద్ధికి నిధుల కేటాయింపు జరుగుతుందన్నారు. ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, ఉప్పల్ టీఆర్‌ఎస్ ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కేసీఆర్ నెరవేరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్తరామారావు, జి.శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు బేతాల బాలరాజు, కాసం మహిపాల్‌రెడ్డి, మణిపాల్‌రెడ్డి, షేర్‌మణెమ్మ, నర్సింహారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఏఎస్‌రావునగర్, మీర్‌పేట్ డివిజన్ల టీఆర్‌ఎస్ అధ్యక్షులు మురళీపంతులు, వంజరి ప్రవీణ్, శ్రావణ్‌గౌడ్, రంగుప్రసాద్ గౌడ్, కృష్ణవేణి, బోడాసు రవి, రాజు పెరిక, నరసింహ, రమేష్, అలివేలు, పద్మావతి వసంతరావు, భాగ్యక్క, శోభ, భారతి, పద్మ, భూలక్ష్మి, ఆఫ్రోస్, కుమార్, సూర్యప్రకాశ్, రాజు, కరుణాకర్, జలగం శ్రీనివాస్, కోటేశ్వరరావు, డీఈ బాలకృష్ణ, ఏఈ వేణు, డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాపోలు సతీష్, కుంటి కృష్ణ, యాదగిరిచారి, శైలేష్‌రెడ్డి, రాఘవచారి, రవింద్రసాగర్, జీకే.రమేష్, ఆయా కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్ నూకల సైదిరెడ్డికి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా పదోన్నతి



మేడ్చల్ జిల్లా, నమస్తే తెలంగాణ ప్రతినిధి : స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్ నూకల సైదిరెడ్డి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా పదోన్నతి పొందారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1995లో గ్రూప్-2 (సబ్ రిజిస్ట్రార్) అధికారిగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన సైదిరెడ్డి స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో వివిధ హోదాల్లో పని చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రంగారెడ్డి ఈస్ట్ – జిల్లా రిజిస్ట్రార్‌గా పనిచేసిన సైదిరెడ్డి కొత్త జిల్లాల ఏర్పాటు తరువాత మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్‌గా కొనసాగుతున్నారు. ఈ ఏడాది కాలంలోనే జిల్లా రిజిస్ట్రార్‌గా ప్రభుత్వ సంస్కరణలను అంకితభావంతో అమలు చేసిన ఆయన జిల్లాలో ఎన్నో ఏండ్లుగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ప్రభుత్వ స్థలాలను సేకరించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ స్థలాల్లో ఇప్పటికే మూడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలు పూర్తవ్వగా, మరో మూడు భవనాల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయి. సబ్ రిజిస్ట్రార్‌గా ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన నాటి నుంచి నేటి వరకు అంకితభావంతో పని చేసిన సైదిరెడ్డి స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో అత్యుత్తమ అధికారిగా పేరు సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడిన ఆయన పదోన్నతి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ రిజిస్ట్రేషన్ల శాఖలో ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలను సక్రమంగా అమలు చేశామని, మున్ముందు డీఐజీ హోదాలో మరింత అంకితభావంతో పని చేస్తానన్నారు. కలెక్టర్ ఎంవీ రెడ్డికి, జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డికి, జిల్లా పరిధిలోని సబ్ రిజిస్ట్రార్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మంద క్రిష్ణమాదిగ అరెస్టు

సీతాఫల్‌మండి, జనవరి 2 : ఎస్సీ వర్గీకరణ కోసం మంద క్రిష్ణ మాదిగ చేపట్టనున్న 48 గంటల దీక్షకు అనుమతిని ప్రభుత్వం తిరస్కరించింది. దీంతో పార్శిగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో మంగళవారం కార్యకర్తల సమావేశం అనంతరం సాయంత్రం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి దీక్షకు పూనుకోవడంతో అప్పటికే కార్యాలయం వద్ద మోహరించి ఉన్న పోలీసులు మంద క్రిష్ణమాదిగతో పాటు కార్యకర్తలను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి వివిధ పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. బందోబస్తులో సౌత్, నార్త్ జోన్ పోలీసులు డీసీపీ సుమతి, అడిషనల్ డీసీపీ శ్రీనివాసరావు, ఏసీపీలు రంగారావు, కె.శ్రీనివాసరావులతో పాటు ఇన్‌స్పెక్టర్‌లు కావేటి.శ్రీనివాసులు, కిరణ్‌కుమార్, శ్రీధర్‌లు ముషీరాబాద్, చిలకలగూడ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అంకితభావంతో పనిచేద్దాం..

- మేడ్చల్ జిల్లాను.. అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుదాం !
- 2019 వేడుకలను నూతన కలెక్టరేట్‌లో జరుపుకుందాం
- నూతన సంవత్సర వేడుకలలో కలెక్టర్ ఎంవీ రెడ్డి



మేడ్చల్ జిల్లా, నమస్తే తెలంగాణ ప్రతినిధి : ప్రభుత్వ అధికారులందరం అంకితభావంతో పనిచేసి మేడ్చల్ జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుదామని కలెక్టర్ ఎంవీ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలన్నారు. 2018 నూతన సంవత్సరంను పురస్కరించుకొని కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ కేకట్‌కట్ చేసి జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ జనాభా పరంగా పోల్చితే హైదరాబాద్ తరువాత అతిపెద్ద జిల్లా మేడ్చల్ అని, కొత్తగా ఏర్పడిన జిల్లాను పలు రంగాల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని, భవిష్యత్‌లో మరింత అభివృద్ధిని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా జిల్లాకు చెందిన అధికారులందరు సమన్వయంతో పని చేశారని, మున్ముందు కూడా ఇదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లాలో విజయవంతంగా అమలు చేశామని, 2019 నూతన సంవత్సర వేడుకలను అంతాయిపల్లిలో నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ భవనంలో జరుపుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు, జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌మోహన్, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి ఉపేందర్ రెడ్డి, డీఎఫ్ఓ సుధాకర్ రెడ్డి, డీఆర్‌డీఓ కౌటిల్య, డీఎంఅండ్‌హెచ్‌వో దాస్యానాయక్, సీపీవో సౌమ్యా, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి స్వరూపారాణి, జిల్లా పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ కలెక్టరేట్ : 2018 నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం కోలాహలంగా మారింది. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డికి, జేసీ ధర్మారెడ్డిలకు జిల్లా ఉన్నతాధికారులు బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఓ సౌమ్య, డీపీఓ సురేష్‌మోహన్, జిల్లా వైద్యాధికారి దాస్యానాయక్, జిల్లా యువజన క్రీడల అధికారి ఉపేందర్ రెడ్డి, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాంచందర్‌రావు, జిల్లా స్త్రీ, శిశు, మహిళా సంక్షేమ అధికారి స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధి

కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం



శామీర్‌పేట : వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేస్తూ టీఆర్‌ఎస్ నాయకులు, రైతులు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. శామీర్‌పేట మండల పరిధిలోని జగన్‌గూడ బస్టాండ్ వద్ద కేసీఆర్‌కు, తెలంగాణకు అనుకూలంగా నినాదాలు చేస్తూ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగరాజు గుప్తా, టీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు అనిల్‌రెడ్డి, రైతులు బాల్‌రెడ్డి, సత్యనారాయణ, సుధాకర్, కృష్ణారెడ్డి, వీరాస్వామి, జహంగీర్, రమేశ్, శివ, శ్రీనివాస్, నాసర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీకాలనీ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంధం రాములు పుష్పగుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ఈరోజు జన్మదిన జరుపుకుంటున్న గంధం సూరజ్‌కు ముఖ్యమంత్రి ఆశీర్వాదాన్ని అందించారు. కార్యక్రమంలో టీపీయూఎస్ నాయకులు ముక్కా శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను అభివృద్ధి చేస్తున్నాం...

మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు


ఆర్‌అండ్‌బీ ఇంజినీర్స్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల

బంజారాహిల్స్, (నమస్తే తెలంగాణ): రాష్ట్రాభివృద్ధిలో రోడ్లు భవనాలశాఖ ఇంజినీర్లది ఎంతో కీలకపాత్ర అని రాష్ట్ర రోడ్డు భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. తెలంగాణ ఆర్ అండ్ బీ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను, డైరీని మంగళవారం ఎర్రమంజిల్‌లోని ఇంజినీర్ ఇన్ చీఫ్ కార్యాలయంలో మంత్రి తుమ్మల ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ..ప్రభుత్వానికి మంచిపేరు రావాలంటూ రాష్ట్రంలోని రోడ్లు బాగుండాలని, రోడ్ల నిర్మాణంపై తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రంలోని రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాలశాఖ ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మ, చీఫ్ ఇంజినీర్లు లింగయ్య, రవీందర్‌రావు, గణపతిరెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, ప్రధాన కార్యదర్శి రవికుమార్, కోశాధికారి జి.వసంత్‌నాయక్‌తో పాటు కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

క్యాలెండర్ల ఆవిష్కరణలో జిల్లా కలెక్టర్ యోగితా రాణా


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ యోగితా రాణా, ఇతర అధికారులు


సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : ఈ ఏడాదిలో జిల్లాను వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో అగ్రగామిగా నిలిపేందుకు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ యోగితా రాణా పిలుపునిచ్చారు. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయా శాఖల అధికారులు, సిబ్బంది కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికై పలు పథకాలను అమలు చేస్తుందని, ఆయా పథకాల లబ్ధిని అర్హులకు చేర్చేందుకు సంబంధిత అధికారులు నిబద్ధతతో పని చేయాలని సూచించారు. మాతశిశు సంక్షేమానికై నిర్దేశించిన కేసీఆర్ కిట్‌ను పేద మహిళలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలామృతాన్ని చిన్నారులందరికీ అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. బస్తీల్లోని పిల్లలందరినీ కేంద్రాల్లో చేర్చాలని చెప్పారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధన అందించాలని, ముఖ్యంగా 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు తగు ప్రయత్నం చేయాలని తెలిపారు. జిల్లాలో విలువైన ప్రభు త్వ భూములు కబ్జాకు గురికాకుండా పరిరక్షించేందుకు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అసోసియేషన్ క్యాలెండర్, గెజిటెడ్ అధికారుల సంఘం క్యా లెండర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ నిఖిల, ఇన్‌చార్జి డీఆర్‌ఓ సరళా వంద నం, ఆర్డీఓ చంద్రకళ, జిల్లా టీ జీఓ అధ్యక్షులు కృష్ణా యాదవ్, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు వేణు గోపాల్, యూనస్, నాల్గవ తరగతి రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు సదానంద్, డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ పద్మజ, డీడీ హన్మంత్ నాయక్, సంక్షేమాధికారి సునంద, ఏడీ సుదర్శన్, సీపీవో రామబ్రహ్మం, సమాచార శాఖ ఏడీ రమాదేవి తదితరులు కలెక్టర్ యోగితా రాణాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీగోదారంగనాథస్వామి వారి కల్యాణానికి ఆహ్వానం


శ్రీగోదారంగనాథస్వామి వారి కల్యాణానికి ఆహ్వానిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామిలకు బాలానగర్ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. మంగళవారం ఆయన సతీసమేతంగా ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను, శంషాబాద్‌లోని శ్రీరామనగరం జీయర్‌స్వామి ఆశ్రమమంలో వారిని వేర్వేరుగా కలుసుకొని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. - బాలానగర్

జలమండలిలో ఉద్యోగుల పదవీ విరమణలు


జలమండలిలో వివిధ హోదాల్లో పని చేసిన పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి అందాల్సిన గ్రాట్యూటీ వంటి ప్రయోజనాలను చెక్కు రూపంలో వారికి జలమండలి డైరెక్టర్లు అజ్మీరా కృష్ణ, జీఎం ఎంఎ ఖాదర్ తదితరులు అందించారు.



సోనియా గాంధీకి శుభాకాంక్షలు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఆకాంక్షించారని తెలంగాణ రాష్ట్ర ఓబీసీ కాంగ్రెస్ కమిటీ కన్వీనర్ యలగంధుల రాము ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా సోనియాగాంధీని కలిసి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపినట్లు వివరించారు.

బాలానగర్ ఫ్లైఓవర్ పనులు షురూ..


కొనసాగుతున్న విస్తరణ పనులు

బాలానగర్ : బాలానగర్‌లో స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎస్‌ఆర్‌డీపీ) లో భాగంగా రూ.387 కోట్ల నిధులతో చేపట్టిన ఫ్లైఓవర్ పనులు షురూ అయ్యాయి. రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను ఇటీవల చేపట్టారు. వారం రోజులుగా ఈ ప నులు వేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తొలుత ప్రతిపాదించిన ప్రకారమే ఫ్లై ఓవర్ పనులు చేపట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఈ నెలలో పిల్లర్ల నిర్మాణ ప నులకు శ్రీకారం చుట్టడంతో పాటు సర్వీస్ రోడ్లను పూర్తి చేసేందుకు హెచ్‌ఎండీఏ అకారు లు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. బాలానగర్‌లో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేం దుకు ఆగస్టు 21 న ఐటీ, పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు చేతుల మీదుగా అంకురార్పన జరిగిన బాలానగర్ ఫ్లైఓవర్ పనులు వేగం పుంజుకున్నాయి.

ఎటూ తేలని రోడ్డు విస్తరణ

బాలానగర్ ఫ్లైవర్ పనుల్లో భాగంగా రోడ్డు విస్తరణ ఎంత మేర జరుగుతుందో ఎవరికీ అంతు చిక్కడంలేదు. ఫ్లైవర్ పనులు జరుగాలంటే ముందుగా భూసేకరణ జరగాల్సి ఉంది. 200 ఫీట్లతో ఫ్లైఓవర్ నిర్మాణం చేయడంద్వారా బాలానగర్ ప్రధాన రహదారిలో పూర్తిగా కట్టడాలు తొలగింప బడుతాయని.. దీంతో చాలా మంది రోడ్డున పడుతారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ, జలమండలి, విద్యుత్‌శాఖ, ఆర్టీసీ విభాగాలకు చెందిన అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పనిచేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే సూచించిన విషయం తెలిసిందే. భూసేకరణ ప్రక్రియ చేపట్టే వరకు సాయిల్ టెస్ట్‌లు పూర్తి అయిన చోట పిల్లర్లు వేసే పనులు ప్రారంబించాలని సూచించారు. ఈ క్రమంలోనే బాలానగర్ ప్రధాన రహదారికి ఇరువైపులా రహదారి విస్తరణ (సర్వీస్‌రోడ్డు) పనులు చేపట్టి నట్లు తెలుస్తున్నది.

టీఆర్‌ఎస్‌కు అండగా టీటీయూసీ

- రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్‌రెడ్డి పిలుపు



టీటీయూసీ అనుబంధ సంఘం ఈసీఐఎల్ యూనియన్ క్యాలెండర్, పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శోభన్‌రెడ్డి, నాయకులు

తార్నాక : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయంతో ఏర్పడిన తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్(టీటీయూసీ) భవిష్యత్‌లో టీఆర్‌ఎస్‌కు అండగా, రాజకీయ శక్తిగా ఎదగాలని ఆ సంఘం రాష్ట్ర అ ధ్యక్షుడు మోతే శోభన్‌రెడ్డి పిలుపునిచ్చారు. టీటీయూసీ అనుబంధ సంఘమైన ఈసీఐఎల్ తెలంగాణ ఎంప్లాయీస్ యూనియన్ కాలమాన పోస్టర్‌ను, క్యాలెండర్‌ను తార్నాకలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీఆర్‌ఎస్ పార్టీ ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు సీఎం కేసీఆర్ నేతృత్వంలో పని చేస్తూ నిర్వీరామంగా ప్రజలకు, కార్మికులకు వెన్నంటూ ఉంటున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ఆశిస్తున్న బంగారు తెలంగాణ నిర్మాణంలో కార్మికులను ఏకం చేసి 2019 ఎన్నికల్లో టీఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు నాంది పలికేలా కార్మికులు సైనికుల్లా పని చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జూపల్లి శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనితానాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతికుమార్, జయరాజ్, బాలరాజు, ఈసీఐఎల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.రమణయ్య, అధ్యక్షులు అబ్దుల్ రజాక్, మైసయ్య గౌడ్, యాదగిరి, అశోక్, ఆలరాజు, కమల్, రమేష్, వెంకటేశ్వర్, సధానంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల ఐక్యతను చాటాలి

ఆ సంఘాల జేఏసీ నాయకులు

7న విశ్వకర్మల దిశ-దశ రౌండ్ టేబుల్ సమావేశం


మాట్లాడుతున్న విశ్వబ్రాహ్మణ జేఏసీ నాయకులు

తార్నాక : తెలంగాణ విశ్వబ్రాహ్మణుల ఐక్యతను చాటుకోవడానికి విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ కుల సంఘాలు, వృత్తిదారులందరూ ఏకం కావాలని ఆ సంఘాల జేఏసీ నాయకులు చిలుపూరి వీరాచారి, నారోజు రామేశ్వరాచారీలు పిలుపునిచ్చారు. మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలు, వృత్తిదారులకు రూ.250 కోట్లు ప్రకటించిందన్నారు. దీంతో విశ్వబ్రాహ్మణుల కుల అభ్యున్నతికి ఎంతగానో తోడ్పాటు ఉంటుందన్నారు. అంతేకాకుండా వృత్తిపై ఆధారపడిన వారికి ప్రత్యే క రాయితీలు, సబ్సిడీ రుణాలు అందే అవకాశం ఉందన్నారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ కుల సంఘాలు, వృత్తిదారుల జేఏసీ నాయకులు ఒక్కతాటిపైకి రావాలనే ఆకాంక్షతో ఈ నెల 7న ఉప్పల్ ఏషియన్ సినామాస్ ఎదురుగా సత్యనగర్ కమ్యూనిటీహాల్ ఆవరణలో విశ్వకర్మల దశ- దిశ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు . సమావేశంలో సంఘం నాయకులు మేడోజు రామబ్రహ్మాచారీ, సోమ రామాచారీ, దేవరకొండ రాజేశ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

‘ తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల’

రాష్ట్ర సహ అధ్యక్షుడిగా ఎంఏ ముజీబ్ ఎన్నిక



సుల్తాన్‌బజార్ : తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహ అధ్యక్షుడుగా ఎంఏ ముజీబ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం నాంపల్లిలోని టీఎన్జీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయనను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ.. తనను నాల్గవ తరగతి ఉద్యోగుల రాష్ట్ర సహ అధ్యక్షునిగా ఎన్నుకునేందుకు సహకరించిన టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.రాజేందర్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్ హుసేనీలకు కృతజ్ఞతలు తెలిపారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి

లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కోస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్

వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ -నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
10.00, 1.40, 4.15, 7.20, 10.40

INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
9.30, 12.15, 4.30, 7.30, 10.30

PVR పివిఆర్ - బంజారాహిల్స్
10.15, 7.45, 11.00PM

PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
10.00, 1.05, 4.10, 7.15, 10.20

PVR పివిఆర్ -పంజాగుట్ట
10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00

BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
11.30, 1.30, 7.45, 10.45PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
10.00, 4.15, 7.30, 10.30PM

Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి
10.30, 1.20, 4.20, 7.20, 10.10

TIVOLI టివోలి - సికింద్రాబాద్
1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
11.00, 1.45,4.45, 7.45, 10.45PM

ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
10.30, 4.30, 7.20, 10.20PM

Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి
10.15, 1.50, 4.30, 7.15, 10.45

Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
9.45, 1.10, 3.55, 7.55, 10.15

ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్
11.20, 1.20, 4.10, 7.50, 10.00

Cinetown సినీటౌన్ - మియాపూర్
11.00, 6.00, 9.15PM

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్
11.30, 2.30, 6.30, 9.30 PM

ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్
10.30, 1.40, 4.20, 7.30, 10.20PM

MIRAJ CINEMAS మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా
10.45, 1.40, 7.35, 10.15PM

ASIAN M CUBE - అత్తాపూర్
10.45, 1.40, 4.20, 7.35, 10.10PM

తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
11.00, 6.00, 9.15 PM

ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
2.15PM, 9.15 PM

ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్
11.00, 2.00, 6.00, 9.00

మెగా - దిల్‌సుఖ్‌నగర్
11.15, 2.15, 6.15, 9.15

శ్రీరాములు - మూసాపేట్
11.30, 2.30, 6.30, 9.30

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
11.15, 2.15, 6.15, 9.15

SVR'S శివశక్తి - కాప్రా
11.00, 2.00, 6.00, 9.00

భుజంగ - జీడిమెట్ల
11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ
11.15, 2.15, 6.15, 9.15

శ్రీలత - ఆర్.సి.పురం
11.15, 2.15, 6.15, 9.15

శ్రీకృష్ణ - ఉప్పల్
11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మి కళామందిర్ -అల్వాల్
11.30, 2.30, 6.30, 9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
11.00, 2.00, 6.00, 9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ
11.15, 2.15, 6.15, 9.15

సుష్మ - వనస్థలిపురం
11.15, 2.15, 6.15, 9.15

గెలాక్సీ - టోలిచౌకి
11.00, 2.00, 6.00, 9.00

సాయిరంగ - మియాపూర్
11.00, 2.00, 6.00, 9.00

BR హైటెక్ - మాదాపూర్
11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి
11.30, 2.30, 6.30, 9.30

ASIAN స్వప్న 70 - కాటేదాన్
11.15, 2.15, 9.00PM

సంతోష్ - ఇబ్రహీంపట్నం
11.00, 2.00, 6.00, 9.00

SV సినీపార్క్- పటాన్‌చెరు
11.00, 2.00, 6.00, 9.00

వెంకటేశ్వర - మేడ్చల్
11.00, 2.00, 6.00, 9.00

జగదాంబ - ఘట్‌కేసర్
11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్
11.00, 2.00, 6.00, 9.00

వైజయంతి - నాచారం
11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం
11.00, 2.00, 6.00, 9.00

శివరంజని - ఇస్నాపూర్
11.00, 2.00, 6.00, 9.00

జ్యోతి - ఐడిఏ బొల్లారం
11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - అలియాబాద్
11.00, 2.00, 6.00, 9.00

నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దీన్‌దయాల్ అత్యోందయ యోజన పథకంలో భాగంగా మెప్మా, జీహెచ్ఎంసీ, తెలంగాణ ప్రభు త్వం సహకారంతో సాబ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు జనరల్ డ్యూటీ అసిస్టెంట్ (హెల్త్ అసిస్టెంట్స్) కోర్సులో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ కో ఆర్డినేటర్ డి. అనిల్ తెలిపారు. మూడున్నర నెలల పాటు ఈ కోర్సు కొనసాగుతుందని, కోర్సు పూర్తి చేసి ఉత్తీర్ణులైన వారికి ఉద్యోగం కూడా ఇప్పిస్తామని అన్నారు. దిల్‌సుఖ్‌నగర్ చైతన్యపురిలోని స్పేస్ దవాఖానలో జనవరి 10 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని, 18 పైబడి 35 సంవత్సరాల లోపువారు ఫోన్: 9154415322 లో సంప్రదించాలన్నారు.

జిల్లా తహసీల్దార్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా సైదులు

బంజారాహిల్స్, (నమస్తే తెలంగాణ): తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఖైరతాబాద్ మండల తహసీల్దార్ టి.సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా నర్సయ్య, ఉపాధ్యక్షులుగా సుజాత, శైలజ, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సుగుణ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఉచిత కానిస్టేబుల్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

హైదరాబాద్ నగర పోలీస్ విభాగంలో పని చేయడం అదృష్టం

ఈస్ట్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రీ రిక్రూట్‌మెంట్ శిక్షణా కార్యక్రమంలో నగర సీపీ శ్రీనివాసరావు

సుల్తాన్‌బజార్ : పోలీస్ కానిస్టేబుల్‌గా పని చేయాలనుకునే అభ్యర్థుల కోసం తూర్పు మండలం పోలీసుల ఆధ్వర్యంలో నాలుగు నెలల పాటు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు పోలీస్ ఉన్నతాధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగా బుధవారం నుంచి సుమారు 1500 మందికి శిక్షణ ఇచ్చేందుకు అధికారులు లక్ష్యంగా నిర్ణయించగా .. ఇప్పటికే 1322 మంది నిరుద్యోగ అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం కోఠి ఉస్మానియా మెడికల్ కాలేజ్ ఆడిటోరియంలో కానిస్టేబుల్ అభ్యర్థులతో ఏర్పాటు చేసిన ప్రీ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ కార్యక్రమానికి నగర పోలీస్ కమిషనర్ వీవీ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన అనంతరం మాట్లాడారు. ప్రస్తుత డీజీపీ మహేందర్‌రెడ్డి నగర పోలీస్ కమిషనర్‌గా ఉన్న సమయంలో నిరుద్యోగ అభ్యర్థుల కోసం మొదటిసారిగా పశ్చిమ మండలం పరిధిలోని మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్‌లో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పోలీస్‌లో పని చేయాలంటే సహనం, ఓపిక అవసరమన్నారు. ఇంత మందికి ఇండోర్, ఔట్‌డోర్ శిక్షణ ఇవ్వడం సాధారణ విషయం కాదన్నారు. అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చిన భాగ్యకిరణ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ భాగ్యకిరణ్‌ను సీపీ అభినందించారు. దేశంలో ఉన్న పోలీస్ వ్యవస్థలో నగర పోలీస్ వ్యవస్థ మొదటి స్థానంలో ఉందని, ఇది పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నిర్వహించిన సర్వేలలో తేలిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పోలీస్ విభాగంలో పని చేయాలంటే అదృశ్యముండాలి, మేం ఇక్కడ పని చేస్తున్నందుకు గర్వపడుతున్నామని సీపీ అన్నారు. నగర పోలీస్ విభాగంలో కానిస్టేబుల్‌గా పని చేసేందుకు ఇంటర్మీడియట్ అర్హతగా ఉన్నప్పటికీ.. 70 శాతం ఇంజినీరింగ్ చదివిన నిరుద్యోగులు ముందుకు వస్తున్నారన్నారు. మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గత యేడాది శిక్షణ పొందిన వారిలో 250 మంది ఉద్యోగాలు సాధించడం చూస్తే శిక్షణ ఎలా సాగుతుందో ఇట్టే అర్థం అవుతుందన్నారు. నాలుగు నెలల పాటు సాగే ప్రస్తుత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కానిస్టేబుల్ అభ్యర్థుల శిక్షణ కోసం అయ్యే ఖర్చును భరించేందుకు టీఎస్ఎస్‌డీఎం నీతూప్రసాద్ ముందుకు రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేసినందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.



శిక్షణ సమావేశంలో మాట్లాడుతున్న నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాసరావు

క్రమశిక్షణతో పరీక్షలకు సన్నద్ధం కావాలి : డీసీపీ శశిధర్

కానిస్టేబుల్ ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్ వెలువడనుంది. ఇందుకోసం ఇప్పటి నుండే క్రమశిక్షణతో పరీక్షలకు సన్నద్ధం కావాలని తూర్పు మండలం డీసీపీ శశిధర్ రాజు పేర్కొన్నారు. శిక్షణ పొందేవారు డ్రాపౌట్స్‌గా మిగలవద్దని సూచించారు. శిక్షణలో భాగంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తేవాలన్నారు. నాలుగు నెలల పాటు మీకు ఇచ్చే శిక్షణ మీ జీవితాలను మలుపుతిప్పనుందన్నారు. అత్యంత సుశిక్షులతో శిక్షణ ఇస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పుమండలం అదనపు డీసీపీ గోవింద్‌రెడ్డి, సుల్తాన్‌బజార్, కాచిగూడ, మలక్‌పేట్ ఏసీపీలు చక్రవర్తి, నర్సయ్య, శివభాస్కర్, సుల్తాన్ బజార్, అఫ్జల్‌గంజ్, చాదర్‌ఘాట్, మలక్‌పేట్, కాచిగూడ, నల్లకుంట, సైదాబాద్, ఓయూ, అంబర్‌పేట్ పోలీస్‌స్టేషన్లకు చెందిన ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, ఉస్మానియా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణారామయ్య తదితరులు పాల్గొన్నారు.

అనుభవజ్ఞులతో శిక్షణ : భాగ్యకిరణ్

ఎంతో అనుభవజ్ఞులైన వారితో కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని భాగ్యకిరణ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ భాగ్యకిరణ్ అన్నారు. ఇప్పటికే నగరంలోని అన్ని జోన్‌ల పరిధులలో శిక్షణ విజయవంతంగా కొనసాగుతున్నదన్నారు. భారతదేశంలో తెలంగాణ పోలీస్‌కు సముచిత స్థానం ఉందన్నారు. అటువంటి దానిలో భాగస్వాములౌతున్నందుకు గర్వపడాలన్నారు.

భార్యను హత్య చేసిన కేసులో మాజీ కానిస్టేబుల్‌కు జీవితఖైదు

కాచిగూడ : రెండో భార్యను హత్య చేసిన కేసులో మాజీ కానిస్టేబుల్‌కు నాంపల్లిలోని మెట్రోపాలిటన్ సెషన్ జడ్జీ(ఎంఎస్‌జే)జీవితఖైదుతో పాటు రూ.5వేల రూపాయల జరిమాన విధిస్తూ మంగళవారం తీర్పునిచ్చింది. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ కె.సత్యనారాయణ కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లాకు చెందిన రామనాయక్ కుమారుడు భనావత్ వెంకటేశ్వరనాయక్(44) సీఏఆర్ హెడ్‌క్వార్టర్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసి, వివిధ కారణాల వల్ల 2003లో సస్పెండ్ చేశారు. అప్పటి నుంచి నాయక్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఇదే క్రమంలో అతని రెండో భార్య బర్కత్‌పురలో నివాసముంటున్న జమునరాణి(38)కాచిగూడ ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా పనిచేసేది. 2014 జూన్ 1న ఆర్టీసీ విధులకు జమునరాణి వెళ్తుండగా అదే సమయంలో వెంకటేశ్వరనాయక్ కాచిగూడ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న ఆర్టీసీ బస్‌స్టాండ్ సమీపంలో ఆమెను హత్య చేశాడు. కాచిగూడ పోలీసులు ఆతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మూడేళ్ల తరువాత మంగళవారం నాంపల్లిలోని మెట్రోపాలిటన్ సెషన్ జడ్జీ భనావత్ వెంకటేశ్వరనాయక్‌కు జీవితఖైదుతో పాటు రూ.5వేల రూపాయల జరిమాన విధిస్తూ మంగళవారం తీర్పునిచ్చింది.

అంజయ్యనగర్‌లో కాంపౌండరే.. డాక్టర్

పని చేస్తున్న క్లినిక్‌లో డాక్టర్‌నంటూ వైద్యం చేస్తున్న వైనం

అదుపులోకి తీసుకున్న రాయగుర్గం పోలీసులు


క్లినిక్‌లో వైద్యం చేస్తున్న కాంపౌండర్ మహేష్

కొండాపూర్ : డాక్టర్ లేని సమయంలో తానే డాక్టర్ అవతారమెత్తి రోగులకు వైద్యం చేస్తుంటాడు... పేదలు ఎక్కువగా వచ్చే ఈ క్లినిక్‌లో డాక్టర్, కాంపౌండర్‌లు కలిసి రోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు... గతంలో సైతం ఈ క్లినిక్‌పై ఆగరోపణలు రాగా.. ప్రస్తుతం డాక్టర్ లేని సమయంలో తానే డాక్టర్‌నంటూ కాంపౌండర్ రోగులకు వైద్యం చేయడం విశేషం. విషయం తెలుసుకున్న రాయదుర్గం పోలీసులు కాంపౌండర్‌ని అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... కొండాపూర్ డివిజన్ అంజయ్యనగర్‌లో శ్రీసాయి క్లినిక్ ఉంది. అంజయ్యనగర్, సిద్ధిక్‌నగర్‌లు పూర్తిగా బస్తీలు కావడంతో పేదలు ఎక్కువగా ఇక్కడికే వస్తుంటారు. గతంలోను ఈ క్లినిక్‌పై అనేక ఆరోపణలున్నాయి. వైద్యం వికటించిన సంఘటనలపై కేసులు సైతం నమోదయ్యాయి. కాగా.. ఈ క్లినిక్‌లో మహేష్ అనే డిగ్రీ (బీకాం) చదివిన విద్యార్థి కాంపౌండర్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం డాక్టర్ ఊరెళ్ళడంతో వైద్యం కోసం వచ్చిన రోగులకు తానే డాక్టర్‌నంటూ మహేష్ చికిత్స చేయసాగాడు. గత కొంత కాలంగా ఇదే విధంగా మహేష్ డాక్టరునంటూ రోగులకు చికిత్స చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయం కనిపెట్టిన స్థానికులు మీడియాకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకుని మహేష్‌ని ప్రశ్నించగా అసలు విషయం తెలిసింది. దీంతో విషయం తెలుసుకున్న రాయదుర్గం పోలీసులు క్లినిక్‌కు చేరుకుని వైద్యం చేస్తున్న మహేష్‌ని అదుపులోకి తీసుకున్నారు. కాగా కేసు సంబంధించిన వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

కూతురిని ఇనుపకడ్డీతో కాల్చిన తండ్రి


చిన్నారి వైష్ణవి.. ఇన్‌సెట్‌లో కాల్చిన దృశ్యం

అడ్డగుట్ట : నిద్రలో మూత్రం చేస్తుందనే నెపంతో కూతురిని ఇనుప కడ్డీతో తండ్రి కాల్చిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే... అడ్డగుట్ట ఏ సెక్షన్ ప్రాంతానికి చెందిన రాజు(30) కారు డ్రైవర్. ఇతనికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అయితే పెద్ద కుమార్తె వైష్ణవి(8) తుకారాంగేట్‌లోని శ్రీ సాయి విద్యార్థి హైస్కూల్‌లో రెండవ తరగతి చదువుతుంది. అయితే వైష్ణవికి నిద్రలో మూత్రం చేయడం అలవాటు. దీంతో తండ్రి పలుమార్లు అలా చేయకూడదని చెప్పాడు. అయినా ఆమె నిద్రలో మూత్రం చేయడం మానలేదు. దీంతో కోపోద్రిక్తుడైన తండ్రి రాజు భయ పెట్టడానికి గత నెల 31రాత్రి ఇంట్లో ఎవరూలేని సమయంలో ఇనుప కడ్డీతో వైష్ణవిని కాల్చాడు. విషయం తెలుసుకున్న బాలల హక్కుల సంఘం ప్రతినిధులు, స్థానికులు కలిసి బాలల హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు. బాలల హక్కుల సంఘం నుండి స్థానిక పోలీసులకు మంగళవారం సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనాథాశ్రమంలో అధికారుల తనిఖీలు

పిల్లలతో బిచ్చమెత్తిస్తున్నారని నిర్ధారణ

విద్యార్థులను స్టేట్ హోమ్‌కు తరలింపు

వనస్థలిపురం : వనస్థలిపురంలోని గ్రేసియస్ ప్యారడైజ్ ఆశ్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారులు మంగళవారం తనిఖీలు చేశారు. విద్యార్థులతో బిచ్చమెత్తిస్తున్నారన్న ఆరోపణలతో గత వారం వనస్థలిపురంలోని గ్రేసియస్ ప్యారడైజ్ ఆశ్రమంపై కేసు నమోదైన విషయం విధితమే. జిల్లా బాలల పరిరక్షణ అధికారి దేవేంద్ర చారి ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీలు చేపట్టారు. అనంతరం అధికారి వివరాలను వెల్లడించారు. పూర్తి నిబంధనలకు విరుద్ధంగా ఆశ్రమం నడుస్తున్నట్లు తమ పరిశీలనలో వెల్లడయ్యిందన్నారు. నాలుగు తరగతులను ఒకే గదిలో నడుపుతున్నారని, కనీస వసతులు కూడా కల్పించడం లేదన్నారు. ఆశ్రమానికి లైసెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు కూడా లేవని తెలిపారు. రాత్రిపూట ఆశ్రమంలో ఉన్న పిల్లల చేత బిచ్చమెత్తిస్తున్నట్లు నిర్ధారణ జరిగిందన్నారు. దీంతో ఆశ్రమంలో ఉన్న 23మంది బాలికలను నింబోలి అడ్డాలోని ప్రభుత్వ ఆశ్రమానికి, 6మంది బాలురను సైదాబాద్‌లోని హాస్టల్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా పిల్లలను వేధించి అక్రమాలకు పాల్పడిన నిర్వాహకుడు సత్యప్రసాద్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల సంఘం గౌరవ అధ్యక్షుడు అచ్యుత రావు డిమాండ్ చేశారు.


వనస్థలిపురంలోని గ్రేసియస్ ప్యారడైజ్ ఆశ్రమం



హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి: 4వ సబ్ జూనియర్ తెలంగాణ అంతర్ జిల్లా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ బ్రోచర్‌ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ నెల 8వ తేదీ నుంచి 9వ తేదీ వరకు గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి అథ్లెటిక్స్ స్టేడియంలో జరుగునున్న తెలంగాణ అంతర్ జిల్లా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌కు ఏర్పా ట్లు పూర్తియి నట్లు తెలంగాణ అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ కే.రంగారావు వెల్లడించారు.

22 నుంచి డీపీడీ అఖిల భారత బ్యాడ్మింటన్ పోటీలు

కంటోన్మెంట్, (నమస్తే తెలంగాణ): న్యూఢిల్లీ డిఫెన్స్ అకౌంట్స్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి 9వ అఖిల భారత డీపీడీ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు సీడీఏ సికింద్రాబాద్ కంట్రోలర్ టి.రాంబాబు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం సమీపంలోని అర్‌ఆర్‌సీ మైదానంలో ఈ నెల 22వ తేదీ నుంచి 25వ తేదీ వరకు బ్యాడ్మింటన్ పోటీలను నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో దేశం లోని 30 సీడీఏ కార్యాలయాల నుండి 130 మంది నుంచి 140 మంది వరకు ఆటగాళ్లు పాల్గొంటారని తెలిపారు.స్త్రీ, పురుషులకు వేర్వేరుగా పోటీలుంటాయన్నారు. న్యూఢిల్లీకి చెందిన అదనపు కంట్రోలర్ జనరల్ ఆఫ్ డిఫెన్స్ ఎకౌంట్స్ పి.ఎన్. సుకుల్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించనున్నారని తెలిపారు.

5న జిమ్నాస్టిక్స్ జట్టు ఎంపిక

హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి: అంతర్ యూనివర్సిటీ జిమ్నాస్టిక్స్ చాంపియన్ షిప్ పాల్గొనే ఉస్మానియా యూనివర్సిటీ జట్టు ఎంపికను నిర్వహించనున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ ఐయూటీ కార్యదర్శి ప్రొఫెసర్ రాజేశ్ కుమార్ ప్రకటించారు. ఈ సెలక్షన్ ట్రాయిల్స్ ఈ నెల 5వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం ఓయూ టోర్నమెంట్ కార్యదర్శి ప్రొఫెసర్ కె. దీపాల సంప్రదించాలని ఆయన సూచించారు.

25 నుంచి తెలంగాణ ప్రీమియర్ లీగ్

- టీపీఎల్ సీఎండీ మన్నె గోవర్దన్‌రెడ్డి



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న టీపీఎల్ ఛైర్మన్ మన్నె గోవర్ధన్‌రెడ్డి తదితరులు

బంజారాహిల్స్ (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రీమియర్ లీగ్(టీపీఎల్) రెండవ సీజన్ జనవరి 25నుంచి ప్రారంభం కానుంది. మంగళవారం బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని టీపీఎల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీపీఎల్ సీఎండీ మన్నె గోవర్ద్దన్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. గత ఏడాది ప్రారంభమైన టీపీఎల్ మొదటి సీజన్‌కు మంచి ఆదరణ లభించిందని,ఈ యేడాది రెండో సీజన్‌లో 12 జట్లు బరిలోకి దిగనున్నాయన్నారు. తెలంగాణ ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభగలిగిన క్రికెటర్లను గుర్తించి వారికి ప్రోత్సాహం ఇచ్చేందుకు టీపీఎల్‌ను నిర్వహిస్తున్నామన్నారు.టీపీఎల్ రెండో సీజన్‌కు మాజీ భారత క్రికెట్ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారని ,ఫిబ్రవరి 4దాకా టీపీఎల్ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీపీఎల్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీఎల్ సీఈఓ కుమార్‌రాజా, ఆర్ ఎస్‌ఆర్ ఇన్‌ఫోటెక్ రాజశేఖర్ రెడ్డి,మంజీరా గ్రూప్ డైరెక్టర్ వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను గౌరవిస్తూ సేవలందిద్దాం

- వన్ సిటీ వన్ లా ను అమలు చేయాలి..

- సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్‌ను సందర్శించిన డీజీపీ మహేందర్‌రెడ్డి

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: ప్రజలను గౌరవించి వారికి సేవలను అందించాలని డీజీపీ మహేందర్‌రెడ్డి పోలీసు అధికారులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన సైబరాబాద్ పోలీసు కమిషనర్ కార్యా లయాన్ని సందర్శించారు. ఆ తర్వాత గచ్చిబౌలీలోని సైబరాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయంలో సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్‌కు చెందిన ఎస్‌హెచ్‌ఓ, ఆ పై స్థాయి అధికారులు, పోలీసు కమిషనర్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులను గందరగోళానికి గురి చేయకుంబా వారికి న్యా యం అందిం చేందుకు అధికారులందరూ పని చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో వారిని కించపర్చొద్దన్నారు. భయపెట్టవద్దన్నారు. నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను ఓపికగా విని పరిష్కారానికి చట్టపరమైన మార్గాన్ని కల్పించాలన్నారు. ప్రజల మనోభావాలను దెబ్బతీయొద్దని, అధికారులు వారి దగ్గర డబ్బులు ఆశించొద్దని డీజీపీ మహేందర్‌రెడ్డి వివరించారు. హైదరాబాద్ నగరం తెలంగాణకు గుండె కాయ లాంటిదన్నారు. సైబరాబాద్ ఐటీ ఇండస్ట్రీలకు ఆయువు పట్టని, దీంతో అధికారులందరూ శాంతి భద్రతలకు ప్రాధాన్యమివ్వాలన్నారు. ట్రై కమిషనరేట్ (సైబరాబాద్, రాచకొండ, హైదరాబా)లలో ఒకే విధమైన పోలీసింగ్ ఉండాలన్నారు. ఒకే సిటీ ఒకే చట్టం ఉండాలన్నారు. టీం వర్క్‌తో అందరూ కలిసి మెలిసి పని చేసి దేశంలో నెంబర్‌వన్‌గా ఉన్న ప్రతిష్టను



సమావేశంలో మాట్లాడుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి

మరింతగా పెంచాలన్నారు. వ్యవస్థీకృత నేరాల నివారణపై దృష్టి సారిం చాలన్నారు. 2018లో టెక్నికల్ పోలీసింగ్ వైపు దృష్టి సారించి రాష్ట్ర పోలీసుల లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడానికి టీఎస్ యాప్‌ను అభివృద్ధి చేశామన్నారు. 2018 సంవత్సరాన్ని ఇయర్ ఆఫ్ టెక్నాలజీ సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసుగా డీజీపీ ప్రకటించారు. నేరాలు జరిగే ప్రాంతాలకు జియో ట్యాగింగ్ చేయడంతో పాటు టీఎస్ కాప్స్ యాప్‌లో నేరగాళ్ళ ఫోటోలను భద్రపర్చాలన్నారు. గ్రేట్ పీపుల్ డోంట్ డూ డిఫరెంట్ థింగ్స్– థే డూ థింగ్స్ డిఫరెంట్లీ. వంటి మాటలను చెప్పి డీజీపీ మహేందర్‌రెడ్డి సిబ్బందిలో చైతన్యం కలిగించారు. సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని సిబ్బంది అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్‌లు సందీప్ శాండిల్య, మహేష్ భగవత్, జాయింట్ సీపీలు షానవాజ్ ఖాసీం, తరుణ్ జోషి, డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.



గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ



మేషం : పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. మీ తోబుట్టువుల సహాయ, సహకారాలు అవసరమవుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. మీ తొందరపాటు కారణంగా ఏదైనా వస్తువును పోగొట్టుకునే అవకాశముంది. మానసికంగా కృంగి పోకుండా ధైర్యం గా అడుగేయటం మంచిది. ఉద్యోగంలో ఉన్నతి సాధిస్తారు



వృషభం :వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగ విషయంలోవిదేశీయానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. గృహ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు.



మిథునం : మీ కుటుంబ సభ్యులతో కానీ, జీవిత భాగస్వామితో కానీ వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలకు తావివ్వకండి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. అనారోగ్యం కారణంగా బాధపడతారు.



కర్కాటకం : మీ పై అధికారులతో కానీ, సహోద్యోగుల తో కానీ, స్నేహ పూర్వకంగా మెలగటం మంచిది. అనుకోని వివాదాలు జరిగే అవకాశముంటుంది. కోపానికి, ఆవేశానికి తావివ్వకండి. వాద వివాదాలకు దూరంగా ఉండండి. శివారాధన మేలు చేస్తుంది.



సింహం : మీ జీవిత భాగస్వామితో ఆనందంగా గడుపుతారు. మీ పిల్లలు మీ ఆనందాన్ని రెట్టింపు చేస్తారు. ప్రయాణం కానీ, దేవాలయ సందర్శన కానీ చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో అనుకూల ఫలితాలుంటాయి.



కన్య : ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు చేయటానికి అనుకూలంగా ఉంటుంది. వాటిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. అలాగే ఉద్యోగంలో మీ పనికి మంచి గుర్తింపు వస్తుంది. ప్రయాణాలకు సాధారణ దినం.



తుల : డబ్బు విషయంలో సామాన్యంగా ఉం టుంది. అవసరానికి తగిన డబ్బు లభించక పోవటం కానీ, పెట్టుబడుల కారణంగా నష్టపోవటం కానీ జరగవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనువైన దినం కాదు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.




వృశ్చికం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. కుటుంబ సభ్యులు, బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. లక్ష్యాలను చేరుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి



ధనుస్సు : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకా యిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొనీ డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త వింటారు. ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది.



మకరం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి.. విజయం మీ స్వంతమవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి గురయ్యే అవకాశముంటుంది.



కుంభం : ఈ రోజు దూర ప్రదేశం నుంచి ఒక శుభ వార్త వింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పై అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణం చేసే అవకాశముంటుంది. బంధువులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

మీనం : ఈ రోజు ఆరోగ్యం విషయంలో కొంచెం శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధ మైన సమస్యలు కానీ, ఎలర్జీ బారిన కానీ పడే అవకాశముంటుంది. అలాగే మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్ అవుతారు. ఆర్థిక విషయాలలో కూడా కొంత జాగ్రత్త అవసరం. డబ్బు ఎక్కువ దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకండి



సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

సంస్కృతి ఉట్టిపడే చిత్రాలు

450 మీటర్ల మేర దట్టమైన రంగురంగుల చెట్లు

ఆకర్షణీయమైన బొమ్మలతో కనువిందు

అండర్‌పాస్ బ్రిడ్జిలు, మెట్రో పిల్లర్‌లకు ఇరువైపులా పెయింటింగ్ వేసిన కళాకారులు

మాదాపూర్, డిసెంబర్ 2 : ప్రకృతి రమణీయతకు అద్దంపట్టేలా పెయింటింగ్‌లతో అండర్‌పాస్ బ్రిడ్జిలను తీర్చిదిద్దారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అండర్‌పాస్ బ్రిడ్జిలు, మెట్రో పిల్లర్‌లకు ఇరువైపులా కళాకారులు తమ నైపుణ్యంతో ప్రకృతి అందాలను రూపుదిద్దారు. మాదాపూర్‌లోని 450 మీటర్ల మేర ఏర్పాటు చేసిన అండర్‌పాస్ బ్రిడ్జికి ఇరువైపులా సందర్శకులను కనువిందు చేసేలా చిత్రాలను వేశారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా రంగురంగుల బొమ్మలు కనువిందు చేస్తున్నాయి. అండర్‌పాస్ బ్రిడ్జికి ఇరువైపులా దట్టమైనటువంటి రంగురంగుల చెట్లను వేశారు. మెట్రో పిల్లర్‌లకు ఇరువైపులా రానుపోను ప్రయాణికులకు కనువిందు చేసేలా నెమలి, చిలుక, జింక, బతుకమ్మ, తంగేడుపూలు, పులి, ఐటీ కారిడార్‌ను ప్రతిబింబించే విధంగా కంప్యూటర్ నమూనాలను సైతం పిల్లర్‌లపై ఆకర్షణీయంగా చిత్రీకరించారు.



అండర్‌పాస్ బ్రిడ్జికి ఇరువైపులా ప్రకృతి అందాలతో కనువిందు చేస్తున్న పెయింటింగ్



తెలంగాణ సంస్కృతి ఉట్టిపడే బతుకమ్మ చిత్రం

తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా చిత్రాలు



పెయింటింగ్ వేయడం చిన్నప్పటి నుంచే అలవాటు. గతంలో చాలా చిత్రాలను వేశాను. పేయింటింగ్‌లను వేసేందుకు చాలా అవకాశాలు వచ్చాయి. తరతరాలుగా పేయింటింగ్‌లను వేయడం వృత్తిగా మారింది. మెట్రో పిల్లర్‌లపై చిత్రాలను వేశాను. ఇందులో నెమలి, పులి, బతుకమ్మ, తంగేడుపూలు, కంప్యూటర్ నమూనాల చిత్రాలను వేశాను. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా చిత్రాలను వేయడం అంటే ఇష్టం. - **రఘు, పేయింటర్**

చిత్రాలు ఆకర్శణీయంగా ఉన్నాయి



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా చిత్రాలు దర్శనమిస్తున్నాయి. అండర్‌పాస్ బ్రిడ్జికి ఇరువైపులా ప్రకృతి రమణీయతకు అద్దం పట్టేలా చిత్రాలు ఉన్నాయి. దట్టమైన చెట్లు, జింక బొమ్మలతో రానుపోను పాదాచారులను, ప్రయాణికులను ఆకట్టుకుంటున్నాయి. పిల్లర్‌లపై వేసిన చిత్రాలు తెలంగాణ సంస్కృతిని కళ్లకు కట్టినట్లుగా కనువిందు చేస్తున్నాయి. - **రాజు, మాదాపూర్**

టీటీడీలో సిల్క్, కాటన్ ఎక్స్‌పో ప్రారంభం



వస్త్ర ప్రదర్శనను ప్రారంభిస్తున్న నటులు రవీంద్రరెడ్డి, విష్ణురెడ్డి

హిమాయత్‌నగర్,జనవరి2: రంగు రంగుల చీరలు, విభిన్న రకాల డిజైన్లతో రూపొందించిన వస్త్రాల ప్రదర్శన మంగళవారం హిమాయత్‌నగర్‌లోని టీటీడీ కల్యాణ మండపంలో ప్రారంభ మైంది. సంక్రాంతి పండుగను పురస్కరిం చుకుని క్రాఫ్ట్ వీవర్స్ ఆధ్వర్యంలో సిల్క్, కాటన్ ఎక్స్‌పో పేరిట ఏర్పాటైనా వస్త్ర ప్రదర్శనను టాలీవుడు నటులు రవీంద్రరెడ్డి,విష్ణురెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ ప్రదర్శన 13 వరకు కొనసాగుతుందని నిర్వాహకుడు అక్బర్‌అలీ తెలిపారు.

వాటా చెల్లింపులో తగాదా

- ఓ వ్యక్తిపై మరో వ్యక్తి దాడి.
- పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు.. పరారీలో నిందితులు

బేగంపేట : ఆస్తిని విక్రయించగా వచ్చిన లాభాల్లో సమానంగా వాటా చెల్లించాలన్నందుకు ఓ వ్యక్తి మరో వ్యక్తిపై దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన మంగళవారం రాత్రి మహంకాళి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు బాధితుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పద్మారావునగర్‌కు చెందిన విజయ్ తనతో పాటు తన స్నేహితుడైన కృష్ణతో కలిసి స్థిరాస్థుల విక్రయ వ్యాపారం నిర్వహిస్తుంటారు. ఇటీవల ఖార్ఖానకు చెందిన తేలుకుంట సతీష్‌గుప్తా అనే వ్యక్తితో కలిసి బంజారాహిల్స్‌కు చెందిన ఓ స్థిరాస్థిని విక్రయించారు.అందులో 8లక్షలు లాభం వచ్చింది. అందులో సమానంగా వాటాలు తీసుకోవాలని విజయ్, కృష్ణలు కోరారు. అయితే ఆ ఆస్తీపై తాను వాసవినగర్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రుణం ఇప్పించానని అందుకు మేనేజర్‌కు 80వేలు లంచం ఇవ్వాలని తన వాటాతో కలిపి మూడు లక్షలు తీసుకున్నాడు. అయితే బ్యాంకులో వీరు విచారించగా అక్కడ డబ్బు ఇవ్వనట్టుగా తేలింది. వచ్చిన ఆదాయంలో సమానంగా వాటా పంచాలని విజయ్, కృష్ణలు కోరారు. దీంతో కోపం పెంచుకున్న సతీష్‌గుప్తా మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో పాన్‌బజార్‌లో విజయ్ నిర్వహిస్తున్న షాపు వద్దకు వచ్చి మరో ఇద్దరి వ్యక్తులతో కలిసి దాడి చేశాడు. గాయాల పాలైన విజయ్‌ను చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి ప్రచార రథయాత్ర

హిమాయత్‌నగర్: సమాజంలోని బహుజనులను ఏకం చేసి వారిలో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ఏప్రిల్ 28వ తేదీ వరకు ప్రచార రథయాత్ర నిర్వహిస్తున్నట్లు పూలే-అంబేద్కర్ జాతర రాష్ట్ర స్టీరింగ్ కమిటీఛైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్‌గౌడ్‌లు తెలిపారు.మంగళవారం హిమాయత్‌నగర్‌లోని బీసీ భవన్‌లో ఆ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే-అంబేద్కర్ ఆలోచన విధానంను ముందుకు తీసుకువెళ్లి సమ సమాజ స్థాపన నిర్మాణం కోసం ఈ రథయాత్ర ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నుంచి నేడు ఈ రథయాత్ర ప్రారంభమవుతోందని, బహుజనులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బసవతారకం క్యాన్సర్ దవాఖానలో నూతన సంవత్సర వేడుకలు



చిన్నారులతో కలిసి కేక కట్ చేస్తున్న బాలకృష్ణ

(బంజారాహిల్స్,నమస్తే తెలంగాణ): బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ దవాఖానలో నూతన సంవత్సర వేడుకలు మంగళవారం నిర్వహించారు. దవాఖానలో క్యాన్సర్ బాధిత చిన్నారులతో కలిసి దవాఖాన చైర్మన్ నందమూరి బాలకృష్ణ కేక్ కట్ చేశారు. ప్రతి యేటా క్యాన్సర్ బాధిత చిన్నారులతో న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోడం ఆనవాయితీగా వస్తుందని అని బాలకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో దవాఖాన సీఈఓ ఆర్‌వీ.ప్రభాకర్‌రావు, మెడికల్ డైరెక్టర్ డా.టీఎస్.రావు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయండి



జలమండలి జీఎం రఘుతో కలిసి సమీక్షా సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ విజయా రెడ్డి

ఖైరతాబాద్: ఖైరతాబాద్ నియోజకవర్గంలో తమ శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని కార్పొరేటర్ పి. విజయా రెడి, జలమండలి జీఎం రఘును కోరారు. మంగళవారం జలమండలిలో అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో కార్పొరేటర్ పాల్గొని పలు సివరేజీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. డివిజన్ సివరేజీ సమస్య శాశ్వత పరిష్కారం కోసం రూ.43లక్షలతో ఎస్టీపీ లైను పనులకు క్లియరెన్స్ ఇవ్వాలని కార్పొరేటర్ కోరారు. చీఫ్ ఇంజినీర్ స్పందిస్తూ పైపులైను వేస్తున్న సైట్‌కు వచ్చి పరిశీలించి క్లియరెన్స్ ఇస్తానని చెప్పారు. అలాగే సెన్సేషన్ థియేటర్ వద్ద జరుగుతున్న సివరేజీ లైనుకు లక్ష్మీనగర్ నుంచి లైను అందులో కలుపాలని, ఇందిరానగర్ కాలనీ వద్దగల్ల రాంపాల్ గల్లీలో సివరేజీ సమస్య ఉందని కార్పొరేటర్ జీఎం వివరించగా, సంయుక్తంగా పరిశీలించి నెల రోజుల్లో పరిష్కరిస్తామని జీఎం రఘు తెలిపారు.

హలో.. నమస్తే
HELLO NAMASTHE

నియోజకవర్గ పరిధిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా...? అధికారులు స్పందించడం లేదా? మీ ప్రాంతంలో నిత్యం జరిగే సంఘటనలు సమస్యలు మా దృష్టికి తీసుకురండి. వాటి పరిష్కారానికి 'నమస్తే తెలంగాణ' చొరవ చూపుతుంది. మీరు ఫోన్ కానీ వాట్సప్ కాని చేయాల్సిన మా నెంబర్లు.

బంజారాహిల్స్	మల్లికార్జున్ రెడ్డి	91827 77659
ఖైరతాబాద్	ఆరుణ్	87904 69357
హిమాయత్‌నగర్	రాజు	90100 33316

నాటక రచయిత సి.ఎస్.రావుకు సన్మానం



రవీంద్రభారతి : ప్రముఖ నాటక రచయిత సి.ఎస్.రావు సహస్రచంద్ర దర్శన మహోత్సవ సందర్భంగా ప్రత్యేక సంచికను వెలువరించారు. రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో కిన్నెర ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా.కె.వి.రమణాచారి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక సంచిక ఆవిష్కరించారు. దూరదర్శన్ పూర్వ డైరెక్టర్ డా.పాలకుర్తి మధుసూదన రావు అధ్యక్షతన జరిగిన సభలో శాంతా బయోటెక్నిక్స్ అధినేత డా.కె.ఐ.వరప్రసాద్ రెడ్డి ,రచయిత డా.వి.కొండలరావు, రంగస్థల ప్రముఖులు డా.దుగ్గిరాల సోమేశ్వరరావు, డి.ఎస్.దీక్షిత్,డా.వోలేటి పార్వతీశం తదితరులు అతిథులుగా పాల్గొని అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సి.ఎస్.రావును ఘనంగా సత్కరించారు. కిన్నెర కార్యదర్శి మద్దాళి రఘురామ్ పాల్గొన్నారు.

'పాటకు పట్టా భిషేకం'



రవీంద్రభారతి: రవీంద్రభారతిలో మంగళవారం రాత్రి వంశీ ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో 'పాటకు పట్టాభిషేకం' శీర్షికన నిర్వహించిన కార్యక్రమంలో తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య ముఖ్య అతిథిగా పాల్గొని 86వ ప్రాయంలో కూడ పాటలను ఆలపిస్తున్న కాటూరి శివరామకృష్ణను అభినందించారు. వంశీ రామరాజు అధ్యక్షతన జరిగిన సభలో లయన్ ఎ.విజయకుమార్ అతిథిగా పాల్గొని అభినందనలు తెలియజేశారు. మొట్టమొదటి సారి 16 మంది గాయనీమణులతో 'పాటకు పట్టాభిషేకం' చేయిస్తున్న కాటూరి శివరామకృష్ణను ఘనంగా సత్కరించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. రికార్డు ప్రతినిధులు బి.నరేందర్ గౌడ్, స్వర్ణశ్రీ పాల్గొన్నారు. వంశీ కార్యదర్శి సుంకరపల్లి శైలజ సమన్వయబాధ్యతలు నిర్వర్తించారు.

'సగం తెగిన చంద్రుడు' పుస్తకావిష్కరణ



చిక్కడపల్లి: అమృత ఫౌండేషన్ కవయిత్రి డాక్టర్ యశోద పెనుబాల రచించిన 'సగం తెగిన చంద్రుడు'(కవిత్వం)పుస్తకావిష్కరణ సభ కార్యక్రమం మంగళవారం సాయంత్ర సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ కవి,తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి,కేంద్ర సాహిత్య అకాడమి ఆవార్డు గ్రహీత డాక్టర్ ఎన్.గోపి ఆవిష్కరించారు.ప్రముఖ కవి బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నేటి నిజం ఎడిటర్ బైస దేవదాస్,కవయిత్రి రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి,కవయిత్రి సి.హెచ్.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



ప్రగతి భవన్‌లో పీఆర్‌టీయూ-టీఎస్ డైరీని ఆవిష్కరిస్తున్న సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్, జగదీశ్‌రెడ్డి

తెలంగాణ ఉద్యమంలో
జానపద కళాకారులది కీలక పాత్ర

మండలి చైర్మన్ కె.స్వామి గౌడ్ -5500 మంది కళాకారులకు ప్రమాదభీమా కార్డుల పంపిణీ

రవీంద్రభారతి నమస్తే తెలంగాణ : తెలంగాణ ఉద్యమంలో జానపద కళాకారులు కీలకమైన పాత్ర పోషించారని శాసన మండలి చైర్మన్ కె.స్వామిగౌడ్ అన్నారు. రవీంద్రభారతిలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల ప్రతినిధుల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో గతంలో జానపద కళారూపాలకు విశేష ఆదరణ ఉండేదన్నారు. జానపద కళారూపాల ప్రదర్శన ఆయా జిల్లాలలో నిర్వహిస్తే ఆ ప్రాంత కళాకారులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా.కె.వి.రమణాచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జానపద కళాకారులకు పెద్ద పీట వేస్తుందన్నారు. తెల్ల రెషన్ కార్డు ఉన్న జానపద కళాకారులందరికి ఆరోగ్యశ్రీ కార్డులు అందించటం జరుగుతుందన్నారు. జానపద కళాకారులు సంఘం అధ్యక్షులు వంగా శ్రీనివాస్‌గౌడ్ స్వాగతం పలుకుతూ పలు డిమాండ్‌లను ప్రస్తావించారు. కళాకారులందరికీ తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందించాలి. బస్సు రైలు ప్రయాణంలో రాయి తీ కల్పించాలి. తెల్లరేషన్ కార్డులతో పాటు ఆరోగ్య కార్డులు అందించాలి. కోటాతో నిమిత్తం లేకుండా 55 సంవత్సరాలు నిండిన ప్రతిజానపద కళాకారుడికి 3000/-రూపాయల పింఛన్ ఇవ్వాలి. ప్రభుత్వ ప్రచార కార్యక్రమాల్లో జానపద కళాకారులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జానపద కళాకారులు సంఘం ఆధ్వర్యంలో , మంది జానపద కళాకారులకు ప్రమాదభీమా కార్డులను అందించారు. సంఘం అధ్యక్షులు వంగా శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి సుంచలింగయ్య, మేకల నారాయణ,మహిళా నాయకురాలు స్నేహలతా మురళి, కవిత, రాష్ట్రంలోని 31 జిల్లాల,500 మండలాల జానపద కళాకారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంప్రదాయ డప్పు విన్యాసం తో పాటు పలువురు జానపద కళాకారులు ఆలపించిన గీతాలు ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించాయి.



కళాసుబ్బారావు కళా వేదికలో యెల్లా అభిషేక్ మృదంగ విన్యాసం విశేషంగా అలరించింది. కార్యక్రమంలో అభిషేక్ తాతగారు ప్రఖ్యాత మృదంగ విద్వాంసులు పద్మశ్రీ డాక్టర్ యెల్లా వెంకటేశ్వరరావు, విన్నకోట మురళీకృష్ణ, గానసభ అధ్యక్షుడు కళాజనార్ధనమూర్తిలు పాల్గొన్నారు.

-త్యాగరాయగానసభ



కవిత్వానికి కాలాన్ని నడిపించే శక్తి ఉందని సత్తా చాటిన కవి శ్రీశ్రీ-అని తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుడు, కవి జూలూరు గౌరీ శంకర్ అన్నా రు. గానసభలో శ్రీశ్రీ జయంతి సభ ను వై.రాజేంద్రప్రసాద్ నిర్వహించాడు. శ్రీశ్రీ కవిత్వాన్ని చదివి యువతరం ఫిదా కావాలని జూలూరు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తూప్రాన్ గురుకుల పాఠశాల విద్యా ర్థులు ప్రదర్శించిన తెలంగాణ వైతాళికులు రూపకం అలరించింది.

-త్యాగరాయగానసభ

'24 గంటల విద్యుత్'పై విమర్శలు హాస్యాస్పదం

కొదండరాం ఆరోపణలను ఖండించిన టీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్‌గౌడ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్‌గౌడ్

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 2: విద్యుత్ సమస్య నుంచి రైతులకు శాశ్వత విముక్తి కల్పించాలనే ఒక గొప్ప సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్‌ను అందిస్తుంటే దానిపై కోదండరాం అర్ధరహిత విమర్శలు చేయడం హాస్యాస్పదమని టీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండగాని కిరణ్‌గౌడ్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ గెస్ట్‌హౌజ్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిరణ్‌గౌడ్ మాట్లాడుతూ.. దేశంలోనే తొలిసారిగా వ్యవసాయరంగానికి నిరంతర విద్యుత్ ఉచితంగా అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ నిర్ణయాన్ని పార్టీలకతీతంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు హర్షిస్తుంటే కోదండరాం మాత్రం అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు కరెంటు కోసం ఉద్యమిస్తుంటే కాల్చిచంపిన చరిత్ర ఉన్న టీడీపీ, కాంగ్రెస్ పార్టీల మార్గదర్శకత్వంలో వాస్తవదూరమైన విమర్శలు చేయడం దారుణమన్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే ఎజెండాగా పెట్టుకుని అవాస్తవాలు ప్రచారం చేసే ప్రయత్నం చేయడం ఆయన దివాళాకోరు రాజకీయానికి నిదర్శమని ఎద్దేవా చేశారు. కేవలం స్వార్థ రాజకీయ లబ్ధి కోసమే బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి లేని కోదండరాం కొలువుల కొట్లాట పేరుతో సభ నిర్వహించి, వేదికపై కేవలం రాజకీయ నిరుద్యోగులకు మాట్లాడే అవకాశం ఇచ్చారని గుర్తు చేశారు. సభలో ఏ ఒక్క నిరుద్యోగి, విద్యార్థి నాయకులకు మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం ఆయన వైఖరీకి నిదర్శనమని అన్నారు. కోదండరాం మాటలను తెలంగాణ ప్రజలు విశ్వసించే స్థితిలో లేరని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమకారుడిగా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిన కోదండరాం తన విలువను దిగజార్చుకోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నాయకులు శ్రీమన్, మనోహర్, వీరేందర్, ప్రదీప్, వీరబాబు, రామకృష్ణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు



ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్వీనాయకులు

తార్నాక, జనవరి2: ఉద్యమ కారులకు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పెద్దపీట వేస్తున్నారని తెలంగాణ విద్యార్థి విభాగం(టీఆర్ఎస్వీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోతి విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయంపై మేరకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఉద్యమ కారుడు, తెలంగాణ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ప్రకటించారు. దీని పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోతి విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో విద్యార్థి నాయకత్వం నుండి రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుల వరకు అంచెలంచలుగా ఎదుగుతూ పార్టీకి అహర్నిషలు కృషి చేసిన వారికి సీఎం కేసీఆర్ తగిన స్థానాన్ని కల్పిస్తున్నారన్నారు. ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి, సీఎం కేసీఆర్‌కు, రాష్ట్ర భారీనీటిపారుదల శాఖమంత్రి తన్నీరు హరీష్ రావుకు వెన్నంటూ ఉంటూ యావత్ విద్యార్థి లోకాన్ని ఏకం చేసిన ఘనత ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు ఉందన్నారు. ఇలాంటి ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీకి అంకితాభావంతో పని చేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు వస్తుందనే దానిపై ప్రస్తుతం కార్యకర్తలు, నాయకులు పనితీరును సీఎం కేసీఆర్ గుర్తు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు క్యాదాసి రవి, ఎల్లాగౌడ్, వెంకట్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



అడ్డగుట్ట, జనవరి 2: అడ్డగుట్ట బీ సెక్షన్‌లో జరుగుతున్న డ్రైనేజీ పైపులైన్ పనులను మంగళవారం స్థానిక టిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు హంసరాజు, సత్తయ్య గౌడ్, జలమండలి సూపర్‌వైజర్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై

ప్రజలకు అవగాహన కల్పించాలి :డీఎంసీ



సర్కిల్ కార్యాలయంలో సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయిస్తున్న డిప్యూటీ కమిషనర్ రవికుమార్

సికింద్రాబాద్, జనవరి2 (నమస్తేతెలంగాణ): పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజలకు జీహెచ్ఎంసీ సిబ్బంది తగిన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ అన్నారు. సర్కిల్ కార్యాలయంలో సిబ్బందితో అత్యవసరంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో సిబ్బంది చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు. చాలాచోట్ల కొందరివల్ల అపరిశుభ్ర వాతావరణం నెలకొంటుందని అన్నారు. ఎక్కడపడితే అక్కడ మూత్ర విసర్జన చేయడం, చెత్తనే వేయడం, ఉమ్మివేయడం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి వాటిని నివారించడం పట్ల అధికారులు తగిత శ్రద్ధవహించాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులతో ఇందుకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.

పాతనేరస్తుడు అరెస్టు.. నగదు, బంగారం స్వాధీనం



రమేశ్

సీతాఫల్‌మండి, జనవరి2: పాతనేరస్తులను అరెస్టు చేసి నగదును స్వాధీనం చేసుకున్న సంఘటన చిలకలగూడ పోలీస్ స్టేషన్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ ఓల్డ్‌జైల్‌ఖాణాకు చెందిన ఎస్.రమేష్(30) పదవ తరగతి వరకు చదివి క్యాటరింగ్ పనులు చేస్తుంటాడు. జల్సాలకు అలవాటు పడి సులభవంగా డబ్బులు సంపాదించాలని దొంగతనాలకు ప్రవృత్తిగా ఎంచుకున్నాడు. బేగంపేట, గోపాలపురం పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో పలు దొంగతనాలు చేసి పోలీసులకు చిక్కిన్నట్టు చిక్కాడు. జైలు శిక్షను అనుభవించి బెయిల్‌పై విడదల అయ్యాడు. అయినా రమేష్‌లో మార్పు రాలేదు. ఇటీవల చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మహ్మద్‌గూడకు చెందిన సురేశ్ అనే వ్యక్తి ఇంట్లో చొరబడి 50 వేల నగదు చోరీ చేశాడు. భాదితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాగా చోరీకి పాల్పడింది పాత నేరస్తుడే అని గుర్తించారు. సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి పరిసరా ప్రాంతాల్లో మంగళవారం ఉదయం అనుమానాస్పదంగా తిరుగుతున్న రమేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పలు దొంగతనాలపై రమేష్‌ను విచారిస్తుండగా మహ్మద్‌గూడతో పాటు నవంబర్ నెలలో లాలాగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడిన్నట్లు తెలిపారు. మూడు తులాల బంగారు ఆభరాణాలు, 50 వేల నగదు స్వాదీనం చేసుకొని, రమేష్‌ను రిమాండ్‌కు తరలించిన్నట్లు డీఎస్ఐ వెంకటాద్రి తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



టీఆర్ఎస్ సికింద్రాబాద్ నియోజకవర్గం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటైన క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి టి. పద్మారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమ, మల్లారి అనిల్, మున్నూరు చందు, ఆర్. రాంబాబు, మహిళా నేతలు పాల్గొన్నారు.
– సికింద్రాబాద్

కారుణ్య వెల్ఫేర్ సొసైటీ

క్యాలెండర్, వెబ్ సైట్ ఆవిష్కరణ



రామాలయంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ క్యాలెండర్, వెబ్‌సైట్‌లను ఆవిష్కరిస్తున్న నాయకులు

సీతాఫల్‌మండి, జనవరి2: సీతాఫల్‌మండి రామలింగేశ్వర స్వామి ఆలయంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ నూతన సంవత్సర 2018క్యాలెండర్,వెబ్ సైట్‌లను మంగళవారం ప్రముఖ న్యూమరాలజిస్టు డాక్టర్ ముదిగొండ గోపాల కృష్ణ ఆవిష్కరించారు. సీతాఫల్‌మండి రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రముఖ న్యూమరాలజిస్టు డాక్టర్ ముదిగొండ.గోపాల కృష్ణ,మదన్‌మోహనచారిలు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. నాయకులతో కలసి వెబ్‌సైట్‌తో పాటు 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ కోశాధికారి తోబుల విష్ణు, వ్యవస్థాపక కార్యదర్శి తోబుల వీణాసరస్వతి, నాయకులు బాలాజీ, పింకి, లలిత, సరోజ, రాణి, అరుణ, శ్యామల, కాంతమ్మ, ప్రవీన్ పాల్గొన్నారు.

దత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న జస్టిస్ చంద్రకుమార్, మహిళలు

తార్నాక, జనవరి2: దత్తాత్రేయ స్వామి పుష్పపౌర్ణమిని పురస్కరించుకొని తార్నాకలోని హనుమాన్‌నగర్‌లో ఉన్న దత్తాత్రేయస్వామి దేవాలయంలో మంగళవారం ఆత్మీయ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఆత్మీయ నిర్మళమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానాలు, ప్రత్యేక పుష్పాలకంరణతో పాటు పూజల్లో రిటైర్డు జడ్జీ, జస్టీస్ చంద్రకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు.

నాలా నిర్మాణ పనులు ఆలస్యం

- నెలలు గడుస్తున్నా పూర్తికాని వైనం
- ఇబ్బందుల్లో వాహనదారులు, పాదాచారులు
- 31వ బస్టాండ్‌లో నిత్యం ట్రాఫిక్ జాం..



సికింద్రాబాద్ 31వ బస్టాండ్‌లో నత్తనడకన కొనసాగుతున్న నాలా నిర్మాణ పనులు

మారేడ్‌పల్లి, జనవరి 2: సికింద్రాబాద్ 31వ బస్టాండ్ వద్ద వర్షపు నీరు వెళ్లే నాలా నిర్మాణ పనులు నత్తనడకన కొన సాగుతుండడంతో.. ఇటు వాహనదారులు, అటు పాదచా రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు నెలల క్రితం సుమారు రూ.50 లక్షల వ్యయంతో జీహెచ్ఎంసీ అధికారులు నాలా నిర్మాణ పనులను ప్రారంభించారు. నిర్మాణ పనుల్లో భాగంగా 31వ బస్టాండ్ సమీపంలో రోడ్డు మధ్యలో పెద్ద గుంతను తీయడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గుతున్నదని స్థానికులు వాపోతు న్నారు. ఒకవైపు బస్టాండ్‌లో పదుల సంఖ్యలో బస్సుల నిలుపుదల, మరోవైపు ఆటోలు, ద్విచక్రవాహనాలు బస్టాండ్ పక్క నుంచే రాకపోకలు సాగిస్తుండడంతో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

శిథిలావస్థకు చేరుకున్న వర్షపు నీటి నాలా..

సికింద్రాబాద్ 31వ బస్టాండ్ వద్ద ఉన్న నాలా పూర్తిగా శిథి లావస్థకు చేరుకోవడంతో.. నిర్మాణ పనుల్లో కొంత ఆలస్యం అవుతున్నదని జీహెచ్ఎంసీ అధికారులు చెబుతు న్నారు. నాలా పాత నిర్మాణ కట్టడాలను తొలగించి.. నూత నంగా నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉందని, దీనికి తోడు భూమి లోపల ఉన్న పైప్‌లైన్‌ల నుంచి నీరు రావడంతో నిర్మాణ పనులకు కొంత ఆటంకం కలుగుతున్నది. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో పనులు ప్రారంభించి రెండు నెలలు అవుతున్నప్పటికీ నేటికీ నిర్మాణ పనులు ప్రారంభిం చకపోవడంతో.. వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



ట్రాన్స్‌ఫార్మర్ పక్కన నుంచి రాకపోకలు సాగిస్తున్న పాదాచారులు

నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి..

వర్షపు నీటి నాలా నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. నిత్యం రద్దీగా ఉంటే ఈ ప్రాంతంలో నడి రోడ్డుపై పెద్ద గుంత తీయడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నదని, గుంత అతి సమీపంలోనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పక్కన నుంచి పాదాచారులు రాకపోకలు సాగిస్తున్నారు.

త్వరలో పనులు పూర్తి చేస్తాం



సికింద్రాబాద్ 31వ బస్టాండ్ వద్ద వర్షపు నీరు వెళ్లే నాలా నిర్మాణ పను లను త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. నిర్మాణ పనుల్లో కొంత ఆలస్యం అయినది వాస్తవమే.. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరి ష్కరిస్తాం. ఈ నిర్మాణ పనులు పూర్తి అయితే వర్షపు నీరు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

– ఆకుల రూప, కార్పొరేటర్

క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి



క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి టి. పద్మారావు

మారేడ్‌పల్లి, జనవరి 2: కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జె. రామకృష్ణ రూపొందించిన 2018–క్యాలెండర్‌ను రాష్ట్ర మంత్రి టి. పద్మారావు మంగ ళవారం ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో కంటోన్మెంట్ బో ర్డులో చేపట్టిన పలు అభివృద్ధి పనులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ కంటోన్మెంట్‌లో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతూ.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పనుల వివరాలతో క్యాలెం డర్ తయారు చేశారు. ఈ సందర్భంగా మంత్రి టి. పద్మారావు బోర్డు ఉపా ధ్యక్షుడు జే. రామకృష్ణను అభినందించారు. ఈ సందర్భంగా కంటోన్మెం ట్‌లో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి పద్మా రావుకు కంటోన్మెంట్ పాలక మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు పాండుయాదవ్, లోకనాథం, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, మాజీ బోర్డు సభ్యులు వెంకట్‌రావు, ప్రభా కర్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తా: జేఎమ్మార్



కార్యక్రమంలో మాట్లాడుతున్న మహేశ్వర్‌రెడ్డి

కంటోన్మెంట్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): క్రైస్తవుల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని కంటోన్మెంట్ బోర్డు ఒకటో వార్డు సభ్యుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి(జేఎమ్మార్) అన్నారు. నూతన సంవత్సరాన్ని పుర స్కరించుకొని ఫెయిత్ హోం మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మంగళవారం బోయి న్‌పల్లి ప్లే గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇటీ వల జరిగిన క్రిస్మస్ వేడుకల సందర్భంగా కొత్త బట్టలు, డిన్నర్‌ను ఏర్పాటు చేసిందన్నారు. అదేవిధంగా క్రైస్తవులు రాష్ట్రంలో శాంతియుత పాలన కోసం జీసెస్‌ను ప్రార్థించాలని సూచించారు. కార్యక్రమంలో పాస్టర్ జీవ రత్నం తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి



మారేడ్‌పల్లి, జనవరి 2: అనా రోగ్యంతో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చో టు చేసు కుంది. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం....కేవెల్లరి బ్యారక్ రైల్వే స్టేషన్ 1వ ప్లాట్ ఫారం పై మంగళవారం ఉదయం గుర్తు తె లియని వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరు కొని మృతదేహాన్ని స్వాధీ నం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుని వయసు సుమారు 40 సంవత్సరాలు ఉంటాయని, ఒంటి పై నీలి రంగు టిషర్టు ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు బిక్షాటన చేసే వ్యక్తిగా ప్రాథమిక విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. మృతుని సంబంధీకులు ఏవరైనా ఉంటే సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

క్రీడాకారులకు ప్రభుత్వ చేయూత: జంపన



జంపనప్రతాప్‌ను సత్కరిస్తున్న మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మర్రి లక్ష్మన్‌రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): క్రీడాకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ అన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ప్రతినిధులు బోయిన్‌పల్లి లోని తన నివాసం జంపనప్రతాప్‌ను కలిశారు. 2017, మార్చిలో రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి టి.పద్మా రావు ద్వారా మేడ్చల్ జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్‌కు స్పోర్ట్స్ కిట్స్, ట్రాక్ సూట్స్ కోసం రూ.1.50 లక్షలు మంజూరు చేయించినందుకు ప్రతాప్‌కు అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలి పారు. అట్టి ప్రోత్సహంతోనే మలేసియన్ ఓపెన్‌మీట్–2017లో అథ్లెట్లు పాల్గొని మార్చ్–ఫాస్ట్‌లో మొదటి బహుమతి గెలుపొందినట్లు వారన్నారు. దీంతో తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకంగా రూ.5.70 లక్షలు మంజూరు చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు మర్రి లక్ష్మన్‌రెడ్డి తెలిపారు.భవిష్య త్తులో మాస్టర్స్ అథ్లెట్లకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని ప్రతాప్‌ను కోరారు. ఈ సందర్భంగా ప్రతా ప్‌ను శాలువాతో సత్కరించి, పూలబొకే అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మర్రి లక్ష్మన్‌రెడ్డి, విజయలక్ష్మి, వివేకానందగౌడ్, అంజిరెడ్డి, బండి శ్రీనివాస్, మునిరాజ్ ఉన్నారు.

సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు

మారేడ్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను నియమించి నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బోయిన్ పల్లి మార్కెట్ యార్డు డైరెక్టర్ మహంకాళి శర్విన్ ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తున్నారని తెలి పారు. ఇందులో భాగంగా తనను కూడా ఉద్యమకారుడిగా గుర్తించి నామినేటెడ్ ఇవ్వడం జరిగింద న్నారు.

మంత్రికి అభినందనలు తెలిపిన కురుమ సంఘం నాయకులు



మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను సత్కరిస్తున్న కంటోన్మెంట్ కురుమ సంఘం నాయకులు

మారేడ్‌పల్లి, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమ యాదవ భవన నిర్మా ణానికి రూ.10 కోట్లతో, 10 ఎకరాల స్థలాన్ని కేటాయించి, సీఎం కేసీఆర్, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లు శంకుస్థాపన చేయడంతో.. మంగళ వారం కంటోన్మెంట్ కురుమ సంఘం సభ్యులు మంత్రి తలసాని శ్రీనివా స్‌యాదవ్‌కు పూలగుచ్ఛాన్ని అందజేసి సన్మానం చేశారు. కంటోన్మెంట్ కురుమ సంఘం వైస్ ప్రెసిడెంట్ పెద్దాల నర్సింహ, సభ్యులు జి. బిక్షపతి, అశోక్, సాయిలు, మల్లేష్, లింగము తదితరులు ఉన్నారు.



హెచ్ఎండీఏ ఉద్యోగులు మంగళవారం తార్నాక సంస్థ ప్రధాన కార్యాల యంలో కమిషనర్ చిరంజీవులును కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్లానింగ్ డైరెక్టర్ పురు షోత్తం రెడ్డి, సీఏవో శరత్ చంద్ర, విజిలెన్స్ విభాగం డీఎస్పీ పి. రహమాన్, ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కృష్ణమూర్తి, కుమార స్వామి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

– సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

సంస్కృతి ఉట్టిపడే చిత్రాలు

450 మీటర్ల మేర దట్టమైన రంగురంగుల చెట్లు

ఆకర్శణీయమైన బొమ్మలతో కనువిందు

అండర్‌పాస్ బ్రిడ్జిలు, మెట్రో పిల్లర్‌లకు ఇరువైపులా పెయింటింగ్ వేసిన కళాకారులు

మాదాపూర్, డిసెంబర్ 2 : ప్రకృతి రమణీయతకు అద్దంపట్టేలా పెయింటింగ్‌లతో అండర్‌పాస్ బ్రిడ్జిలను తీర్చిదిద్దారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అండర్‌పాస్ బ్రిడ్జిలు, మెట్రో పిల్లర్‌లకు ఇరువైపులా కళాకారులు తమ నైపుణ్యంతో ప్రకృతి అందాలను రూపుదిద్దారు. మాదాపూర్‌లోని 450 మీటర్ల మేర ఏర్పాటు చేసిన అండర్‌పాస్ బ్రిడ్జికి ఇరువైపులా సందర్శకులను కనువిందు చేసేలా చిత్రాలను వేశారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా రంగురంగుల బొమ్మలు కనువిందు చేస్తున్నాయి. అండర్‌పాస్ బ్రిడ్జికి ఇరువైపులా దట్టమైనటువంటి రంగురంగుల చెట్లను వేశారు. మెట్రో పిల్లర్‌లకు ఇరువైపులా రానుపోను ప్రయాణికులకు కనువిందు చేసేలా నెమలి, చిలుక, జింక, బతుకమ్మ, తంగేడుపూలు, పులి, ఐటీ కారిడార్‌ను ప్రతిబింబించే విధంగా కంప్యూటర్ నమూనాలను సైతం పిల్లర్‌లపై ఆకర్శణీయంగా చిత్రీకరించారు.



అండర్‌పాస్ బ్రిడ్జికి ఇరువైపులా ప్రకృతి అందాలతో కనువిందు చేస్తున్న పెయింటింగ్



తెలంగాణ సంస్కృతి ఉట్టిపడే బతుకమ్మ చిత్రం

తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా చిత్రాలు



పియింటింగ్ వేయడం చిన్నప్పటి నుంచే అలవాటు. గతంలో చాలా చిత్రాలను వేశాను. పేయింటింగ్‌లను వేసేందుకు చాలా అవకాశాలు వచ్చాయి. తరతరాలుగా పేయింటింగ్‌లను వేయడం వృత్తిగా మారింది. మెట్రో పిల్లర్‌లపై చిత్రాలను వేశాను. ఇందులో నెమలి, పులి, బతుకమ్మ, తంగేడుపూలు, కంప్యూటర్ నమూనాల చిత్రాలను వేశాను. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా చిత్రాలను వేయడం అంటే ఇష్టం. **- రఘు, పేయింటర్**

చిత్రాలు ఆకర్శణీయంగా ఉన్నాయి



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా చిత్రాలు దర్శనమిస్తున్నాయి. అండర్‌పాస్ బ్రిడ్జికి ఇరువైపులా ప్రకృతి రమణీయతకు అద్దం పట్టేలా చిత్రాలు ఉన్నాయి. దట్టమైన చెట్లు, జింక బొమ్మలతో రానుపోను పాదాచారులను, ప్రయాణికులను ఆకట్టుకుంటున్నాయి. పిల్లర్‌లపై వేసిన చిత్రాలు తెలంగాణ సంస్కృతిని కళ్లకు కట్టినట్లుగా కనువిందు చేస్తున్నాయి. **- రాజు, మాదాపూర్**

వాటా చెల్లింపులో తగాదా

◆ వ్యక్తిపై మరో వ్యక్తి దాడి

◆ కేసు నమోదు.. పరారీలో నిందితులు

బేగంపేట : ఆస్తిని విక్రయించగా వచ్చిన లాభాల్లో సమానంగా వాటా చెల్లించాలన్నందుకు ఓ వ్యక్తి మరో వ్యక్తిపై దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన మంగళవారం రాత్రి మహంకాళి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు బాధితుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పద్మారావునగర్‌కు చెం దిన విజయ్ తనతో పాటు తన స్నేహితుడైన కృష్ణతో కలిసి స్థిరాస్థుల విక్రయ వ్యాపారం నిర్వహిస్తుంటారు. ఇటీవల ఖార్ఖానకు చెందిన తేలుకుంట సతీష్‌గుప్తా అనే వ్యక్తితో కలిసి బంజారాహిల్స్‌కు చెందిన ఓ స్థిరాస్థిని విక్రయించారు. అందులో 8లక్షలు లాభం వచ్చింది. అందులో సమానంగా వాటాలు తీసుకోవాలని విజయ్, కృష్ణలు కోరారు. అయితే ఆ ఆస్తిపై తాను వాసవినగర్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రుణం ఇప్పించానని అందుకు మేనేజర్‌కు 80వేలు లంచం ఇవ్వాలని తన వాటాతో కలిపి మూడు లక్షలు తీసుకున్నాడు. అయితే బ్యాంకులో వీరు విచారించగా అక్కడ డబ్బు ఇవ్వనట్టుగా తేలింది. వచ్చిన ఆదాయంలో సమానంగా వాటా పంచాలని విజయ్, కృష్ణలు కోరారు. దీంతో కోపం పెంచుకున్న సతీష్‌గుప్తా మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో పాన్‌బజార్‌లో విజయ్ నిర్వహిస్తున్న షాపు వద్దకు వచ్చి మరో ఇద్దరి వ్యక్తులతో కలిసి దాడి చేశాడు. గాయాల పాలైన విజయ్‌ను చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయండి



జలమండలి జీఎం రఘుతో సమీక్షా సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ విజయా రెడ్డి

ఖైరతాబాద్: ఖైరతాబాద్ నియోజకవర్గంలోత మ శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని కార్పొరేటర్ పి. విజయా రెడి, జలమండలి జీఎం రఘును కోరారు. మంగళవారం జలమండలిలో అధికారులతో జరిగిన స మీక్షా సమావేశంలో కార్పొరేటర్ పాల్గొని పలు సివరేజీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చా రు. డివిజన్ సివరేజీ సమస్య శాశ్వత పరిష్కారం కోసం రూ.43లక్షలతో ఎస్టీపీ లైను పనులకు క్లియరెన్స్ ఇవ్వాలని కార్పొరేటర్ కోరారు. చీఫ్ ఇంజినీర్ స్పందిస్తూ పైపులైను వేస్తున్న సైట్‌కు వచ్చి పరిశీలించి క్లియరెన్స్ ఇస్తానని చెప్పారు. సెన్సేషన్ థియేటర్ వద్ద జరుగుతున్న సివరేజీ లైనుకు లక్ష్మీనగర్ నుంచి లైను అందులో కలుపాలని కార్పొరేటర్ జీఎం వివరించగా, సంయుక్తంగా పరిశీలించి నెల రోజుల్లో పరిష్కరిస్తామని జీఎం రఘు తెలిపారు.

సెయింట్ పీటర్స్ హైస్కూల్‌కు

బ్రిటీష్ కౌన్సిల్ ఐఎస్‌ఏ అవార్డు



బ్రిటీష్ కౌన్సిల్ డైరెక్టర్ మీక్కీ బార్కెర్ చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న సెయింట్ పీటర్స్ పాఠశాల యజమాన్యం

కంటోన్మెంట్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): బోయిన్‌పల్లి సెయింట్ పీటర్స్ హైస్కూల్‌కు అరుదైన గౌరవం దక్కింది. విద్యావిధానంలో అంతర్జాతీయ ప్రమాణాలకుగాను బ్రిటిష్ కౌన్సిల్ అందజేసే ప్రతిష్టాత్మకమైన ఇంటర్నేషనల్ స్కూల్ అవార్డు (ఐఎస్ఏ)అవార్డును సొంతం చేసుకుంది. సెయింట్ పీటర్స్ విద్యా సంస్థ అంతర్జాతీయ స్థాయిలో సృజనాత్మక, అనుభవపూర్వక, సహకార విలువలపై అంతర్జాతీయ విద్యా ప్రాజెక్టులను తమ విద్యాబోధనలో పొందుపరిచారు. ఇలా మెక్సికో, థాయిలాండ్, ఇటలీ, పెరు, సింగపూర్, పోలాండ్, బ్రెజిల్, హిలీంగో, బోర్నెయో, యూఎస్ఏ, యూకే, ఆస్ట్రేలియా ఐర్లాండ్, జపాన్ తదితర ప్రపంచ దేశాలపై పలు పరిశోధనలు చేయడమే కాకుండా భారత్‌ను ఆ దేశాలతో పోల్చి అన్నింటా ముందడుగు వేయడానికి కావాల్సిన మెళకువలను గ్రహించారు. దీంతో యూకేలో ఇటీవల జరిగిన కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ బ్రిటీష్ కౌన్సిల్‌చే ఇంటర్నేషనల్ స్కూల్ అవార్డును దక్కించుకుందని సంస్థ డైరెక్టర్ టి.అరుణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ కారస్పాండెంట్ టి.ఎ.రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులలో అంతర్జాతీయ ఆలోచనా శక్తి పెరిగి మేటి ప్రపంచ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

కంటోన్మెంట్ ఎల్ ఈడీమయం

కంటోన్మెంట్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): కంటోన్మెంట్ ప్రాంతం ఎల్ ఈడీ లైట్లతో దగదగలాడనుంది. బోర్డు పరిధిలో విధీదీపాల నిర్వహణలో అధికార యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యుత్ వినియోగాన్ని ఆదా చేసే లక్ష్యంతో ఎనర్జీ ఎఫీషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్(ఈఈఎస్ఎల్)కు ఎల్ఈడీ లైట్ల బాధ్యతలను అప్పగించేందుకు బోర్డు నిర్ణయం తీసుకున్నట్లు సీఈఓ ఎస్వీఆర్ చంద్రశేఖర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కంటోన్మెంట్ ప్రాంతంలోని 10వేల హై ప్రెషర్ సోడియం వేపర్(హెచ్‌పీఎస్‌వీ) వీధిదీపాల స్థానంలో ఎల్ఈడీలుగా మార్చనున్నట్లు తెలిపారు. కేంద్ర ఇందనశాఖ, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫీషియెన్సీ(బీఈఈ) ఆధ్వర్యంలో ఏర్పాటైనా ఈఈఎస్ఎల్‌కు ఈ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం కంటోన్మెంట్ బోర్డు, ఈఈఎస్ఎల్ అధికారుల మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఏడేళ్ల పాటు కంటోన్మెంట్‌లో ఎల్ఈడి విధిదీపాల ఏర్పాటు నిర్వహణ బాధ్యతలను పూర్తిగా ఈఈఎస్ఎల్ సొంతం. ఎనర్జీ సర్వీసెస్ కంపెనీ(ఈఎస్‌సీఓ) పేరిట ఎల్ఈడి లైట్ల ఏర్పాటుతో ఆదా అయ్యే విద్యుత్ బిల్లుల మొత్తాన్నే పెట్టుబడిగా మార్చే పథకాన్ని ఈఈఎస్ఎల్ అమలు చేస్తోంది. దీంతో తాజాగా కంటోన్మెంట్‌లో ఏర్పాటు చేసే ఎల్ఈడీల భారం బోర్డుపై ఏ మాత్రం ఉండదని ప్రాజెక్ట్ నిర్వహణాధికారి రాజ్‌కుమార్ పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఈ పాటికే ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు ప్రాజెక్టు మొదలైందన్నారు. కంటోన్మెంట్‌లో ఫిబ్రవరి నెలాఖరునాటికి ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు పూర్తవుతుందని అధికారులు పేర్కొన్నారు. కంటోన్మెంట్ సీఈఓ ఎస్వీఆర్ చంద్రశేఖర్, బోర్డు ఉపాధ్యక్షుడు జె.రామకృష్ణ, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఈఈఎస్ఎల్ కంపెనీ సౌత్‌జోన్ హెడ్ సావిత్రిసింగ్ ఇతర ప్రతినిధులు ఈ అవగాహన ఒప్పందంలో పాల్గొన్నారు.



సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి దేవాలయంలో మంగళవారం పౌర్ణమిని పురస్కరించుకోని ఆలయ ప్రాంగణంలో చండీ హోమం నిర్వహించారు. ఈ క్రమంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈవో అన్నపూర్ణ భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లను చేశారు.

- బేగంపేట

మలక్‌పేట

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి



ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి

సైదాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని సంహిత కాలేజ్‌లో పీఆర్టీయూఎస్ హైదరాబాద్ జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు టి.తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యను ప్రటిష్టపర్చుటకు ఉధ్యాయులు పని చేయాలని, అదే విధంగా ఉప్యాధ్యాయుల సమస్యలు పరిష్కరించటానికి నిరంతరం శక్తివంచనలేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, పరిష్కార దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పి.సరోత్తమ్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.చెన్న కేశవరెడ్డిలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కోసం ప్రభుత్వం ఎంతోగానో కృషి చేస్తుందన్నారు. అనంతరం నూతన సంవత్సర క్యాలండర్, డైరీ ఆవిష్కరణతో పాటు 400 మంది ఉపాధ్యాయులకు ఐడీ కార్డులను ఎమ్మెల్సీలు కాటేపల్లి జనార్దన్‌రెడ్డి, పూల రవీందర్ చేతుల మీదుగా ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి బి. మధుసూదన్ రెడ్డి ప్రవేశపెట్టిన నివేదికను సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. పీఆర్టీయూ నాయకులు ప్రశాంత్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా పీర్టీయూ నాయకులు ఫిజికల్ డైరెక్టర్ తిరుపతిరెడ్డి, సైదాబాద్ మండల పీఆర్టీయూ అధ్యక్షుడు మందడి వెంకట్‌రెడ్డి, పీఆర్టీయూ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి


మలక్‌పేట బి-బ్లాక్ పార్కులోని వాల్వు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ స్వర్ణలతారెడ్డి

సైదాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : డివిజన్‌లో పరిధిలో మంచినీటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి జలమండలి అధికారులకు సూచించారు. మంగళవారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని మలక్‌పేట బి-బ్లాక్ పార్క్‌లోని మెయిన్ జంక్షన్ వద్ద ఉన్న వాల్వు సమస్యలను ఆమె ఆస్మాన్‌ఘడ్ జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా పార్కులోని వాల్వు ద్వారా మంచినీరు లీకేజి కావడంతో వృథాగా పోతున్నాయని, జంక్షన్ వాల్వు పనులకు మరమ్మతులు చేయడం ద్వారా వృథా నీటిని అరికట్టవచ్చన్నారు. డివిజన్ పరిధిలో అనేక ప్రాంతాల్లో మంచి నీటి పైప్‌లైన్ల ద్వారా లీకేజీలు ఏర్పడి మంచినీళ్లు రోడ్ల వెంట పోతున్నాయని, వాటిని అరికట్టడానికి అవసమైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. అపేక కాలనీల్లో నెలకొన్న మంచినీటి ఇబ్బందులను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్మాన్‌ఘడ్ జలమండలి మేనేజర్ ఎం.వంశీభరత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మనోహార్, సుభాషిణి, మహబూబ్, రాజు తదితరులు పాల్గొన్నారు.


ఆశా వర్కర్లు గర్భిణుల వివరాలను ఎప్పటకప్పుడు తెలుసుకుని వారికి వైద్య సహాయం అందే విధంగా చూడాలని జాంబాగ్ యూపీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర జబీరున్నీసా సూచించారు. చాదర్‌ఘాట్


మలక్‌పేట : సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా టీచర్ సెలవుదినంగా ప్రకటించాలని, అధికారికంగా నిర్వహించాలని కోరుతూ తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక(టీ మాస్) సభ్యులు మంగళవారం సైదాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ వంశీకి వినతిపత్రం సమర్పించారు. టీ మాస్ కన్వీనర్ బి. కనకయ్య, కో కన్వీనర్ ఎం.బాలు నాయక్, సభ్యులు రఘు, దేవయ్య, జంగయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఆటోలో మర్చిపోయిన బ్యాగు తిరిగి అప్పగింత


సొత్తును బాధితురాలికి అప్పగిస్తున్న మలక్‌పేట డీఐ గుజ్జ రమేష్

మలక్‌పేట, జనవరి 2 : కోచింగ్‌కోసమని నగరానికి వచ్చిన ఓ విద్యార్థిని డబ్బులున్న బ్యాగును ఆటోలో మరిచి దిగిపోయి పోలీసులకు ఫిర్యాదు చేయగా, బ్యాగును తీసుకున్న ఆటోడ్రైవర్ పోలీసులకు అప్పగించకపోవడంతో సీసీ పుటేజీల ఆధారంగా ఆటోడ్రైవర్‌ను పట్టుకున్న పోలీసులు బ్యాగును అందులోని సొత్తును రికవరీ చేసి బాధితురాలికి అప్పగించారు. వివరాల్లోకి వెళితే తాండూరు వికారాబాద్ జిల్లా బండప్పబావి ప్రాంతానికి చెందిన విద్యార్థిని కె.అపూర్వ(16) ఇంటర్ పూర్తిచేసి ఎంసెట్ కోచింగ్ కోసం మరో ఇద్దరు స్నేహితురాళ్లతో కలిసి గతనెల 31న ఎంఎంటీఎస్ రైళ్లో మలక్‌పేట స్టేషన్‌కు చేరుకున్నారు. రైల్వేస్టేషన్‌లో దిగిన ముగ్గురు దిల్‌సుఖ్‌నగర్ గడ్డిఅన్నారంలోని హాస్టల్‌కు వెళ్లేందుకుని ఆటోను కిరాయి మాట్లాడుకొని ఎక్కారు. బ్యాగులను ఆటోలో పెట్టిన వారు హాస్టల్‌వద్ద దిగారు. అయితే రూ.33,500లతో పాటు స్టడీ మెరీటియల్, డ్రెస్సులున్న బ్యాగులు ఆటోలోనే మరిచిపోయి దిగిన అపూర్వ వెంటనే మలక్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ పుటేజీల ఆధారంగా ఆటోను గుర్తించిన పోలీసులు ఆటో డ్రైవర్ గురుపులవత్ కృష్ణా వద్దనుంచి బ్యాగును అందులోని వస్తువులు, డబ్బును రికవరీచేసిన మలక్‌పేట డీఐ గుజ్జ రమేష్, డీఎస్ఐ శివశంకర్‌లు మంగళవారం సాయంత్రం బాధితురాలికి అప్పగించారు.

క్యాట్ ఒలంపియాడ్‌లో సత్తాచాటిన శ్రీచైతన్య విద్యార్థులు


ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మలక్‌పేట, జనవరి 2 : దేశ వ్యాప్తంగా 28 నవంబర్ 2017న నిర్వహించిన నాలెడ్జ్ అప్టిట్యూడ్ టెస్ట్ (క్యాట్)లో దిల్‌సుఖ్‌నగర్ శ్రీచైతన్య విద్యార్థులు సత్తాచాటారు. ఈ పరీక్షలో 15 మంది విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి రెండో దశకు ఎంపికైనట్లు దిల్‌సుఖ్‌నగర్ ఏజీఎం సతీష్‌గారు తెలిపారు. ఈ సందర్భంగా ఏజీఎం సతీష్ మాట్లాడుతూ ఇలాంటి పరీక్షలు విద్యార్థుల మేథో నైపుణ్యాన్ని పెంపొందించడానికి దోహదపడుతాయన్నారు. ప్రిన్సిపాల్ శ్రీమతి ఉమా, జోన్‌ల డీన్ ప్రవీణ్, రీజనల్ డీన్ వెంకట్‌రెడ్డి, 'సి' బ్యాచ్ ఇన్‌చార్జి సత్యం రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీచర్‌తో అసభ్యకరంగా ప్రవర్తించిన పీఈటీ అరెస్టు

చాదర్‌ఘాట్, జనవరి 2 : మహిళా టీచర్ పట్ల పీఈటీ టీచర్ అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్‌నగర్ పాతమలక్‌పేటలో నివాసముండే యువతి(20) అదే ప్రాంతంలోని శ్రీ సాయి గ్రామర్ స్కూల్‌లో మూడు నెలల క్రితం టీచర్‌గా చేరింది. ఇదే పాఠశాలలో అంబర్‌పేట గోల్నాక ప్రాంతానికి చెందిన శ్రీకాంత్ పీఈటీగా పని చేస్తున్నాడు. గత నెల రోజుల నుంచి మహిళా టీచర్ పట్ల పీఈటీ అసభ్యకరంగా ప్రవర్తిస్తుండడంతో మంగళవారం బాధితురాలు చాదర్‌ఘాట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితున్ని అరెస్టు చేసినట్లు వారు తెలిపారు.

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : విద్యుత్ మరమ్మతుల కారణంగా బుధవారం ఆస్మాన్‌ఘడ్ సబ్‌డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సీబీడీఏడీఈ పాపయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ మలక్‌పేట జడ్జెస్ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు వాణీ కాలేజ్, ఎం.ఎస్. జూనియర్ కాలేజ్, సోహెల్ హోటల్, జమునా టవర్స్, సిటీ టవర్స్, హైదరాబాద్ కిడ్నీ సెంటర్, ఇండో యుఎస్ దవాఖాన, తిరుమల టవర్స్ తదితర ప్రాంతాల్లో నిలిపివేస్తున్నారు. అదేవిధంగా 11కేవీ పూర్ణోదయ కాలనీ ఫీడర్ పరిధిలో పూర్ణోదయ కాలనీ, పూర్ణోదయ కాలనీ పార్క్, అయ్యంగార్ బెకరీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

19 నుంచి 25 వరకు బాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు

మలక్‌పేట, జనవరి 2 : దిల్‌సుఖ్‌నగర్ షటిల్ ప్లేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్‌బీహెచ్ కాలనీలోని షటిల్‌కోర్టు (జీహెచ్‌ఎంసీ ప్లే గ్రౌండ్) గ్రౌండ్‌లో ఈ నెల 19 నుంచి 25 వరకు 13వ ఇన్విటేషనల్ రిపబ్లిక్ డే బాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ గౌరవ చైర్మన్ సామ ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షుడు కరెడ్ల శ్రీనివాస్‌రావులు తెలిపారు. మంగళవారం ఎస్‌బీహెచ్ కాలనీలోని షటిల్‌కోర్టు గ్రౌండ్‌లో టోర్నమెంట్ నిర్వాహకులతో కలిసి టోర్నమెంట్ బ్రోచర్‌ను విడుదలచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19 ప్లస్, 35 ప్లస్, 45 ప్లస్ వయస్సు కలిగిన (నాన్ మెడలిస్టిక్) క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈ నెల 16లోపుగా వారి పేర్లను నమోదు చేయించుకోవాలని తెలిపారు. డిసిప్లీనరీ కమిటీ చైర్మన్ ఎం.లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చాణక్య, సంయుక్త కార్యదర్శి స్వామిగౌడ్, కోశాధికారి శ్రీనివాసగుప్తా, చీఫ్ కోఆర్డినేటర్ పి.కృష్ణారెడ్డి, కో ఆర్డినేటర్ దేవిడి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇతర వివరాలకు, పేర్ల నమోదుకు 9866331280, 9393288866 నంబర్లను సంప్రదించాలని వారు పేర్కొన్నారు.

రేపు సైదాబాద్‌కు చిన్నజీయర్‌స్వామి రాక

సైదాబాద్ (నమస్తే తెలంగాణ) : అంధుల అక్షర ప్రదాత డాక్టర్ లూయిా బ్రెయిలీ 209వ జయంతి పురస్కరించుకుని గురువారం సైదాబాద్ డివిజన్‌లోని ఎస్‌బీహెచ్-బి కాలనీలోని శ్రీకోదండ రామాలయానికి త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి, అహోబిళ మఠం జీయర్‌స్వామిలు రానున్నారని సైదాబాద్ ఎస్‌బీహెచ్ బ్యాంక్ కాలనీల సమన్వయకర్త రావికంటి శ్రీనివాస్ గుప్త ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు శంషాబాద్ నేత్రాలయ విద్యాలయం వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొని నేత్రదానంపై అవగాహన కల్పిస్తారని, అదే విధంగా సైదాబాద్ కాలనీలోని రామాలయం నుంచి ఎస్‌బీహెచ్- బి కాలనీలోని శ్రీకోదండ రామాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం కోదండరామాలయంలో సంస్కృతిక కార్యక్రమాలతోపాటు రామానుజ చిన్నజీయర్ స్వామి మంగళ శాసనాలుంటాయని, భక్తులు పాల్గొనాల్సిందిగా ఆయన పేర్కొన్నారు.

అంబర్‌పేట

ntnews.com nthyd.com

బర్కత్‌పుర హౌజింగ్ బోర్డు పార్కులో కిట్టీ పార్టీ



కిట్టీ పార్టీలో పాల్గొన్న మహిళలు

కాచిగూడ,జనవరి 2: కాచిగూడ డివిజన్‌లోని బర్కత్‌పుర హౌజింగ్ బోర్డు కాలనీ పార్కులో మహిళా వాకర్స్, యోగా మహిళలు మంగళవారం కిట్టీ పార్టీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కిట్టీ పార్టీలో వందకుపైగా మహిళలు సభ్యులుగా ఉన్నారు. పార్కులోని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఒకరికొకరు తమ కష్ట సుఖాలను పలు పంచుకున్నారు. అనంతరం మహిళలు అంత్యాక్షరి, తంబోల గేమ్‌లలో చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉషా, గాయత్రి, దేవిరెడ్డి విజితారెడ్డి, భారతమ్మ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- కార్పొరేటర్ ఎక్కాల చైతన్యాకన్నా



చెత్త వేయడానికి జాలి డబ్బాలను ఏర్పాటు చేస్తున్న కార్పొరేటర్ ఎక్కాల చైతన్యాకన్నా తదితరులు

కాచిగూడ, జనవరి 2: చెత్త రహిత డివిజన్‌గా కాచిగూడను తీర్చిదిద్దడానికి రాజకీయాలకు అతీతంగా స్థానిక ప్రజలందరు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వాములు కావాలని కాచిగూడ కార్పొరేటర్ ఎక్కాల చైతన్యాకన్నా పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బర్కత్‌పుర లింగంపల్లి పార్క్, అంజయ్య పార్కులలో శుభ్రం చేసిన చెత్తను పార్కులోనే వేయకుండా స్వచ్ఛతను పాటించడానికి పార్కులలో ప్రత్యేకంగా డబ్బాలను మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా ఇంటింటికి వచ్చే చెత్తరిక్షాలలో వేసి పరిశుభ్రతను పాటించాలని ఆమె కోరారు. కాచిగూడ డివిజన్ చెత్త రహిత డివిజన్‌గా తీర్చిదిద్దడానికి బస్తీ, కాలనీ ప్రజలు సహకరించాలని, డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చెసుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని, బహిరంగ ప్రదేశ్లలో చెత్తను వేయరాదని ఆమె సూచించారు. స్వచ్ఛత విషయంలో పభుత్వం అత్యంత చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని, భావితరాలకు దారి చూపలనే ఉద్దేశంతో స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో కాచిగూడ టీఆర్‌ఎస్ ఇన్‌చార్జీ ఎక్కాల కన్నా, ఏఎంహెచ్‌వో హేమలత, ఏఈ ఫరీద్, మున్నా సింగ్, నగేందర్‌బాబ్జీ, శేషు, కిట్టు, గుప్తనాయుడు, సునీత, లావణ్య, వాణి, అంజమ్మ, ప్రియ, అలివేలు పాల్గొన్నారు.

హలో.. నమస్తే

HELLO NAMASTHE

నియోజకవర్గ పరిధిలో అధికారులు స్పందించడం లేదా? మీ ప్రాంతంలో నిత్యం జరిగే సంఘటనలు సమస్యలు మా దృష్టికి తీసుకురండి. వాటి పరిష్కారానికి 'నమస్తే తెలంగాణ' చొరవ చూపుతుంది. మీరు ఫోన్ కానీ వాట్సప్ కానీ చేయాల్సిన మా నెంబర్లు.

బాగ్‌అంబర్‌పేట/నల్లకుంట

వర్కాల కృష్ణ 9391396698

గోల్నాక/అంబర్‌పేట

రమణ్‌రాజు 9949152838

కాచిగూడ

రమేశ్ 9390671601

మంత్రి తలసానికి కృతజ్ఞతలు తెలిపిన గొల్ల, కురుమ నాయకులు



అంబర్‌పేట, జనవరి 2 (నమస్తే తెలంగాణ): దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా నగరంలో గొల్ల, కురుమల భవన్‌కు శంకుస్థాపన చేసిన నేపథ్యంలో ఆసంఘం నాయకులు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి తమ కృతజ్ఞతలు తెలిపారు. గొల్ల, కురుమల సంఘం నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, కృష్ణ, సి.రవీందర్ తదితరులు ఉన్నారు.

'డాక్టర్ ఓడితల విశ్వనాథ్ సేవలు చిరస్మరణీయం'

అంబర్‌పేట, జనవరి 2 (నమస్తే తెలంగాణ): విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు, బ్రహ్మణ సమాజ అగ్రనాయకుడు ఓడితల విశ్వనాద్‌రావ్ (76) ఆకస్మిక మరణం యావత్ బ్రాహ్మణ సమాజానికి తీరని లోటని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.సురేష్ చందర్‌రావ్ అన్నారు. నల్లకుంటలో ఏర్పాటు చేసిన విశ్వనాథ్ సంతాప సభలో ఆయన మాట్లాడారు.. గత నాలుగు దశాబ్దాలుగా బ్రహ్మణ సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంస్థ ప్రతినిధులు పి.జగన్నాధరావు, కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

'గజల్ శ్రీనివాస్‌ను నైతికంగా బహిష్కరించాలి'

అంబర్‌పేట, జనవరి 2 (నమస్తే తెలంగాణ): మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన గజల్ శ్రీనివాస్‌ను కళాసంస్థలుచ కళాభిమానులు నైతికంగా బహిష్కరించాలని ఆనందలహరి సాంస్కృతిక సంస్థ కన్వీనర్ మల్లం రమేష్ పిలుపునిచ్చారు. గజల్ శ్రీనివాస్ ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సంఘటనపై ఆయన స్పందిస్తూ.. కళాకారుడిగా పేరు, ప్రతిష్టలు, గుర్తింపు రావడం సహజమని అయితే దీన్ని దుర్వినియోగం చేసుకొని మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించి యావత్తు కళాకారులకు గజల్ శ్రీనివాస్ మచ్చ తెచ్చారని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ చేసి అతన్ని కఠినంగా శిక్షించాలని మల్లంరమేష్ డిమాండ్ చేశారు.



తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అంబర్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఎన్నికైన కొమ్ము శ్రీనివాస్‌ను గోల్నాకలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానిస్తున్న ఆసంఘం నాయకులు సాయికిరణ్, మెట్టుధన్‌రాజ్, దేవేందర్, సాయిప్రసాద్, సాయిచందర్, మహేష్, వెంకట్. – గోల్నాక

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేశ్



కమలానగర్‌లో ర్యాలీ నిర్వహిస్తూ తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేశ్

గోల్నాక, జనవరి 1: సంపూర్ణ 'స్వచ్ఛ' గోల్నాక లక్ష్యంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని స్థానిక కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేశ్ పిలుపునిచ్చారు. మంగళవారం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య విభాగం సిబ్బందితో పాటు స్థానిక పాఠశాలల విద్యార్థులతో కలసి డివిజన్‌లోని తులసీరాంనగర్, గంగనగర్, కమలానగర్ తదితర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. తడి, పొడి చెత్త వేర్వేరు సేకరణపై ప్రజలకు ఆమె అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్త వేర్వేరు సేకరణతో గల ప్రయోజనాలను ఆమె ప్రజలకు వివరించారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ప్రాథమిక బాధ్యతగా గుర్తించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఏలు తారకరాజు, శ్రీధర్, ప్రవీణ్, టీఆర్‌ఎస్ నాయకులు ఉమ, పల్లవి, రాజ్యలక్ష్మి, జనార్దన్, ధనలక్ష్మి, విజయలక్ష్మి, ఆర్‌కే బాబు, రాము, రామకృష్ణ, పి.సంతోశ్, వెంకులు తదితరులు పాల్గొన్నారు.



నల్లకుంట డివిజన్‌లోని పార్కులను మంగళవారం సంబంధిత అధికారులతో కలసి కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవి పరిశీలించారు. పార్కుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. టీఆర్‌ఎస్ నేత రమేశ్ పాల్గొన్నారు. – అంబర్‌పేట



అంబర్‌పేట డివిజన్ ప్రేమ్‌నగర్ నాలా వద్ద సీసీరోడ్డు విస్తరణ పనులను మంగళవారం కార్పొరేటర్ పులిజగన్ పరిశీలించారు. టీఆర్‌ఎస్ నాయకులు వెంకటేశ్, సయ్యద్‌సాధిక్, రవికుమార్, శ్రీనివాస్‌గుప్త, విష్ణువర్ధన్, బాబుమియా ఉన్నారు. – అంబర్‌పేట

రాజకీయాల్లో బడుగు, బలహీన వర్గాల ప్రాధాన్యత పెరుగాలి: స్వరాజ్యం పార్టీ అధ్యక్షుడు గోపాలకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న కస్తూరి గోపాలకృష్ణ తదితరులు

అంబర్‌పేట, జనవరి 2: దేశ రాజకీయాల్లో బడుగు, బలహీన వర్గాల ప్రదాన్యత గణనీయంగా తగ్గుతున్నదని ప్రజా స్వరాజ్యం పార్టీ జాతీయ అధ్యక్షుడు కస్తూరి గోపాలకృష్ణ అన్నారు. నల్లకుంట పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలు రోజు రోజుకు నైతిక విలువలు దివాజారుతున్నాయని, వాటి పరిరక్షణ, ప్రజల పక్షన నిలబడి ప్రజా స్వరాజ్యం పార్టీ పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ బడుగు, బలహీన వర్గాలకు అధిక ప్రాముఖ్యత ఇస్తూ, ఎన్నికల బరిలోకి దిగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కట్టెల సుభాష్, కాశీనాథ్‌గౌడ్, రాజబాబు, కె.మాధవి, రేఖ, మల్లేశ్‌నాయక్, భద్రాచలం, శ్రీరాములు, ప్రకాశ్‌వీర్, రాందాస్, చిన్నలింగయ్య, కిరణ్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు



రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులను అభినందిస్తున్న కోచ్ విక్కీ

గోల్నాక, జనవరి 2: జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గోల్నాకకు చెందిన విచ్చీ అకాడమీ కరాటే విద్యార్థులు తమ సత్తా చాటారు. గోవాలో జరిగిన 18వ సై్కై మార్షల్ ఆర్ట్స్ నేషనల్ చాంపియన్‌షిప్ పోటీల్లో శివతేజ, దుర్గా ప్రణవ్‌రెడ్డి, ఖలీల్ , రోహిత్ తదితరులు మెడల్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం గంగానగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అకాడమీ కరాటే శిక్షకుడు విక్కీ విద్యార్థులకు మెడల్స్ ప్రదానం చేసి అభినందించారు.

బతుకమ్మకుంటలో ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలిగింపు

అంబర్‌పేట, జనవరి 2(నమస్తే తెలంగాణ): బాగ్‌అంబర్‌పేట డివిజన్ బతుకమ్మకుంట శివం మెయిన్‌రోడ్డులో ఉన్న ఫుట్‌పాత్ ఆక్రమణలను మంగళవారం జీహెచ్‌ఎంసీ అధికారులు తొలగించారు. సర్కిల్ డీసీ డి.బాలయ్య, పారిశుద్ధ్య విభాగం ఏఎంఓహెచ్ డాక్టర్ హేమలత తమ సిబ్బందితో కలిసి అక్కడ ఉన్న ఆక్రమణలను తీసివేశారు.



సామాన్లు తీసుకొని వెళ్తున్న జనాలు

గడువులోగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేస్తాం : ఎమ్మెల్యే

ముషీరాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : అడిక్‌మెట్ డివిజన్ సాయిచరణ్ కాలనీలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పనులు గడువులోగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. స్థానికుల ఇబ్బందులను పరిణగలోకి తీసుకొని ని త్వరితగతిన ఇళ్ల నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన సాయిచరణ్ కాలనీలో కొనసాగుతున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ వాసులందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇస్తామన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకుంటామన్నారు. బస్తీల్లో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంతోపాటు మంచినీరు, డ్రైనేజీ, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. సాయిచరణ్ కాలనీతోపాటు నియోజకవర్గంలోని పేదలు నివాసముండే అన్ని బస్తీల్లో దశలవారిగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాధవ్, నర్సింగ్‌రావు, జగదీష్‌తోపాటు బస్తీ వాసులు శివలింగం తదితరులు పాల్గొన్నారు.



సాయిచరణ్ కాలనీలో పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మణ్

ఘనంగా అయ్యప్పస్వామి రథయాత్ర

రాంనగర్,జనవరి 2: అయ్యప్ప సేవ సంఘం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు 41 రోజులుగా చేపట్టిన అన్నదాన కార్యక్రమం ముగింపు సందర్భంగా అయ్యప్పస్వామి రథయాత్రను నిర్వహించారు. మంగళవారం రాంనగర్ జెమినీ కాలనీలో శివాలయం నుంచి చేపట్టిన అయ్యప్పస్వామి రథయాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమానికి కార్పొరేటర్ వీ శ్రీనివాస్ రెడ్డి సంఘం నాయకులు భస్వరాజ్, విజయ్, శ్రీను ,నరేష్, భాస్కర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



రథయ్రాలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, భక్తులు



రాంనగర్‌లో మంగళవారం అయ్యప్ప పడిపూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, ముషీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముఠా గోపాల్, నాయకులు జయరాంరెడ్డి, ముఠా జయసింహా, బాపిరాజు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

–ముషీరాబాద్, నమస్తే తెలంగాణ



భోలక్‌పూర్ డివిజన్‌లోని మహాత్మానగర్‌లో బీజేపీ నాయకుడు, బిజ్జి కనకేష్ కుమార్ అయ్యప్ప స్వామి ఆధ్వర్యంలో మంగళవారం అయ్యప్ప పడి పూజ నిర్వహించారు. టీఆర్‌ఎస్ ముషీరాబాద్ నియోజక వర్గ ఇన్‌చార్జి ముఠా గోపాల్, కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి హాజరై పూజలు చేశారు.

–బషీర్‌బాగ్

గానసభలో మంగళవారం శ్రీశ్రీ జయంతి సభను నిర్వహించారు. కవిత్వానికి కాలాన్ని నడిపించే శక్తి ఉందని సత్తాచాటిన కవి శ్రీశ్రీ–అని తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుడు కవి జూలూరు గౌరీశంకర్ అన్నారు. వై.రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

–త్యాగరాయగానసభ



గంగిరెద్దుల కులస్తులపై వేధింపులు ఆపాలి



నిరసన వ్యక్తం చేస్తున్న టీమాస్, ఎంబీసీ సంఘాలు

రాంనగర్,జనవరి 2 : గంగిరెద్దుల కులస్తులపై పోలీసులు చేపడుతున్న వేధింపులను వెంటనే ఆపాలని టీమాస్ హైదరాబాద్ జిల్లా నాయకుడు ఎం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వేధింపులకు నిరసనగా టీమాస్, ఎంబీసీ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో రాంనగర్ గోల్కొండ క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో తరతరలుగా జీవిస్తున్న గంగిరెద్దుల కులస్తులను భిక్షగాళ్లుగా గుర్తించి వారిని అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు. ఎంబీసీ సంఘం హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ ఇప్పటికైనా పోలీసులు తమ వైఖరి మానుకొని వెంటనే వేధింపులను నివారించాలని లేని పక్షంలో పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గంగిరెద్దుల సంఘం నాయకులు కోటయ్య, అశోక్, సమ్మయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు



ఆంజనేయ స్వామి దేవాయంలో
సత్యనారాయణ వ్రతాలు చేస్తున్న భక్తులు

చిక్కడపల్లి, జనవరి1: ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా సమూహిక వ్రతాలు, కాల సర్ప దోష పూజలు జరిగాయి. పెద్ద సంఖ్యలో దంపతులు,భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయంలో చైర్మన్ బీఎన్ శ్రీనివాస్‌రావు యాదవ్,ఈవో దేవనాథం,దర్మకర్తలు శ్రీనివాస్,యాట చంద్రశేఖర్ ముదిరాజ్, మురిళీధర్,అరుణశ్రీ,కిషోర్‌కుమార్,ప్రభాకర్, అర్చకుడు కాశీనాథ్ శర్మ పాల్గొన్నారు. అదే విధంగా వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామి సత్యనారాయణ వ్రతాలు జరిగాయి. దేవాలయం చైర్మన్ ఆకుల శ్రీనివాస్,ఈఓ టీ.ఎన్.హేమంత్‌కుమార్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

చిక్కడపల్లి, జనవరి2: వాసవి పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా జరిగింది. 1983లో స్కూల్ విద్య పూర్తి చేసిన బ్యాచ్ నుంచి గతేడాది వరకు పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు అందరూ ఈ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు పాఠశాల అధ్యక్షుడు పెండేకంటి రామ్మోహన్ రావునుసన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని గోవిందన్,ఎం.కృష్ణమూర్తి, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కేవీ.సుభాష్,ఉపాధ్యక్షుడు డీ.శ్రీనివాస్,కోశాధికారి ఎస్.పవన్,ఉపాధ్యాయులు తదితరుల పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి



సబ్బారావు (ఫైల్)

దోమలగూడ, జనవరి 2 : చికిత్స పొందుతూ విజయనగరానికి చెందిన వృద్ధుడు మృతి చెందిన ఘటన చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ అశోక్‌నగర్ సెక్టర్ ఎస్సై పచ్చు బాల్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. విజయనగరానికి చెందిన సుబ్బారావు (94) గత కొంత కాలంగా నగర కేంద్ర గ్రంథాలయం సమీపంలో ఫుట్‌పాత్‌పై నివసిస్తున్నాడు. అయితే గత నెల 22న అతడు అనారోగ్యంతో బాధపడుతుండడంతో,స్థానికంగా నివసించే వెంకట్ రెడ్డి అనే వ్యక్తి సదరు వృద్ధుడిని చికిత్స కోసం గాంధీ దవాఖానలో చేర్చారు. అయితే అప్పటి నుంచి అక్కడే చికిత్స పొందుతున్న అతను సోమవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని పోలీసులు వెల్లడించారు. దీంతో పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించి భద్రపర్చారు. సంబంధించిన వారు ఎవరైనా ఉంటే వెంటనే చిక్కడపల్లి పోలీసులను ఆశ్రయించాలని ఎస్సై కోరారు.

కల్యాణలక్ష్మిని సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్



చెన్నమ్మకు చెక్కు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి

రాంనగర్,డిసెంబర్ 2: కల్యాణలక్ష్మి పథకం పేద ప్రజలకు వరంగా మారిందని కార్పొరేటర్ వీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాంనగర్ డివిజన్ హరినగర్ ప్రాంతానికి చెందిన మీసాల చెన్నమ్మకు మంజూరైన కల్యాణలక్ష్మి పథకం చెక్కు(75,116.00)ను మంగళవారం కార్పొరేటర్ ఆమెకు అందజేశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారు కల్యాణక్ష్మి, షాదీముబారక్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రేషం మల్లేష్, వార్డు కమిటీ సభ్యులు సుభద్ర, లీలాదేవి, టి లలిత, ముదిగొండ మురళీ, శ్యామ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

హేమంత్ కుమార్‌కు సంక్రాంతి సువర్ణ కంకణ అవార్డు



ఈవో హేమంత్ కుమార్

చిక్కడపల్లి, జనవరి 2 : చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఈవో టీఎన్ హేమంత్‌కుమార్‌కు సర్ సీవీ రామన్ అకాడమీ వారు సంక్రాంతి సువర్ణకంకణ అవార్డుకు ఎంపిక చేశారు. దైవ సేవతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించే టీఎన్ హేమంత్‌కు కుమార్‌ను గుర్తించడం జరిగింది.అదే విధంగా శబరిమళైలో మూడు సంవత్సరాల పాటు అయ్యప్పస్వాములకు సేవలు అందించిన హేమంత్‌కుమార్ సేవలను దృష్టిలో పెట్టుకుని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు సీవీ రామన్ అకాడమీ నిర్వాహకులు ప్రకటించారు. ఈ నెల 7వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే కార్యక్రమంలోఅవార్డులను ప్రదానం చేస్తారు.

త్వరలో మంత్రి కేటీఆర్‌తో అభివృద్ధి పనులు ప్రారంభం

రాంనగర్, జనవరి 2: మంత్రి కేటీఆర్ ఇటీవల నియోజకవర్గంలో పర్యటించినప్పుడు అభివృద్ధి పనుల కోసం చేపట్టిన ప్రతిపాదనలకు నిధులు కూడా మంజూరయ్యాయని త్వరలో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా పనులను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. రాంనగర్ డివిజన్ లంబాడ తండాల్లో చేపడుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే డాక్టర్ కే లక్ష్మణ్ మంగళవారం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లంబాడ తండాలో చేపడుతున్న ఇండ్ల నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. దసరా నాటికి పూర్తి చేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్లపై ఉందన్నారు. నెహ్రూనగర్ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి గాను రెండు కోట్ల 60 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని, బీమా మైదానం కమ్యూనిటీహాల్ నిర్మాణం కూడా రూ.60 లక్షల రూపాయలు మంజూరయ్యాయని అన్నారు. 18 బస్తీల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. మంత్రి కేటీఆర్ పర్యటన వల్ల నియోజకవర్గం అభివృద్ధి పనులకు మోక్షం లభించాయన్నారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులు చేయడంతో పాటు మైనార్టీలు అధికంగా ఉన్న చోట కూడా పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ ప్రేమ్ సాగర్, డీఈ రాఘు నందన్,ఈఈ వెంకట్‌దాస్, రవీందర్, సైట్ ఇంజినీర్ వాగ్దేవి,డివిజన్ అధ్యక్షుడు కలకోట అరుణ్ కుమార్, స్థానిక నాయకులు లోకనాయక్, సేవ్ నాయక్, బన్సీ, రవీందర్ నాయక్, టెలిఫోన్ అడ్వైజర్ బోర్డు కమిటీ సభ్యుడు వెంకటయ్య గౌడ్, ఉదయ్, గోపి కిరణ్, జే శ్రీనివాస్, సతీష్,జగన్ పాల్గొన్నారు.



ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కే లక్ష్మణ్

మద్యం మత్తులో యువకుడి పై దాడి

దోమలగూడ, జనవరి 2 : మద్యం మత్తులో ఓ యువకుడి పై మరో యువకుడు దాడి చేసిన ఘటన చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ రంగా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. దోమలగూడ సూరజ్ నగర్‌కు చెందిన జి.నరేష్ (20) ప్రైవేటు ఉద్యోగి. సోమవారం తెల్లవారుజామున ఇంటికి వస్తున్న క్రమంలో స్థానికంగా నివసించే వినయ్ అనే యువకుడు నరేష్ పై దాడి చేశాడు.ఈ ఘటనలో నరేష్ తలకు తీవ్ర గాయమై ఎనిమిది కుట్లు పడ్డాయి.అయితే ఈ విషయమై బాధితుడు మంగళవారం మధ్యాహ్నం చిక్కడపల్లి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు నిందితుడు వినయ్ కోసం గాలింపు చేపట్టగా, అతడు పరారీలో ఉన్నట్లు సమాచారం. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వినయ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గోల్నాక: నియోజకవర్గం టీఆర్ఎస్ సీనియర్ నేత కాలేరు వెంకటేశ్ మంగళవారం మర్యాదు పూర్వకంగా మంత్రి పద్మారావును ఆయన నివాసంలో కలిసారు. నియోజకవర్గ అభివృద్ధి పనులపై చర్చించారు.



గోల్నాక: అంబర్‌పేట న్యూప్రేమ్‌నగర్‌లో జిల్లెల్ల గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పి.బాలయ్య ఆధ్వర్యంలో ఆ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఆ సంఘం నాయకులు బాలయ్య, మల్లేష్, బాలపోచయ్య, పి.మల్లేష్, శ్రీనివాస్, నర్సింగ్‌రావ్, కిషన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పలకు అన్నదానం

అంబర్‌పేట, జనవరి 2(నమస్తే తెలంగాణ) : బాగ్‌అంబర్‌పేట డివిజన్ లోని పోచమ్మబస్తీ కమ్యూనిటిహాల్‌లో జగదీష్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములకు సోమవారం అన్నదానం ప్రారంభమైంది. పదకొండు రోజుల పాటు జరిగే ఈ అన్నదానాన్ని గురుస్వామి ప్రారంభించారు. జనవరి 1 నుంచి 14వ తేదీ వరకు చాలా తక్కువ ప్రాంతాలలో స్వాములకు భిక్ష లభిస్తుంది. ఈ నేపథ్యంలో గత కొన్ని సంవత్సరాలుగా జనవరి 1 నుంచి జగదీష్ గురుస్వామి అయ్యప్పలకు ఈ భిక్షను ప్రారంభించారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఈ భిక్ష తోడ్పడుతుంది. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు కంచె మహేష్ తదితరులు పాల్గొన్నారు.



బస్తీ వాసులు ఐక్యంగా ఉండాలి



ఇండ్ల నిర్మాణంపై చర్చిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కే. లక్ష్మణ్

బషీర్‌బాగ్, జనవరి 2: స్థానిక బస్తీ వాసులందరూ ఐక్యంగా ఉండి అంగీకరిస్తేనే డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తవుతాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ముషీరాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ కే. లక్ష్మణ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం భోలక్‌పూర్ డివిజన్‌లోని టి. అంజయ్య నగర్‌లో ఆయన సందర్శించి అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కాలనీలో 55 కుటుంబాలు జీవిస్తున్నాయని, మూడు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తామని అధికారులు తెలుపడంతో తాము డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణంలో జాప్యం జరిగిందని ఎమ్మెల్యే లక్ష్మణ్‌కు స్థానిక ప్రజలు మొరపెట్టుకోవడంతో స్పందించిన ఎమ్మెల్యే లక్ష్మణ్ 5 అంతస్తుల భవనాన్ని నిర్మించేందుకు అధికారులతో మాట్లాడి అందరికి ఒకేచోట ఇండ్ల నిర్మాణం జరిగేట్లు చర్యలు తీసుకుంటామని ఆయన స్థానికులకు హామీ ఇచ్చారు. టి. అంజయ్య నగర్ కాలనీలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టేట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌తో మాట్లాడానని ఆయన హామీ ఇచ్చారు. ముషీరాబాద్ నియోజక వర్గంలో మొత్తం 18 చోట్ల డబుల్ బెడ్ రూం ఇడ్ల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, అందులో టి. అంజయ్యనగర్, ఎల్బీనగర్ ప్రాంతాల్లో డబుల్ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం అంగీకరించిందని, అందులో 3 మూడు చోట్ల త్వరలో ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. బస్తీ అధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి నర్సింగరావు, బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీకే. శంకర్, నాయకులు నందగిరి నర్సింహ, చంద్రయ్య, ఉప్పలయ్య, చంద్రమోహన్, ఉపేందర్ పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయంలో శరవేగంగా అభివృద్ధి పనులు

చిక్కడపల్లి,జనవరి 1:చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని దేవాలయం చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఈఓ టీ.ఎన్.హేమంత్‌కుమార్ తెలిపారు. బుధవారం ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ భక్తుల సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే లిఫ్ట్ పనులు పూర్తి అయ్యాయని,అమ్మవారికి వెండి అభరణాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఆంజనేయ స్వామి ఆలయానికి వెండి తలుపులు భక్తుల సహకారంతో చేయించామన్నారు. దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి స్పదించిన భక్తులు స్వయంగా ముందుకు వచ్చి ప్రహరీ నిర్మాణానికి ముందుకు వచ్చారన్నారు. ప్రహరీ ర్మాణానికి రూ. 20 లక్షల ఖర్చు అవుతుందన్నారు.ఇప్పటికే పలువురు దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇచ్చారన్నారు.

నేడు హుండీ లెక్కింపు

ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవార ఉదయం 10 గంటలకు హుండీ లెక్కింపు కార్యక్రమం జరగుతుందని చైర్మన్ ఆకుల శ్రీనివాస్,ఈవో హేమంత్‌కుమార్‌తెలిపారు.దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

అయ్యప్పస్వాముల వనభోజనాలు

అంబర్‌పేట, జనవరి 2(నమస్తే తెలంగాణ): గోల్నాకలోని వీరన్నగుట్ట మహాశివాలయం ఆవరణలో అయ్యప్పస్వాముల వనభోజనాలు జరిగాయి. ఈ నెల 3వ తేదీన శబరిమల యాత్రకు బయలుదేరుతున్న అయ్యప్పస్వాముల 15 మంది బృందం వారి కుటుంబ సభ్యులతో కలిసి ఇక్కడ వనభోజనాలను ఏర్పాటు చేసి కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ఎప్పుడు అయ్యప్పలే వనభోజనాల్లో పాల్గొంటుంటారు. కానీ సోమవారం తమ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ వనభోజనాలను నిర్వహించారు. ఇందులో గురుస్వాములు హన్స్‌రాజ్‌నాథ్, ఎం.సతీష్‌ముదిరాజ్, వర్కాల కృష్ణ, ఎం.బాల్‌రాజు, ఎ.సతీష్‌కుమార్, సాయి, శ్యామ్, శరత్, పవన్‌తేజ, నితిన్, అభిలాష్, అంజనేయులు, వెంకటేష్ తదితర స్వాములు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ దూరవిద్యలో డిగ్రీ, పీజీ అడ్మిషన్లు ప్రారంభం

కాచిగూడ,జనవరి 2: దూరవిద్య ద్వారా డిగ్రీ, పీజీ కోర్సులలో చేరుటకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోరకు అభ్యర్థుల నుంచి ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు న్యూ సిల్వర్ జూబ్లీ కళాశాల స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ ఎల్.చెన్నకేశవరెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్‌సి, ఇంటర్ పాస్/ఫెయిల్ అయిన యువతి, యువకులకు ఎటువంటి విద్యార్హత లేకుండా 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు నేరుగా డిగ్రీలోని బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ. బీహెచ్ఎం కోర్సులలో.... డిగ్రీ పూర్తి చేసిన వారు నేరుగా పీజీ కోర్సులైన ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సీ, ఎంసీఏ, ఎంఎస్‌డబ్ల్యూ, బిఎల్ఐఎస్సీ తదితర కోర్సులలో చేరవచ్చునని ఆయన తెలిపారు. వివరాలకు 9705829333/444లో సంప్రదించాలని ఆయన సూచించారు.

నిరూపయోగ బస్ షెల్టర్‌ను తొలగించండి



కాచిగూడ,జనవరి 2: కాచిగూడ రైల్వేస్టేషన్ ఎదురుగా గత కొంత కాలంగా ఆర్టీసీ, రైల్వే ప్రయాణికులకు ఏ మాత్రం ఉపయోగం లేని అలంకార ప్రాయంగా ఉన్న బస్‌షెల్టర్‌ను వెం టనే తొలగించాలని స్థానిక ప్రజలు, ప్రయాణికులు జీహెచ్ఎంసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కాచిగూడ రైల్వేస్టేషన్ ఎదురుగా నిరుపయోగంగా మారిన బస్ షెల్టర్‌ను తొలగించాలని స్థానికులు గతంలో అనేక మార్లు జీహెచ్ఎంసీ అధికారులకు విన్నవించుకున్నప్పటికి ఏ మాత్రం ఫలితం లేదని ప్రయాణికులు, స్థానికులు ఆరోపించారు. సంబంధిత అధికారులు లక్షల రూపాయలు వెచ్చించి బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేస్తే ఇందులో ద్విచక్రవాహనాలు, భిక్షటాకులు, కుక్కలకు ఉదయం, రాత్రిళ్లు నిలయాంగా మారింది. రాత్రి సమయాల్లో ఈ బస్ షెల్టర్‌లో అసాంఘిక కార్యక్రమాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు నిరుపయోగంగా ఉన్న బస్ షెల్టర్‌ను తొలగించి, మరో ప్రాంతానికి తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

నూతన నియామకం



మల్లికార్జున్(ఫైల్)

బషీర్‌బాగ్, జనవరి 2: లింగాయత్ సమన్వయ సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బర్మని మల్లికార్జున్‌ను నియమించినట్లు సమితి రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ ముస్తాపురే మంగళవారం ఒక ప్రటనలో తెలిపారు. ఈ మేరకు మల్లికార్జున్‌కు నియామక పత్రాన్ని అందజేసినట్లు ఆయన ఆ ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ లింగాయత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి వారి అభివద్ధికి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

మహనీయుల స్ఫూర్తి అనుసరించాలి



సాధన సాహితీవేత్తల డైరీని ఆవిష్కరిస్తున్న డా.కేవీ రమణాచారి

త్యాగరాయగానసభ: వివేకానందుడు, అబ్దుల్‌కలాం తనకు ఆదర్శమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా.కేవీ రమణాచారి అన్నారు. మహనీయుల స్ఫూర్తిని బాలలు అనుసరించాలని ఆయన సూచించారు. గానసభలో సాధన సాహితీ స్రవంతి డైరీ-2018(దైనందిని-అక్షరసేన)ని ఆయన ఆవిష్కరించారు. తాను చదువుకున్న మెదక్ పాఠశాలకు సాధన సంస్థ తయారు చేసిన సాహితీవేత్తల డైరీని అందిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కవి సుధామ, డా.ఓలేటి పార్వతీశం ,జర్నలిస్టు జనార్ధనరావు పాల్గొన్నారు. వివిధ పాఠశాలల్లో సాధన సంస్థ పుస్తకనేస్తాలు బృందానికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో సాధన నరసింహాచార్య పాల్గొన్నారు.

షిర్డీ సాయి సంస్థాన్ నూతన కార్యవర్గం

అంబర్‌పేట : బాగ్‌అంబర్‌పేట సాయినగర్ శ్రీషిర్డీ సాయిబాబా సంస్థాన్ సొసైటీ కొత్త కార్యవర్గం కొలువుదీరింది.. మంగళవారం ఆలయం ఆవరణలోని ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్‌గా ఎస్.రాజు, అధ్యక్షుడిగా పి.కృష్ణ, ఉపాధ్యక్షుడిగా టి.శంకర్, ప్రధాన కార్యదర్శిగా పీవీ సాయిలతతో పాటు కార్యవర్గం సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి హాజరై.. నూతన కార్య వర్గాన్ని అభినందించారు.

తాగి పట్టుబడిన వారికి కౌన్సెలింగ్

కౌన్సెలింగ్ ద్వారా మార్పు తీసుకు వస్తున్న ట్రాఫిక్ పోలీసులు



గోషామహల్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో పట్టుబడిన వాహనదారులు



పట్టుబడిన వారి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసుకుంటున్న ట్రాఫిక్ పోలీసులు

అబిడ్స్, జనవరి 2 నమస్తే తెలంగాణ: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని డ్రంక్అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి గోషామహల్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో కౌన్సెలింగ్ కొనసాగిస్తున్నారు. డిసెంబర్ 31న రాత్రి నగరంలోని పలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల వద్ద ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్‌డ్రైవ్ చేపట్టి 22500 మందిపై కేసులు నమోదు చేసిన విషయం విదితమే. కేసులో పట్టుబడిన వారికి గోషామహల్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌తో పాటు బేగంపేట్‌లో కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. సోమవారం గోషామహల్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో 314 మందికి కౌన్సెలింగ్ నిర్వహించగా, మంగళవారం 569 మందికి కౌన్సెలింగ్ నిర్వహించారు. సాధారణంగా 100 మంది వరకు కౌన్సెలింగ్‌కు వచ్చే వారు, అయితే నూతన సంవత్సరం సందర్భంగా మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులు అధికంగా ఉండడంతో కౌన్సెలింగ్‌కు అధికంగా తరలి వచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారు తమ కుటుంబ సభ్యులతో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌కు తరలి రావడంతో సందడి నెలకొంది. కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు వారు క్యూలు కట్టి రిసెప్షన్ కౌంటర్‌లో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. మద్యం సేవించి పట్టుబడిన వారిలో మార్పు తీసుకు వచ్చేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఇన్‌స్పెక్టర్ హరీష్ తెలిపారు.

వాహనదారులతో నెలకొన్న రద్దీ

నూతన సంవత్సరం సందర్భంగా పలు ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వాహనదారులు కౌన్సెలింగ్‌కు భారీగా తరలిరావడంతో గోషామహల్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో రద్దీ నెలకొంది. సోమవారం మూడు వందల వరకు దాటగా మంగళవారం ఐదు వందలకు పైగా వాహనదారులు కౌన్సెలింగ్‌లో పాల్గొన్నారు. ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వారితో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డుల నమోదు చేసిన అనంతరం కౌన్సెలింగ్‌కు అనుమతించారు. కౌన్సెలింగ్ పూర్తి చేసుకున్న వారు పట్టుబడిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో అందచేయాల్సి ఉంటుంది. కౌన్సెలింగ్ పూర్తి చేసుకున్న వారు న్యాయస్థానంలో హాజరు కావాల్సి ఉంటుంది.

మార్పు తీసుకు వచ్చేందుకు కృషి

కౌన్సెలింగ్ ద్వారా ప్రజలలో మార్పు తీసుకు వచ్చేందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. గోషామహల్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో ఆధార్ కార్డు నమోదు చేసుకున్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలను నడపడం వలన జరిగే నష్టాన్ని కూలంకషంగా వివరించి వారిలో మార్పు తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని ట్రాఫి క్ పోలీసులు తెలిపారు.

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

సుల్తాన్‌బజార్, జనవరి 2 : ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన వ్యాపారులపై మహానగరపాలక సంస్థ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపించారు. ఈ మేరకు అఫ్జల్‌గంజ్,ఉస్మాన్‌గంజ్, సిద్ధంబజర్‌బజార్, మహబూబ్‌గంజ్, బర్తన్‌బజార్ తదితర ప్రాంతాల్లో ఆక్రమణలను జేసీబీ సహాయంతో తొలగించారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో మహానగరపాలక సంస్థ సర్కిల్-14 అధికారులు, అఫ్జల్‌గంజ్ లా అండ్ ఆర్డర్ పోలీసుల బందోబస్తు మధ్య సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ పోలీసులతో కలిసి ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.



ఆక్రమణలను తొలగిస్తున్న సిబ్బంది

బయోమెట్రిక్‌ను ఏర్పాటు చేయాలి

- **'ఉస్మానియా'లో బయోమెట్రిక్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు**
- **ఇష్టారాజ్యంగా విధులకు హాజరు**

సుల్తాన్‌బజార్ : చారిత్రాత్మక ఉస్మానియా దవాఖానలో నర్సింగ్, పారామెడికల్, పారిశుధ్యం, సెక్యూరిటీ, పేషంట్‌కేర్ తదితర విభాగాల్లో బయోమెట్రిక్ లేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. వైద్యశాలలో వైద్యుల హాజరు కోసం బయోమెట్రిక్ విధానం అందుబాటులో ఉంది. అయితే ఇతర విభాగాలలో ఇవి ఏర్పాటు చేయకపోవడంతో ఆయా విభాగాలలో పని చేస్తున్న వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సిబ్బంది విధులకు హాజరైనట్లుగా రిజిస్టర్‌లో సంతకాలు చేసి బయటకు వెళ్లిపోతున్నారని, దీంతో రోగులకు మెరుగైన వైద్య సేవ లు అందడం లేదు. ముఖ్యంగా పారిశుధ్యం, సెక్యూరిటీ, పెస్ట్‌కంట్రోల్, పేషంట్ కేర్ విభాగాల్లో పనులు పొందిన కాంట్రాక్టర్ ఎజిల్ సంస్థ నిబంధనల మేరకు సిబ్బందిని నియమించకుండానే పనులు నిర్వహిస్తున్నారని తెలిసింది. పారిశుధ్యం విభాగంలో 220 మంది, పేషంట్‌కేర్ విభాగంలో 118, సెక్యూరిటీ విభాగంలో 80 మంది, కలెక్టర్ ద్వారా నియమితులైన పేషంట్ కేర్ విభాగంలో 217 మంది సిబ్బంది పని చేయవలసి ఉంది. కాగా కలెక్టర్ ద్వారా నియమితులైన వారు 176 మంది మాత్రమే ఉండగా వీరిలో 12 మంది విధులకు హాజరుకావడం లేదు. మిగిలిన వారు దవాఖానలో ఏ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారనే వివరాలు తెలిపే రోస్టర్‌ను పనులు పొందిన కాంట్రాక్టర్ వేయవలసి ఉండగా నేటికీ వేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.



ఉస్మానియా దవాఖాన

రోస్టర్‌కు బదులుగా లిస్ట్

దవాఖానలో పని చేస్తున్న సిబ్బంది ఎవరు ఏ విభాగంలో పని చేస్తున్నారనే వివరాలతో కూడిన రోస్టర్ వైద్యశాల సీఎస్ ఆర్‌ఎంఓ-1కి ఇవ్వవలసి ఉండగా నేటికీ ఇవ్వలేదు. ఆయా విభాగాల్లో పనులు పొందిన కాంట్రాక్టర్ నెలలు గడుస్తున్నప్పటికీ రోస్టర్ విడుదల చేయకుండా ఆర్‌ఎంఓకు సిబ్బంది పేర్లతో కూడిన జాబితా ఇచ్చారు. ఇందులో వారు పని చేస్తున్న చోటు వివరాలు పొందుపర్చకపోవడం, అధికారులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ రేపు, మాపు కాలయాపన చేస్తుండడంతో దవాఖానలో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు.

బయోమెట్రిక్‌తో అక్రమాలకు చెక్

ఉస్మానియా దవాఖానలోని అన్ని విభాగాల్లో బయోమెట్రిక్ విధానం అందుబాటులోకి తెస్తే అక్రమాలకు చెక్ పెట్టినట్లవుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బయోమెట్రిక్ విధానం అందుబాటులోకి వస్తే బయటకు వెళ్లే వారు వెళ్లే సమయంలో ఇందులో వేలి ముద్రను పొందుపర్చవలసి ఉంటుంది. దీంతో వారు బయటకు వెళ్లిన సమయం సులువుగా గుర్తించే అవకాశం ఉన్నందున అన్ని విభాగాలలో వీటిని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

కాంట్రాక్టర్‌కు ఆదేశాలిచ్చాం..

దవాఖానలో ఎజిల్ సంస్థ ద్వారా పని చేస్తున్న సిబ్బంది ఎవరు ఎక్కడ పని చేస్తున్నారనే వివరాలు మా వద్ద లేవు. ఎంత మంది పని చేస్తున్నారనే విషయంలో స్పష్టత లేదు. వారు ఒక జాబితా ఇచ్చారు. అయితే వారు ఎక్కడ పని చేస్తున్నారని చూపలేదు. ఇతర సిబ్బంది కూడా రిజిస్టర్‌లలో సంతకాలు చేసి బయటకు వెళ్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీనికి చెక్ పెట్టేందుకు గాను బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలని సూచించాం. త్వరలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

–డాక్టర్ పద్మ, సీఎస్ ఆర్‌ఎంఓ-1

శిక్షణ తరగతుల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సయ్యద్ రహమాన్

బేగంబజార్,జనవరి 2 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందక్రిష్ణ మాదిగ వల్లనే మాదిగ విద్యార్థులు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో 20 సంవత్సరాలు వెనక్కి నెట్టివేయబడ్డారని ఎంఎస్‌ఎఫ్ (టీఎస్)నిజాం కళాశాల నాయకులు క్రాంతి, కిరణ్‌చమర్ అన్నారు. మంగళవారం నిజాం కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సయ్యద్ రహమాన్, వైస్ ప్రిన్సిపాల్ బాలబ్రహ్మాచారి ఈ నెల 6,7వ తేదీలలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణా తరగతుల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్,నరేందర్,నాయకులు కరుణాకర్,లక్ష్మీనారాయణ, రామ్,ప్రశాంత్,రంజిత్,సాజిత్,శివ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దర్బార్ మైసమ్మ ఆలయంలో అన్నదానం



పౌర్ణమిని పురస్కరించుకుని చారిత్రాత్మకమైన కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయం వద్ద ఆలయ కమిటీ చైర్మన్ అమర్‌సింగ్ నేతృత్వంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు యోగిరాజ్‌సింగ్ సంతోష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

–అబిడ్స్, నమస్తే తెలంగాణ

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సుల్తాన్‌బజార్, జనవరి 2 : విద్యుత్ ఫీడర్లలో మరమ్మతుల కారణంగా బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని అధికారులు తెలిపారు. 11 కేవీ రంగమహల్ ఫీడర్ పరిధిలోని ఉస్మానియా మెడికల్ కాలేజీ, పోస్టల్ డిపార్ట్‌మెంట్ సర్వీస్, పుత్లీబౌలి, కామత్‌హోటల్,11 కేవీ ఈఎన్టీ ఫీడర్ పరిధిలో ఇంతియాజ్ కాంప్లెక్స్, హరి మజీద్, బడీచౌడీ, ఎంసీహెచ్ బిల్డింగ్, 11 కేవీ కేంద్రీయ సదన్ ఫీడర్ పరిధిలో ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ కార్యాలయం, హెల్త్ డిపార్ట్‌మెంట్, సులబ్ కాంప్లెక్స్, కోఠి బస్టాప్, 11 కేవీ ఇసామియాబజార్ ఫీడర్ పరిధిలోని బర్రెల పీటీ, పోస్ట్‌ఆఫీస్, హనుమాన్ పీటీ, కోమటి బస్తీ, కోఠి మహిళా కాలేజ్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

బీజేపీ నాయకుడు మృతి



జోగేందర్‌సింగ్

అబిడ్స్, జనవరి 2 నమస్తే తెలంగాణ : గోషామహల్ నియోజకవర్గ బీజేపీ నాయకుడు అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న జోగేందర్‌సింగ్‌ను చికిత్స నిమిత్తం బంజారాహిల్స్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. మంగళవారం ఆయన పార్థీవ దేహానికి జుమ్మేరాత్‌బజార్‌లోని సిత్లామాత శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. సమాచారం అందుకున్న మూసీరివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రేమ్‌సింగ్ రాథోడ్, ఎమ్మెల్యే రాజాసింగ్, డాక్టర్ భగవంత్‌రావు, గోవింద్‌రాఠి, లాల్‌సింగ్ తదితరులు అంత్యక్రియలలో పాల్గొని కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

నాంపల్లి
ntnews.com nthyd.com

సంక్రాంతికి 'పతంగులు' సిద్ధం

- మాంజా తయారీలో నిమగ్నమైన కళాకారులు
- ధూల్‌పేట్‌లో ఆకట్టుకుంటున్న పతంగులు


అబిడ్స్, జనవరి 2 నమస్తే తెలంగాణ : సంక్రాంతి పండుగ సమీపిస్తుండడంతో నగరంలో పతంగుల తయారీ, సంప్రదాయ మాంజా తయారీలో కార్మికులు నిమగ్నమై ఉన్నారు. చైనా మాంజా నిషేధంతో సంప్రదాయ మాంజాకు ఆదరణ పెరుగుతుంది. దీంతో ధూల్‌పేట్, బేగంబజార్, పాతబస్తీలో సంప్రదాయ మాంజా తయారీ ఊపందుకుంది. వివిధ ప్రాంతాలలో కార్మికులు మాంజా తయారీ చేపడుతున్నారు. పతంగులను ఎగుర వేసేందుకు అవసరమయ్యే సంప్రదాయ మాంజాను తయారు చేయడంలో చైనా మాంజా రాక ముందు నగరంలో దాదాపు పది వేల మంది జీవనోపాధి పొందే వారు. సాంప్రదాయ మాంజా విక్రయాలపై చైనా మాంజా ప్రభావం చూపడంతో సాంప్రదాయ మాంజాను తయారు చేసే వారు క్రమ, క్రమంగా ఇతర వ్యాపారాల వైపు మొగ్గు చూపాల్సిన పరిస్థితి ఏర్పడింది. చైనా మాంజాపై యువత మోజు పెరగడంతో సాంప్రదాయ మాంజా విక్రయాలు చాలా వరకు తగ్గి పోయాయి. ఈ క్రమంలో వేలాది మంది తమ జీవనోపాధిని కోల్పోయి ఇతర పనుల వైపు మళ్లారు. నగరంలోని ధూల్‌పేట్, గంగాబౌలి, శివలాల్‌నగర్, లక్ష్మినగర్, మోహన్‌దాస్ మఠ్, ఇమ్లియా బాగ్, రహీంపురా, చార్మినార్, చందూలాల్ బరాదారి, దూద్‌బౌలి, కాలాపత్తర్, డబీర్ పురా తదితర ప్రాంతాల్లో ఈ సాంప్రదాయ మాంజా తయారీ సంక్రాంతి పండుగకు ఆరు నెలల ముందు నుంచి ప్రారంభించి విక్రయాలు చేపట్టే వారు. ఒక్కో వ్యాపారి వద్ద దాదాపు పది మంది కార్మికులు ఈ మాంజా తయారీ ద్వారా జీవనోపాధి పొందే వారు. అయితే గత సంవత్సరం నుంచి చైనా మాంజాను నిషేధించడంతో నగరంలో తిరిగి సాంప్రదాయ మాంజా తయారీలో వ్యాపారులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగే మా జా తయారీలో వందలాది మంది కార్మికులు జీవనోపాధిని పొందుతున్నారు.



బేగంబజార్‌లో..

మళ్లీ పుంజుకుంటున్న సంప్రదాయ మాంజా విక్రయాలు

చైనా మాంజా విక్రయాలను ప్రభుత్వం నిషేధించడంతో తిరిగి సంప్రదాయ మాంజా అమ్మకాలు ఊపందుకున్నాయి. గత సంవత్సరం నుంచి సాంప్రదాయ మాంజా తయారీదారులు ఆరు నెలల నుంచే మాంజా తయారీలో నిమగ్నమై ఉన్నారు. చైనా మాం జా మార్కెట్‌లో లభించక పోతుండడంతో ప్రజలు సాంప్రదాయ మాంజా కొనుగోలు పట్ల ఆదరణ చూపుతున్నారు. సాంప్రదాయ మాంజాకు తిరిగి ఆదరణ లభించనున్నది.



సంప్రదాయ మాంజాకు పేరు గాంచిన ధూల్‌పేట

సంప్రదాయ మాంజా తయారీకి ధూల్‌పేట్ పేరుగాంచింది. వందల సంవత్సరాల నుంచి అనేక కుటుంబాలు పతంగులు, మాంజా తయారు చేస్తూ జీవనం సాగించడంతో పాటు నిరుపేద యువతకు ఉపాధి కల్పిస్తూ వస్తున్నారు. సంవత్సరంలో కొన్ని నెలలు వినాయక విగ్రహాలు, అమ్మవారి విగ్రహాల తయారీకి మిగిలిన సమయంలో పతంగులు, మాంజా తయారీలో నిమగ్నమై ఉంటారు. వీరి కళలకు గుర్తింపు తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం చిన్న, చిన్న కుటీర పరిశ్రమలు నెలకొల్పుకునేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పతంగుల విక్రయాలు

సంక్రాంతి పండుగ సమీపిస్తుండడంతో ధూల్‌పేట్ పరిసర ప్రాంతాల్లో పతంగుల తయారీ ఊపందుకుంది. కేసీఆర్ చిత్రపటం, నరేంద్రమోడీ, రాహుల్ గాంధీ, స్వచ్ఛభారత్, నూతన నోట్లు, బుల్లెట్ ట్రైన్, కార్టూన్, బాహుబలి తదితర చిత్ర పటాలతో పతంగులను తయారు చేసి విక్రయాలకు సిద్ధంగా ఉన్నాయి.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం, జనవరి 2 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ డివిజన్ పరిధిలోని 11కేవీ శాంతినగర్ ఫీడర్ ఇంపీరియల్ గార్డెన్, మొగల్ ఏజెన్సీ అపార్ట్‌మెంట్, మోర్ సూపర్ మార్కెట్ ఏరియా, శాంతినగర్, విజయనగర్‌కాలనీ, లక్ష్మీనగర్, పీఎస్‌నగర్, పోలీస్ క్వార్టర్స్ ప్రాంతాల్లో బుధవారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

సివరేజీ లైన్ల మరమ్మతులు..



ఆసిఫ్‌నగర్ డివిజన్ పలు ప్రాంతాల్లో సివరేజీ పైపులైన్ల మరమ్మతులను మంగళవారం నిర్వహించారు. ఈ పనులను కార్పొరేటర్ ప్రతినిధి ఖాజా మొయినుద్దీన్ పర్యవేక్షించారు.

–మెహిదీపట్నం

మానసిక స్థితి సరిగాలేని వ్యక్తి అదృశ్యం



మొగల్ అమీర్(ఫైల్)

మెహిదీపట్నం, జనవరి 2 : మానసిక స్థితి సరిగాలేని వ్యక్తి అదృశ్యమైన సంఘటన హుమాయున్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా ఒంగోలు టౌన్ నెహ్రూకాలనీలో నివసించే మొగల్‌అమీర్ (27)కు మానసిక స్థితి సరిగాలేదు. ఇతడి సోదరుడు మొగల్‌అక్బర్‌బేగ్ నగరంలోని అమీర్‌పేటలో ఉంటూ చదువుకుంటున్నాడు. తన అన్న మొగల్ అమీర్‌కు వ్యాధి నయం చేయించడానికి మెహిదీపట్నం మీదుగా చాంద్రయాణగుట్ట వద్ద దర్గాకు వెళ్లడానికి సోమవారం రాత్రి మెహిదీపట్నం వచ్చాడు. టీ తాగడానికి వెళ్లి వచ్చేలోపు మెహిదీపట్నం బస్టాప్‌లో నుంచి మొగల్‌అమీర్ కనిపించకుండా పోవడంతో సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో ఉంది.

సయ్యద్‌నగర్‌లో ప్యాచ్‌వర్క్ పనులు



సయ్యద్‌నగర్‌లో సీసీ రోడ్ల ప్యాచ్‌వర్క్ పనులను పరిశీలిస్తున్న ఏఈ విటోబా తదితరులు.

అహ్మద్‌నగర్,జనవరి 2 : అహ్మద్‌నగర్ డివిజన్ సయ్యద్‌నగర్‌లో జీహెచ్‌ఎంసీ అధికారులు రూ.9 లక్షలతో సీసీరోడ్ల ప్యాచ్‌వర్క్ పనులు చేపడుతున్నారు. డివిజన్‌లోని పోచమ్మ బస్తీ , నెహ్రూ నగర్‌లలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేసిన అధికారులు సయ్యద్‌నగర్‌లో సీసీ రోడ్ల అభివృద్ధి పనులు చేపడుతున్నారు. గత రెండు రోజులుగా సయ్యద్‌నగర్ షాహీన్ స్కూల్ వద్ద చేపడుతున్న ఈ పనులను ఏఈ విటోబా పరిశీలించారు.

తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్య..

మెహిదీపట్నంలో సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలంటున్న వాహనదారులు

మెహిదీపట్నం, జనవరి 2 : నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నం, ఆసిఫ్‌నగర్, మల్లేపల్లి, రెడ్‌హిల్స్ డివిజన్లలో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతుందని. ముఖ్యంగా మెహిదీపట్నం నుంచి మాసబ్‌ట్యాంక్ వెళ్లే, ఎన్‌ఎండీసీ నుంచి మెహిదీపట్నం మీదుగా రేతిబౌలి వైపు వెళ్లే రోడ్డులో నిత్యం ట్రాఫిక్ జాం ఏర్పడుతుండటంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నామని వాహనదారులు వాపోతున్నారు.



మెహిదీపట్నంలో ట్రాఫిక్ జాం దృశ్యం

రద్దీ వేళ్లో పరేషాన్

లంగర్‌హౌస్, గోల్కొండ, టోలిచౌకి, అత్తాపూర్, గుడిమల్కాపూర్, ఆసిఫ్‌నగర్, షేక్‌పేట ప్రాంతాల నుంచి నగరంలోని లక్డీకాపూల్, అబిడ్స్, అమీర్‌పేట, కోఠి, నాంపల్లి, సుల్తాన్‌బజార్, దిల్‌సుఖ్‌నగర్, కాచిగూడ, బేగంబజార్, చార్మినార్ తదితర ప్రాంతాలకు వేలమంది ప్రజలు నానల్‌నగర్, రేతిబౌలి, మెహిదీపట్నం మీదుగా రాకపోకలు సాగిస్తారు. ఉదయం, సాయంత్రం వేళల్లో విపరీతమైన రద్దీ ఉంటుండటంతో ట్రాఫిక్ జాంతో మెహిదీపట్నం– రేతిబౌలి రోడ్డు ఇరువైపులా నిండిపోతుంది. ఈ క్రమంలో వాహనదారులు చాలా పరేషాన్ అవుతున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్..



రెడ్‌క్రాస్ పాఠశాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్

అహ్మద్‌నగర్, జనవరి2 : నిత్యం వందలాది మంది విద్యార్థులు సంచరించే ప్రాంతంలో నిరంతరం మంటలు వస్తున్న విద్యుత్ నియంత్రిక ప్రమాదకరంగా మారింది. అహ్మద్‌నగర్ డివిజన్ మాసబ్‌ట్యాంక్ రెడ్‌క్రాస్ బాలికల పాఠశాల వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు వస్తుండడంతో ప్రతిరోజు ఆప్రాంతంలో ప్రార్థనలో పాల్గొనే విద్యార్థినులకు ప్రమాదం పొంచిఉందన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చేందుకు తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు కోరుతున్నారు.

పత్తేదర్వాజలో రహదారులకు మోక్షం

- రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న వారికి పరిహారం
- విస్తరణ కసరత్తు మొదలు.. తీరనున్న ట్రాఫిక్ కష్టాలు..



రోడ్డు విస్తరణ జరుగనున్న పత్తేదర్వాజా క్రాస్‌రోడ్డు

చార్మినార్, జనవరి 2: ఏండ్లనాటి నిరీక్షణ.. నిత్యం ట్రాఫిక్ కష్టాలు.. ఎప్పుడు ఈ వ్యథలు తీరునో అన్నట్లుగా స్థానికుల ఎదురుచూపులు.. సాయంత్రం అయ్యిందంటే చాలు.. గంటల తరబడి ట్రాఫిక్ జాంలో ఇరుక్కుపోయిన స్థానికుల వెతలు.. వారి కష్టాలను తీర్చడానికి జీహెచ్ఎంసీ అధికారులు సిద్ధమయ్యారు. రోడ్డు విస్తరణతో వేగవంతమైన అభివృద్ధిని అందిస్తామని భరోసా కల్పించారు. దీంతో ఏండ్లుగా ఎదురు చూస్తున్న వారి ఇబ్బందులు త్వరలో తీరనున్నాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రెండు దశాబ్దాల అనంతరం రోడ్డు విస్తరణకు అధికారులు పూనుకోవడంతో పత్తేదర్వాజ ప్రాంతవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు పనులకు కసరత్తు..

ప్రస్తుతం శాలిబండ కొత్త రోడ్డు నుంచి పత్తేదర్వాజకు దారి తీయనున్న హిమ్మత్‌పుర రోడ్డు విస్తరణ కోసం గతంలో కరసత్తు చేశారు. ఎంసీహెచ్ హయాంలో హిమ్మత్‌పుర నుంచి సాగే రోడ్డు విస్తరణ చేపడితే ట్రాఫిక్ కష్టాల నుండి కొంతమేరకైనా వాహనదారుల ఇబ్బందులు తొలగించవచ్చని భావించారు. దాదాపు 126 ప్రైవేట్ ఆస్తులు సేకరించాల్సి రావడంతోపాటు భారీస్థాయిలో బాధితులకు నష్ట పరిహారం చెల్లించాల్సి రావడంతో ఆ ప్రణాళికకు అప్పట్లో మోక్షం లభించలేదు. దీంతో గత ఇరవై సంవత్సరాలుగా హిమ్మత్‌పుర, పత్తేదర్వాజ, దూద్‌బౌలి, బహదుర్‌పురను కలిపే బృహత్తర ప్రాజెక్ట్ అటకెక్కింది. దీంతో నిష్టకష్టాలుగా ఆ దారితో ప్రయాణించాల్సిన వాహనదారుల కష్టాలకోర్చుకుంటూ సాగుతున్నారు. ఒకానొక సందర్భంలో ఆ దారితో ఉన్న స్థానికులు ఎవరైనా మరణిస్తే శవాన్ని తరలించడానికి కూడా కష్టాలు ఎదురయ్యేవని స్థానికులు విచారం వ్యక్తం చేశారు. ఆ కష్టాలకు చెక్ పెట్టడానికి జీహెచ్ఎంసీ అధికారులు సిద్ధమయ్యారు. గతంలో అటకెక్కిన ఫైల్ అంటిన బూజు దులుపుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన రోడ్డు రవాణ కోసం అధిక ప్రాధాన్యత అందించనున్న నేపథ్యంలో పురాతన రోడ్డు విస్తరణ పనులు పట్టాలకెక్కనుంది. ఇప్పటికే రోడ్డు విస్తరణలో భాగంగా సేకరించాల్సిన ఆస్తులను గుర్తించిన జీహెచ్ఎంసీ అధికారులు కొందరికి ఇప్పటికే నష్టపరిహారంగా చెక్‌లను అందించారు.

ఏండ్లుగా ఇబ్బందులు పడుతున్నాం.



గతంలో 1986లో పత్తేదర్వాజా వరకు రోడ్డు విస్తరణ పనులు కొనసాగాయి. అయినప్పటికి దానివల్ల ఎవరికీ ఉపయోగం లేకుండా పోయింది. దీర్ఘకాలిక సమస్యలను గుర్తించని అప్పటి ప్రభుత్వం 12 అడుగులు ఉన్న రోడ్డును 15 అడుగుల వెడల్పు చేసి చేతులు దులుపుకొన్నారు. దానివల్ల జరిగిన లాభం ఏంటో నేటికి అర్థకాని సమస్యగానే మిగిలిపోయింది. ప్రస్తుతం హిమ్మత్‌పురా నుంచి బహదూర్‌పుర వరకు 40 నుంచి 60 అడుగుల రోడ్డు విస్తరణ జరగనున్నట్లు అధికారులు తెలిపారు. అందుకు కావలసిన ఆస్తుల సేకరణలో భాగంగా టౌన్‌ప్లానింగ్ అధికారులు మార్కింగ్ చేశారు. త్వరలో చేపట్టనున్న రోడ్డు విస్తరణ వల్ల ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తొలగిపోనుంది. ఈ ప్రాంతంలో అభివృద్ధికి ఊతం ఏర్పడనుంది.

– నర్సింగ్‌రావు, పత్తేదర్వాజా స్థానికుడు

భవిష్యత్ తరాలకు ఇబ్బందులుండవు



బహుత్‌సాల్‌సే ఇంతిజార్ కియాహై సాబ్. అభితో రోడ్ బడా కర్నేకేలియే జీహెచ్ఎంసీ వాలే సామ్‌నే అయేహై. అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ఈ విస్తరణ పనుల్లో ఎలాంటి రాజకీయాలు లేకుండా అందరికి ఉపయుక్తమైన నిర్ణయాలతో అధికారులు చర్యలు తీసుకోవాలి. అంతేకాని ఎవరో పక్షాన నిలబడి పనులు చేస్తామంటే మరో 20 ఏండ్లు నిరీక్షించాలేమో.. మా తరువాతి తరం పిల్లలు మాలాగ ఇబ్బంది పడకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేస్తూ పనులు ముగించాలి. లేదంటే ఓ శవాన్ని శ్మశాన వాటికకు తీసుకెళ్లడానికి భవిష్యతులో కష్టాలు తప్పవేమో.. ప్రభుత్వం రోడ్డు విస్తరణకు చర్యలు చేపట్టి నష్టపరిహారం అందజేస్తుందంటే పనులు మొదలైనట్లే సాబ్.

– ఫారుఖ్, పత్తేదర్వాజా స్థానికుడు

వేగవంతంగా విస్తరణ పనులు



హిమ్మత్‌పురా నుంచి బహదుర్‌పుర వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులు ఈ నెలలో వేగవంతంగా చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నామం. ఇప్పటికే ఆస్తులను గుర్తించి మార్కింగ్ వేశాం. కొంత మంది భాదితులకు నష్టపరిహారం సైతం చెల్లింపులు జరిగాయి. రోడ్డు విస్తరణలో ఆస్థులు కోల్పోతున్న వారికి ప్రభుత్వం భారీస్థాయిలో నష్టపరిహారం చెల్లింపులు చేస్తున్న నేపథ్యంలో రోడ్డు విస్తరణకు అనేక ప్రాంతాల్లో ముందుకు వస్తున్నారు. హిమ్మత్‌పురా నుండి బహదుర్‌పుర వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణలో భాగంగా భాధితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాం. వారిలో ఉన్న అపోహలు తొలగించడంతో రోడ్డు విస్తరణకు వారి ఆస్తులను అందిస్తున్నారని తెలిపారు.

– దక్షిణ మండల జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

ర్యాలీకి అనుమతి నిరాకరణ

శాంతిభద్రతల సమస్య నేపథ్యంలోనే : ఏసీపీ ఆనంద్



బిలాల్ ఇంటి వద్ద బందోబసులో పాల్గొన్న ఏసీపీ ఆనంద్

చార్మినార్, జనవరి 2: కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సమయాత్తమైన ఎంఐఎం మాజీ కార్పొరేటర్ ఇంటి వద్ద సోమవారం నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. మాజీ కార్పొరేటర్ ఖాజా బిలాల్ అహ్మద్ కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరి గాంధీభవన్‌కు చేరుకోవాలని నిర్ణయించుకున్నాడు. అందులో భాగంగా మంగళవారం ఉదయం నుంచే కార్యకర్తలను సమీకరించుకుంటున్న బిలాల్ మధ్యాహ్న సమయంలో ర్యాలీకి ముందస్తు సమచారం అందుకున్న పోలీసులు మీర్‌చౌక్ ఏసీపీ ఆనంద్ పర్యవేక్షణలో బందోస్తును ఏర్పాటు చేశా. శాంతి భద్రతల దృశ్యా ర్యాలీకి అనుమతిని నిరాకరించారు. దీంతో కొద్దిసేపు పోలీసులకు, ఖాజా బిలాల్‌కు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు ర్యాలీకి ససేమిరా అనడంతో బిలాల్ తన వ్యక్తిగత ద్విచక్ర వాహనంతో గాంధీభవన్‌కు బయలుదేరాడు.

తప్పుల తడకగా ఓటరు జాబితా

ఓటు కోల్పోయానంటూ మాజీ కార్పొరేటర్ ఫిర్యాదు



ఎన్నికల అధికారితో మాట్లాడుతున్న నాయకులు

చార్మినార్, జనవరి 2: ఇటీవల ఎన్నికల సంఘం నిర్వహించిన ఎన్నికల జాబితా తప్పుల తడకగా మారిపోయిందని వివిధ పార్టీల నాయకులు వాపోయారు. నియోజకవర్గ ఓటర్లు ఇంట్లో ఉన్నా మరణించారంటూ పేర్కొని వారిని ఎన్నికల జాబితాలో నుండి తొలగించారని విచారం వ్యక్తం చేస్తూ యాకుత్‌పుర ఎన్నికల సంఘం అధికారి రవీందర్‌కుమార్‌ను కలిసి తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పార్టీల నాయకులు మాట్లాడుతూ యాకుత్‌పుర సెగ్మెంట్‌లోని అనేక ఓట్లు గల్లంతయ్యాయని తెలిపారు. గత రెండు నెలల క్రితం వరకు నిర్వహించిన ఆన్‌లైన్ ఎన్నికల ఓట్ల జాబితాలో భాగంగా యాకుత్‌పుర నియోజకవర్గంలోని అనేక మంది తమ ఓటర్ జాబితాలో తమ పేరు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటి తిరిగి వివరాలు సేకరించాల్సిన ఎన్నికల సిబ్బంది ఎక్కడో కూర్చుని ఇష్టానుసారంగా వివరాలు నమోదు చేసినట్లుందన్నారు. ఎన్నికల్లో తన ఓటు ను తొలగించారని ఆరోపిస్తూ కూర్మగూడ మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్ ఎన్నికల అధికారి దృష్టికి తన సమస్యను తీసుకెళ్లారు. యాకుత్‌పు నియోజకవర్గంలో జరిగిన తప్పిదాలను సవరించి కొత్త ఎన్నికల జాబితాలను తయారు చేయాలని వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం ముందు నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్ర, సహదేవ్ యాదవ్, రాజు, సురేంధర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలించిన డీసీ మోహన్‌రెడ్డి



డీఆర్‌డీఎల్ ప్రధాన రహదారిపై కార్మికుల హాజరుపట్టికను పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ మోహన్‌రెడ్డి

చాంద్రాయణగుట్ట, జనవరి 2(నమస్తే తెలంగాణ): మిధాని మీదుగా బండ్లగూడ ప్రధాన జాతీయ రహదారిపై పారిశుధ్య పనులను మంగళవారం చాంద్రాయణగుట్ట–8 డిప్యూటీ కమిషనర్ పల్లె మోహన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికులు సవ్యంగా పనులను నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాలను తెలుసుకోవడానికి హాజరు పట్టికలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారికి ఇరువైపులా ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. దీనికి తోడు రోడ్లపై ఎక్కడ చెత్తాచెదారం, మట్టి పేరుకుపోకుండా ఎప్పటికప్పుడూ చర్యలు తీసుకుంటున్నామన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

చార్మినార్, జనవరి 2: పలు సాంకేతిక కారణాల రిత్యా పాతనగరంలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్‌శాఖాధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు. రాజన్నబౌలి, శివాజీనగర్, శారదా కాలేజీ, మేకలబండ, లాల్‌దర్వాజా, శంషీర్‌గంజ్, జంగమ్మెట్ అలియాబాద్ క్రాస్ రోడ్డు, శ్మశానవాటిక ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గుర్తించి అధికారులకు సహకరించాలన్నారు.



గౌలిపురా మార్కెట్‌లోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా మంగళవారం ఉదయం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ కార్పొరేటర్లు శంకర్, ఆలె జితేంద్ర, ఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖరగిరి, శివచంద్రగిరి, సాదానంద్, యాదగిరిగౌడ్, అర్జున్, రామకృష్ణ పాల్గొన్నారు. – **చాంద్రాయణగుట్ట**



సిటీ సివిల్ కోర్ట్ న్యాయవాదుల కొత్త సంవత్సర డైరీని దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మంగళవారం తన నివాసంతో విడుదలచేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు మాణిక్‌ప్రభుగౌడ్, ఎం.ఎస్ తిరుమల్ రావు, సురేశ్, న్యాయవాదులు పాల్గొన్నారు. – **చార్మినార్**



ఉప్పుగూడ మహంకాళీ ఆలయ సమీపంలోని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2018 నూతన సంవత్సర ముదిరాజ్ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. – **చాంద్రాయణగుట్ట**

ఎమ్మెల్యేకు సన్మానం



టోలిచౌకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే కౌసర్‌మొయినుద్దీన్ నుకార్మిక సంఘం నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రామారావు, ప్రధాన కార్యదర్శి సబ్బారావు, నాయకులు సోమాచారి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

-మెహదీపట్నం

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి



నీటి యంత్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కౌసర్‌మొయినుద్దీన్

మెహిదీపట్నం, జనవరి 2 : విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే కౌసర్‌మొయినుద్దీన్ అన్నారు. మంగళవారం గోల్కొండ తెలుగు మీడియం పాఠశాలలో విద్యార్థులు రూపొందించిన నీటి పంపింగ్ యంత్రాన్ని ఎమ్మెల్యే కౌసర్‌మొయినుద్దీన్ కార్పొరేటర్ల ప్రతినిధులు వజీఉజ్జమా సిద్దిఖీ, అజీజ్‌ఖాన్‌పఠాన్‌లతో పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు.

నానల్‌నగర్‌లో ఓటరు నమోదు



నానల్‌నగర్ డివిజన్ సాలార్‌జంగ్‌కాలనీలో మంగళవారం ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ పరిశీలించారు. ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

-మెహిదీపట్నం

హిల్‌కాలనీలో మెట్ల నిర్మాణం



హిల్‌కాలనీలో మెట్ల నిర్మాణ పనులు చేస్తున్న సిబ్బంది

మెహిదీపట్నం, జనవరి 2 : మెహిదీపట్నం డివిజన్ హిల్‌కాలనీలో మెట్లను నిర్మించే పనులను మంగళవారం జీహెచ్ఎంసీ అధికారులు చేపట్టారు. ఎమ్మెల్యే జాఫర్‌మెరాజ్ హుస్సేన్ ఆదేశాలతో కార్పొరేటర్ మాజీద్ హుస్సేన్ ఎంఐఎం నాయకులు షహబాజ్ పనులను పర్యవేక్షించారు.

పార్కుల్లో ..పచ్చదనం కరువు

విజయనగర్‌కాలనీ పార్కు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతున్న వైనం



విజయనగర్‌కాలనీలో పార్కు దుస్థితి



ఎడారిని తలపిస్తున్న పార్కు

బేగంబజార్,జనవరి 2 : విజయనగర్‌కాలనీలో ప్రజలు ఆహ్లాదాన్ని పొందేందుకు గాను పలు ప్రాంతాల్లో నిర్మించిన పార్కులకు ఆలనా, పాలనా కరువవడంతో గ్రిల్స్ విరిగి పోయి ప్రహరీ శిథిలావస్థకు చేరుతుండడంతో పాటు పార్క్‌లలో పచ్చదనం కరువై ఎడారిలా మారిపోతున్నాయి. గ్రేటర్ హైదరాబాద్‌లోని అన్ని కాలనీల కంటే ఉత్తమమైన కాలనీగా పేరున్న శాంతినగర్‌కాలనీలో పార్కుల దుస్థితి అధ్వాన్నంగా ఉండడం గమన్హారం. దీనికి కారణం అక్కడ సరైన సదుపాయాలు లేకపోవడం, పార్కులను ఎప్పటి కప్పుడు శుభ్రం చేయకుండా వదిలి వేయడం. డివిజన్‌లోని పార్కుల నిర్వహణను సంబంధిత అధికారులు పూర్తిగా విస్మరించారు. నిత్యం ఉదయం, సాయంత్రం సమయాలలో పార్కులో వాకింగ్‌కు వచ్చే వారికి ఇబ్బందులు తప్పడం లేదు.

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా

పార్కులు పచ్చదనం కోల్పోయి అందవిహీనంగా మారడంతో పాటు చుట్టు ఉన్న ప్రహరీ అక్కడక్కడా విరిగి పోవడంతో రాత్రి వేలలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ పార్కులను అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత



లంగర్‌హౌస్‌లో కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న డివిజన్ టీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నంతోట పల్లవి, నాయకులు

మెహిదీపట్నం, జనవరి 2 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి పథకంతో నిరుపేదల కుటుంబాలలో ఎంతో సంతోషం వెల్లివిరుస్తుందని లంగర్‌హౌస్ డివిజన్ టీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నంతోట పల్లవి అన్నారు. మంగళవారం లంగర్‌హౌస్‌లో కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు సీహెచ్ అరుణారాణికి పల్లవి, నాయకులు కృష్ణదాస్, విజయ్‌సింగ్, భాను, సాయిబాబాయాదవ్, కరీమున్నీసా, గౌతమ్ పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీల సమాచారం

విమల ఎంటర్‌ప్రైజెస్ (హెచ్‌పీసీ) బర్కత్‌పురా	9866525939
సిద్దార్థ ఎంటర్‌ప్రైజెస్(ఐఓసీ) పుత్లీబౌలి	9966511116
శివసాయికృష్ణ(హెచ్‌పీసీ) బేగంబజార్	9346957110
రామతులసీ ఏజెన్సీస్(హెచ్‌పీసీ) పీఏఓ ఎదురుగా	9989099210
ముకుందా ఎంటర్‌ప్రైజెస్(ఐఓసీ) బర్కత్‌పురా	9394762264
ఎస్‌కే ఎంటర్‌ప్రైజెస్(హెచ్‌పీసీ) రాఘవర్ధన్ టవర్స్	9908299735
హైద్రాబాద్ గ్యాస్ కంపెనీ(హెచ్‌పీసీ) ఎల్‌బీస్టేడియం	9866463166
శ్రీసాయి ఎంటర్‌ప్రైజెస్(బీపీసీ) పుత్లీబౌలి	9247823198

ప్రభుత్వ దవాఖానల ఫోన్ నెంబర్లు

ఉస్మానియా జనరల్ దవాఖాన	040-24600146
ఈఎన్‌టీ దవాఖాన కోఠి	040- 24742321
కింగ్‌కోఠి జిల్లా దవాఖాన	040- 24753474
సరోజినీదేవి కంటి దవాఖాన మెహిదీపట్నం	23317274
ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖాన రెడ్‌హిల్స్	23397000
సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన	24653422
నీలోఫర్ చిన్న పిల్లల దవాఖాన రెడ్‌హిల్స్	23307379

విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫిర్యాదు చేయాల్సిన నెంబర్లు

'నమస్తే' సమాచారం

అబిడ్స్, నమస్తే తెలంగాణ: గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని టీఎస్ఎస్‌పీడీసీఎల్ బేగంబజార్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఈ క్రింది ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయాలి.

కోఠి డీహెచ్ఎంఎస్, కుత్బిగూడ, బడిచౌడీ, కాచిగూడ క్రాస్ రోడ్స్, ఈడెన్‌బాగ్, తిలక్ రోడ్, బొగ్గులకుంట, నయాబజార్ తదితర ప్రాంతాలు సుల్తాన్‌బజార్ ఫ్యూజ్ కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఫ్యూజ్ కాల్ ఆఫీస్ నెంబర్ 94906 19830 నెంబర్‌లో ఫిర్యాదు చేయాలి. అదే విధంగా ఏడీఈ 94408 12948, ఏఈ 94408 12966, సీబీడీ ఏడీఈ 94408 12948 ఫోన్ నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.

ఉస్మాన్‌గంజ్, ముక్తియార్‌గంజ్, అఫ్జల్‌గంజ్, మహబూబ్ గంజ్, రిసా లా అబ్దుల్లా, జాంబాగ్, పూల మార్కెట్, ట్రూప్‌బజార్ తదితర ప్రాంతా లు ట్రూప్‌బజార్ ఫ్యూజ్ కాల్ ఆఫీస్‌కు వస్తాయి. ఆయా ప్రాంతాలలో విద్యు త్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్ కాల్ ఆఫీస్ నెంబర్ 94906 1983 2, ఏడీఈ 94408 12948, ఏఈ 94408 12967, సీబీడీ ఏడీఈ 94408 12948 నెంబర్‌లకు ఫిర్యాదు చేయాలి.

నింబోలి అడ్డ, తక్కి జాలి, చాదర్‌ఘాట్, ఇసామియా బజార్, ఉస్మాన్‌షాహి, అఫ్జల్‌గంజ్, బసేరా హోటల్ తదితర ప్రాంతాల్లో పుత్లిబౌలీ ఫ్యూ జ్ కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్ కాల్ ఆఫీస్ 94906 19834, ఏడీఈ 94408 12948, ఏఈ 94408 14321, సీబీడీ ఏడీఈ 94408 12948 నెంబర్‌లలో ఫిర్యాదు చేయాలి.

అఫ్జల్‌గంజ్ బస్‌స్టాప్, అఫ్జల్‌గంజ్ అపోజిట్ దర్గా, గోల్ మసీద్, సీనా హోటల్, చగన్‌లాల్ స్వీట్ హౌజ్, బేగంబజార్, లక్ష్మి మాత ఆలయం, కోల్సావాడీ, నర్సరీ, ఉస్మానియా ఎస్ఎస్ డెంటల్ కళాశాల తదితర ప్రాం తాలు పీల్‌ఖానా ఫ్యూజ్ కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్ కాల్ ఆఫీస్ 94906 19836, ఏడీఈ 94408 12930, ఏఈ 94408 12968, సీబీడీ ఏడీఈ 9440 8 12948 నెంబర్‌లలో ఫిర్యాదు చేయాలి.

జుమ్మెరాత్‌బజార్, ఊంట్‌వాడీ, కోఫియా నాకా, బేదర్‌వాడీ, దాల్‌మం డీ, బేగంబజార్, ఛత్రి, చాక్నావాడీ, పాన్‌మండీ తదితర ప్రాంతాలు చుడీబజార్ ఫ్యూజ్ కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఆయా ప్రాంతాలలో వి ద్యుత్ సరఫరా నిలిచి పోతే ఫ్యూజ్ కాల్ ఆఫీస్ నెంబర్ 94906 19838, ఏడీఈ 94408 12930, ఏఈ 94408 12970, సీబీడీ ఏడీఈ 9440 8 129 48 నెంబర్‌లలో ఫిర్యాదు చేయాలి.

దారుస్సలాం, గోడేకిఖబర్, ఏక్ మినార్ మసీదు, మాలకుంట, హిందీనగర్, అఫ్జల్‌సాగర్, టేకీ మసీద్, ఫటాఫట్ గల్లీ తదితర ప్రాంతాలు సీతారాంపేట్ ఫ్యూజ్ కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఆయా ప్రాంతాలలో విద్యుత్ సమస్య తలెత్తితే ఫ్యూజ్ కాల్ ఆఫీస్ 94906 19840, ఏడీఈ 94408 12930, ఏఈ 94408 12969, సీబీడీ ఏడీఈ 94408 129 48 నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.

మల్లేపల్లి జెట్ కేఫ్, ఆసిఫ్‌నగర్, కవేలి మసీద్, సేవాదళ్, టప్పా చబుత్రా, కోమటిపురా, మగ్రా, బంగ్లాదేశ్, అజీజ్‌బాగ్, హబీబ్‌నగర్ తదితర ప్రాం తాలు మంగళ్‌హాట్ ఫ్యూజ్ కాల్‌ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఆయా ప్రాం తాల వారు విద్యుత్ సమస్యల గురించి ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ నెంబర్ 9490 6 19842, ఏడీఈ 94408 12930, ఏఈ 94408 12964, సీబీడీ ఏడీఈ 94408 12948 ఫోన్ నెంబర్‌లలో ఫిర్యాదు చేయాలి.

సాంకేతిక పరిజ్ఞానంతో వీధి దీపాల నియంత్రణ

సీసీఎంఎస్ విధానంతో వీధి దీపాల అనుసంధానం

కాలనీలో వీధి దీపాలు వెలుగకుంటే అధికారికి సమాచారం



కూకట్‌పల్లి జంట సర్కిళ్ల కార్యాలయం

కేపీహెచ్‌బీ కాలనీ: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎల్ ఈడీ బల్బుల వ్యవస్థకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నాన్ని జోడిస్తున్నారు. కాలనీలు, బస్తీలలో ఎల్ఈడీ వీధి దీపాలను ఏర్పాటు చేసే ప్రక్రియ పూర్తి కావ డంతో సెంట్రలైజ్ కంట్రోలింగ్ మానిటరింగ్ సిస్టం (సీ సీఎంఎస్) వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నారు. గతంలో కాలనీలు, బస్తీలలో వీధి దీపాలు వెలుగడం లేదని స్థానికులు ఫిర్యాదు చేసిన కొన్ని రోజులకు సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్క రించేవారు. దీంతో రోజుల తరబడి చీకట్లలోనే ప్రజలు ఇబ్బందులు పడాల్సి వచ్చేది. నూతన విధానం అందు బాటులోకి వస్తే విద్యుత్ వీధి దీపాలు వెలుగడం లేదని స్థానికులు ఫిర్యాదు చేయాల్సిన అవసరం ఉండదు. సీసీఎంఎస్ విధానంతో అనుసంధానం చేసిన విద్యుత్ వీధి దీపాలలో ఏ ఒక్కటి వెలుగకున్నా నేరుగా సంబం ధిత వ్యవస్థకు, అధికారికి సమాచారం వెళ్తుంది. తక్ష ణమే అధికార యంత్రాంగం రంగంలోకి దిగి విద్యుత్ వీధి దీపం వెలుగకపోవడానికి కారణాలు తెలుసుకుని వెంటనే పరిష్కరించే అవకాశముంది. అదే విధంగా మనుషుల ప్రమేయం లేకుండానే సాయంత్రం 6గం టలకు విద్యుత్ వీధి దీపాలు వెలుగడం ప్రారంభమై ఉదయం 6గంటల వరకు నిర్విరామంగా వెలుగులని వ్వనున్నాయి. ఈ నూతన విధానం అందుబాటులోకి వస్తే విద్యుత్ వీధి దీపాల సమస్యలన్నింటికి శాశ్వత పరిష్కారం లభించనుంది.

కూకట్‌పల్లి జంట సర్కిళ్లలో సీసీఎంఎస్ విధానం..

కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో సెంట్రలైజ్ కంట్రోలింగ్ మానిటరింగ్ సిస్టం (సీసీఎం ఎస్) వ్యవస్థ ఏర్పాటు పనులు జోరుగా సాగుతున్నాయి. కూకట్‌పల్లి జంట సర్కిళ్లలో 25,378 సాధారణ విద్యుత్ వీధి దీపాలు ఉండగా వాటితో పాటు అదనంగా మరికొన్ని ప్రాంతాల్లో ఎల్ఈడీ బల్బులను బిగించడం జరిగింది. ప్రస్తుతం జంట సర్కిళ్లలో 26,654 ఎల్ఈడీ వీధి దీపాలు వెలుగులను ఇస్తు న్నాయి. జంట సర్కిళ్లలో 1,552 సర్వీస్ మీటర్ల ద్వారా ఎల్ఈడీ విద్యుత్ వీధి దీపాల వ్యవస్థ కొనసాగుతుంది. సర్వీస్ మీటర్ల స్థానంలో సీసీఎంఎస్ విధానంతో కొత్త మీటర్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుంది. సర్వీస్ మీటర్ల నుంచి ప్రత్యేక కార్యాలయంలోని కంప్యూ టర్‌కు అనుసంధానం చేయడం జరుగుతుంది. ఇదే విధంగా సర్కిల్ పరిధిలోని అన్ని సర్వీస్ మీటర్లు సీసీఎంఎస్ విధానంతో అనుసంధానం చేయడం జరుగుతుంది. ఇప్పటికే కూకట్‌పల్లి జంట సర్కిళ్లలో 1,432 సర్వీస్ మీటర్లను అనుసంధానం చేసే ప్రక్రియ పూర్తైంది. కూకట్‌పల్లి సర్కిల్‌లో 752 సర్వీస్ మీటర్లకు గాను 725, మూసాపేట సర్కి ల్‌లో 750 సర్వీస్ మీటర్లకు గాను 707 మీటర్లకు నూతన సాంకేతిక విధానాన్ని అనుసంధానం చేశారు. త్వరలోనే పూర్తి స్థాయిలో సేవలు అందు బాటులోకి రానున్నట్లు అధికారులు చెబుతున్నారు.

నిరంతరంగా వీధి దీపాల వెలుగులు



ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీస్ లిమిటెడ్ (ఈఈ ఎస్ఎల్) సహకారంతో నగరంలో సాధా రణ విద్యుత్ దీపాల స్థానంలో ఎల్ఈడీ బల్బులు బిగించే పనులను చేపట్టారు. విద్యుత్ వీధి దీపాల సర్వీస్ మీటర్లకు సెంట్ర లైజ్ కంట్రోలింగ్ మానిటరింగ్ సిస్టం (సీసీ ఎంఎస్) వ్యవస్థను అనుసంధానం చేయ డం జరుగుతుంది. రాత్రి సమయాల్లో విద్యుత్ వీధి దీపాలు నిరం తరంగా వెలుగులివ్వనున్నాయి. సిటిజన్స్ ఫిర్యాదులు చేయకుం డానే కాలనీలో ఎల్ఈడీ బల్బులు వెలుగడం లేదన్న సమాచారం తెలుస్తుంది. సాయంత్రం వీధి దీపాలను వెలిగించడం, ఉదయం వెలుగులు ఆపడం అంతా సీసీఎంఎస్ వ్యవస్థతో నడుస్తుంది. త్వర లోనే పూర్తిస్థాయిలో ఈ విధానం అందుబాటులోకి రానుంది.

-రవి, డీఈ, ఎలక్ట్రికల్ విభాగం, కూకట్‌పల్లి జంట సర్కిళ్లు

సంప్రదాయ కళలను కాపాడుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ కావ్యారెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 2 : భారతీయ సంప్రదాయ కళలను కాపాడుకుని కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి అన్నారు. కేపీహెచ్‌బీలోని 3వ ఫేజ్‌లోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మన సూరి అకాడమీ ఆఫ్ డ్యాన్స్ అండ్ మ్యూజిక్ పంచదశ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిం చిన శతనర్తకీ నృత్యార్చన పోటీలను కావ్యారెడ్డి తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ భరతనాట్యం, కూచిపూడి లాంటి కళలను నేటితరం విద్యార్థులకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పన్నాల హరీశ్‌రెడ్డి, అకాడమీ నిర్వాహకులు ఇందిర, విశ్వేశ్వరరావు, భారతీయం సత్యవాణి, యువ కళావాహిని అధినేత వైవీ.నాగేశ్వర్ రావు, బండ వెంకటరమణయ్య, రవికాంత్‌రెడ్డి, దాసరి రమేష్, నవీన్‌కుమార్, రేణుకాచౌ దరి, నరేష్, తుల్జారాం, ముత్యాల పద్మ, రమాకుమారి లు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణలను తొలగించండి



మోతీనగర్‌లో రోడ్డు ఆక్రమణల గురించి అధికారులతో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

కూకట్‌పల్లి, జనవరి2(నమస్తే తెలంగాణ): మూసాపేట్ డివిజన్ పరిధిలోని మోతీనగర్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ అన్నారు. మంగళవారం డివిజన్ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, అధికారులతో కలిసి మోతీనగర్ కూడలిలో పర్యటించారు. రోడ్డు ఆక్రమణల వలన మోతీనగర్‌లో తరచు ట్రాఫిక్ అంత రాయం ఏర్పడుతుందని, ట్రాఫిక్ సమస్యను పరి ష్కరించడానికి రోడ్డును ఆక్రమించుకుని చేపట్టిన నిర్మాణాలను, ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిం చాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో డీసీ దశరథ్, ఈఈ బాలనర్సయ్య, టౌన్ ప్లానింగ్ ఏసీపీ మల్లి కార్జున్, డీఈ నాగేశ్వర్‌రావు, ట్రాఫిక్ ఎస్సై మహేందర్ తదితరులు పాల్గొ న్నారు.

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పేదలకు ఆసరా

బాలానగర్, జనవరి 2 : కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేద ప్రజలకు ఆసరాగా నిలిచాయని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్ అన్నారు. మంగళవారం ఫతేనగర్ డివిజన్‌కు చెందిన అశోక్, స్వప్న దంపతులకు ప్రభుత్వం అందించిన కళ్యాణలక్ష్మి పథకం చెక్కును లబ్ధి దారుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు కళ్యాణలక్ష్మి, షాదీము బారక్‌లను ప్రవేశ పెట్టి టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజానికానికి విశేషసేవలందిస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత ప్రాధా న్యత కల్పిస్తూ అందరి సంక్షేమం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నిర్వి రామంగా ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథ కాలను ప్రవేశ పెడుతుందని సంతోషం వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో డివిజన్‌లో ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తామన్నారు. కార్యక్రమంలో సాగర్‌రావు, వెంకటేశ్, బద్రి శంకర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.




లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కును అందజేస్తున్న కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్

నేడు ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించనున్న చినజీయర్ స్వామి

కూకట్‌పల్లి, జనవరి2(నమస్తే తెలంగాణ): కూకట్‌పల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం పునర్నిర్మాణ పనులను పరిశీలించడానికి త్రిదండి శ్రీమన్నా రాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి బుధవారం తేదీ 3న మధ్యాహ్నం మూడు గంటలకు ఆలయాన్ని సందర్శిస్తున్నారని ఆలయన చైర్మన్ ములుగు ఆనంద్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు, దాతలు, గ్రామ పెద్దలు, దేవస్థాన మాజీ చైర్మన్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిం దిగా ఆయన ప్రకటనలో కోరారు.

విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదువుకోవాలి



విద్యార్థులకు క్వశ్చన్ బ్యాంకులను అందజేస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

కూకట్‌పల్లి, జనవరి2(నమస్తే తెలంగాణ): విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదు వుకోవాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా బేగం అన్నారు. డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ సాయి చైతన్య పాఠశాలలో పదవతరగతి విద్యా ర్థులకు కార్పొరేటర్ సబీహా బేగం క్వశ్చన్ బ్యాంకులు అందజేశారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదివాలని, కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగు తారని అన్నారు. క్వశ్చన్ బ్యాంకు ద్వారా పరీక్షలలో మంచి మార్కులు సాధించ వచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వీరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఇస్మాయిల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటి సరఫరాను పరిశీలించిన కార్పొరేటర్

అల్లాపూర్ డివిజన్ పరిధి గాయత్రినగర్‌లో మంచినీటిలో కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయని కాలనీ వాసులు ఫిర్యాదు చేయడంతో కార్పొరేటర్ సబీహా బేగం నీటి సరఫరాను పరిశీలించారు. కాలనీలోని ప్లాట్ నంబరు 188 లైన్‌లో నీటి సరఫరా సమయంలో నీటిని పరిశీలించారు. తాగు నీటిలో మురుగు నీరు కలిసి వస్తుందని జలమండలి మేనేజర్ శ్రీనివాస్‌కు సమా చారం అందించారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గాయత్రినగర్ ప్రధాన కార్యదర్శి సుదర్శన్ గుప్తా, ఇస్మాయిల్, సంపత్‌రెడ్డి, జహంగీర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

5న మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు ఆకుల విజయ, చిత్రంలో కాంతారావు తదితరులు

హైదర్‌నగర్, జనవరి 2: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఓ హోటల్‌లో బీజేపీ మహిళా మోర్చా మేడ్చల్ జిల్లా ముఖ్య నేతల సమావేశం జిల్లా అధ్య క్షురాలు వడ్డమూడి సులోచన అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమా వేశానికి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు ఆకుల విజయ ముఖ్య అతి థిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 5 వ తేదీన మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు, ఈ సమావేశానికి మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు విజయ రహత్కార్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. సమావేశాన్ని విజయవంతం చేసేందుకు సంబంధించిన ఏర్పాట్లపై ముఖ్య నేతలు విస్తృతంగా చర్చించినట్లు పేర్కొ న్నారు. మహిళా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తు న్నదని, కేంద్ర ప్రభుత్వ మహిళా పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాల్సిన బాధ్య తను మహిళా మోర్చా నేతలు చేపట్టాలని ఆమె పిలుపునిచ్చారు. ఈకార్యక్ర మంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి నాగపరిమళ, కార్యదర్శి శిల్పారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలత, ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ప్రగతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని స్థానిక కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి ఆవిష్కరించారు. అదే విధంగా మమత కన్‌స్ట్రక్షన్ అధిపతి గౌరారం నర్సింహారావు కార్యాలయంలో నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీని కావ్యారెడ్డి ఆవిష్కరించారు. వార్డు కమిటీ సభ్యులు ప్రభాకర్‌గౌడ్, వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు బి.అశోక్, ఇ.అశోక్, శ్రీనివాస్, నారాయణరెడ్డి, మల్లారెడ్డి, పంచగంగేశ్వర్, నరేంద్ర, సోమలింగం, గోపాలరత్నం, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు. - కేపీహెచ్‌బీ కాలనీ



ఫతేనగర్ భగత్‌సింగ్ పార్క్‌లో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ వైభవంగా జరిగింది. మంగళవారం భగత్‌సింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలకు ఆయన హాజరయ్యారు. రమణ గురు స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాగర్‌రావు, ప్రకాశ్, జవహర్, నరేష్‌గుప్త, ఉపేందర్, సురేందర్‌నాయుడు, విజయ్, రామ కృష్ణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. - బాలానగర్

పారిశుధ్య కార్మికులు బాధ్యతగా పనిచేయాలి

బాలానగర్: పారిశుధ్య కార్మికులు బాధ్యతగా పనిచేసినప్పుడే ప్రజలు గుర్తిస్తారని మూసాపేట ఉప కమిషనర్ దశరథ్ అన్నారు. మంగళవారం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో పారిశుధ్య కార్మికుల హాజరును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు వారధిగా ఉంటూ సేవలందించాల్సిన బాధ్యత ఉందన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం, పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే తడిపొడి చెత్తను వేర్వేరుగా వేయడానికి డబ్బాలను సైతం ప్రజలకు పంపిణీ చేసినట్లు తెలిపారు.



పారిశుధ్య కార్మికుల హాజరును పరిశీలిస్తున్న ఉప కమిషనర్ దశరథ్

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు



కూరగాయలు	ధరలు	కూరగాయలు	ధరలు
ఆలుగడ్డ	14	క్యాబేజీ	14
టమాట	13	క్యారట్	50
వంకాయ	19	దొండకాయ	30
బెండకాయ	35	కీరా	11
గోకరకాయ	38	దోసకాయ	20
చిక్కుడుకాయ	38	చామగడ్డ	38
మిర్చి	31	క్యాప్సికమ్	38
బీనీస్	28	గోబీ	31
బీరకాయ	31	బీట్‌రూట్	20
కాకరకాయ	31	సోరకాయ	15

కాలనీ సంక్షేమ సంఘాలు
సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి: ఎమ్మెల్యే

హైదర్‌నగర్, జనవరి 2: హైదర్‌నగర్ డివిజన్ హెచ్‌ఎంటీ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం కార్యాలయ భవనాన్ని కార్పొరేటర్ జానకిరామరాజుతో కలిసి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ సంక్షేమ సంఘాలు తమ కార్యాకలాపాలతో పాటుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ కాలనీలను నెలకొల్పే విషయంలో తమ వంతుగా ప్రజలలో చైతన్యం కలిగించేలా కృషి చేయాలని కోరారు. నియోజకవర్గవ్యాప్తంగా డివిజన్‌లోని కాలనీల సంక్షేమానికి, అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలను అందిస్తానని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్లను కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షుడు రంగనాథరాజు, బాలనర్సయ్య, పూర్ణచందర్‌రావు, వార్డు సభ్యులు బోసురెడ్డి, భరత్, డివిజన్ టీఆర్‌ఎస్ నాయకుడు దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలకు నష్ట పరిహారం ఇవ్వం

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఎల్లమ్మ చెరువు నుంచి అంబీర్ చెరువు వరకూ చేపట్టనున్న నాలా విస్తరణ పనులను, ఇంద్రహిల్స్‌లో విస్తరణ ప్రాంతాన్ని కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి నాలా విస్తరణలో ఎటువంటి నష్ట పరిహారం ఇవ్వబోమని స్పష్టం చేశారు. ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం నాలా విస్తరణ పనులను చేపడుతోందని, ఇందుకు ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. నాలా విస్తరణ సందర్భంగా ఇండ్లు నష్టపోయే వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు, నష్ట పరిహారాన్ని సైతం అందిస్తామని పేర్కొన్నారు. ఇంద్రాహిల్స్ కాలనీ వాసులు సైతం ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, పేదలెవరికీ ఎటువంటి నష్టం జరగకుండా తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. డీఈ రాంచందర్, రాజు, కాశీనాథ్, చంద్రకాంత్, హరీష్, శివ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ జానకిరామరాజుతో కలిసి హెచ్‌ఎంటీ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

ఎమ్మెల్యేను కలిసిన తులసీ నగర్ వెల్ఫేర్ నూతన కార్యవర్గం..

హైదర్‌నగర్ డివిజన్ తులసీనగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం ఏకగ్రీవం అయింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు యాదగిరి నేతృత్వంలో నూతన కార్యవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని ఆయన నివాసంలో కలిశారు.ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యక్షురాలు శారద, ప్రధాన కార్యదర్శి సుందరయ్య, సంయుక్త కార్యదర్శి రమేష్ బాబు, కోశాధికారి మాధవరావు, శ్రీనివాస్, రాజనరేంద్రరెడ్డి, గోపాల్, శ్రీనివాస్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు పదోన్నతులు
కల్పించడం హర్షణీయం

కుత్బుల్లాపూర్: శాంతి భద్రత సంరక్షణలో వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శించిన పోలీసులకు పదోన్నతులను రాష్ట్ర ప్రభుత్వం కలిపించడం హర్షణీయమని సంజీవ్‌గాంధీనగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘాల అధ్యక్షులు మహమ్మద్ మతీన్ మహ్మద్, ఆంజనేయులు అన్నారు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐలుగా పని చేసిన గణేష్‌పటేల్, రవికుమార్‌ల ప్రతిభను గుర్తించిన రాష్ట్ర పోలీసు శాఖ వారిద్దకి సీఐగా పదోన్నతులను కలిపిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సంజీవ్‌గాంధీనగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘాల అధ్యక్షులు మంగళవారం వారిని జగద్గిరిగుట్టలోని పోలీస్‌స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకొని ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇద్దరి ని శాలువాలతో కప్పి ఘనంగా సన్మానించారు.



గణేష్‌పటేల్, రవికుమార్‌లను మర్యాదపూర్వకంగా సన్మానిస్తున్న మహమ్మద్ మతీన్ మహ్మద్, ఆంజనేయులు

ఇంగ్లీష్‌ప్రావీణ్యాన్ని పెంపొందించేందుకు కృషి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 2 : పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో ఇంగ్లిష్ ప్రావిణ్యాన్ని పెంపొందించేందుకు ఇంగ్లిష్ క్లబ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శిరీష అన్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని రవీంద్రభారతి పాఠశాలలో ఇంగ్లిష్ క్లబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో 1 నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులతో టీంలను ఏర్పాటు చేసి వ్యాకరణబద్ధమైన ఇంగ్లిష్ ఉచ్ఛరణ, వాక్య నిర్మాణం, దారాలంగా మాట్లాడడంపై పోటీలను నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఇంగ్లిష్ క్లబ్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ శిరీష

భారతీయ వైద్య కమిషన్ బిల్లును నిలిపివేయాలి



భారతీయ వైద్య కమిషన్ బిల్లును నిరసిస్తూ చేపట్టిన బ్లాక్ డే కార్యక్రమంలో కూకట్‌పల్లి అలోపతి డాక్టర్స్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు

కేపీహెచ్‌బీ కాలనీ: భారత ప్రభుత్వం భారతీయ వైద్య మండలిని రద్దు చేస్తూ దాని స్థానంలో భారతీయ వైద్య కమిషన్ బిల్లును తీసుకరావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కూకట్‌పల్లి శాఖా అధ్యక్షుడు ఎంఎస్ఎస్ ముఖర్జీ తెలిపారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీ 4వ రోడ్డులో కూకట్‌పల్లి అలోపతి డాక్టర్స్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. భారతీయ వైద్య కమిషన్ బిల్లును నిలిపివేయాలని కోరుతూ కూకట్‌పల్లి అలోపతి డాక్టర్లు సాధారణ వైద్య సేవలను ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు నిలిపివేస్తూ బ్లాక్ డేగా పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న నూతన బిల్లును ఆయుష్ వైద్యులకు బ్రిడ్జి కోర్సు ద్వారా అలోపతి వైద్యం ప్రాక్టీస్ చేయడానికి అనుమతిని మంజూరు చేయడం, ఎంబీబీఎస్ తర్వాత ప్రాక్టీస్ చేయడానికి, పీజీ చేయడానికి అర్హతా పరీక్షలను నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎం.సత్యనారాయణ, కోశాధికారి వి.చంద్రమోహన్, తెలంగాణ రాష్ట్ర ఐఎన్ఏ ఉపాధ్యక్షుడు సంపత్‌రావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఇబ్బందులు తప్పేదెట్లా..?



కేపీహెచ్‌బీ కాలనీ 4వ రోడ్డులోని మమతా హాస్పిటల్ చౌరస్తాలో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నాలుగవ రోడ్డునుంచి టెంపుల్ బస్టాప్ మీదుగా బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, కేపీహెచ్‌బీ కాలనీ పరిసర ప్రాంతాల నుంచి రెమిడీ హాస్పిటల్ రోడ్డుకు వెళ్లేందుకు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఆర్టీసీ బస్‌లు సైతం ఇదే మార్గంలో రాకపోకలు సాగిస్తున్నాయి. మమతా హాస్పిటల్ వద్ద జడ్ టర్న్‌తో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. దీన్ని వన్‌వే చేయాలని స్థానికులు కోరుతున్నారు.- హైదర్‌నగర్

డీ.పోచంపల్లిలో ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం

త్వరలోనే ఏర్పాటు చేస్తాం...ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ను సత్కరిస్తున్న ముస్లిం సోదరులు

దుండిగల్, జనవరి 2(నమస్తేతెలంగాణ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,గండిమైసమ్మ-దుండిగల్ మండలం డీ.పోచంపల్లి గ్రామ పరిధిలో త్వరలోనే ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద్ పేర్కొన్నారు. మంగళవా రం సాయంత్రం చింతల్‌లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పటాన్‌చెరులో సేవలందిస్తున్న ప్రాంతీయ ఆరోగ్యకేంద్రం ఘట్‌కేసర్‌కు బదిలీ చేసేందుకు సంబంధిత అధికారులు సన్నాహాలు చేశారని తెలిపారు. అయితే ఆరోగ్యకేంద్రం అందిస్తున్న సేవలను గమనించిన తాను సంబంధితశాఖ ఉన్నతాధికారులతో చర్చించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. త్వరలోనే డీ.పోచంపల్లి గ్రామ పరిధిలో ఆరోగ్యకేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. తద్వారా శివారు ప్రాంతాల ప్రజలు ఆరోగ్యసమస్యలపై నగరంలోని గాంధీ, ఉస్మానియా వైద్యశాలలకు వెళ్లే కష్టాలు తీరనున్నట్లు తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సేవలందిస్తారని తెలిపారు.

ఎమ్మెల్యేను సత్కరించిన ముస్లిం సోదరులు...

బాచుపల్లి, నిజాంపేట గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు శుభకార్యాలు జరుపుకునేందుకు షాదీఖానా లేకపోవడంతో ఇబ్బందులకు గురువుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన ఆయన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి షాదీఖానా నిర్మాణం కోసం నిజాంపేట గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 332/పీలో 860గజాల ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేయించారు.సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులు మంగళవారం ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతియే ధ్యేయంగా పనిచేస్తోన్నట్లు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని కులాలు, మతాలకు సముచిత న్యాయం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ లీగల్ సెల్ నాయకులు మహ్మద్ యాసీన్‌అయూబీ, మునీర్, నవాజ్‌ఖాన్, జహంగీర్, మహ్మద్ మోసీన్, ఎస్‌కే.ఖాన్, డా.నయిమోద్దీన్, పాషు పాల్గొన్నారు.

క్వారీ గుంతలో దూకి యువకుడి ఆత్మహత్య



అరవింద్ మృతదేహం

కుత్బుల్లాపూర్, జనవరి2 : అన్న మందలింపును తాళ్లలేని తమ్ముడు సమీపంలోని క్వారీ గుంతలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిఓ చోటు చేసుకుంది.పోలీస్‌ల కథనం ప్రకారం... గాజులరామారం సర్కిల్ పరిధిలోని కైసర్‌నగర్‌లో నివాసం ఉండే రమేష్ గుప్త, రీచాదేవిలకు ప్రవీణ్ గుప్త, అరవిద్ గుప్త ఇద్దరు కొడుకులు. వీరిద్దరు స్థానికంగా ఓ ప్రైవేట్ కంపనిలలో ఉద్యోగాలు చేసి తండ్రికి సహకరిస్తుంటారు. అయితే ఈ నెల ఒకటవ తేదీ రాత్రి 8గంటల ప్రాంతంలో అరవింద్ గుప్త (17) తల్లి రీచాదేవితో గోడవపడ్డాడు.ఇది తెలుసుకున్న అన్న ప్రవీణ్ తమ్ముడు అరవింద్‌ను మందలిస్తూ చేయి చేసుకున్నాడు. దీంతో తీవ్ర మన స్థాపానికి గుర్తైన అరవింద్ సమీపంలోని క్వారీ గంతలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాత్రి కావడంతో అరవింద్ మృతదేహం వెలికి తీయడానికి పరిస్థితులు అనుకూలించ లేదు. దీంతో మంగళవారం రిస్క్యూ టీం సహకారంతో జీడిమెట్ల పోలీస్‌లు అరవింద్ శవాన్ని వెలికి తీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీస్‌లు తెలిపారు.

మల్లారెడ్డినారాయణ వైద్యశాలలో ఆప్టిమ ఐజీ 320క్యాథ్‌ల్యాబ్ ప్రారంభం



క్యాథ్‌ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ మల్లారెడ్డి తదితరులు

దుండిగల్, జనవరి 2(నమస్తేతెలంగాణ) :నగరశివారు ప్రాంతాల్లోని గ్రామీణ, పేద, మధ్య తరగతి ప్రజలకు అతితక్కువ ఫీజులతో నాణ్యమైన వైద్య సేవలందించాలనే సేవా దృక్పథంతో సూరారంలోని మల్లారెడ్డినారాయణ వైద్యశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆప్టిమ ఐజీ320 క్యాథ్‌ల్యాబ్ పరికరాన్ని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు సీహెచ్.మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పేదప్రజలకు మెరుగైన వైద్యసేవలందించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అనంతరం వైద్యశాల ఎండీ. డా.భద్రారెడ్డి మాట్లాడుతూ సరికొత్త పరికరం టెక్నాలజీతో గుండెకు సంబంధించిన అన్ని పరీక్షలు నిర్వహించవచ్చునని తెలిపారు. నడుము క్రింది భాగానికి, మూత్రపిండాలకు, మెదడకు రక్తం సరఫరా చేసే రక్తనాళలలో అడ్డంకులను కనుగొనే ఎంజీయోగ్రామ్ పరీక్షతో గుర్తించి వాటికి చికిత్స చేసే ఎంజీయోప్లాస్టి, స్టంట్‌లను అమరుస్తారని పేర్కొన్నారు. ఈ పరికరంతో బెలూన్ ఎంజీయోప్లాస్టీలు, బెలూర్ మెట్రల్ వాల్వాటమీలు, బెలూన్ అయోటెక్ వాల్వాటమీలు చేయవచ్చునన్నారు. అదే విధంగా గుండెలో రంధ్రాలు, పెద్దలలో గాని పిల్లలలో గాని ఆపరేషన్ చేయకుండానే క్యాథ్‌ల్యాబ్ ద్వారా మూసివేయవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏడో రోజుకు చేరిన రిడ్జ్ యజమానుల రిలే దీక్షలు

దీక్షా శిబిరం వద్దనే వంటావార్పు.... న్యాయం జరిగేంత వరకు కొనసాగుతాయని ప్రకటన

కుత్బుల్లాపూర్, జనవరి2 : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని రిడ్జ్ టవర్స్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బిల్డర్ చర్యలను నిరసిస్తూ అపార్టుమెంట్(రిడ్జ్ టవర్స్) ఎదురుగా నిరవధికంగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఏడు రోజులకు చేరుకున్నాయి.సందర్భంగా ఓనర్స్ అసోసియేషన్ బిల్డర్ అయూష్ వర్ధన్ డబ్రివాల్ తక్షణమే దిగిరావాలంటూ తీవ్ర హెచ్చరికలు చేశారు. అయితే తమకు న్యాయం జరిగేంత వరకు దీక్షలు విరమించబోమని తెగేసి చెప్పారు. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా దీక్షా శిబిరం వద్దనే వంటావార్పు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మల్లికార్జున్‌రెడ్డి, ప్రసన్నకుమార్‌లు మాట్లాడుతూ మూడేళ్ల క్రితం అప్పు సోపు చేసి లక్షలు వెచ్చించి అపార్టుమెంట్‌లో ప్లాట్సు కొనడం జరిగిందన్నారు. సకల మౌలిక వసతులతో పాటు గేటెడ్ కమ్యూనిటీ పేరుతో రోడ్లు, తాగునీరు వసతులు కల్పిస్తామని బిల్డర్ అయూష్ వర్ధన్ డబ్రివాల్ తమను పూర్తి స్థాయిలో మోసం చేసారని ధ్వజ మెత్తారు. సుమారు 156 కుటుంబాలు (ఎ,బి)బ్లాక్‌లో నివసిస్తున్నామన్నారు. తమకు న్యాయం జరిగే వరకు దీక్ష విరమించేది లేదని స్పష్టం చేశారు. ఈ దీక్షకు స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ కార్పొరేటర్ బొడ్డు వేంకటేశ్వర్‌రావు ,బీజేపీ నాయకులు ఎంఎస్.వాసు తదితరులు తమ సంఘీ భావాన్ని ప్రకటించారని తెలిపారు.ప్లాట్స్ యజమానులకు న్యాయం జరిగే వరకు చర్చలు తీసుకుంటానని దీక్షాశిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వివేకానంద్ హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్.రవి కుమార్, కె..జనార్దన్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీ జలందర్‌రెడ్డి, కె.వినూత, కుమారి, రమణి సదాశివ, నాగలలిత తదితరులు పాల్గొన్నారు.





ఏడో రోజుకు చేరుకున్న రిడ్జ్ టవర్స్ అపార్టుమెంట్స్ యజమానుల రిలే దీక్షలు..
వంటావార్పు కోసం కూరగాయలు సమీకరిస్తున్న మహిళలు...



ముస్లిం యువతి వివాహానికి ఎమ్మెల్సీచేయూత



షరీఫ్ దంపతులకు రూ.10వేల
ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు,తదితరులు

దుండిగల్, జనవరి 2(నమస్తేతెలంగాణ) : నిరుపేదలను ఆదుకునేందుకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని రంగారెడ్డిజిల్లా ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్‌రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం పరిధిలోని విశ్వకర్మకాలనీకి చెందిన ఎండీ.షరీఫ్, ఖుర్బాన దంపతులు. వీరి కూతురు రెహానాబేగం పెండ్లి ఇటీవలే కుదిరింది. అయితే షరీఫ్, ఖుర్బాన దంపతులది నిరుపేద కుటుంబం కావడంతో తమ కూతురు వివాహానికి చేయూతనివ్వాల్సిందిగా ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసి కోరారు. ఈవిషయమై స్పందించిన ఆయన రెహానాబేగం పెండ్లికోసం తనవంతు సహాయంగా రూ.10వేలను అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలి'



బిల్ కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న డీసీ విజయ్‌కుమార్

పేట్‌బషీరాబాద్, జనవరి 2 : అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని గాజులరామారం సర్కిల్ ఉపకమిషనర్ విజయ్‌కుమార్ సూచించారు. మంగళవారం బిల్‌కలెక్టర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. ఆదాయ మార్గాలను చూసి ముందుకెళ్లాలన్నారు. ఇతర అధికారులు, సిబ్బందిని కలుపుకుని ముందుకెళ్లాలన్నారు. ఆస్తి పన్నులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదే విధంగా ట్రేడ్ లైసెన్సులపై ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలన్నారు.

మతిస్థిమితం లేని మహిళ అదృశ్యం



విజయనిర్మల

దుండిగల్,జనవరి2(నమస్తేతెలంగాణ): మతిస్థిమితం లేని ఓ మహిళ ఇంట్లోంచి బయటికి వెళ్లి తిరిగిరాని సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఎస్సై శ్రీను తెలిపిన వివరాల ప్రకారం... గండిమైసమ్మ-దుండిగల్ మండలం,భౌరంపేట గ్రామ పరిధిలోని ఇందిరమ్మకాలనీకి పిడకల కుమార్‌రత్నం,విజయనిర్మల(45) దంపతులు.కొంతకాలంగా విజయనిర్మల మతిస్థిమితంతో బాధపడుతుంది.ఈ నేపథ్యంలో గత ఏడాది డిసెంబర్ 17వ తేదీన ఉదయం 5గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లిన విజయనిర్మల రాత్రవుతున్న ఇంటికి చేరుకోలేదు.దీంతో ఆందోళనకుగురైన కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం బందువులు,స్నేహితుల ఇండ్లల్లో వెతికినప్పటికి ప్రయోజనం లేకుండాపోయింది.దీంతో విజయనిర్మల కూతురు అనూష మంగళవారం సాయంత్రం దుండిగల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా విజయనిర్మల గతంలోను పలుమార్లు ఇంటి నుంచి ఇలాగే వెళ్లిపోయినట్లు అనూష తన ఫిర్యాదులో పేర్కొంది.

కుత్బుల్లాపూర్


ఘనంగా మహిమజ్యోతి చర్చి వార్షికోత్సవం



కేకును కట్ చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు గుమ్మడి మధుసూదన్‌రాజు, రంగయ్య తదితరులు

పేట్‌బషీరాబాద్, జనవరి 2 : గండిమైసమ్మదుండిగల్ మండలం కొంపల్లి గ్రామ పరిధి ఎన్‌సీఎల్‌కాలనీలోని మహిమ జ్యోతి ప్రార్థనామందిరం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుమ్మడి మధుసూదన్‌రాజు, రంగయ్యలు ముఖ్య అతిథిగా హాజరై పాస్టర్ సజీవరావుతో కలిసి కేకును కట్ చేశారు. ప్రజలకు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో సువార్తరావు, జయబాబు, పాల్సన్, ప్రసాద్, సత్యవర్మ, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఏఎల్ కాలనీలో చౌడేశ్వరీమాతకు ప్రత్యేకపూజలు



చౌడేశ్వరీ మాతా పూజలో పాల్గొన్న భక్తులు

దుండిగల్, జనవరి2(నమస్తేతెలంగాణ) : గాజులరామారం సర్కిల్ హెచ్‌ఏఎల్ కాలనీలో చౌడేశ్వరీమాతకు ఆమె భక్తులు మంగళవారం ప్రత్యేకపూజలు చేశారు. కాలనీ సుభిక్షంగా ఉండాలనే సదుద్దేశంతోనే అమ్మవారికి ప్రతిఏడాది ఇలా పూజలు నిర్వహిస్తున్నట్లు భక్తులు పేర్కొన్నారు.బెంగుళూరులోని అమ్మవారి ఆలయం నుంచి ఉత్సవవిగ్రహాన్ని ప్రతిఏడాది నవంబర్25న ఇక్కడికి తీసుకు వచ్చి జనవరి3వ తేది వరకు ప్రత్యేకంగా పూజిస్తున్నట్లు పేర్కొంటున్నారు.ఈ సాంప్రదాయంసాంప్రదాయం గత రెండు దశాబ్ధాలుగా వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అమ్మవారి భక్తులు లలిత, ప్రమీళ, గాయత్రిదేవి, అరుణ, అనిత, సామ్రాజ్యం, వీరయ్య, పర్ష శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ రోడ్లు బాగుపడేదెన్నడో..!

జగద్గిరిగుట్ట, జనవరి 2 : గాజులరామారం సర్కిల్ పరిధిలోని ప్రధాన రోడ్లతో పాటు అంతర్గత రోడ్లు సైతం గుంతలమయమై వాహనదారులకు నరక ప్రయాణాన్ని చూపిస్తున్నాయి. రోడ్లు ధ్వంసం కావడంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడి వాటిపై నుంచి వెళ్లే వాహనదారులు గమ్యాలకు ఆలస్యంగా చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఒకవైపు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు చేపడుతున్నా..అందుకు అనుగునంగా క్షేత్రస్థాయిలో పనులు జరగకపోవటం ఇబ్బందికరంగా మారుతోంది. దీంతో ఈరోడ్లు ఎప్పుడు బాగుపడతాయోనంటూ వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించకుండా కేవలం కిందిస్థాయి సిబ్బందిపై ఆధారపడుతూ ఆఫీసులకే పరిమితం కావడంతో రోడ్ల నాణ్యతను కాంట్రాక్టర్లు గాలికి వదిలివేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే క్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్‌లోని ప్రధాన రోడ్లు,బస్తీలలోని రోడ్లు సైతం గుంతలమయంకావటంతో స్థానికులు మండిపడుతున్నారు.



మ్యాన్‌హోల్ పొంగి గుంతలమయమైన బస్‌స్టాప్ రోడ్డు

వాడివేడిగా దుండిగల్ పంచాయతీ గ్రామ సభ

గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం ...సర్పంచ్ కావలి గణేష్

దుండిగల్, జనవరి2(నమస్తేతెలంగాణ) : దుండిగల్ గ్రామ పంచాయతీ గ్రామసభ మంగళవారం వాడివేడిగా జరిగింది. సర్పంచ్ కావలి గణేష్ అధ్యక్షతన ఈ సభలో పలు అభివృద్ధి పనులపై తీర్మానం చేశారు. అయితే గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 453,454లలో చోటు చేసుకున్న అక్రమాలపై సభలో పలువురు లేవనెత్తడంతో ఉద్రిక్తతగా మారింది. కొందరూ మాజీ ప్రజాప్రతినిధులు గ్రామంలోని అసైన్డ్‌భూములు తమ పేరిట రికార్డులలో నమోదు చేసుకున్నట్లు పత్రిక్రల్లో ప్రచురితమైన విషయమై దుమారం రేగింది. సర్పంచ్ ప్రొద్బలంతోనే గ్రామానికి సంబంధించిన విషయాలు పత్రికల్లో వస్తున్నాయని ఆరోపించడంతో స్పందించిన సర్పంచ్ ఈవిషయంలో తన ప్రమేయం లేదని అదే సమయంలో మాజీ ప్రజాప్రతినిధులు భూఅక్రమాలకు పాల్పడలేదని నిరూపిస్తే తన పదవికి రాజీనామ చేస్తానని సవాల్ విసిరాడు. దీంతో స్వల్పంగా వాదోపవాదాలు జరిగాయి. అంతకుముందు అసైన్డ్‌స్థలాలకు సహాకారం బ్యాంకు నుండి రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు సభ దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా గ్రామంలో తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, హరితహారం మొక్కల సంరక్షణ, బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధం, అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తిచేయడంతో పాటు పలు అభివృద్ధి పనులపై తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీసభ్యులు, వార్డుసభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



దుండిగల్ సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ కావలి గణేష్ తదితరులు

భౌరంపేటలో ...

గండిమైసమ్మ-దుండిగల్ మండలం భౌరంపేట పంచాయతీ గ్రామసభ మంగళవారం సర్పంచ్ కొమ్ము మంగమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై తీర్మానాలు చేశారు. ప్రధానంగా గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు, గ్రామం పరిధిలోని అన్ని వెంచర్‌లలో పార్కు స్థలాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు, ప్రతి ఇంటికి ఇంకుడుగుంత, ప్రభుత్వ పాఠశాలలో అండర్‌గ్రౌండ్ పైపులైను నిర్మాణం, మల్టీపర్పస్ భవన నిర్మాణం, చిల్డ్రన్స్ పార్కు డెవలప్‌మెంట్ తదితర అంశాలపై తీర్మానాలు చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్ని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఈవో పర్వతాలు, ఎంపీటీసీసభ్యులు, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుల వృత్తిని ఉచిత సేవలకు వినియోగించడం సర్వ కులాలకు ఆదర్శం

తెలంగాణ సాహిత్యఅకాడమి అధ్యక్షుడు నందిని సిధారెడ్డి

కుత్బుల్లాపూర్, జనవరి 2 : వ్యాపార బంధాల కలయికలు బలపడుతున్న ఈ రోజుల్లో కుల వృత్తిని ఉచిత సేవలకు వినియోగించడం సర్వ కులాలకు ఆదర్శమని తెలంగాణ సాహిత్య అకాడమి అధ్యక్షుడు నందిని సిధారెడ్డి అన్నారు. నగరంలోని ఏఎస్ రావునగర్‌లోని శ్రీ లక్ష్మీ నర్సింహ్మా ఓల్డ్ ఏజ్ హోమ్‌లో మంగళవారం 'బంగారు తెలంగాణ సంకల్ప శక్తి ట్రస్టు' ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ పంబి శ్రీనివాస్ నాయా సుమారు 20 మంది వృద్ధులకు ఉచితంగా క్షవరం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నందిని సిధారెడ్డి మాట్లాడుతూ గాజులరామారం సర్కిల్ పరిధిలోని షాపూర్‌నగర్‌లో నివాసం ఉంటున్న పంబి శ్రీనివాస్ నాయా తన కుల వృత్తిని ఆధారం చేసుకొని 'బంగారు తెలంగాణ సంకల్ప శక్తి ట్రస్టు'ను ఏర్పాటు చేయడం హర్షణీయమని ఆయన కొనియాడారు.ఇప్పటి వరకు రాష్ట్ర నలుమూలలకు వెళ్లి 49 తొమ్మిది కార్యక్రమాలను ఏర్పాటు చేశానన్నారు. రాష్ట్ర వాప్తంగా సుమారు 6,000 మందికి ఉచితంగా క్షవరాలను పూర్తి చేశానని తెలిపారు.తాను భవిష్యత్తులో చేయబోయే 50వ కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో చేయాలనే సంకల్పం నాలో ఉందని అది తన జీవితాశయమని శ్రీనివాస్ నాయా తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పంబి ప్రవీన్ నాయా, ప్రసాద్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



'బంగారు తెలంగాణ సంకల్ప శక్తి ట్రస్టు' చైర్మన్ పంబి శ్రీనివాస్ నాయాని సన్మానిస్తున్న కవి నందిని సిధారెడ్డి

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలూ...ఇబ్బందులకు గురికావద్దు

జీడిమెట్ల, జనవరి 2 : టీఎస్ఐఐసీ మేడ్చల్, సిద్ధిపేట, జీడిమెట్ల జోన్ పరిధిలోని కొంతమంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పారిశ్రామికవాడల్లో పరిశ్రమలను ఏర్పాటు చేయాలనే సదుద్దేశంతో ముందుకు వస్తున్న సరియైన అవగాహన లేకుండా భూమిని కొనుగోలు చేసి పలు ఇబ్బందులకు గురవుతున్నారని టీఎస్ఐఐసీ జీడిమెట్ల జోనల్ మేనేజర్ బెల్లంకొండ మాధవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పారిశ్రామికవాడల్లో భూములను కొనుగోలు చేసేందుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుగా ఆస్తిపన్నుకు సంబంధించిన బకాయిలు, సబ్ డివిజన్‌కు సంబంధించిన అనుమతులు, సంబంధిత ఐలాలో ఆస్తిపేరు మార్పిడి(మ్యూటేషన్), కేటాయించిన ప్లాట్లు ఏపరిశ్రమ స్థాపిస్తారో తదితర వివరాలను తెలుసుకుని జీడిమెట్ల జోనల్ కార్యాలయంలో కాని, సంబంధిత ఐలా కార్యాలయాలలో సంప్రదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పరిశ్రమలను స్థాపించేందుకు మాత్రమే పారిశ్రామికవాడల్లో ప్లాట్లను కేటాయిస్తామని ఆమె స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటులో కాకుండా ఇతర అవసరాల కోసం భూములను కొనుగోలు చేసేందుకు దరఖాస్తులు చేసుకోవద్దని మాధవి తెలిపారు.



టీఎస్ఐఐసీ జీడిమెట్ల జోనల్ మేనేజర్ బెల్లంకొండ మాధవి

అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం...

జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఫేజ్-6లో ఉన్న సర్వే నెంబర్ 79లోని టీఎస్ఐఐసీ లిమిటెడ్‌కు చెందిన స్థలంలో సుమారు 70 అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించామని జోనల్ మేనేజర్ మాధవి ప్రకటించారు. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఇండ్లు, బేస్‌మెంట్లను తొలగించడానికి త్వరలోనే అక్రమ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేస్తామన్నారు. ఏవిధమైన అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపట్టిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆ ప్రకటనలో హెచ్చరించారు.

వ్యవసాయరంగానికి 24గంటల కరెంటు సరఫరాతో సర్వత్రా హర్షం

సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామంటున్న రైతులు...

దుండిగల్,జనవరి2(నమస్తేతెలంగాణ): ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి 24గంటల కరెంటును సరఫరా చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.సమైక్య పాలనలతో కరెంటు కోసం రైతులు వ్యవసాయ బావుల వద్ద కండ్లు కాయలుకాసేలా ఎదురుచూసిన సందర్భల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన మూడేండ్లలోపే రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు వ్యవసాయరంగానికి 24గంటల ఉచిత కరెంటును అందించడం చారిత్రాత్మక విషయమని కొనియాడుతున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రం సస్యశ్యామలంగా మారి బంగారు తెలంగాణకు బాటలు వేస్తోందన్నారు.రైతుల బాధలు తెలిసిన వ్యక్తిగా, రైతుబిడ్డగా సీఎం కేసీఆర్‌కు ఉన్న అవగాహన దేశంలో మరెవరికి ఉండదని అంటున్నారు. ఈ నిర్ణయంతో రైతుల పక్షపాతిగా సీఎం మరోమారు చరిత్ర సృష్టించారని పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రికి తెలంగాణ ప్రజానీకం సర్వదా రుణపడి ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. కారు చీకట్లో నుండి కాంతిపుంజంలోకి వచ్చిన అనుభూతి కల్గుతుందని పేర్కొంటున్నారు.



చీకటి కష్టాలు తప్పినాయి

సమైక్య పాలనలో తెలంగాణ రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంది. కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని స్థితిలో కొట్టుమిట్టాడేవారు. ప్రధానంగా రాత్రి పూట వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేందుకు నానా అవస్థలు పడాల్సి వచ్చేది. కరెంటు ఎప్పుడు వచ్చేదో గాని చీకట్లో విషపురుగుల భారీన పడి అనేక మంది రైతులు ప్రాణాలుకొల్పొయిన సంఘటనలు ఉన్నాయి. సీఎ కేసీఆర్ ప్రభుత్వం 24గంల కరెంటు సరఫరాతో రైతుల చీకటి కష్టాలు తప్పినాయి.

-జక్కుల వెంకటేష్,దుండిగల్ రైతు



బంగారు తెలంగాణకు బాటలు

వ్యవసాయ రంగానికి 24గంల కరెంటు సరఫరాతో సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ బాటలు వేశారు. గత పాలకుల నిర్లక్ష్యంగా అవగాహన లేమి కారణంగా కరెంటు ఎనాడు ఒకసమయానికి రాలేదు. ఒకవేళ కరెంటు వచ్చిన లోఓల్టేజీ, హైఓల్టేజీ సమస్యలతో మోటార్లు కాలిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. అటువంటి వర్ణనాతీతమైన కష్టాల నుండి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేండ్లలో తీర్చిడం నమ్మలేకపోతున్నాం. నాణ్యమైన కరెంటును 24గంల పాటు సరఫరా చేస్తూ రైతుల జీవితాల్లోకి నూతన వెలుగులు తీసుకువచ్చిన కేసీఆర్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

-ఆకుల అనిల్, రైతు)

ఉప్పల్

ntnews.com nthyd.com

సాయిలోక్‌కాలనీలో సమస్యలు పరిష్కరిస్తా



కాలనీలో మహిళలను సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ పావనీమణిపాల్‌రెడ్డి తదితరులు

చర్లపల్లి, జనవరి 2 : ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని సాయిలోక్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు నిధులు కేటాయించనున్నట్లు డివిజన్ కార్పొరేటర్ పావనీమణిపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కాలనీలో పర్యటించి స్థానిక మహిళలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో మంచినీటి సమస్యను అధిగమించేందుకు బోర్లు ఏర్పాటు చేస్తున్నామని, కాలనీలో శిథిలావస్థకు చేరుకున్న బోర్లకు మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా కాలనీవాసులు, మహిళలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పారిశుధ్య సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం కాలనీలో బోరు మరమ్మతు పనులు చేపట్టారు. ఏఈ సంతోష్‌రెడ్డి, సిబ్బంది రాఘవ, వార్డు సభ్యులు శోభారాణి, శిరిషా, రమాదేవి, శేర్ మణెమ్మ, వసంత, సత్తెమ్మ, అలివేలు, ఎల్‌బాయి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ సత్కారం



బీవీ.గంగాధర్‌రెడ్డిని సత్కరిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్

ఉప్పల్, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : ఈస్ట్‌జోన్ జోనల్ కమిషనర్ బీవీ.గంగాధర్‌రెడ్డి పదవీ విరమణ చేసిన సందర్భంగా మంగళవారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాచారం డివిజన్ అభివృద్ధికి తమవంతు సహకారం అందించి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయడం అభినందనీయమన్నారు. ప్రధాన సమస్యల పరిష్కారానికి తాము అందించిన తోడ్పాటు మరువలేమన్నారు. ఈకార్యక్రమంలో సాయిజెన్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్లలో అనధికార వసూళ్లు నిలిపివేయాలి



జీహెచ్‌ఎంసీ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

ఉప్పల్, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : రోజువారి సంత గాంధీనగర్ మార్కెట్లలో అనధికారికంగా డబ్బులు వసూళ్లు చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వ్యాపారులు జీహెచ్‌ఎంసీ అధికారులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటిముందు వ్యాపారం చేస్తున్నారని తమకు డబ్బులు చెల్లించాలని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. డబ్బులు ఇవ్వకపోతే ఈ ప్రాంతంలో వ్యాపారం చేయవద్దని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో యూబీచారి, క్రిష్ణ, సుభాష్, రఫీక్, నీలం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆకలి తీర్చుతున్న రూ.5 భోజనం



చర్లపల్లి పారిశ్రామికవాడలో..
మధ్యాహ్న భోజన పథకానికి పెరుగుతున్న ఆదరణ
కార్మికుల పాలిట వరంగా మారిన పథకం
మరిన్ని ఏర్పాటు చేయాలని కార్మికుల వేడుకోలు



చర్లపల్లి పారిశ్రామికవాడలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కేంద్రం

చర్లపల్లి, జనవరి 2 : జీహెచ్‌ఎంసీ, హరేరామ.. హరేకృష్ణ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐదు రూపాయల భోజనం(అన్నపూర్ణ) పథకాన్ని కార్మికులు, నిరుపేదలు సద్వినియోగం చేసుకుంటున్నారు. గ్రేటర్ మేయర్ బొంతు రామ్మోహన్ ప్రత్యేక దృష్టి సారించి రెండేళ్ల క్రితం చరపల్లి పారిశ్రామికవాడ ఫేజ్-2లోని జయశంకర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కేంద్రం కార్మికులకు వరంగా మారింది. పారిశ్రామికవాడలోని పలు ప్రాంతాల్లో ఉన్న హోటళ్లలో ఇంత మంచి భోజనం దొరకదని, ముఖ్యంగా అధిక ధరలు వెచ్చించి భోజనం చేయలేని కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఐదు రూపాయల భోజన కేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయమని కార్మికులు పేర్కొంటున్నారు. మధ్యాహ్న భోజన కేంద్రాలను పారిశ్రామికవాడలోని అన్ని ఫేజ్‌లో ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

కడుపునిండా తింటున్నాం



ఐదు ఫేజ్‌లలో విస్తరించి ఉన్న చర్లపల్లి పారిశ్రామికవాడలో మరిన్ని భోజన కేంద్రాలను ఏర్పాటు చేసి కార్మికుల ఆకలి తీర్చాలి. ముఖ్యంగా ఫేజ్-2లో ఏర్పాటు చేసిన కేంద్రంలో కడుపునిండా భోజనం చేస్తున్నాం. తమ ఆకలి బాధలు తీర్చేందుకు భోజన కేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయం.

పెంటేష్, కార్మికుడు

రూ.5 కే నాణ్యమైన భోజనం



కార్మికులకు కడపు నిండా భోజనం అందించాలనే ఉద్దేశంతో ఐదు రూపాయాలకే నాణ్యమైన భోజనం అందించడం హర్షనీయం. ముఖ్యంగా పారిశ్రామికవాడ ప్రాంతాల్లో భోజన కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు నాణ్యమైన భోజనం అందించడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా మారింది.

మరియమ్మ, కార్మికురాలు



భోజన కేంద్రం వద్ద తింటున్న కార్మికులు

కార్మికుల సంక్షేమం కోసం మరిన్ని కేంద్రాలు



కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. ముఖ్యంగా పారిశ్రామికవాడలో కార్మికుల సంక్షేమానికి పలు కార్యక్రమాలు చేపట్టడంతో పాటు మధ్యాహ్న భోజన కేంద్రం ఏర్పాటు చేశాం. మేయర్ బొంతు రామ్మోహన్, జీహెచ్‌ఎంసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేస్తాం.

సుధీర్‌రెడ్డి, ఐలా చైర్మన్

ఐదు ఫేజ్‌లలో ఏర్పాటుకు చర్యలు



పారిశ్రామికవాడలోని జయశంకర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కేంద్రంకు మంచి స్పందన వస్తుంది. తొమ్మిది వందల యూనిట్లు కలిగి ఐదు ఫేజ్‌లలో విస్తరించి ఉన్న పారిశ్రామికవాడలో మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నాం.

రోషిరెడ్డి, ఐలా కార్యదర్శి

రూ.5 భోజనానికి విశేష ఆదరణ



చర్లపల్లి పారిశ్రామికవాడలో ఏర్పాటు చేసిన భోజన కేంద్రంకు విశేష అదరణ లభిస్తుంది. మధ్యాహ్న భోజన పథకంలో నిత్యం నాలుగు వందలకు పైగా కార్మికులు ఇక్కడ భోజనం చేస్తున్నారు. సమయపాలన పాటిస్తూ ఐదు రూపాయాలకే నాణ్యమైన భోజనం అందించడంతో నిత్యం కార్మికులు పెద్ద సంఖ్యలో భోజనం కోసం వస్తున్నారు.

సాయిలు, భోజన కేంద్రం ప్రతినిధి

వీధివ్యాపారులకు న్యాయం చేస్తాం



సమస్యలు తెలియజేస్తున్న ప్రతినిధులు

ఉప్పల్, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని వీధి వ్యాపారులకు ఉపాధిని కల్పించాలని కోరుతూ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. మెట్రోస్టేషన్లు రావడంతో రోడ్లపై తమ ఉపాధిని కోల్పోయామని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పించాలని, కుటుంబాలు భారంగా మారాయని తమ సమస్యలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్.ప్రభాకర్, సెట్విన్ చైర్మన్ ఇనాయత్ ఆలీ బకారీ, కార్పొరేటర్ మేకల అనలాహన్మంతరెడ్డి, డీసీ డా.ఎన్.యాదగిరిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగోలు నుంచి మియాపూర్ వరకు 8 వేల కుటుంబాలు ఉన్నాయన్నారు. వీరికి ప్రభుత్వమే ఆధారం చూపాలన్నారు. పోలీసు, జీహెచ్‌ఎంసీ కమిషనర్లతో చర్చిస్తామన్నారు. వీధివ్యాపారుల సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారం అందిస్తామని, చిరువ్యాపారులు న్యాయం చేస్తామని తెలిపారు. ప్రజలకు తగిన సహకారం అందిస్తామని చెప్పారు. ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా చూస్తామన్నారు. రేనా, నస్రీన్, అన్సారీ, శివారెడ్డి, గడ్డం పాపిరెడ్డి, జి.రాజు, చందు, విజయ్‌కుమార్, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతినోట అన్నమయ్యపాట సంకీర్తన

ఉప్పల్, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : ప్రతినోట అన్నమయ్యపాట కార్యక్రమంలో భాగంగా హబ్సిగూడలోని వరసిద్ధి వినాయక మందిరంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం ముగింపునకు చేరుకుందని నిర్వాహకులు తెలిపారు. జనవరి 6న సంకీర్తన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శ్రీసాయి శ్రుతిమ్యూజిక్ అకాడమి వారు చేపట్టిన అరుదైన అన్నమయ్య కీర్తనల శిక్షణ, ప్రదర్శన, ప్రచార కార్యక్రమం చేపట్టారు. గౌరిభట్ల లక్ష్మణమూర్తి పర్యవేక్షణలో శిక్షణ తరగతులు చేపట్టారు. శిక్షణ ముగిసిన సందర్భంగా సంకీర్తనార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరికి ప్రశంస పత్రాలు అందజేస్తామని అకాడమి డైరెక్టర్ వసుధామూర్తి తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు ప్రోత్సాహం



తెలంగాణ రాష్ట్ర బీచ్ వాలీబాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థిని పుష్పలతను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చర్లపల్లి, జనవరి 2 : విద్యార్థులకు క్రీడారంగంతో పాటు అసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ ఇచ్చి తీర్చుదిద్దుతున్నామని కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామిరెడ్డి, పీఈటీ రమేశ్‌రెడ్డిలు పేర్కొన్నారు. తమిళనాడు రాష్ట్రంలో జరుగుతున్న బీచ్ వాలీబాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికైన పుష్పలతను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, వివిధ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థి, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మనం మారుదాం.. సర్కిల్‌ను మారుద్దాం

స్వచ్ఛతకు పదిసూత్రాలు.. ప్రత్యేక ప్రతిజ్ఞ



పరిసరాలు తనిఖీ చేస్తున్న స్వచ్ఛసర్వేక్షణ్ బృందం(ఫైల్)

ఉప్పల్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): స్వచ్ఛత సాధన దిశగా ఉప్పల్ సర్కిల్ అధికారులు ముందుకు సాగుతున్నారు. ఈ మేరకు స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టిసారించారు. ప్రతిరోజు స్వచ్ఛత కార్యక్రమాలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా సిబ్బందికి ప్రత్యేక శిక్షణను ఇచ్చారు. వీటితోపాటు కాలనీలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. కాలనీల్లో ప్రజలకు ప్రత్యేకంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ, తడి, పొడి చెత్తను సేకరిస్తున్నారు.

ప్రత్యేక కార్యక్రమాలు.. మెరుగైన ఫలితాలు

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా సిబ్బంది పనితీరు మరింత మెరుగుపడింది. కాలనీలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా సిబ్బంది అవగాహన కల్పించారు. తడి, పొడిచెత్తను వేరుగా సేకరిస్తున్నారు. శానిటరీ విభాగంతో సమావేశాలు, కాలనీ అసోసియేషన్లు, అధికారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. దీనితో ప్రజల్లో అవగాహన పెరిగింది. స్వచ్ఛ టాయిలెట్ల వద్ద పరిసరాలు పరిశుభ్రంగా మారాయి. కొద్దిరోజుల క్రితం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా విజిట్ చేసిన ప్రత్యేక అధికారులు ఉప్పల్ సర్కిల్‌లో స్వచ్ఛతపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. దీంతో సిబ్బంది మరింత ఉత్సాహంతో పనిచేస్తున్నారు. రోజువారీగా సర్కిల్ పరిధిలో ఫలితాలు మెరుగవుతున్నాయి.

ఉప్పల్ డీసీ ప్రత్యేక చొరవ

ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు డివిజన్లలో పారిశుధ్య సమస్యల పరిష్కారానికి ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డా.ఎన్.యాదగిరిరావు ప్రత్యేక చర్యలు చేపట్టారు. శానిటరీ సిబ్బందిపై రోజువారిగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. డివిజన్ల వారిగా కాలనీల్లోని పరిసరాలను పర్యవేక్షిస్తూ, పారిశుధ్య పనులు తనిఖీ చేస్తున్నారు. వీటితోపాటు సిబ్బంది స్వచ్ఛటిప్పర్లు, జవాన్లు, సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా స్వచ్ఛటాయిలెట్లపై ప్రత్యేక చొరవచూపిస్తున్నారు. దీనితో ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలలో స్వచ్ఛత కార్యక్రమాల ద్వారా మార్పును తీసుకువస్తున్నారు.

స్వచ్ఛత పది సూత్రాలు.. నేను మారుతాను ప్రతిజ్ఞ

1.రోడ్డు మీద ఉమ్మివేయను 2. నేను బహిరంగ మూత్ర విసర్జన చేయను 3.మాంసంకొని దానిని టిఫిన్ బాక్సులో తీసుకువెళ్తాను. 4. కూరగాయలు కేవలం జూట్‌బ్యాగ్ లేదా క్లాత్ బ్యాగ్‌లోనే తీసుకువస్తాను. 5. పాన్ ఉమ్మిని బహిరంగ ప్రదేశంలో వేయను. 6. సిగరేట్‌పీకను బహిరంగప్రదేశంలో వేయను. 7. ఇంట్లో చెత్తను తడి, పొడి తప్పనిసరిగా వేరుచేస్తాను. తడి చెత్తతో ఎరువు తయారు చేస్తాను. 8. చెత్తను బహిరంగ ప్రదేశంలో, నాలాలలో వేయను. 9. ఇల్లు నిర్మాణ వ్యర్థాలను బహిరంగప్రదేశంలో వేయను. 10. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కంకణబద్ధుడనై ఉంటాను.

స్వీయ నియంత్రణతోనే ఫలితాలు



ప్రతి ఒక్కరు తమ ప్రాంతాన్ని తమదిగా భావించాలి. స్వీయ నియంత్రణతో అద్భుత ఫలితాలు సాధించవచ్చు. స్వచ్ఛతపై కాలనీల్లో అవగాహన చేపట్టాం. చాలవరకు పరిశుభ్రత పాటిస్తున్నారు. మార్పు దశలవారీగా వస్తుందని భావిస్తున్నాం. ఇప్పటికే చాలమంది ఈ దిశగా సహకారం అందిస్తున్నారు.

- డా.ఎన్.యాదగిరిరావు,డీసీ, ఉప్పల్ సర్కిల్

నిరంతరం స్వచ్ఛత సేవలు..



సర్కిల్ పరిధిలో స్వచ్ఛత కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం. పారిశుధ్య సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నాం. ప్రజల్లో అవగాహన, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసేలా చూస్తున్నాం. ఈమేరకు ప్రణాళికలు రూపొందించాం. త్వరలోనే అనుకున్న ఫలితాలు సాధిస్తాం.

- డా. ఉమాగౌరి, ఏఎంఓహెచ్, ఉప్పల్ సర్కిల్

రసాయన పరిశ్రమలో ఎగిసిపడిన మంటలు

సకాలంలో మంటలను ఆర్పివేయడంతో తప్పిన ప్రమాదం

ఊపిరి పీల్చుకున్నకార్మికులు

అగ్నిమాపక సిబ్బందికి అభినందనలు


ఫోమ్, వాటర్‌తో మంటలను అర్పివేస్తున్న సిబ్బంది

చర్లపల్లి, జనవరి 2: చర్లపల్లి పారిశ్రామికవాడలోని ఫేజ్-2లోని రసాయన పరిశ్రమలో ప్రమాదవవాత్తు మంటలు ఎగిసిపడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ప్రమాద వివరాలు తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సకాలంలో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. చర్లపల్లి పారిశ్రామికవాడలోని ఫేజ్=2లో సాయిజెల్ రసాయన పరిశ్రమలో మంగళవారం మధ్యాహ్నం పరిశ్రమలో కార్మికులు పని చేస్తుండగా ఖాళీ స్థలంలో ఉన్న ట్యాంక్‌లకు ప్రమాదవశాత్తు మంటులు అంటుకున్నాయి. దీంతో వెంటనే కార్మికులు చర్లపల్లి అగ్ని మాపక కేంద్రానికి సమాచారం అందించడంతో వెంటనే సిబ్బంది పరిశ్రమకు చేరుకొని ఫోం, వాటర్‌తో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సకాలంలో మంటలను ఆర్పివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అనంతరం అగ్ని మాపక కేంద్రం అధికారి శేఖర్‌రెడ్డి, ఐలా ఛైర్మన్ సుధీర్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందిస్తే మంటలను అదుపులోకి తీసుకురావడంతో పాటు ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చన్నారు. ముఖ్యంగా చర్లపల్లి పారిశ్రామికవాడలో అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేయడంతో ప్రమాదాలను నివారిస్తున్నామన్నారు. సకాలంలో మంటలను ఆర్పివేసిన సిబ్బందిని పారిశ్రామికవేత్తలు అభినందించారు.

పేకాట స్థావరంపై ఎస్ఓటీ పోలీసుల దాడి-ఐదుగురు అరెస్ట్

మల్లాపూర్, జనవరి 2: గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న వ్యక్తులను మల్కాజిగిరి ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కుషాయిగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈసీఐఎల్ క్రికెట్ మైదానంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం తెలుసుకున్న ఎస్ఓటీ పోలీసులు మంగళవారం గ్రౌండ్‌లో పేకాట స్థావరంపై దాడి చేసి కె.శ్రీకాంత్, జంగయ్య, రమేష్, వెంకటేష్, సీహెచ్.శ్రీకాంత్, ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 8,640 నగదును ఐదు మొబైల్ ఫోన్లు, రెండు ప్లే కార్డ్స్ సెట్‌లను స్వాధీనం చేసుకొని కుషాయిగూడ పోలీసులకు అప్పగించారు. కుషాయిగూడ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మరికొందరు ఈ పేకాట శిబిరంలో ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

చిన్నారావును పరామర్శించిన నాయకులు


బాధితుడిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న నాయకులు

చర్లపల్లి, జనవరి 2: జమ్మిగడ్డలోని దళిత యువకుడిపై దుండుగులు దాడి చేసి సంఘటనలో గాయాలకు గురైన చిన్నారావును పలువురు నాయకులు పరామర్శించారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ పావనీమణి పాల్‌రెడ్డి, ఉప్పల్ టీఆర్ఎస్ ఇన్‌చార్జి బేతి సభాష్‌రెడ్డి, కాంగ్రెస్ ఉప్పల్ ఇన్‌చార్జి బండారి లక్ష్మారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు బేతాల బాల్‌రాజు, జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, శేర్ మణెమ్మ, కందాడి సుదర్శన్‌రెడ్డి, వార్డు సభ్యుడు ఎస్ఏ రహీం, ఏనుగు సీతరామిరెడ్డి, లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు వేమూరి మహేశ్‌గౌడ్, ఇంద్రయ్య తదితరులు పరామర్శించి వివరాలను ఆయనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ పావనీరెడ్డి, సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నారావు చికిత్సకు అవసరమయ్యే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.



తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను పేదలకు అందించేందుకు కృషి చేస్తున్నామని మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మియ్యాపురం రమేశ్ అన్నారు. మంగళవారం ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని నార్త్ కమలానగర్‌లో జిల్లా తెలంగాణ వికాస సమితి సమావేశం నిర్వహించి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయుడు, ఉపాధ్యాక్షుడు లింగారెడ్డి, టీవీఎస్ మల్లాపూర్, కాప్రా డివిజన్ల అధ్యక్షులు డీజే శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, భానుమతి పాల్గొన్నారు.

- చర్లపల్లి



మీర్‌పేట్ హౌసింగ్ బోర్డు డివిజన్ మంగపురంకాలనీ సంక్షేమసంఘం 2018 నూతన క్యాలెండర్‌ను కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య చేతుల మీదుగా మంగళవారం వార్డు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సముద్రాల కృష్ణమూర్తి, కార్యదర్శి వెంకటరెడ్డి, కోశాధికారి మల్లయ్య, ఉపాధ్యక్షులు మురళీధర్‌రావు, అశోక్‌రెడ్డి, నాగేశ్వర శర్మ, వీఎస్ పురుషోత్తం, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, శ్రావన్‌కుమార్‌గౌడ్, రాజు పెరిక, రతన్‌సూర్యప్రకాష్, కృష్ణవేణి, శోభ, తదితరులు పాల్గొన్నారు.

– మల్లాపూర్

వృద్ధుడు ఆత్మహత్య

అల్వాల్, జనవరి 2: జీవితంపై విరక్తి చెందిన ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం ఓల్డ్ నేరేడ్‌మెట్‌కు చెందిన దొరైస్వామి(86) మనుమరాలు సోనితో కలిసి ఉంటున్నాడు. కాలుకు గాయం అయి ఎంతకూ మానలేదు. దీనికితోడు షుగర్ వ్యాధి రాగా జీవితంపై విరక్తిచెంది ఇంటి టెరాస్‌పై ఉరివేసుకుని అత్మహత్య చేసుకున్నాడు. మనుమరాలి ఫిర్యాదుతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టానికి మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరిలించారు.

బోర్డులకే ప్రజావాణి పరిమితం

- సర్కిల్ కార్యాలయంలో ఎక్కడ ఫిర్యాదు చేయాలో తోచని వైనం
- ప్రత్యేక కౌంటర్ లేకపోవడంతో అయోమయంలో ఫిర్యాదుదారులు

అల్వాల్, జనవరి 2: అల్వాల్ సర్కిల్‌లో బోర్డులకే ప్రజావాణి కార్యక్రమం పరిమితమైంది. నిత్యం ప్రజలకు ఎదురయ్యే సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని సర్కిల్ కార్యాలయాల్లో ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి నిర్వహిస్తోంది. అయితే అల్వాల్ సర్కిల్‌లో మాత్రం ప్రజావాణి కార్యక్రమం ప్రారంభంలో సజావుగానే నిర్వహించినప్పటికీ కాల క్రమేనా అది కాస్త మరుగున పడింది. నిత్యం కాలనీలు, బస్తీలలో ఎదురయ్యే సమస్యలను ఎవరికి చెప్పాలో.. ఏ అధికారికి ఫిర్యాదు చేయాలో ప్రజలకు అంతుబట్టకుండా తయారయ్యింది. దీంతో సర్కిల్ పరిధిలోని సామాన్య ప్రజల సమస్యల పరిష్కారాని కోసం ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం అన్ని విభాగాల అధికారులతో ప్రాధాన్యతాయుతంగా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.30 ఏండ్లుగా ఇంటిలో కిరాయికి ఉంటూ ఇంటి యజమాన్ని అమ్మడంతో అదే ఇంటిని కిరాయిదారుడు కొనుగోలు చేశాడు. కాగా గతంలో ఉన్న రేటుకు ఇప్పటి రేటుకు చాలా వ్యత్యాసం రావడంతో గతంలో అమ్మి యజమానే తిరిగి అదే ఇంటిని వేరే వారికి అమ్మేశాడు. కిరాయిదారులు గతంలో అమ్మిన పేపర్‌ను పట్టుకుని ఫిర్యాదు చేద్దామని సర్కిల్ కార్యాలయానికి వెళ్లగా అక్కడ ఎవరికి ఫిర్యాదు చేయాలో అర్థం కాక తిరిగి వచ్చారు. ఇట్లాంటి కేసులు అనేకం ఉన్నప్పటికీ ఫిర్యాదు చేయడానికి సరైన వేదిక లేకపోవడం మూలంగా సామాన్యులకు న్యాయం అందని ద్రాక్షగానే మిగిలింది. ప్రజావాణి కార్యక్రమం సరైన విధంగా నిర్వహించినట్లయితే సామాన్యుల సమస్యలకు మోక్షం కలిగేది. కానీ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించక పోవడం మూలంగానే సామన్యులు తమ సమస్యలపై పిర్యాదు చేయలేకపోతున్నామని సర్కిల్ ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు తక్షణమే అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరుతున్నారు. ముఖ్యంగా ఫిర్యాదులు వచ్చిన వెంటనే సంబంధిత అధికారులు బాధ్యతతో వ్యవహరించి ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సమ్యలు పరిష్కరించే విధంగా సర్కిల్‌లోని అన్ని విభాగాల అధికారులు తగిన చర్యలు తీసుకునే విధంగా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని పిర్యాదుదారులు కోరుతున్నారు.



అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో గోడపై దర్శనమిస్తున్న ప్రజావాణి బోర్డు

ఫిర్యాదులు రావడం లేదు



ప్రతి సోమవారం ప్రజావాణిలో అధికారులందరూ అందుబాటులో ఉంటున్నారు. కానీ ప్రత్యేక కౌంటర్ ఏమీ ఏర్పా టు చేయలేదు. గతంలో ఎలా ప్రజావాణి నిర్వహించే వారో ఇప్పుడు అలాగే నిర్వహిస్తున్నాం. గతంలో ప్రత్యేక కౌంటర్ లేదు. ప్రజల అభిప్రాయం మేరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి ఏవిభాగానికి ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి. వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో సంబంధిత అధికారులతో చర్చించి డివిజన్ల వారిగా ఫిర్యాదుల పట్టికను నిర్వహిస్తాం. ప్రజలు ప్రజావాణిని సక్రమంగా వినియోగించుకోవాలి. అభ్యంతరాలు ఉంటే నేరుగా నన్ను కలవచ్చు.

- నళినిపద్మావతి, డిప్యూటీ కమిషనర్, అల్వాల్

ఓటరు నమోదు సజావుగా నిర్వహించాం

మల్కాజిగిరి సర్కిల్ ఉపకమిషనర్ వేణుగోపాల్

మల్కాజిగిరి, జనవరి 2 (నమస్తే తెలంగాణ): ఓటర్ నమోదు ప్రక్రియను సజావుగా నిర్వహించామని మల్కాజిగిరి సర్కిల్ ఉపకమిషనర్ వేణుగోపాల్ అన్నారు. జాబితాలో ఓటర్ల గల్లంతుపై మరోమారు సర్వే నిర్వహించాలని బీజేపీ నేతలు మంగళవారం ఉపకమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. డీసీ మాట్లాడుతూ ఓటర్ నమోదును సజావుగా నిర్వహించామని జాబిత విడుదల అనంతరం ఆన్‌లైన్‌లో నెలరోజుల పాటు దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు వివరించారు. ఓటర్ నమోదు ప్రతిఇంటికి వెళ్లి నమోదు చేపట్టినట్లు చెప్పారు. గతనెలలో 17, 24 వతేదీల్లో నియోజకవర్గంలోని 483 పోలింగ్ బూత్‌లలో ప్రత్యేక సదస్సులు నిర్వహించామన్నా రు. ఇందులో ఓటర్ నమోదు, అభ్యంతరాల స్వీకరణ, పేర్ల లో మార్పులు-చేర్పులకు దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ఓటర్ నమోదు కోసం 31 వరకు దరఖాస్తులు చేసుకున్న వారి ఇంటింటికి నమోదును ప్రారంభించినట్ల తెలిపారు. నమోదుకు మరో అవకాశం కల్పించాలని బీజేపీ నేతలు కోరగా పై అధికారులకు విషయాన్ని విన్నవిస్తానని డీసీ పేర్కొన్నారు. ఉపకమిషనర్‌ను కలిసిన వారిలో శ్రీనివాస్‌ముదిరాజ్, ఆర్కే శ్రీను, శేఖర్‌యాదవ్, రవియాదవ్, డాక్టర్ నర్సింహగౌడ్, ప్రితం రామకృష్ణ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.


మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో బీజేపీ నాయకులతో మాట్లాడుతున్న ఉపకమిషనర్ వేణుగోపాల్

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ


హన్మంతరావు నివాసంలో అయ్యప్ప స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

గౌతంనగర్, జనవరి 2: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో మంగళవారం ఘనంగా అయ్యప్పసామి మహాపడి పూజ నిర్వహించారు. మల్లికార్జుననగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ చేశారు. సాయినగర్‌లో శ్రీసాయిసమాజ్ ట్రస్టు మాజీ చైర్మన్ హన్మంతరావు నివాసంలో పడి పూజల కార్యక్రమాన్ని నిర్వహించారు.



మల్కాజిగిరి సర్కిల్ ద్విచక్ర వాహనాల వెల్ఫేర్ అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుమార్ యాదవ్, రాజేశ్, బ్రహ్మాచారి, బాలకృష్ణ, ప్రసాద్, చందు, లక్ష్మణ్, వేణుగోపాల్, ఆనంద్, సాయికిరణ్, రజనికుమార్, ఫరిద్, చంద్రశేఖర్, కామరాజు తదితరులు పాల్గొన్నారు. **- మల్కాజిగిరి, నమస్తే తెలంగాణ**

కుల సంఘాలు సేవ చేయడం అభినందనీయం


ఎమ్మెల్యే కనకారెడ్డికి ఆహ్వానపత్రం అందజేస్తున్న నాయకులు

వినాయక్‌నగర్, జనవరి 2: కుల సంఘాలు సమాజసేవలు చేయడం హర్షనీయమన ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం అల్వాల్ మండల పద్మశాలి సంఘం వెంకటాపురం డివిజన్ సుభాష్‌నగర్‌లో 7న నిర్వహించే ఉచిత వైద్య శిబిరానికి రావాలని కోరుతు ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి, సూర్యనగర్‌లో కోఆప్షన్ సభ్యురాలు జ్యోతి శ్రీనివాస్‌గౌడ్‌లకు ఆహ్వానపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకారెడ్డి మాట్లాడుతూ బీసీల అభివృద్ధికోసం ప్రభుత్వం ప్రత్యేక ఆర్థికపరమైన ప్రణాళికలు అమలు పరుస్తుందని అన్నారు. బీసీలు ప్రభ్వుతం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బీఎన్ రమేష్, బోనకుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన


క్యాన్సర్ వైద్యశిబిరంలో సిబ్బంది, రోగులు

గౌతంనగర్, జనవరి 2: కిమ్స్‌బీబీ దవాఖాన ఆధ్వర్యంలో ఇమాద్ మక్‌సూసి నేతృత్వంలో మంగళవారం మౌలాలిలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దాదాపుగా 200మందికి క్యాన్సర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. దవాఖాన జనరల్ మేనేజర్ సయ్యద్ సాధిక్ అలీ మాట్లాడుతూ క్యాన్సర్ గుర్తించే వరకు 70శాతం మంది 3 నుంచి 4వదశకు చేరుతుందని, దీని వల్ల వ్యాధినివారణ అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని తెలిపారు. ముందస్తుగా క్యాన్సర్‌పై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని అన్నారు. జంటనగరాలలో కిమ్స్‌బీబీ దవాఖాన ఆధ్వర్యంలో ప్రతినెల ఉచిత వైద్యశిబిరాలను నిర్వహిస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ సదుపాయం ఉందని తెలిపారు. కార్యక్రమంలో కిమ్స్ సిబ్బంది ఎస్‌కే హమ్మద్, కేసీ మౌర్య, డాక్టర్లు మిర్జ, రేఖ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో సత్తా చాటిన భాష్యం విద్యార్థులు


గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ రామకృష్ణ, సీసీవో చైతన్య, జెడ్సీవో అంకమ్మరావు, ప్రిన్సిపాల్ రవిచంద్ర, లక్ష్మి

గౌతంనగర్, జనవరి 2: మల్కాజిగిరి భాష్యం పాఠశాల 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు కరాటే పోటీలో సత్తాచాటారు. బీహెచ్ఈఎల్‌లో జరిగిన కుంపూ కరాటే పోటీలో పాల్గొన్న వెంకట్‌కు బంగారు పతకం, రుష్యంత్‌కు వెండి పతకం, నిఖిల్, జస్వంత్, దోణిలకు కాంస్య పతకాలు వచ్చాయి. భాష్యం పాఠశాలల డైరెక్టర్ రామకృష్ణ, సీసీవో చైతన్య, జెడ్సీవో అంకమ్మరావు, ప్రిన్సిపాల్ రవిచంద్ర, లక్ష్మిలు గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించి అభినందించారు.

మానసిక అభివృద్ధిపై అవగాహన సదస్సు



మౌలాలిలోని సనత్‌నగర్ శాఖ తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో బాలికలకు అవగాహన కల్పిస్తున్న షీ టీమ్ సభ్యులు, ప్రిన్సిపాల్ ఎస్ఎన్‌రామమూర్తి

గౌతంనగర్ ,జనవరి2 : మౌలాలిలో సనత్‌నగర్ శాఖకు చెందిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో మంగళవారం బాలికల మానసిక అభివృద్ధిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఇందులో భాగంగా సెల్ఫ్‌అవేర్‌నెస్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, బాలికలలో మానసిక ఒత్తిడిని జయించడం అనే అంశాలపై చర్చించి అవగాహన కల్పించారు. ఈ సదస్సులో షీ టీమ్ సభ్యులు విద్యార్థినిలతో నేరుగా సంభాషించి అవగాహన కల్పించారు. పిల్లలలో సమాచార సంబంధాలతో పాటు నిజాయితిగా ప్రతి విషయాన్ని తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులతో చర్చించాలి అని తెలిపారు. ధైర్యంతో సమాజంలో కలిగే సమస్యలను ఎలా ఎదుర్కోవాలో అనే అంశాలపై షీ టీమ్ సభ్యులు వివరించారు. పాఠశాలకురాని మైనార్టీ పిల్లలను గురుకుల పాఠశాలకు పంపిచేందుకు వారి తల్లిదండ్రులు ముందుకు రావాలని ప్రిన్సిపాల్ ఎస్ఎన్‌రామ మూర్తి తెలిపారు. మైనార్టీ బాలికల కోసం సీఎం కేసీఆర్ మైనార్టీ బాలికల పాఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఉచిత భోజనం, వసతి సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు

క్రీడల్లో రాణించాలి: రమణారెడ్డి

వినాయక్‌నగర్, జనవరి 2: విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోరాణించాలని ఓపెన్ ఎన్‌జీఓ అధ్యక్షుడు గోపు రమణారెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం నేరేడ్‌మెట్ డివిజన్ రామకృష్ణాపురంలోని ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు అధ్యక్షుడు గోపు రమణారెడ్డి ఆట వస్తువులతో పాటు పుస్తకాలను అందచేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గోపు రమణరెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువుల కోసం తమ వంతు కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాధానోపాధ్యాయుడు లింగయ్య, పంకజ్, అనిల్‌రాజ్, అనిల్‌సింగ్, రాజేశ్వరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఆట వస్తువులను అందచేస్తున్న ఓపెన్ ఎన్‌జీఓ అధ్యక్షుడు గోపు రమణరెడ్డి

సీఎం కేసీఆర్‌కు విద్యుత్

ఉద్యోగులు రుణపడి ఉంటాం: చందు




హబ్సిగూడలో ఎస్సీ మోహన్‌రెడ్డిని కలిసిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం మేడ్చల్ జిల్లా ప్రతినిధుల

గౌతంనగర్, జనవరి 2: విద్యుత్ సంస్థలో పనిచేసే ప్రతి ఒక్కరూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రుణపడి ఉంటారని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందు పేర్కొన్నారు. నూతన వంత్సరంలో సీఎం కేసీఆర్ ఉద్యోగులకు, కార్మికులకు ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇచ్చినందుకు సంఘం తరపున మంగళవారం హబ్సిగూడలో ఎస్సీ మోహన్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా మౌలాలిలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందు మాట్లాడుతూ నిరంతరం 24గంటల పాటు విద్యుత్ సరఫరా చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేశారని తెలిపారు. అందుకు ఉద్యోగులు పడిన కష్టాలను గుర్తించి ఇంక్రిమెంట్ పెంచడం గర్వంగా ఉందని తెలిపారు. కార్మికులను, ఉద్యోగులను గుర్తించే ప్రభుత్వం కేవలం టీఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ఇంక్రిమెంట్, నిరంతరం కరెంట్ సరఫరా తదితర సమస్యలను పరిష్కరించి విద్యుత్ సంస్థలో పనిచేసే కుంటుంబాలను అదుకున్నారని తెలిపారు. టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యుత్ ఉద్యోగుల శ్రమ దోపిడి చేశారని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అనుకున్నదానికంటే ఎక్కువగా ఉద్యోగులు లాభపడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవరా, పర్వతాలు, వీరు, భాస్కర్, సుధాకర్, భాస్కర్‌రెడ్డి, నర్సింహ్మా, ధనుశ్రీరాం, శంకర్,నాగచారి తదితరులు ఉన్నారు.

పార్టీ కోసం పనిచేస్తున్న వారికి గుర్తింపు ఉంటుంది

టీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఏకే మురిగేష్

వినాయక్‌నగర్: టీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికోసం కృషిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని పార్టీ నాయకుడు ఏకే మురిగేష్ అన్నారు. వినాయక్‌నగర్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ నాయకుడు బద్దం పరశురాంరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఆయనను పార్టీ నాయకులు అభినందించారు. ఏకే మురిగేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందేలా కృషిచేయాలని కోరారు. కార్పొరేటర్ బద్దం పుష్పలతారెడ్డి, జేఏసీ వెంకన్న, కృష్ణ, నాగేష్, ఫరీద్, రవిబాబు, ఎల్లేష్, మహేష్, సురేష్, శ్రీదేవి, అరుంధతి, రజిత, అరుణ, సాయికుమార్, ఈశ్వర్‌ప్రసాద్, బబ్లు యాదవ్, ఆర్ కన్నా పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయంలో బద్దం పరశురాంరెడ్డిని అభినందిస్తున్న నాయకులు

సమాజసేవ చేయడం హర్షణీయం: కార్పొరేటర్

వినాయక్‌నగర్, జనవరి 2: మహిళలు సమాజ సేవలు చేయడం హర్షణీయమని వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ బద్దం పుష్పలతారెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం వినాయక్‌నగర్ డివిజన్ దీన్‌దయాల్‌నగర్ కాలనీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను కార్పొరేటర్ బద్దం పుష్పలతారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బద్దం పుష్పలతారెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు పరుస్తుందని అన్నారు. మహిళలు స్వయం ఉపాధికోసం కమ్యూనిటీ హాల్‌లో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించామని అన్నారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షురాలు సత్యవతి, ప్రధాన కార్యదర్శి ఎం సారిక, కోశాధికారి మాధవిలతా, కాలనీ కార్యదర్శి జగన్మోహన్‌రావు, టీఆర్ఎస్ పార్టీ నాయకుడు బద్దం పరశురాంరెడ్డి, సత్యనారాయణ, ఉపేం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ బద్దం పుష్పలతారెడ్డి

పేదలకు దుప్పట్ల పంపిణీ

అల్వాల్: టెంపుల్ అల్వాల్‌లోని శ్రీ వెంకటేశ్వర పార్కు యోగ బృందం సంభ్యులు స్థానిక పేద ప్రజలకు మంగళవారం ఉదయం దుప్పట్లను పంపిణీ చేశారు. ప్రతి రోజూ వేకువజామునే రోడ్లను క్లీన్‌గా శుభ్రం చేసే పారిశుధ్య కార్మికులతోపాటు స్థానికంగా నివసిస్తున్న నిరాశ్రయులకు ఈ దుప్పట్లను అందచేశారు. సమాజంలో సాటి మనుషుల మధ్య జీవిస్తున్నందుకు ఉడుత భక్తిగా ఈ చిన్న సహాయం అని యోగ బృందం సభ్యులుతెలిపారు.



పారిశుధ్య కార్మికులకు దుప్పట్లను అందజేసిన యోగా బృందం సభ్యులు

క్రీడాకారులకు ప్రభుత్వం చేయూత: జంపన



జంపనప్రతాప్‌ను సత్కరిస్తున్న మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మర్రి లక్ష్మణ్‌రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): క్రీడాకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ అన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ప్రతినిధులు బోయిన్‌పల్లిలోని తన నివాసం జంపనప్రతాప్‌ను కలిశారు. 2017, మార్చిలో రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి టి.పద్మారావు ద్వారా మేడ్చల్ జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్‌కు స్పోర్ట్స్ కిట్స్, ట్రాక్ సూట్స్ కోసం రూ.1.50 లక్షలు మంజూరు చేయించినందుకు ప్రతాప్‌కు అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అట్టి ప్రోత్సహంతోనే మలేసియన్ ఓపెన్‌మీట్-2017లో అథ్లెట్లు పాల్గొని మార్చ్-ఫాస్ట్‌లో మొదటి బహుమతి గెలుపొందినట్లు వారన్నారు. దీంతో తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకంగా రూ.5.70 లక్షలు మంజూరు చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు మర్రి లక్ష్మన్‌రెడ్డి తెలిపారు.భవిష్యత్తులో మాస్టర్స్ అథ్లెట్లకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని ప్రతాప్‌ను కోరారు. ఈ సందర్భంగా ప్రతాప్‌ను శాలువాతో సత్కరించి, పూలబొకే అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మర్రి లక్ష్మన్‌రెడ్డి, విజయలక్ష్మి, వివేకానందగౌడ్, అంజిరెడ్డి, బండి శ్రీనివాస్, మునిరాజ్ ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై

ప్రజలకు అవగాహన కల్పించాలి :డీఎంసీ



సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయిస్తున్న డిప్యూటీ కమిషనర్ రవికుమార్

సికింద్రాబాద్, జనవరి2 (నమస్తేతెలంగాణ): పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజలకు జీహెచ్‌ఎంసీ సిబ్బంది తగిన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ అన్నారు. సర్కిల్ కార్యాలయంలో సిబ్బందితో అత్యవసరంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో సిబ్బంది చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు. చాలాచోట్ల కొందరివల్ల అపరిశుభ్ర వాతావరణం నెలకొంటుందని అన్నారు. ఎక్కడపడితే అక్కడ మూత్ర విసర్జన చేయడం, చెత్తనే వేయడం, ఉమ్మివేయడం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి వాటిని నివారించడం పట్ల అధికారులు తగిత శ్రద్దవహించాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులతో ఇందుకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.

మల్కాజిగిరి సర్కిల్ గీతానగర్‌లోని శారద చంద్రమౌళిశ్వరాలయంలో మంగళవారం ఘనంగా అయ్యప్ప మహాపడి పూజను నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామిని ఉరేగించారు. పడిపూజ వందలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.
- మల్కాజిగిరి



ఎల్బీనగర్ పరిధిలో నేరాలు తగ్గుముఖం

◆ సత్ఫలితాలనిస్తున్న పోలీసుల కార్యక్రమాలు ◆ శాంతిభద్రతల సమస్యపై ప్రజలకు భరోసా



ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్

మన్సూరాబాద్: ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ సంవత్సరం కొంత మేర నేరాలు తగ్గు ముఖం పట్టాయి. నేరాల నియంత్రణ కోసం పోలీసులు చేపట్టిన పలు కార్యక్రమాలు మంచి సత్ఫలితాలనిస్తున్నాయి. రాచకొండ పోలీస్ కమీషనర్ మహేష్‌భగవత్ సలహాలు, సూచనలతో ముందుకు పోతున్న పోలీసులు నింధితుల ఆటకట్టిస్తూ ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందకుండా శాంతిభద్రతలను కాపాడుతున్నారు. చైన్‌స్నాచింగ్‌లు, ఇళ్లలో దొంగతనాలు, హత్యలు, కిడ్నాప్‌లు తగ్గు ముఖం పట్టడం స్తానికుల్లో ధైర్యాన్ని నింపుతున్నాయి. పోలీసులు కాలనీ సంక్షేమ సంఘాలకు అవగాహన కల్పించి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు ఎంతో తోడ్పాటునందిస్తున్నాయి.

ఎల్బీ నగర్ పీఎస్ పరిధిలో

ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గత సంవత్సరం 1463 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 1377 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది నమోదైన కేసుల్లో మిస్సింగ్‌లు, రోడ్డు ప్రమాదాలే అధికంగా ఉన్నాయి. గత ఏడాది జరిగిన కేసుల్లో ప్రజలు రూ. 1,73, 26, 000 కోట్ల విలువైన సొత్తును కోల్పోగా అందులో రూ. 1,15,02,400 కోట్ల విలువ గల సొత్తును (67శాతం) నింధితుల నుంచి పోలీసులు స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. ఈ సంవత్సరం జరిగిన వివిధ కేసుల్లో ప్రజలు రూ. 1,25,04,740 కోట్ల విలువైన సొత్తును కోల్పోగా అందులో రూ. 56,17,500 లక్షల సొత్తును (46 శాతం) నింధితుల నుంచి స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. ఇక గత సంవత్సరం 141 మిస్సింగ్ కేసులు నమోదు జరిగితే అందులో 130 కేసులను పోలీసులు చేదించారు. ఈ ఏడాది 152 మిస్సింగ్ కేసులు నమోదు జరిగితే అందులో 133కేసులను పోలీసులు చేదించారు. వివిధ రకాల ఆస్తి నేరాల కేసులు 2016లో 304 నమోదు కాగా అందులో 195 కే సులను క్రైమ్ పోలీసులు చేదించారు. ఈ ఏడాది ఆస్తి నేరాల కేసులు 253 నమోదవగా 138 కేసులను పోలీసులు చేధించారు.

స్నాచింగ్‌లు, హెచ్‌బీలు, వాహనాల దొంగతనాలు

పోలీసులు చేపట్టిన పలు కార్యక్రమాలు, ప్రజల్లో ముఖ్యంగా మహిళలకు కల్పించిన అవగాహన కార్యకమాలతో చైన్‌స్నాచింగ్ కేసులు తగ్గుముఖం పట్టాయి. గత ఏడాది 2016లో 14 చైన్‌స్నాచింగ్ కేసులు నమోదు కాగా అందులో 12 కేసులను పోలీసులు చేదించారు. ఈ ఏడాది 11 చైన్‌స్నాచింగ్ కేసులు నమోదు కాగా అందులో 7 కేసులను చేదించారు. తాళం పగులగొట్టి ఇళ్లలో దొంగతనాలు (హెచ్‌బీ) 2016లో 57 కేసులు నమోదు జరుగగా అందులో 45 కేసులను చేదించారు. ఈ ఏడాది 46 కేసులు నమోదు కాగా అందులో 24 కేసులను చేదించారు. గత ఏడాది 126 మోటరు వాహనాలను దొంగలు అపహరించుకుపోగా 76 వాహనాలను నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఏడాది 76 వాహనాలను దొంగలు అపహరించుకు పోగా ఇందులో 32 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

క్రైమ్ పోలీసులు ఛేదించిన ప్రధాన కేసులు

సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడి తప్పించుకు తిరుగుతున్న పలువురి నేరగాళ్లను ఈ ఏడాది ఎల్బీనగర్ క్రైమ్ పోలీసులు పట్టుకుని భారీ రికవరీ చేశారు. జూన్ 2017లో నలుగురు గ్యాంగు సభ్యులను పట్టుకుని వారి నుంచి రూ. 7 లక్షల విలువైన 50 స్మార్ట్ ఫోన్లు, రెండు బైకులను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా జూలై మాసంలో ఓ జువైనల్ బాలుడిని పట్టుకుని రూ. 5.50 లక్షల విలువైన 40 స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మరో కేసులో తెలగపాముల తెగకు చెందిన ముగ్గురు మహిళలను అరెస్టు చేసి రూ. 8 లక్షల విలువైన 26 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మరో కేసులో మోటరు వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఓ జువైనల్ బాలుడి నుంచి రూ. 7.50 లక్షల విలువైన 15 బైకులను స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు ఓఎల్‌ఎక్స్ ఆన్‌లైన్ ద్వారా మోసాలకు పాల్పడుతున్న గ్యాంగును పట్టుకున్నారు. దీంతో పాటు ఒరిస్సాలో ఓ నిందితుడిని పట్టుకుని 53 తులాల 7 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

సీపీ సూచనలతో సమర్థవంతంగా పనిచేస్తున్నాం



రాచకొండ పోలీస్ కమీషనర్ మహేష్‌భగవత్ సలహాలు, సూచనలతో ముందుకు సాగుతూ ఎల్బీనగర్ పీఎస్ పరిధిలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాం. పటిష్ట బందోబస్తుతో చైన్‌స్నాచింగ్‌లను అరికట్టగలిగాం. ప్రధానంగా మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ఎల్బీనగర్ పీఎస్ పరిధిలోని పలు కాలనీలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కాలనీ సంక్షేమ సంఘాలు, ప్రజలు సహకరిస్తున్నారు. వినాయక నిమజ్జనాలు, బోనాలు, రంజాన్, మోహరం తదితర పండుగల సందర్భంగా ఎలాంటి సంఘటనలు ఉత్పన్నం కాకుండా ప్రణాళికాబద్దంగా చర్యలు చేపట్టాం. గత ఏడాది కంటే ఈ సంవత్సరం నేరాలను నియంత్రించడంలో సఫలీకృతమయ్యాం. శాంతిభద్రతల సమస్యపై ప్రజలకు భరోసా కల్పిస్తున్నాం. **-ఎల్బీనగర్ సీఐ కాశిరెడ్డి**

హలో.. నమస్తే

HELLO NAMASTHE

నియోజకవర్గ పరిధిలో అధికారులు స్పందించడం లేదా? మీ ప్రాంతంలో నిత్యం జరిగే సంఘటనలు సమస్యలు మా దృష్టికి తీసుకురండి. వాటి పరిష్కారానికి 'నమస్తే తెలంగాణ' చొరవ చూపుతుంది. మీరు ఫోన్ కానీ వాట్సప్ కానీ చేయాల్సిన మా నెంబర్లు.

ఎల్‌బీనగర్	సత్యనారాయణ	91827 77487
మన్సూరాబాద్	గణేష్	94402 34121
హస్తినాపురం	లింగస్వామి	95422 77 111
వనస్థలిపురం	తిరుమలేశ్	94905 69085
హయత్‌నగర్	యాదయ్య	98665 53326
చంపాపేట	నాగరాజు	93919 11666

స్వచ్ఛతకు అందరూ శ్రీకారం చుట్టాలి



వాంబే కాలనీలో కాలనీవాసులతో కలిసి డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పద్మానాయక్

హస్తినాపురం: స్వచ్ఛతకు అందరూ శ్రీకారం చుట్టాలని కార్పొరేటర్ పద్మానాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం డివిజన్‌లోని నందనవనం, వాంబే కాలనీల్లో పర్యటించి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ప్రతి ఒక్కరూ స్లమ్ కాలనీల్లో నివసిస్తున్న ప్రజల జీవన స్థితిగతులను మెరుగైన జీవనాన్ని, స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి నిత్యం కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు కమిటీ, ఏరియా కమిటీ సభ్యులు, టీఆర్‌ఎస్ నాయకులు జువ్వగాని రాజుగౌడ్, భిక్షపతి ముదిరాజ్, రెడ్డిమాల పెద్దకృష్ణ, బోయ ఆదిలక్ష్మిఅరుణ్‌కుమార్, గుండ్లపల్లి కాంతమ్మ, మణెమ్మ, సయ్యద్‌పాషా, గోపాల్, నగేష్, పాల్గొన్నారు.



జీహెచ్ఎంసీ ఈస్ట్‌జోన్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌రెడ్డికి మంగళవారం పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చెరుకు సంగీత. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దులు, చెరుకు ప్రశాంత్‌గౌడ్, జంగయ్యగౌడ్, పోచబోయిన సాయికిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. -(మన్సూరాబాద్)

ఆటో బోల్తా .. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

మన్సూరాబాద్: గుర్తు తెలియని వాహనం ఢీ కొన్న ఘటనలో ఆటో బోల్తా పడి డ్రైవర్ తీవ్ర గాయాలపాలైన సంఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఉప్పల్, చిలుకానగర్‌కు చెందిన జె. నాగమునేంద్ర (37) వృత్తిరీత్యా ఆటో డ్రైవర్. సోమవారం అర్ధరాత్రి 1:30 గంటల సమయంలో తన ఆటో (టీఎస్10 యూఏ6909)లో ఎల్బీనగర్ నుంచి ఉప్పల్ వైపుకు వెళ్తున్నాడు. ఎల్బీనగర్ కామినేని సమీపంలోకి రాగానే వెనుక వైపు నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం నాగమునేంద్ర నడుపుతున్న ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటో బోల్తా పడటంతో నాగమునేంద్రకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన నాగమునేంద్రను 108 అంబులెన్స్‌లో నగరంలోని గాంధీ దవాఖానకు తరలించారు. బాధితుడి సోదరుడు నాగరాజు ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



వనస్థలిపురానికి చెందిన ఏఆర్.నిషిత రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీల్లో మొదటి బహుమతి సాధించింది. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శ్యామ్‌కురుమ, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్, విజయ్, తదితరులు పాల్గొన్నారు. -(వనస్థలిపురం)

24గంటల విద్యుత్ ఘనత కేసీఆర్‌దే



బీఎన్‌రెడ్డినగర్ విద్యుత్ కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న విద్యుత్ అధికారులు

వనస్థలిపురం, జనవరి 2 : రైతాంగానికి 24గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని టీఆర్‌ఎస్‌కెవి విద్యుత్ శాఖ నాయకులు కొనియాడారు. విద్యుత్ సరఫరా, ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు ప్రకటించడం హర్షం వ్యక్తం చేస్తూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయనంత సాహసం కేసీఆర్ చేశారన్నారు. రైతు కుటుంబాల్లో వెలుగులు నింపడంతో పాటు విద్యుత్ శాఖ ఉద్యోగులు, కార్మికులకు ప్రోత్సాహాలు అందజేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం పెట్టిన శ్రద్ధను స్ఫూర్తిగా తీసుకుని మరింత ఉత్తమంగా సేవలందిస్తామన్నారు. విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, సీఎండీ ప్రభాకర్‌రావు, ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ ఎస్‌ఈ బి.రవి, డీఈ మధుసూదన్, చంపాపేట్ డీఈ కృష్ణారావు, ఇబ్రహీంపట్నం డీఈ సురేందర్‌రెడ్డి, కార్మిక సంఘం రిజియన్ అధ్యక్షుడు డి.శేఖర్, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, శ్రీను, ప్రసాద్, హరీష్, రమేష్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, సరేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



లింగోజిగూడ డివిజన్‌వాసులు అజీం, ఉన్నీసా కూతురు యాస్మీన్ ఉన్నీసా వివాహం నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం షాదీ ముబారక్ సంక్షేమ పథకం ద్వారా మంజూరైన రూ.75,116/- చెక్కును లబ్ధిదారులకు అందజేస్తున్న లింగోజిగూడ డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు కందికంటి శ్రీధర్‌గౌడ్, టీఆర్‌ఎస్ నేతలు పబ్బు సత్యనారాయణగౌడ్, ఎండీ అఫ్జనల్ ఖాన్, ఎండీ షబ్బీర్ అలీ, ప్రకాశ్, రాజు, గణి, తదితరులు. - (హస్తినాపురం)

వనస్థలిలో మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా సందడి



వనస్థలిపురం సెంట్ ఫ్రాన్సెస్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా 2017 ఎస్మా వల్డోర్

వనస్థలిపురం: మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా 2017 ఎస్మా వల్డోర్ మంగళవారం సాయంత్రం వనస్థలిపురంలో సందడి చేశారు. క్రాంతిహిల్స్ కాలనీలోని సెయింట్ ఫ్రాన్సెస్ స్కూల్‌లో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు బాధ్యతతో చదువుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. తాను సైకాలజీలో డిగ్రీ పూర్తి చేశానని, మోడలింగ్‌లో రాణించాలన్న పట్టుదలతో ప్రపంచ స్థాయికి వెళ్లగలిగానన్నారు. లక్ష్యాన్ని నిర్ణయించుకుని అందుకు అనుగుణంగా కృషి చేయాలన్నారు. యువతరంగ్ సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి డిబేట్ పోటీల్లో విజేతగా నిలిచిన పాఠశాల విద్యార్థిని పూజను అభినందించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సతీష్ శికా, ప్రిన్సిపాల్ అరుణ తదితరులు పాల్గొన్నారు.



డిబేట్ పోటీలో గెలుపొందిన పూజను అభినందిస్తున్న మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా 2017 ఎస్మా వల్డోర్

చలికాలంలో గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువ



డాక్టర్ కే.వంశీమోహన్



హస్తినాపురం: సాధారణంగా చలికాలంలో ఎక్కువగా అస్తమా,సోరియాసిస్, చర్మ వ్యాదులున్న వారు తగు జాగ్రత్తలు తీసుకోవడమే కాకుండా మరికొంత మంది చర్మ సౌందర్యం దెబ్బతినకుండా అనేక రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటుంటారు.చలికాలంలో గుండె జబ్బులకు గురై మరణిస్తున్న వారి శాతం ఎక్కువగా ఉంటుందని హస్తినాపురం చౌరస్తా సమీపంలోని 'నవీన దవాఖాన' జనరల్ ఫిజిషియన్, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ కే.వంశీమోహన్ అభిప్రాయపడుతున్నారు. చలికాలంలో వచ్చే వ్యాదులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్‌తో 'నమస్తేతెలంగాణ' ముఖాముఖి.

నమస్తేతెలంగాణ: చలికాలంలో ప్రజలకు ఏవిధమైన వ్యాదులు వచ్చే అవకాశం ఉంది?

డాక్టర్ వంశీమోహన్: చలికాలంలో ఎక్కువగా శ్వాస కోస వ్యాదులు ఆస్మా, సీఓపీడీ(పొగతాగేవారికి వచ్చే వ్యాది), చర్మ వ్యాదులు, జలుబు, ఫ్లూ జ్వరాలు, గుండె జబ్బులు, నరాల సబంధిత వ్యాదులు, ఎక్కుగా వస్తాయి. ఇలాంటి వ్యాదులు ఉన్న వారు అతి జాగ్రత్తగా ఉండాలి, ముఖ్యంగా చిన్నారులు, గర్భిణులు, ముసలివారిలో రోగ నిరోదక శక్తి తక్కువ ఉండడం వలన చల్లటి వాతావరణానికి తట్టుకోలేక అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వీరు అవసరమైతే తప్పా బైటికి రాకపోవడమే మంచిది.

నమస్తేతెలంగాణ: చలికాలంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

డాక్టర్ వంశీమోహన్: ఆస్మా, శ్వాస కోస, సోరియాసిస్, చర్మ, నరాల బలహీనత లాంటి వ్యాధులున్నావారు అవసరమైతే తప్పా చలిలో బైటికి రాకపోవడం శ్రేయస్కరం, తప్పనిసరి పరిస్థితుల్లో శరీరాలనికి మాస్కులు, గ్లౌజులు, క్యాప్, షూ, వంటివి ధరించి బైటికి రావాలి, పొడి చర్మం ఉన్న వారు లోషన్లు, కొబ్బరినూనె, రాసుకోవాలి. వీలైనంత వరకు విశ్రాంతి తీసుకోవడం ద్వారానే సగానికి పైగా వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

నమస్తేతెలంగాణ: చలికాలంలో ప్రమాదకరమైన వ్యాధులు ఏమైనా వస్తాయా?

డాక్టర్ వంశీమోహన్: గుండె జబ్బులున్న వారు సాధారణ కాలంలో కంటే చలికాలంలోనే ఎక్కువగా మరణిస్తున్నట్లు అనేక సార్లు రుజువైంది. రక్తనాళాలు బిగుసుకుపోవడం వలన బీపీ, షుగర్ కంట్రోల్‌ల్లో లేకపోవడం వలన గుండెపోట్లకు గురై మరణిస్తున్నారని అనేక అధ్యాయానాల్లో వెల్లడైంది. కాబట్టి గుండె జబ్బులున్న వారు చలికాలంలో తరచుగా బీపీ, షుగర్ లెవల్స్‌ను చెక్‌చేయించుకుని అతి జాగ్రత్తగా ఉండడం శ్రేయస్కరం.

నమస్తేతెలంగాణ: చలికాలంలో వెచ్చదనం కోసం మందు (ఆల్కహాల్)తీసుకుంటున్నామని అక్కడక్కడ వింటుంటాం, నిజంగా ఆల్కాహాల్ శరీరానికి వేడినిస్తుందా?

డాక్టర్ వంశీమోహన్:మనిషికి ఆల్కాహాల్ 30ఎంఎల్ అవసరం ఉంటుంది,మనం నిత్యం తీసుకునే పండ్లు, కూరగాయాలు, ఇతర పదార్థాలతో వచ్చేస్తుంది. ఆల్కాహాల్ త్రాగడం ద్వారా ఎలాంటి ప్రయోజనం ఉండకపోగా శరీరంలోని నాడీ వ్యవస్థను అస్థవ్యస్థపరిచి మరణానికి దగ్గర చేస్తుంది.

నమస్తేతెలంగాణ: చలి కాలంలో ఎలాంటి ఆహార పదార్థలు తీసుకోవాలి?

డాక్టర్ వంశీమోహన్: నూనె పదార్థలు కాకుండా ఉడకబెట్టిన కాయగూరలు, ఆకు కూరలు, సాంబారు తీసుకోవాలి.



ఆక్యుపంక్చర్ వైద్యంలో చిన్న చిన్న చిట్కాలు పాటించడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను పూర్తిగా నయం చేసుకోవచ్చని లింగోజిగూడ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు అన్నారు. సోమవారం వార్డు కమిటీ సభ్యుడు గువ్వల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రీన్‌పార్క్ కాలనీలో డాక్టర్ డీ.కే. వైష్ణవ్ పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి, కే.జగన్‌రెడ్డి, జగ్‌జీవన్‌రెడ్డి, నాయకులు, వార్డు కమిటీ సభ్యులు రాజ్యలక్ష్మి మధుసూదన్, యాదలక్ష్మి పాల్గొన్నారు. - (హస్తినాపురం)

విశ్రాంత ఉద్యోగులు సమాజానికి సేవలు అందించాలి



పదవీ విరమణ పొందిన భూపతిరెడ్డి దంపతులను సన్మానిస్తున్న కార్పొరేటర్ సామ రమణారెడ్డి

చంపాపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ పొందినప్పటికీ సమాజానికి వివిధ రకాల సేవలు అందించవచ్చునని చంపాపేట డివిజన్ కార్పొరేటర్ సామ రమణారెడ్డి అన్నారు. డివిజన్‌లోని మల్‌రెడ్డి రంగారెడ్డి నగర్ కాలనీకి చెందిన భూపతిరెడ్డి డీఆర్‌డీఎల్ ఉద్యోగిగా పనిచేసి ఇటీవల పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల ఆధ్వర్యంలో మంగళవారం చంపాపేట మెగా ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన పదవీవిరమణ సన్మాన కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా విచ్చేసి భూపతిరెడ్డి దంపతుల ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు యాదయ్య, రాధకృష్ణ, కృష్ణయ్య, బాలస్వామి, తిరుపతిరెడ్డి, నారాయణ పాల్గొన్నారు.



హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఉర్దూ పాఠశాలను కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి మంగళవారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థులకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉర్దూ పాఠశాలలో మౌలిక వసతుల కల్పినుకు కృషి చేస్తానన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. -(హయత్‌నగర్)



కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయంలో మంగళవారం పౌర్ణమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి స్వామి వారికి సువర్ణపుష్పార్చన, వెండి ఆకుపూజలు, సిందూరాభిషేకాలు నిర్వహించారు. శనేశ్వరాలయం ముందున్న రాగిచెట్టు, వేపచెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సైకం అంజనరెడ్డి, అధికారులు రాంబాబు, వెంకటయ్య, శ్రీనివాస్, అర్చకులు అంబాప్రసాద్, జయశంకర్‌శుక్లా, అనంతరామశర్మ, అశోక్,సంతోష్‌కుమార్, ప్రవీణ్,రఘు పాల్గొన్నారు. (చంపాపేట)



జీహెచ్‌ఎంసీ ఈస్ట్ జోన్ ఇన్‌చార్జి జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌రెడ్డిని కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయా ప్రాంతాల్లో చేపట్టిన అబివృద్ధి పనులను వివరించారు. - (హయత్‌నగర్)

ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయి



కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డిని సన్మానిస్తున్న కాలనీ మాజీ అధ్యక్షుడు కృష్ణగౌడ్ తదితరులు

మన్సూరాబాద్: మన్సూరాబాద్ డివిజన్ మధురా నగర్‌కాలనీలో కాలనీ మాజీ అధ్యక్షుడు సీహెచ్ కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన గురుపూజా కార్యక్రమానికి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు పూజా కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్‌ను సీహెచ్ కృష్ణగౌడ్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విఠల్‌రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికమైన కార్యక్రమాలు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయని తెలిపారు.కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీహెచ్ స్వామిగౌడ్, మన్సూరాబాద్ డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు చుక్కమెట్టు శ్రీకాంత్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు ఆర్‌కే భూపాల్‌రెడ్డి, సభ్యులు వెంకటేశ్వర్లు గుప్త, వెంకట్‌రెడ్డి, పుల్లారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికి డబుల్ ఇండ్లు కేటాయించాలి

మన్సూరాబాద్: కొత్తపేట డివిజన్ తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక (టీమాస్ ఫోరం) కన్వీనర్ అలేటి ఎల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్, భరత్‌నగర్, శివమ్మనగర్ కాలనీలలో పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాయకులు భూపాల్, మామిడి రాంచందర్, జీడీ నర్సింహాలు మాట్లాడుతూ అర్హులందరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని, ప్రభుత్వరంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, సుదర్శన్‌రెడ్డి, మనోహర్, ముత్యాలు, వెంకన్న, మల్లేష్, శ్రీను, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మహిళలే క్రియాశీలకం

ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



అల్మాస్‌గూడలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి. చిత్రంలో సామ నర్సింహగౌడ్, వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, చప్పిడి సుభాన్‌రెడ్డి తదితరులు

బడంగ్‌పేట,జనవరి2(నమస్తే తెలంగాణ): స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో మహిళల పాత్ర క్రియాశీలకంగా ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. బడంగ్‌పేట నగర పంచాయతి పరిధిలోని అల్మాస్‌గూడలో మంగళవారం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం నిర్వహించారు. బడంగ్‌పేట నగర పంచాయతీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ బడంగ్‌పేట నగర పంచాయతిని ఆదర్శనగర పంచాయతీగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కంకణబద్ధులై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మహిళలు అనుకుంటే సాధ్యం కానిదిలేదన్నారు. ప్రతి మహిళ బాధ్యతగా స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఈనెల 4న ఢిల్లీ నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్‌పై సర్వే చేయడానికి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇంటింటికి వచ్చి పారిశుధ్యం, మరుగుదొడ్లను పరిశీలిస్తారని ఆయన అన్నారు. తడిపొడి చెత్తను వేరు చేసి చెత్త రిక్షాలలో వేయాలన్నారు. బడంగ్‌పేటలో చెత్త డంప్ యార్డు సమస్య ఉందని చైర్మన్ సామ నర్సింహగౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ బుధవారం మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చొరవ తీసుకుంటానని ఆయన అన్నారు. బడంగ్‌పేటలో చెత్త వేయడానికి స్థలం లేకుండా గత పాలకులు కబ్జా చేశారని ఆయన మండిపడ్డారు. వారు చేసిన పాపాల వల్ల నేడు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని దశల వారీగా సమస్యలను పరిష్కస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజల మౌలిక సమస్యలపై దృష్టి సారించామని ఆయన అన్నారు. బడంగ్‌పేట, మీర్‌పేట, జిల్లెలగూడలో అవుట్‌లేట్ ఏర్పాటు చేయడానికి రూ.18కోట్లతో ప్రణాళికలు రూపొందించామన్నారు. కేటీఆర్ నిధులు కేటాయిస్తానని అభయం ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. బడంగ్‌పేట నగర పంచాయతీ చైర్మన్ సామ నర్సింహాగౌడ్, మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రజలు సరైన సమాధానం చెబితే మార్కులు ఎక్కువగా వస్తాయన్నారు. బడంగ్‌పేట నగర పంచాయతీ ఎంపిక అయితే ఎక్కువ నిధులు కేటాయిస్తారన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతో నగర పంచాయతీని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని నవీన విద్యాసంస్థల చైర్మన్ చప్పిడి సుభాన్‌రెడ్డి అన్నారు. గతంలో అల్మాస్‌గూడకు నిర్మల్ పురస్కారం వచ్చిందని గుర్తు చేశారు. పారిశుధ్యంలో అల్మాస్‌గూడ జిల్లాలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, బడంగ్‌పేట నగర పంచాయతి వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కౌన్సిలర్ స్వప్నావెంకట్‌రెడ్డి, మెనేజర్ వెంకటేశ్, శ్రీనివాస్‌గౌడ్, ఏఈ యాదయ్య, యాదగిరి, శామ్ ప్రసాద్, టీఆర్‌ఎస్ నాయకులు ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, కె.విష్ణువర్ధన్ రెడ్డి, ఎ.రాంరెడ్డి, కె.నాగేందర్‌గౌడ్, తుఫాన్‌రెడ్డి ఉన్నారు.

'24గంటల విద్యుత్ సాహసోపేత నిర్ణయం'



మండల కేంద్రంలో మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు

కందుకూరు, జనవరి 2: రైతులకు ఉచితంగా 24గంటల విద్యుత్ సరఫరా చేసేందుకు సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదని కందుకూరు టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పున్న భిక్షపతి అన్నారు. ఈ నెల 1 నుంచి రైతులకు ఉచితంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కందుకూరు ఎంపీటీసీ సరికొండ పాండు, మండల అధికార ప్రతినిధి పారిజాతం,గుమ్మడవెల్లి సర్పంచ్ మస్కు బాబు, గూడూరు, మాదాపురం మాజీ సర్పంచ్‌లు దార జంగయ్య, రామస్వామి,గూడూరు మాజీ ఎంపీటీసీ వీ నర్సింహ, పార్టీ నాయకులు గంగాపురం సత్యనారాయణరెడ్డి,లతో కలిసి ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు విద్యుత్ కోతలతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. రాత్రనకా పగలనకా, పొలాల వద్ద నీళ్లు పారబెట్టడానికి వెళ్లిన రైతులు విద్యుత్ షాక్‌కు గురై, లేదా విషజీవాల బారిన పడి మరణించిన ఘటనలు లెక్కకు మించి జరిగాయని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రత్మకమైందన్నారు. పంటకు ఎప్పుడు నీళ్లు అవసరం ఉంటే అప్పుడే బోర్ పెట్టుకునే వెసులు బాటు కల్గిందన్నారు. ఉచిత విద్యుత్ అమలులో ఉన్నందున ఇష్టాను సారం బోరుమోటర్లను నడిపితే భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. అవుసం ఉన్నమేరకు వాడుకోవాలని రైతులకు సూచించారు. సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని పేర్కొన్నారు. ఆయనకు రైతుల పాట్ల ఆపారమైన ప్రేమ ఉన్నందును నిరంతరం వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.కావాలని కొంత మంది ప్రతి పక్ష పార్టీల నాయకులు నిరంతరం విద్యుత్‌ను కూడ రాజకీయం చేయలని చూస్తున్నారని పేర్కొన్నారు.

ఘనంగా చిగిరింత నర్సింహారెడ్డి జన్మదినం



నర్సింహారెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న కొలన్‌తిరుపతిరెడ్డి, సరికొండ బాలకృష్ణాగౌడ్ తదితరులు

బడంగ్‌పేట,జనవరి2(నమస్తే తెలంగాణ): బడంగ్‌పేట నగర పంచాయతీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కొలన్ తిరుపతిరెడ్డి, సరికొండ బాలకృష్ణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి గజమాలతో సత్కరించారు. సీఎన్‌ఆర్ యువసేన ఆధ్వర్యంలో బాలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్స్, పుస్తకాలు, నోట్ బుక్స్ అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పార్టీలకు అతీతంగా ఆయన జన్మదిన వేడుకలను జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, సంజీవ, ఇక్కె సత్యనారాయణ, బి.జంగయ్య, సీఎన్‌ఆర్ యువసేన నాయకులు తదితరులు ఉన్నారు.

'గాలికుంటు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి'



పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయిస్తున్న పశువైద్యాధికారి నర్సింహారావు

మహేశ్వరం: జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ప్రతి పశువులకు సద్వినియోగం చేసుకునేలా రైతులు శ్రద్ధ వహించాలని జిల్లా పశువైద్యాధికారి కె.వి.ఎల్. నర్సింహారావు తెలిపారు. మంగళవారం మండలంలోని హర్షగూడ, దుబ్బచెర్ల గ్రామాలలో జరిగిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లాల్లో రోగాలు లేని పశువులను చూడాలనే లక్ష్యమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల క్షేమంగా ఉంటేనే రాష్ట్రం వృద్ధి చెందుతుందనే కోణంతో ముందుకుసాగుతుందన్నారు. తుక్కుగూడ పశువైద్యాధికారి రాపోల్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 29 నుంచి కొనసాగుతున్న గాలికుంటు వ్యాది నివారణ టీకాలకు స్పందన లభించిందన్నారు. ఇప్పటి వరకు మండలంలోని 16 గ్రామాల్లో 6559 పశువులకు టీకాలు వేశామన్నారు. ఈకార్యక్రమంలో జూనియర్ వెటర్నరి అధికారి జాన్సికుమారి, పశువైద్య సిబ్బంది స్వాతి, ఎస్. సత్యనారాయణ, షషి, ఖధీర్, శ్రీకాంత్, రమేశ్, నరెందర్, రైతులు ఉన్నారు.



ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు టీఆర్‌ఎస్ మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి కొత్తమనోహర్‌రెడ్డి ఉన్నారు.
– బడంగ్‌పేట, జనవరి2(నమస్తే తెలంగాణ)

సంక్షేమ పథకాలు ఎంబీసీలు సద్వినియోగం చేసుకోవాలి

ఎంబీసీ రాష్ట్ర కో కన్వీనర్ కోల శ్రీనివాస్



మహేశ్వరం శివగంగ ఆలయంలో సమావేశమైన ఎంబీసీ నాయకులు

మహేశ్వరం: మహేశ్వరం నియోజకవర్గంలోని ఎంబీసీ కులాలంతా ఏకం కావాలని, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంబీసీ రాష్ట్ర కో కన్వీనర్ కోల శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జి వి. రవీంద్రాచారిలు తెలిపారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని శ్రీశివగంగ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద ఎంబీసీలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏంబీసీల సంక్షేమం కోసం, ఉపాది అవకాశాలు సద్వినియోగం చేయడం కోసం ప్రభుత్వం ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా 100 కోట్లు నిధులు కెటాయించిందన్నారు. ఈ నిధులలో కుల వృత్తులకు రుణ సదుపాయం పొంది ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం బీసీలలోని కుల వృత్తులు, చిరు వ్యాపారస్థులు ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందెందుకు ఎంబీసీ కమిటీ తోడ్పడుతుందన్నారు. ఈవిషయాలన్ని చర్చించడం కోసం ఈ నెల 21న జిల్లెలగూడలోని ఆమ యాదిరెడ్డి గార్డెన్‌లో నియోజకవర్గ సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి పెద్ద ఎత్తున హజరుకావడం కోసం ఎంబీసీలను చైతన్యవంతం చేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలోబహుజన ఐక్యవేదిక అధ్యక్షుడు పల్లె పాండుగౌడ్, నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కె.తిరుపతయ్య, కుల సంఘాల నాయకులు శరణప్ప, రాజ్‌కుమార్, శ్రీకాంత్‌చారి, ప్రభాకర్, సెల్వాచారి, మహేందర్, నర్సింహచారి, శివ, నందన్‌చారి, అనిల్‌కుమార్ ఉన్నారు.

కుల వృత్తులకు ప్రభుత్వం పెద్దపీట

ఎంపీటీసీ లలితాజగన్



తెలంగాణ నాయిబ్రాహ్మణ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీటీసీ లలితా జగన్ తదితరులు

బడంగ్‌పేట: కుల సంఘాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎంపీటీసీ లలితాజగన్ అన్నారు. మీర్‌పేట మున్సిపల్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తా లో ఉన్న కుమ్మరి సంఘం భవనంలో నాయిబ్రాహ్మ ణ నూతన సంవత్సర క్యా లెండర్‌ను ఆవిష్కరివంచా రు. నాయిబ్రాహ్మణ సం ఘం అధ్యక్షుడు తిరుపత య్య ఆధ్వర్యంలో ఈ కా ర్యక్రమం నిర్వహించారు. అన్ని బీసీ సంఘాలతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశా రు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఆఫీసర్ శ్రీనివాస్, వివిధ కులాల సంఘాల సభ్యులు సత్యనారాయణ, రాజు, శ్రీనివాస్, కృష్ణ, లక్ష్మీనారాయణ, యాదగిరి, అశోక్, అనంతదాసు, మధుకర్, కోల శ్రీనివాస్, రవీందనాయీ, నరేందర్ నాయీ, ధన్‌రాజ్ నాయీ, వాసు నాయీ పాల్గొన్నారు.

మహేశ్వరం

ntnews.com nthyd.com

మొక్కజొన్నకు మద్దతు ధర



మద్ధతు ధరతో అన్నదాతల వద్ద కొనుగోలు చేసిన మొక్కజొన్న

ఆనందంలో అన్నదాతలు

కందుకూరు, జనవరి2: రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘం (సొసైటీ), మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లలో ధర కన్నా ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర ఎక్కువగా ఉండటంతో ఇక్కడికే రైతులు మొక్కజొన్న పంటను తెచ్చి విక్కయిస్తూ లబ్ధి పొందుతున్నారు. మరో పక్క ఈ ఏడాది వర్షాభావంతో దిగుబడి తగ్గడంతో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో రైతులకు కొంత ఉపశమనంగా ఉంది.

ఇప్పటికే 2వేల టన్నులు కొనుగోలు..

కాగా మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో మద్దతు ధరకు రైతుల నుంచి మొక్కజొన్న పంటను సేకరిస్తున్నారు. ఇప్పటికే 2వేల టన్నులకు పైగా రైతుల నుంచి పంటను సేకరించగా, మరో వెయ్యికి పైగా టన్నులు వచ్చే అవకాశం ఉందని పీఏసీఎస్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఏ-గ్రేడ్ రకం మొక్కజొన్నలకు మద్దతు ధర రూ.1,425 చొప్పున సేకరిస్తున్నారు. మూడేండ్లుగా కందుకూరు పీఏసీఎస్ తరపున కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి మొక్కజోన్నను కొనుగోలు చేస్తున్నారు. అధికారులు మొదటి ఏడాది మూడు వేల టన్నులు సేకరించగా గత ఏడాది బయట ధర అధికంగా ఉండడంతో కొనుగోలు కేంద్రానికి స్వల్పంగా మక్కలు వచ్చాయి. ఈ ఏడాది వర్షాభావంతో పంట దిగుబడి తగ్గడంతో పాటు బయటి మార్కెట్‌లో మద్దతు ధర కంటే తక్కువగా ఉండటంతో ఇక్కడే పంటను విక్రయిస్తున్నారు. కొనుగోలు చేసిన పంటకు సంబంధించిన నగదును నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేస్తుండడంతో రైతులకు భరోసాగా మారింది. దీంతో రైతుల కోసం సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం పట్ల కందుకూరు మండల రైతులందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మద్దతు ధర కల్పించడం సంతోషం

బహిరంగ మార్కెట్‌లో ధర కన్నా ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర ఎక్కువగా ఉండడం సంతోషంగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన అనంతరం రైతుల కష్టాలు తీరాయి. తాను 10ఎకరాలలో మక్కలను పండించాను. మా గ్రామంలో ఎంతో మంది రైతులు మొక్కజొన్న పండించారు. అందరం కలిసి ఎక్కడ విక్రయించాలని ఆలోచిస్తున్న సమయంలో ప్రభుత్వం రూ.1,425 చెల్లిస్తుండటంతో ఇక్కడే విక్రయిస్తున్నాం.

– సర్గారి యాదిరెడ్డి, రైతు నేదునూరు,

రైతులకు మేలు జరుగుతుంది

భూమి కౌలుకు తీసుకొని మొక్కజొన్న సాగు చేశా. 12క్వింటాళ్ల చొప్పున దిగుబడి వస్తే మొత్తం పంటను కొనుగోలు కేంద్రంలో విక్రయించాను. బయటి ధర కంటే ఇక్కడ మద్దతు ధర లభిస్తుండడంతో నష్టపోకుండా మంచి ధర వచ్చింది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం రైతులకు మేలు.

– మహిపాల్‌రెడ్డి, కౌలు రైతు

ఎంతైనా కొనుగోలు చేస్తాం..

పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో సేకరించిన పంటకు ఇప్పటి వరకు 2కోట్ల రూపాయలకు పైగా రైతులకు చెల్లించాం. మరో 50లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. రైతుల నుంచి పంట సేకరించిన వారం రోజుల లోపే ఖాతాల్లో జమ చేస్తున్నాం. ఇంకా ఎంత పంటనైనా కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

– సరికొండ మల్లేశ్, పీఏసీఎస్ చైర్మన్ కందుకూరు.

అసోసియేషన్ భవనానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే కృష్ణారెడ్డికి వినతి



ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

బడంగ్‌పేట, జనవరి2(నమస్తే తెలంగాణ): బాలాపూర్ రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 74లో పటేల్ యూత్ అసోసియేషన్ భవనానికి స్థలం కేటాయించాలని బాలాపూర్ స్థానికులు ఎ.శంకర్‌రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి,కళ్ళెం ఎల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జైయిందర్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి తదితరులు మంగళవారం మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తు రెవెన్యూ అధికారులతో మాట్లాడుతానని అన్నారు. ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.పదిలక్షలు కేటాయిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, జనవరి 2 : మమతనగర్ 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్ శాఖ డీఈ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మమతనగర్ 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ ఉండని ప్రాంతాలు మమత నగర్, వెంకటరమణ కాలనీ, శ్రీ వెంకటరమణ కాలనీ, ఎర్రగుంట టొవర్, నాగోల్ పరిసర ప్రాంతాలు.

తెలంగాణ జాగృతి ఆర్కేపురం డివిజన్ కన్వీనర్‌గా షేక్ ఖాసీం నియామకం



షేఖ్ ఖాసీం

ఆర్కేపురం, జనవరి 2 : తెలంగాణ జాగృతి ఆర్కేపురం డివిజన్ కన్వీనర్‌గా షేక్ ఖాసీం నియమిత్తులయ్యారు. ఈ మేరకు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ అర్చన సేనాపతి ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని బుధవారం షేక్ ఖాసీంకు అందజేశారు. ఈ సందర్భంగా ఖాసీం మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ తెలంగాణ జాగృతి బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన వారికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. తనమీద నమ్మకంతో తనకు ఇచ్చిన ఈ పదవికి తగిన న్యాయం చేస్తానని చెప్పారు.

నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

పహాడీషరీఫ్: నేడు బుధవారం ఉదయం 10 గంటలకు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి రానున్నట్లు ఎమ్మెల్యే పీఏ రాజ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలాపూర్ మండలం జల్‌పల్లిలో రూ.13లక్షలతో స్మశాన వాటికలో మౌలిక సదుపాయల కల్పనకు, శ్రీరాం కాలనీలో రూ. 7 లక్షలతో అంతర్గత డ్రైనేజీ అభివృద్ధి పనులకు, రూ. 3.5 లక్షలతో కమ్యూనిటీ మరుగుదొడ్ల శంకుస్థాపన , మహిళా సంఘాలకు రూ. 10 లక్షల చెక్కుల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, సంబంధిత అధికారులు రావాలని కోరారు.



యాతం శ్రీశైలంయాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో శబరి యాత్రకు బయలుదేరుతున్న అయ్యప్ప లు. : బడంగ్‌పేట

ఉచిత వైద్య శిబిరాలతో వయో వృద్ధులకు మేలు

ఎంపీపీ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్ గౌడ్



హయత్‌నగర్‌లో వైద్య శిభిరంలో పాల్గొన్న ఎంపీపీ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి

హయత్‌నగర్, జనవరి 02 : రాష్ట్రీయా వయోశ్రీ యోజన ద్వారా హయత్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వయోవృద్దుల అసెస్మెంట్ క్యాంప్‌కు ఎంపీపీ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్ గౌడ్ ముఖ్య అతిదిగా హాజరైయ్యారు. ఈ వైద్య శిభిరంలో వయోవృద్దులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి అంగ వైకళ్య పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ హరిత మాట్లాడుతూ రాష్ట్రీయ వయోశ్రీ యోజన ఆధ్వర్యంలో వయో వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి అంగ వైకల్య పరికరాలు అందజేయడం పై ఆమె అభినందించారు. గ్రామీణ ప్రాంతాల వృద్దులకు ఈ వైద్య శిభిరం ఎంతగానో ఉపయోగపడిందన్నారు. వైద్య పరీక్షలు చేయించుకునే ఆర్థిక స్థోమత లేని వృద్దులకు అసెస్మెంట్ క్యాంప్ ఎంతో మేలు చేస్తుందన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వృద్దులకు అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ ఇర్గి చిత్తారి, నాయకులు కృష్ణారెడ్డి, రాములు, వైద్య సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి మధు



జాతీయ హాకీ క్రీడలకు ఎంపికైన మధును సన్మానిస్తున్న జిల్లా హాకీ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు

హయత్‌నగర్, జనవరి 02: ఒరిస్సా రాష్ట్రంలో ఈ నెల 5 నుంచి 14 వరకు జరిగే అండర్ 14 8వ జాతీయ హాకీ క్రీడలకు హయత్‌నగర్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి మధు ఎంపికయ్యాడు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా హాకీ అధ్యక్షుడు కొండ విజయ్‌కుమార్, కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, ప్రధానోపాద్యాయుడు శ్రీనివాస్, ఉపాద్యాయులు బాలకృష్ణ మధును అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొండ విజయ్‌కుమార్ మధుకు రూ.2 వేల నగదును అందజేశారు. జాతీయ హాకీ క్రీడల్లో మధు తన ప్రతిభను చాటి పథకాన్ని సాధించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇబ్రహీంపట్నం

ప్రతిపని మనసుతో చేస్తే తప్పక విజయం సాధిస్తాం : మిస్ ఆస్ట్రేలియా ఎస్మా



తుక్కుగూడలో లిటిల్ ఎంజిల్స్ పాఠశాలలో మాట్లాడుతున్న మిస్ ఆస్ట్రేలియా ఎస్మా

మహేశ్వరం, జనవరి 2: ఆశయం నెరవేరాలంటే చేసే ప్రతిపని మనసుతో చేస్తే తప్పక విజయం సాదిస్తారని ఆస్ట్రేలియా మిస్ ఎస్మా తెలిపారు. మంగళవారం ఆమె నగరంలోని తుక్కుగూడలోని లిటిల్ ఎంజిల్స్ స్కూల్‌ను సందర్శించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆటాడారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ హైద్రాబాద్ చూడాలని తనకు ఎప్పటి నుంచో కోరిక ఉండేదని అన్నారు. ఇక్కడికి వచ్చి స్కూల్ విద్యార్థులతో మమేకమవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల కృషి వల్ల ఈ స్థాయిలో ఉన్నానని చెప్పారు. మిస్ ఆస్ట్రేలియా కోసం నాలుగు సార్లు కష్టపడ్డానని పేర్కొన్నారు. చిన్నతనంలో నాకు ఆడుకోవడానికి బొమ్మలు కొన్నుక్కోవడానికి డబ్బులు ఉండేవికావన్నారు. తనే సొంతంగా బొమ్మలు తయారు చేసుకొని ఎస్మా ఆవేదనతో ఆడుకునేదన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ బాబూరావ్, ఉపాధ్యాయులు విజయ్‌బాబు, సంపూర్ణ, విద్యార్థులు ఉన్నారు.

పులిమాడిలో పశుగ్రాసం దగ్ధం

కందుకూరు, జనవరి 2 : ప్రమాదవశాత్తు పొలంలోని పశుగ్రాసం దగ్ధం అయింది. పులిమామిడి గ్రామానికి చెందిన పాపగాల్ల దానయ్య తన వ్యవసాయ పొలం వద్ద గల తన వ్యవసాయ పొలంలో వరిచేను కోయగా వచ్చిన వరిగడ్డితో పాటు సమీపంలో ఉన్న రైతుల వద్ద పశుగ్రాసం కొనుగోలు చేసి వామును పెట్టడానికి ఉంచాడు. సోమవారం రాత్రి దాదాపుగా 5ట్రాక్టర్ల పశుగ్రాసం ప్రమాదవశాత్తు దగ్ధమయింది. రైతు ఉదయం వెళ్లి చూసి ఆందోళనకు గురై గ్రామస్తులకు సమాచారం అందించాడు. అధికారులు దుకోవాలని దానయ్య కోరారు.

సంస్కృతి ఉట్టిపడే చిత్రాలు

450 మీటర్ల మేర దట్టమైన రంగురంగుల చెట్లు

ఆకర్శణీయమైన బొమ్మలతో కనువిందు

అండర్‌పాస్ బ్రిడ్జిలు, మెట్రో పిల్లర్‌లకు ఇరువైపులా పెయింటింగ్ వేసిన కళాకారులు

మాదాపూర్, డిసెంబర్ 2 : ప్రకృతి రమణీయతకు అద్దంపట్టేలా పెయింటింగ్‌లతో అండర్‌పాస్ బ్రిడ్జిలను తీర్చిదిద్దారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అండర్‌పాస్ బ్రిడ్జిలు, మెట్రో పిల్లర్‌లకు ఇరువైపులా కళాకారులు తమ నైపుణ్యంతో ప్రకృతి అందాలను రూపుదిద్దారు. మాదాపూర్‌లోని 450 మీటర్ల మేర ఏర్పాటు చేసిన అండర్‌పాస్ బ్రిడ్జికి ఇరువైపులా సందర్శకులను కనువిందు చేసేలా చిత్రాలను వేశారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా రంగురంగుల బొమ్మలు కనువిందు చేస్తున్నాయి. అండర్‌పాస్ బ్రిడ్జికి ఇరువైపులా దట్టమైనటువంటి రంగురంగుల చెట్లను వేశారు. మెట్రో పిల్లర్‌లకు ఇరువైపులా రానుపోను ప్రయాణికులకు కనువిందు చేసేలా నెమలి, చిలుక, జింక, బతుకమ్మ, తంగేడుపూలు, పులి, ఐటీ కారిడార్‌ను ప్రతిబింబించే విధంగా కంప్యూటర్ నమూనాలను సైతం పిల్లర్‌లపై ఆకర్శణీయంగా చిత్రీకరించారు.



అండర్‌పాస్ బ్రిడ్జికి ఇరువైపులా ప్రకృతి అందాలతో కనువిందు చేస్తున్న పెయింటింగ్



తెలంగాణ సంస్కృతి ఉట్టిపడే బతుకమ్మ చిత్రం

తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా చిత్రాలు



పియింటింగ్ వేయడం చిన్నప్పటి నుంచే అలవాటు. గతంలో చాలా చిత్రాలను వేశాను. పేయింటింగ్‌లను వేసేందుకు చాలా అవకాశాలు వచ్చాయి. తరతరాలుగా పేయింటింగ్‌లను వేయడం వృత్తిగా మారింది. మెట్రో పిల్లర్‌లపై చిత్రాలను వేశాను. ఇందులో నెమలి, పులి, బతుకమ్మ, తంగేడుపూలు, కంప్యూటర్ నమూనాల చిత్రాలను వేశాను. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా చిత్రాలను వేయడం అంటే ఇష్టం. **- రఘు, పేయింటర్**

చిత్రాలు ఆకర్శణీయంగా ఉన్నాయి



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా చిత్రాలు దర్శనమిస్తున్నాయి. అండర్‌పాస్ బ్రిడ్జికి ఇరువైపులా ప్రకృతి రమణీయతకు అద్దం పట్టేలా చిత్రాలు ఉన్నాయి. దట్టమైన చెట్లు, జింక బొమ్మలతో రానుపోను పాదాచారులను, ప్రయాణికులను ఆకట్టుకుంటున్నాయి. పిల్లర్‌లపై వేసిన చిత్రాలు తెలంగాణ సంస్కృతిని కళ్లకు కట్టినట్లుగా కనువిందు చేస్తున్నాయి. **- రాజు, మాదాపూర్**

పీఆర్టీయూ శేరిలింగంపల్లి క్యాలెండర్ ఆవిష్కరణ



పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ రాంచందర్‌రావు తదితరులు

చందానగర్, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : పీఆర్టీయూ తెలంగాణ శేరిలింగంపల్లి మండల శాఖ 2018 క్యాలెండర్‌ను శేరిలింగంపల్లి మండల విద్యాధికారి రాంచందర్‌రావు మంగళవారం ఆవిష్కరించారు. మియాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పీఆర్‌టీయూ టీఎస్ ముందుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు దయానంద్, బాల్‌రెడ్డి, శేఖర్, సుధ, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రోలర్ హాకీ పోటీల్లో పీజేఆర్ క్రీడాకారుల పతకాల జోరు



కోచ్ నవీన్‌తో బంగారు, వెండి పతకాల విజేతలు

చందానగర్, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ రాష్ట్ర స్థాయి రోలర్ హాకీ పోటీల్లో చందానగర్ పీజేఆర్ స్టేడియం క్రిడాకారులు పతకాల పంట పండించారు. ఓయూలో జరిగిన తెలంగాణ రోలర్ హాకీ కాంపిటేషన్స్‌లో పీజేఆర్ స్టేడియంకు చెందిన 16 మంది క్రీడాకారులు మెదక్ జిల్లా నుంచి నాలుగు విభాగాల్లో భాగస్వామ్యం అయ్యారు. అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించి రెండు విభాగాల్లో బంగారు, ఒక విభాగంలో వెండి పతకాలను సాధించారు. సబ్ జూనియర్ బాలికల విభాగం నుంచి వర్షిత, తర్పన, హరిణి, తీర్థ, బాలుర విభాగం నుంచి సిద్ధార్థ్, హేమంత్, వర్షిత్, పునీత్, రేవంత్, ఆదిత్య, మోక్షజ్ఞ బంగారు పతకాన్ని, జూనియర్ బాలికల విభాగంలో కీర్తన, జయసాయి సుష్మిత, బిల్వాలు వెండి పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా పీజేఆర్ స్టేడియం ఇన్‌చార్జి, జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్ స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ విరేందర్ రోలర్ హాకీ, స్కేటింగ్ కోచ్ నవీన్‌ను, విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా స్టేడియంకు చెందిన వివిధ విభాగాల క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

కార్పొరేటర్ సాయిబాబాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన క్రైస్తవ సోదరులు



కార్పొరేటర్ సాయిబాబాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న క్రైస్తవ సోదరులు

శేరిలింగంపల్లి, జనవరి 2 : గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాకు మంగళవారం రాయదుర్గానికి చెందిన క్రైస్తవులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ నగరంలో గచ్చిబౌలి డివిజన్‌ను ప్రథమ స్థానంలో నిలపాలని కార్పొరేటర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు నరేష్, పాస్టర్ సురేష్, రాజు, శ్రీను, గిరి తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విభాగం డీఈని సన్మానించిన కార్పొరేటర్ సాయిబాబా



డీఈ కిష్టప్పను సన్మానిస్తున్న కార్పొరేటర్ సాయిబాబా

శేరిలింగంపల్లి, జనవరి 2 : శేరిలింగంపల్లి సర్కిల్ -20 పరిధిలోని ఇంజినీరింగ్ విభాగంలో ఎంతో కాలంగా ఉత్తమ సేవలనందిస్తూ పదోన్నతితో పాటు బదిలీపై వెళ్తున్న డీఈ కిష్టప్పను మంగళవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఘనంగా సన్మానించారు. డివిజన్ అభివృద్ధికి ఎంతో సహకరించారని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య విలువైన సేవలను అందిస్తూ ఇలాగే ముందుకుసాగాలని ఆయనకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ సుదర్శన్, ఇన్‌చార్జి డీఈ సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం



హోటల్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కొండాపూర్, జనవరి 2 : మాదాపూర్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో మంగళవారం మ్యాక్స్‌క్యూర్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వైద్యులు హోటల్‌లో విధులు నిర్వహిస్తున్న హౌజ్‌కీపింగ్, ఛెఫ్‌లతో పాటు ఇతర సిబ్బందికి వైద్య పరీక్షలను నిర్వహించారు. హోటల్‌కి వచ్చే వినియోగదారులకు మెరుగైన సేవలను అందిస్తూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని వైద్యులు సూచించారు. సమయానికి భోజనంతో పాటు ప్రతి రోజు వ్యాయామం తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పునీత్, ఇనాయత్, రంగారావు, రవికుమార్, హోటల్ సిబ్బంది పాల్గొన్నారు.

బంజారబస్తీలో లో ఓల్టేజీ సమస్య



బంజారబస్తీలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్

- ఓల్టేజీ హెచ్చు తగ్గులతో తలెత్తుతున్న ఇబ్బందులు
- బస్తీలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేయాలని ప్రజల వేడుకోలు



బంజారబస్తీ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి రామ్‌కీ నివాసాలకు ఇచ్చిన కనెక్షన్

కొండాపూర్, జనవరి 2 : ఓల్టేజీ హెచ్చు తగ్గులతో నెలలో ఒకటి రెండు సార్లు తీవ్రంగా నష్టపోతున్నామని కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్ బంజారబస్తీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శేరిలింగంపల్లి సర్కిల్ -20 పరిధిలోని కొండాపూర్ డివిజన్ బంజారబస్తీలో సుమారు 200ల ఇండ్లలలో దాదాపు 350 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఇక్కడి ప్ర జలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అధికారులు 4 ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేశారు. కానీ బస్తీలోని రెండు ట్రాన్స్‌ఫార్మర్‌ల నుంచి పక్కనే ఉన్న రామ్‌కీ నివాసాలకు విద్యుత్ సరఫరా అయ్యే విధంగా కనెక్షన్‌లను ఏర్పాటు చేశారు. దీంతో ఓవర్ లోడ్ సమస్యలు తలెత్తుతూ ట్రాన్స్‌ఫార్మర్‌లు పేలిపోతున్నాయి. ఓల్టేజీ హెచ్చు తగ్గుల మూలంగా ఇండ్లలోని విలువైన ఫ్రిడ్జ్ లు, టీవీలు, ఇతర ఎలక్ట్రికల్ పరికరాలు పాడవుతున్నాయంటూ బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న పట్టించుకోవడం లేదంటున్నారు. బస్తీలో ఉండే వా రంతా పేదలే కావడంతో తమ విలువైన ఎలక్ట్రికల్ సా మాన్లు మాటికి మాటికి పాడవుతున్నా మా కష్టాలు ప ట్టించుకునే అధికారులు లేరా అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు బంజార బస్తీ వాసుల లో ఓలెజి సమస్యను పరిష్కరించాలని వారు వేడుకుంటున్నారు.

బల్బు లు ఇతర ఎలక్ట్రికల్ పరికరాలు పాడవుతున్నాయి



బంజార బస్తీలో నివాసం ఉండే అందరు పేదలే. సంవత్సరాల పాటు కాయ కష్టం చేసుకుని టీవీలు, ఫ్రిడ్జ్‌లు కొనుకుంటే అవి కాస్త ఓల్టేజీ సమస్యలతో పాడవుతున్నాయి. వాటిని రిపేర్ల్ చేయించుకునే స్థోమత మాకు లేదు. వీటితో పాటుగా బల్బులు, ఫ్యాన్లు కూడా నెలకు ఒకటి రెండు సార్లు పాడవుతూనే ఉన్నాయి. ఇకనైనా అధికారులు మా సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. **- రవి నాయక్, బంజార బస్తీ**

వెంటనే చర్యలు తీసుకుంటాం

బంజార బస్తీలో ఏర్పడుతున్న ఓల్టేజీ సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటాం. అక్కడి పరిస్థితిని పరిశీలించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేయడమా లేక ఉన్న వాటితోనే సమస్య తీరుతుందెమో చూస్తాము. వీలైతే కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటాము.

- సమ్మయ్య, ఎలక్ట్రికల్ ఏఈ

కాలనీల అభివృద్ధి కొరకే 'మననగరం'

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- జేపీనగర్‌లోని విశ్వనాథ్ గార్డెన్‌లో సమావేశం



హఫీజ్‌పేట్ డివిజన్‌లోని వినాయక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హఫీజ్‌పేట్, మాదాపూర్, డిసెంబర్ 2 : కాలనీల అభివృద్ధి కొరకే 'మననగరం' అని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. మంగళవారం చందానగర్ సర్కిల్ పరిధిలోని మాదాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట్, చందానగర్ డివిజన్‌ల అభివృద్ధి ప నులపై హఫీజ్‌పేట్‌లోని వినాయక్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జోనల్ కమిషనర్ హరిచందన, స్థానిక కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్‌గౌడ్‌లు పా ల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మననగరం ముఖ్య ఉద్దేశం ప్రతి కాలనీలో సమస్యలను పరిష్కరించడానికి మహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 6 వ తేదీన కాలనీలో ఏర్పాటు చేయనున్న మహానగరం కార్యక్రమానికి మంత్రి కేటీఆర్, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు జేపీనగర్‌లోని విశ్వనాథ్ గార్డెన్‌కు విచ్చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ వెంకన్న, వాత్సల్య, ఇంజినీరింగ్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ శ్రీనివాస్, ఏఈ స్రవంతి, వాటర్ వర్క్స్ మేనేజర్ నాగప్రియ నాయకులు వాలా హరీశ్, అక్తర్, లక్ష్మారెడ్డి , మల్లేష్, సాంబ శివరావు, నాయినేని చంద్రకాంత్‌రావు, కాలనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్‌లో.. మాదాపూర్ డివిజన్ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానని మాదాపూర్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. మంగళవారం మాదాపూర్ అయ్యప్పసొసైటీలోని కమ్యూనిటీ హాల్‌లో ఈ నెల 6వ తేదీన జరగబోయే మననగరం కార్యక్రమం గురించి ఎమ్మెల్యే గాంధీ, జోనల్ కమిషనర్ హరిచందనలతో కలిసి ప్రసంగించారు. ఈ అవకాశాన్ని కాలనీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

డివిజన్ అభివృద్ధికి కృషి : కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న జడ్సీ హరిచందన ←

హఫీజ్‌పేట్, డిసెంబర్ 2 : హఫీజ్‌పేట్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు డివిజన్ కార్పొరేటర్ పూజితగౌడ్ అన్నారు. మంగళవారం ఆమె డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్, కార్యకర్తలు, నాయకులతో కలిసి వినాయక్‌నగర్‌లో నిర్వహించిన సమావేశానికి హాజరైనట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న ని ఎమ్మెల్యే గాంధీ, జడ్సీ హరిచందనల దృష్టికి డివిజన్‌లోని సమస్యలను వివరించినట్లు ఆమె తెలిపారు. జనవరి 6న మంత్రి కేటీఆర్ అధ్యక్షతన నిర్వహించనున్న మననగరంలో అభివృద్ధి పనులపై మంత్రి దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్, చందానగర్ సర్కిల్ డీసీ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

లింగంపల్లిలో పేదలకు దుప్పట్ల పంపిణీ

శేరిలింగంపల్లి, జనవరి 2 : సమాజసేవలో ఉన్న సంతృప్తి మరెక్కడ లేదని వీర శైవ లింగాయత్ శేరిలింగంపల్లి సమాజం అధ్యక్షుడు మల్లిఖార్జున్ అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్, తారానగర్ తుల్జాభవానీ దేవాలయం తదితర ప్రాంతాల్లో పేదలకు వారు దుప్పట్లు పంపిణీ చేశారు. వీర శైవ లింగాయత్ శేరిలింగంపల్లి సమాజం ప్రధాన కార్యదర్శి చండేశ్వర్, కోశాధికారి నాగన్న, సంతోష్ కుమార్, మల్లికార్జున్ రావు, సంఘమేశ్వర్, అనిల్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న వీర శైవ లింగాయత్ శేరిలింగంపల్లి సమాజం ప్రతినిధులు

యూజీడీ పనుల రిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సాయిబాబా

శేరిలింగంపల్లి, జనవరి 2 : అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. మంగళవారం ఆయన డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి గ్రామంలోని గలాగౌలి బస్తీలో నిర్మిస్తున్న యూజీడీ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు జంగయ్య యాదవ్, నాయకులు బాబు, వినోద్, మహరాజ్, సేత్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీఎంఆర్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా హెచ్‌సీయూ ప్రొఫెసర్



డాక్టర్ వెంకట రమణ (ఫైల్)

కొండాపూర్, జనవరి 2 : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ విభాగం ప్లాంట్ సైన్సెస్ హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ వెంకట రమణ భారత ప్రభుత్వ ఆధీనంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ఆధ్వర్యంలోని నేషనల్ సెంటర్ ఫర్ మైక్రోబయల్ రిసోర్స్ (ఎన్‌సీఎంఆర్)కు అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా నామినేట్ అయినట్లు మంగళవారం హెచ్‌సీయూ పీఆర్‌ఓ ఓ ప్రకటనలో తెలిపారు. పరిశోధనలు నిర్వహిస్తున్న శాస్త్రవేత్తలపై ఓ ప్రైవేట్ సంస్థ నిర్వహించిన సర్వేలో వెంకట రమణ టాప్ 100లో నిలిచినట్లు ఆయన తెలిపారు. ఇమ్యూనాలజీ, మైక్రోబయాలజీలలో ఎన్నో పరిశోధనలు చేసినట్లు ఆయన తెలిపారు.

కొత్వాల్‌గూడ ఎంపీటీసీ స్థానానికి అనురాధ నామినేషన్

శంషాబాద్, జనవరి 2: శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడ ఎంపీటీసీ స్థానం స్వతంత్ర అభ్యర్థిగా అఖిల పక్షాల మద్దతుతో నామినేషన్‌ను ఎంపీడీవో శ్రీకాంత్‌రెడ్డికి కర్ణం అనురాధ మంగళవారం సమర్పించారు.ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు చేశారు.కొత్వాల్‌గూడ ఎంపీటీసీ కర్ణం జయమ్మ గత ఏడాది 2017 ఆగస్టులో ఆకస్మికంగా మృతి చెందారు. ఆ కారణంగా ఎంపీటీసీ స్థానం బైఎలక్షన్ అనివార్యమైంది. ఎన్నికల కమిషన్ ఆదేశాను సారం జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు నామినేషన్ల గడువు చివరి రోజు వరకు పోటీ అనివార్యంగా కనిపించింది.ఎట్టకేలకు జయమ్మ కోడలు అనురాధకు అన్ని పార్టీలు ఏకగ్రీవ ఆమోదంతో మద్దతు తెలుపగా ఆమె ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్‌ను వేశారు. ఇప్పటి వరకు ఎంపీటీసీ స్థానానికి ఒకేఒక నామినేషన్ వచ్చినట్లు ఎంపీడీవో శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.



ఎంపీడీవో శ్రీకాంత్‌రెడ్డికి నామినేషన్‌ను సమర్పిస్తున్న అనురాధ, పక్కన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

అఖిల పక్షాల మద్దతు: ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

కొత్వాల్‌గూడ ఎంపీటీసీ కర్ణం జయమ్మ ఆకస్మిక మృతితో మానవతా దృక్పథంతో అదే కుటుంబానికి చెందిన అనురాధకు అఖిలపక్షాల మద్దతు ప్రకటించి ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేయడం జరిగిందని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తెలిపారు.రాజకీయాలు, పార్టీలకతీతంగా అనురాధ అభ్యర్థిత్వాన్ని ఆమోదించడం హర్షదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

టెండరు ప్రకటన

O/o. జిల్లా విద్యాశాఖాధికారి
రంగారెడ్డి జిల్లా

రంగారెడ్డి జిల్లా యందు గల ఆదర్శ పాఠశాలలో ఈ దిగువ తెలియచేయబడిన వృత్తి విద్యా కోర్సులను 2017-18 సంవత్సరము యందు ప్రవేశ పెట్టడం జరిగింది. 1. Media & Entertainment, 2.Retail, 3. Apparel, 4. Beauty & Wellness, 5. Agriculture, 6. IT & ITES, 7. Tourism & Hospitality.

ఈ కోర్సులకు కావలసిన పరికరములను కొనుగోలు చేయుటకు గాను టెండర్లను ఆహ్వానించడమైనది. వాటి యొక్క పూర్తి విలువ రూ. 44.13 లక్షలు. అదే విధంగా కొత్తగా ఏర్పడిన (6) మండలాలలో భవిత సెంటర్లలో ప్రత్యేక అవసరములు గల విద్యార్థులకు (MR,CP, HI & Physiotherapy Material) పరికరములను సరఫరా చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరనైనది. వాటి యొక్క పూర్తి విలువ రూ. 4,69,440/-.

టెండర్లకు సంబంధించిన దరఖాస్తు ఫారములను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం రంగారెడ్డి జిల్లా, స్ఫూర్తి భవన్ కలెక్టర్ గారి కార్యాలయం, 5వ అంతస్తు, లకిడికాపూల్ నుండి వృత్తి విద్యకు రూ. 5,000/- మరియు భవిత సెంటర్లకు గాను రూ. 2,000/- డి.డి. రూపంలో జిల్లా విద్యాశాఖాధికారి, రంగారెడ్డి జిల్లా గారి పేరున చెల్లించి తేది: 04-01-2018 నుండి తేది: 11-01-2018 మధ్యాహ్నం 2-00 గంటల వరకు పొందవచ్చును.

పూర్తిచేసిన సీల్డు టెండర్లను తేది: 11-01-2018 సాయంత్రం 4.00 గంటలకు జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో తెరువబడును. పూర్తి వివరములకు సంప్రదించవలసిన కార్యాలయం సెల్ నెంబర్: 9603216079.

సం/- జిల్లా విద్యాశాఖాధికారి
రంగారెడ్డి జిల్లా

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్



బోరు మోటర్‌ను పరిశీలిస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు,రైతులు

శంషాబాద్ రూరల్, జనవరి 2 : వ్యవసాయానికి 24గంటల నిరంతరం ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షపాతి అని నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరక్టర్ రాజు నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని పాల్మాకుల గ్రామంలోని వ్యవసాయ పొలాల్లో తిరిగి పలువురు రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు బాగున్నప్పుడే రాష్ట్రం బాగుంటుందని భావించిన ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో కోట్ల ఎకరాల మాగనిగా మార్చడం కోసం 24గంటల పాటు రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నారని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రైతులకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నారని తెలిపారు. నిరంతర కరెంట్ సరఫరాతో రైతుల కండ్లల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. గ్రామంలో పలువురు రైతుల పొలాల వద్దకు చేరుకొని వారికి ప్రభుత్వం అందిస్తున్న కరెంట్ సరఫరాపై వివరించడంతో రైతులు సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారని వివరించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మండల అధికార ప్రతినిధి అశోక్,రైతు సంఘం అధ్యక్షుడు సుదర్శన్,పాండుగౌడ్, వార్డు సభ్యుడు శ్రీశైలం గౌడ్,రవీందర్‌నాయక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్‌కు మంగళవారం శంషాబాద్, రాజేంద్రనగర్ నియోజక వర్గం టీఆర్‌ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు పి.ఆనంద్, రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు ఇతర నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. -శంషాబాద్,



గాయత్రి టెక్నోలో ఉత్సాహంగా విద్యార్థుల 'స్పోర్ట్స్ మీట్'

మణికొండ,జనవరి2(నమస్తే తెలంగాణ): గండిపేట మండలం మణికొండ గ్రామంలోని శ్రీ గాయత్రి ఈ- టెక్నో స్కూల్‌లో మంగళవారం ఉత్సాహంగా విద్యార్థుల స్పోర్ట్స్ మీట్ జరిగింది. కార్యక్రమానికి పాఠశాల ఛైర్మన్ మధుసూదన్, సీఈవో సర్వేశ్వర్‌రావులు హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల్లోని క్రీడానైపుణ్యతను గుర్తించేందుకు ఇలాంటి స్పోర్ట్స్ మీట్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ హెడ్ గోపీనాథ్, ప్రిన్సిపాల్ రచనాపటేల్, సహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తప్పుల తడకగా ఓటరు జాబితా

ఓటు కోల్పోయానంటూ

మాజీ కార్పొరేటర్ ఫిర్యాదు

చార్మినార్, జనవరి 2: ఇటీవల ఎన్నికల సంఘం నిర్వహించిన ఎన్నికల జాబితా తప్పుల తడకగా మారిపోయిందని వివిధ పార్టీల నాయకులు వాపోయారు. నియోజకవర్గ ఓటర్లు ఇంట్లో ఉన్నా మరణించారంటూ పేర్కొని వారిని ఎన్నికల జాబితాలో నుండి తొలగించారని విచారం వ్యక్తం చేస్తూ యాకుత్‌పుర ఎన్నికల సంఘం అధికారి రవీందర్‌కుమార్‌ను కలిసి తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పార్టీల నాయకులు మాట్లాడుతూ యాకుత్‌పుర సెగ్మెంట్‌లోని అనేక ఓట్లు గల్లంతయ్యాయని తెలిపారు. గత రెండు నెలల క్రితం వరకు నిర్వహించిన ఆన్‌లైన్ ఎన్నికల ఓట్ల జాబితాలో భాగంగా యాకుత్‌పుర నియోజకవర్గంలోని అనేక మంది తమ ఓటర్ జాబితాలో తమ పేరు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటి తిరిగి వివరాలు సేకరించాల్సిన ఎన్నికల సిబ్బంది ఎక్కడో కూర్చుని ఇష్టానుసారంగా వివరాలు నమోదు చేసినట్లున్నారు. ఎన్నికల్లో తన ఓటు ను తొలగించారని ఆరోపిస్తూ కుర్మగూడ మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్ ఎన్నికల అధికారి దృష్టికి తన సమస్యను తీసుకెళ్లారు. యాకుత్‌పు నియోజకవర్గంలో జరిగిన తప్పిదాలను సవరించి కొత్త ఎన్నికల జాబితాలను తయారు చేయాలని వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం ముందు నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్ర, సహదేవ్ యాదవ్, రాజు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల అధికారితో మాట్లాడుతున్న నాయకులు

ర్యాలీకి అనుమతి నిరాకరణ

చార్మినార్: కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సమయాత్తమైన ఎంబీటీ మాజీ కార్పొరేటర్ ఇంటి వద్ద సోమవారం నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. మాజీ కార్పొరేటర్ ఖాజా బిలాల్ అహ్మద్ కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరి గాంధీభవన్‌కు చేరుకోవాలని నిర్ణయించుకున్నాడు. అందులో భాగంగా మంగళవారం ఉదయం నుంచే కార్యకర్తలను సమీకరించుకుంటున్న బిలాల్ మధ్యాహ్న సమయంలో ర్యాలీకి ముందస్తు సమాచారం అందుకున్న పోలీసులు మీర్‌చౌక్ ఏసీపీ ఆనంద్ పర్యవేక్షణలో బందోస్తును ఏర్పాటు చేశా. శాంతి భద్రతల దృశ్యా ర్యాలీకి అనుమతిని నిరాకరించారు. దీంతో కొద్దిసేపు పోలీసులకు, ఖాజా బిలాల్‌కు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

పత్తేదర్వాజలో రహదారులకు మోక్షం

చార్మినార్, జనవరి 2: ఏండ్లనాటి నిరీక్షణ.. నిత్యం ట్రాఫిక్ కష్టాలు.. ఎప్పుడు ఈ వ్యధలు తీరునో అన్నట్లుగా స్థానికుల ఎదురుచూపులు.. సాయంత్రం అయ్యిందంటే చాలు.. గంటల తరబడి ట్రాఫిక్ జాంలో ఇరుక్కుపోయిన స్థానికుల వెతలు.. వారి కష్టాలను తీర్చడానికి జీహెచ్‌ఎంసీ అధికారులు సిద్ధమయ్యారు. రోడ్డు విస్తరణతో వేగవంతమైన అభివృద్ధిని అందిస్తామని భరోసా కల్పించారు. దీంతో ఏండ్లుగా ఎదురు చూస్తున్న వారి ఇబ్బందులు త్వరలో తీరనున్నాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రెండు దశాబ్దాల అనంతరం రోడ్డు విస్తరణకు అధికారులు పూనుకోవడంతో పత్తేదర్వాజ ప్రాంతవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు పనులకు కసరత్తు..

ప్రస్తుతం శాలిబండ కొత్త రోడ్డు నుంచి పత్తేదర్వాజకు దారితీయనున్న హిమ్మత్‌పుర రోడ్డు విస్తరణ కోసం గతంలో కసరత్తు చేశారు. ఎంసీహెచ్ హయాంలో హిమ్మత్‌పుర నుంచి సాగే రోడ్డు విస్తరణ చేపడితే ట్రాఫిక్ కష్టాల నుండి కొంతమేరకైనా వాహనదారుల ఇబ్బందులు తొలగించవచ్చని భావించారు. దాదాపు 126 ప్రైవేట్ ఆస్తులు సేకరించాల్సి రావడంతోపాటు భారీస్థాయిలో బాధితులకు నష్టపరిహారం చెల్లించాల్సి రావడంతో ఆ ప్రణాళికకు అప్పట్లో మోక్షం లభించలేదు. దీంతో గత ఇరవై సంవత్సరాలుగా హిమ్మత్‌పుర, పత్తేదర్వాజ, దూద్‌బౌలి, బహదూర్‌పురను కలిపే బృహత్తర ప్రాజెక్ట్ అటకెక్కింది. దీంతో నిష్టకష్టాలుగా ఆ దారితో ప్రయాణించాల్సిన వాహనదారుల కష్టాలకోర్చుకుంటూ సాగుతున్నారు. ఒకానొక సందర్భంలో ఆ దారితో ఉన్న స్థానికులు ఎవరైనా మరణిస్తే శవాన్ని తరలించడానికి కూడా కష్టాలు ఎదురయ్యేవని స్థానికులు విచారం వ్యక్తం చేశారు. ఆ కష్టాలకు చెక్ పెట్టడానికి జీహెచ్‌ఎంసీ అధికారులు సిద్ధమయ్యారు. గతంలో అటకెక్కిన ఫైల్ అంటిన బూజు దులుపుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన రోడ్డు రవాణ కోసం అధిక ప్రాధాన్యత అందించనున్న నేపథ్యంలో పురాతన రోడ్డు విస్తరణ పనులు పట్టాలెక్కనుంది. ఇప్పటికే రోడ్డు విస్తరణలో భాగంగా సేకరించాల్సిన ఆస్తులను గుర్తించిన జీహెచ్‌ఎంసీ అధికారులు కొందరికి ఇప్పటికే నష్టపరిహారంగా చెక్‌లను అందించారు.



రోడ్డు విస్తరణ జరుగనున్న పత్తేదర్వాజా క్రాస్‌రోడ్డు

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ శ్రీమతి కె.అమృతమ్మ భర్త బాబయ్యగౌడ్, వయస్సు సుమారు 60 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: పలమాకుల్ గ్రామం, శంషాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రంవారు (1) హంసమ్మ భర్త నర్సిములు 2) పద్మమ్మ భర్త నారాయణ 3) రాజ్యలక్ష్మి భర్త నర్సింహ 4) కలమ్మ భర్త ఈశ్వరయ్య 5) అశోక్‌గౌడ్ తండ్రి నర్సింహులు 6) కృష్ణగౌడ్ తండ్రి నర్సింహులుపై దిగువ తెలిపిన షెడ్యూలు ఆస్తికి సంబంధించి విభజన మరియు ప్రత్యేక స్వాధీనత కొరకు LB నగర్ వద్ద 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, రంగారెడ్డి జిల్లా వారి ఫైల్‌పై OS.నం.1113 ఆఫ్ 2015తో దావాను దాఖలు చేసారని, అది గౌరవనీయ న్యాయస్థానం సమక్షంలో అపరిష్కృతంగా ఉన్నదని ఇందుమూలంగా సాధారణ ప్రజలు అందరికీ తెలియజేయడమైనది. అది అలాఉండగా, పై కేసు అపరిష్కృతంగా ఉన్నప్పటికీ, సదరు దావాలో ప్రతివాదులు లేదా వారి సక్సెసర్లు సదరు షెడ్యూలు ఆస్తి స్వభావాన్ని మార్పు చేయుటకు మరియు అన్యాక్రాంతం చేయుటకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని నా క్లయింట్‌కు విశ్వసనీయంగా తెలిసింది. అందువలన, విషయం LB నగర్ వద్ద గౌరవనీయ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి రంగారెడ్డి జిల్లా వారి సమక్షంలో విచారణలో ఉన్నందున పై సదరు దావాలోని పై ప్రతివాదులతో లేదా వారి సక్సెసర్లతో షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఏవిధమైన సంప్రదింపులు జరుపరాదని సాధారణ ప్రజలు ఇందుమూలంగా హెచ్చరించబడుచున్నారు. ఈ ప్రచురణ తర్వాత కూడా ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులు ఆవిధంగా ముందుకు సాగితే వారు వారిస్వంత నష్టపూచీ, పర్యవసానాలపై చేసినట్లవుతుంది.

ఆస్తి షెడ్యూలు

T.S.రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, పలమాకుల్ గ్రామం వద్దగల సర్వే నం. 218, విస్తీర్ణం. ఎ.0-14గుంటలు, సర్వే నం.విస్తీర్ణం ఎ.0-33 గుంటలు, సర్వే నం.220, విస్తీర్ణం ఎ.0-08గుంటలు, సర్వే నం.221, విస్తీర్ణం ఎ.0-23 గుంటలు, సర్వే నం.223 విస్తీర్ణం ఎ.0-34 గుంటలు మరియు సర్వే నం.224 విస్తీర్ణం 01-00 గుంటలు, మొత్తం విస్తీర్ణం ఎ.3.32 గుంటల విస్తీర్ణంగల వ్యవసాయ భూమి మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** పి.శంకరయ్య భూమి, **దక్షిణం:** నాలా **తూర్పు:** NH 44 మెయిన్ రోడ్, **పడమర:** పొరుగువారి వ్యవసాయ భూమి. అందువలన ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సం/- **M/s. M.యాదయ్య గౌడ్**
M.రామకృష్ణ గౌడ్, అడ్వకేట్స్
చాంబర్: 11-242, MRO ఆఫీస్ ఎదుట,
శంషాబాద్ గ్రామం & మండలం, రంగారెడ్డి జిల్లా,
తెలంగాణ రాష్ట్రం. సెల్: 9963632535

రాజేంద్రనగర్

ntnews.com nthyd.com

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో
నూతన సంవత్సర వేడుకలు

రాజేంద్రనగర్, జనవరి 2: రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ వి.ప్రవీణ్‌రావు అధికారుల సమక్షంలో కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఉద్యోగులు, అధ్యాపకులు, సిబ్బందికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయంలో పనిచేసే ప్రతి ఉద్యోగి సమిష్టి కృషి వల్లనే రాష్ట్రంలోనూ, దేశంలోనూ విశ్వవిద్యాలయానికి తగిన గుర్తింపు లభించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, గవర్నర్ ఈఎస్‌ఎల్‌ను నర్సింహన్, మంత్రులు విశ్వవిద్యాలయం పురోగతిని అభినందిస్తున్నారని తెలిపారు. ఈ కొత్త ఏడాదిలో మరింత బాధ్యతతో ఉత్సాహంగా ఉద్యోగులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేసి విశ్వవిద్యాలయానికి మరింత పేరు తీసుకురావాల్సిన అవసరముందన్నారు. నూతన ఆలోచనలు, దృక్పథంతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ సుధీర్‌కుమార్, మధుపాల్, డాక్టర్ టి.ప్రదీప్, డాక్టర్ ఎస్‌కె.డాంగి, డాక్టర్ రాజిరెడ్డి, డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, డాక్టర్ కెవీఎస్.మీనాకుమారి, డాక్టర్ మృణాళిని, డాక్టర్ సదాశివరావు, డాక్టర్ జమునారాణి పాల్గొన్నారు.

మంత్రికి ఆర్డీవో శుభాకాంక్షలు

రాజేంద్రనగర్ ఆర్డీవో శ్రీనివాస్ మంగళవారం రాష్ట్ర రవాణశాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి నివాసానికి వెళ్లిన ఆర్డీవో శ్రీనివాస్ పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌కు టీఆర్‌ఎస్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు సిరికొండ వెంకటేశ్, నాయకులు ముర్తుజాఅలీ, మాధవరెడ్డి, భవానీకాలనీ అసోసియేషన్ నాయకులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకంక్షలు తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్టులు ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్, మాజీ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డిలకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



కేక్ కట్‌చేస్తున్న ఉపకులపతి డాక్టర్ ప్రవీణ్‌రావు

గజ...గజ

- రోజురోజుకు పెరుగుతున్న చలి
- ఉన్ని దుస్తులకు పెరిగిన డిమాండ్
- రోగాలు వచ్చే ప్రమాదం ఉందంటున్న వైద్యులు



మణికొండ,జనవరి2 (నమస్తే తెలంగాణ): చలి రోజురోజుకు పెరుగుతుంది. చలి నుంచి కాపాడుకోవడం ఎంతో అవసరం.రాత్రివేళ బయటకు రావాలంటే స్వెటర్, జర్కిన్ ధరించి రావాల్సిన పరిస్థితి నెలకొంది. చలికాలంలో మనం తీసుకునే ఆహారం కూడా శరీరంపై ప్రభావాన్ని చూపుతుంది చలికాలంలో మంచుగాలికి చిన్నారులను, వివిధ పనుల కోసం బయటకు వెళ్లే వృద్ధులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితిల్లో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్య సమస్యలు దరిచేరవని వైద్యులు సూచిస్తున్నారు. సహజంగా శరీరంలో 98.4 ఫారన్‌హీట్ ఉండాలి. ప్రస్తుత చలికాలంలో ఉష్ణోగ్రతల స్థాయి పూర్తిగా తగ్గిపోయి శరీరంలో ఉష్ణం తగ్గడంతో ఆరోగ్యం దెబ్బతింటుందని వైద్యులు తెలుపుతున్నారు.

నిన్నమొన్నటి వరకు ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరైన ప్రజలు ప్రస్తుతం చలితో గజగజ వణికిపోతున్నారు. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రత కనిష్ఠంగా 9-10 డిగ్రీలకు పడిపోతుంది. పగటిపూట ఎండ ప్రభావమున్నా రాత్రి వేళ చలి పంజా విసురుతుంది. దీంతో జనం వెచ్చని నేస్తాలైన స్వెటర్లు, మంకీ క్యాప్, మాస్కుల కోసం పరుగులు తీస్తున్నారు

వ్యాధులతో జరభద్రం...

చలికాలంలో మంచుగాలికి చిన్నారులను, వివిధ పనుల కోసం బయటకు వెళ్లే వృద్ధులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితిల్లో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్య సమస్యలు దరిచేరవని వైద్యులు సూచిస్తున్నారు. ప్రస్తుత చలికాలంలో ఉష్ణోగ్రతల స్థాయి పూర్తిగా తగ్గిపోయి శరీరంలో ఉష్ణం తగ్గటంతో ఆరోగ్యం దెబ్బతింటుందని వైద్యులు అంటున్నారు.

చలికాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు

-అస్తమా ఉన్నవారికి చలికారణంగా శ్వాస ఇబ్బందులు వస్తాయి.వీరు బ్రీత్ ఎనలైజర్‌ను వెంట పెట్టుకుని అవసరమైనప్పుడు వినియోగించాలి.

-చలికాలంలో గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉంటుంది. ఒకసారి హృద్రోగ సమస్య ఉన్నవారు మరింత జాగ్రత్తలు తీసుకోవాలి.చలికాలంలో రక్తనాలాలు కుచించికపోయి రక్తప్రసరణ జరగక ఆ ప్రభావం గుండెపై పడి జబ్బు వచ్చే అవకాశం ఉంటుంది. ఇప్పటికే శ్వాసకోశ ఇబ్బందులతో పాటు గుండెజబ్బు లక్షణాలు ఉన్నవారు చలికాలంలో బయటకు రాకుండా జాగ్రత్త పడాలి. ప్రధానంగా ఉదయం 4 గంటల నుంచి 7.30 గంటల వరకు రాత్రి 7 గంటల తర్వాత చలిగాలి తీవ్రంగా ఉంటుంది. ఈ సమయాల్లో ఈ జబ్బులు కల్గిన వారు బయటకు రాకపోవడం శ్రేయస్కారం. ఇంట్లో ఉండి 30 నిమిషాల పాటు వ్యాయామం చేస్తే శరీరంలో ఊష్ణం పుడుతుంది.

- చలికాలంలో శరీరంలో వ్యాధి నిరోధకశక్తి తగ్గిపోయి,దోమలు కుట్టడం,ఇతర కారణాలతో విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంది.

-గతంలో చెవి,గొంత సంబంధిత వ్యాధులు ఉంటే చలి కాలంలో అవి తీవ్రమవుతాయి. నిత్యం వైద్యుల సూచనలు,సలహాలు పాటించి అదుపులో ఉంచుకోవాలి.

-ఎలర్జీ ఉన్నవారికి ఈ కాలంలో మరిన్ని ఇబ్బందులు వస్తాయి.శరీరానికి చల్లగాలి తగలకుండా స్వెటర్లు,శరీరాన్ని రక్షించే దుస్తువులు ధరించాలి.

-చెవి,గొంత సంబంధిత వ్యాధులు ఉన్నవారు బయటకు వెళ్లే సమయంలో చలిగాలి తగలకుండా పూర్తి రక్షణ చర్యలు తీసుకోవాలి.

తినకూడని పదార్థాలు

శ్వాసకోస ఇబ్బందులు,జలుబు,దగ్గు ఇతర అనారోగ్య పరిస్థితులు ఉన్న వారు వేడి పదార్థాలను మాత్రమే తీసుకోవాలి. విటమిన్-సి కలిగిన బత్తాయి, నిమ్మ, ఉసిరి, కమలం, ఇతర సి-విటమిన్ కలిగిన పండ్లను ఆహారంగా తీసుకోవడం తగ్గించాలి.

అజాగ్రత్త వద్దే... వద్దు

ప్రజలు చలితో గజగజ వణుకుతున్నారు.శీతాకాలంలో అందరూ ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ వహిస్తారు. వాకింగ్,వ్యాయామంపైనే కాకుండా ఆహారంపైనా జాగ్రత్త అవసరంమంటున్నారు వైద్య నిపుణులు. శీతాకాలంలో ఎక్కువ మంది రకరకాల వంటకాలు ఆరగించేందుకు ఆసక్తి చూపుతుంటారు.కానీ నోటికి తాళం వేయకుంటే దవాఖాన పాలవ్వాల్సిందే.ఎందుకంటే ఈ కాలంలోనే బరువు పెరిగే అవకాశం చాలా ఎక్కువ.చలి కాలంలో చెమట పట్టదు,దాహం వేయదు..చర్మ ముడుచుకుపోతుంది.వ్యాయామం చేయాలనిపించదు. ముసుగు తన్ని పండుకుంటే హాయిగా ఉంటుంది. ఈ సీజన్‌లో చాలా మందిని వంటింటో నోరూరించే వంటకాలు,రకరకాల మిఠాయిలు అస్సలు ఊరుకోనివ్వవు.కానీ జాగ్రత్తలు పాటిస్తే బరువునూ అదుపులో ఉంచుకోవచ్చని వైద్య నిపుణులు అంటున్నారు. చలికాలంలో ఆకుకూరలు,పండ్లు,డ్రైఫ్రూట్స్ తీసుకోవడం మంచిదని సలహా ఇస్తున్నారు.

మారనున్న మైలార్‌దేవ్‌పల్లి రూపు రేఖలు

- మైలార్‌దేవ్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.26.50 కోట్లు మంజూరు.
- త్వరలోనే చాంద్రాయగుట్ట నుంచి మైలార్‌దేవ్‌పల్లి మీదుగా మెట్రోరైలు



రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కానున్న మైలార్‌దేవ్‌పల్లి రైల్వే క్రాసింగ్

రాజేంద్రనగర్, జనవరి 2: మరి కొద్దిరోజుల్లో మైలార్‌దేవ్‌పల్లి రూపురేఖలు మారనున్నాయి. నిత్యం మైలార్‌దేవ్‌పల్లి రైల్వే ట్రాక్ క్రాసింగ్ వద్ద వాహనదారులు, పాదాచారులు నిమిషాల తరబడి రోడ్డు దాటేందుకు ఎదురుపడాల్సిన పరిస్థితులు తప్పనున్నాయి. పాత బస్తీ నుంచి మైలార్‌దేవ్‌పల్లి వైపు, మైలార్‌దేవ్‌పల్లి నుంచి పాతబస్తీ వైపుల వెళ్లేవారు రైలుస్తోందంటే చాలు సుమారు అరగంట పాటు రైల్వే క్రాసింగ్ వద్ద ఎదురు చూడాల్సి వచ్చేది. మైలార్‌దేవ్‌పల్లి నుంచి ఇన్నర్ రింగ్‌రోడ్డు ఉండడంతో పాత బస్తీతో పాటు ఎల్‌బీనగర్, ఉప్పల్, శంషాబాద్, మెహిదీపట్నం, గచ్చిబౌలి హైటెక్ సిటీ తదితర ప్రాంతాలకు రాత్రి, పగలు అనేతేడా లేకుండా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ మార్గంలో ఉండే వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చాంద్రాయణగుట్ట మీదుగా బండ్లగూడ, మైలార్‌దేవ్‌పల్లి, లక్ష్మీగూడ, జల్‌పల్లి ద్వారా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు మెట్రో రైలు మార్గాన్ని నిర్మించేందుకు ఆమోదం తెలిపింది. అంతేకాకుండా మైలార్‌దేవ్‌పల్లి నుంచి పాత బస్తీకి అనుసంధానమయ్యే మార్గంలో రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మించనున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి నెల రోజుల క్రితం జీహెచ్‌ఎంసీ కౌన్సిల్లో ఆమోదం లభించింది. ఈ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం రూ.26.50 కోట్ల నిధులను మంజూరయ్యాయి. ఈ నిధుల్లో 75 శాతం జీహెచ్‌ఎంసీ, 25 శాతం రైల్వే నిధులతో ఈ బ్రిడ్జిని నిర్మించనున్నారు. మైలార్‌దేవ్‌పల్లిని అనుసంధానిస్తూ చేపట్టే ఈ భారీ ప్రాజెక్టులతో మైలార్‌దేవ్‌పల్లి దశ,దిశ మారనుంది. ఈ బ్రిడ్జి నిర్మాణంలో మొత్తం 79 గృహ నిర్మాణాలను తొలగించనున్నారు. ఇక్కడి బ్రిడ్జి నిర్మాణంతో మైలార్‌దేవ్‌పల్లి నుంచి ఫలక్నుమా బస్‌డిపో వరకు సులభంగా కొన్ని నిమిషాల వ్యవధిలోనే చేరుకొనే అవకాశం కలుగుతుంది. ఇప్పటికే రైల్వే, జీహెచ్‌ఎంసీ అధికారులు బ్రిడ్జి నిర్మాణానికి సర్వే నిర్వహించి అవసరమైన స్థల సేకరణకు మార్కింగ్ చేశారు. గ్రేటర్ మహానగరలో అంతర్భాగమైన ఈ ప్రాంతం ఉహించని రీతిలో అభివృద్ధి వైపు పరుగులు తీస్తుంది.

రవాణా సౌకర్యం ఎంతో మెరుగు..

మైలార్‌దేవ్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో పాత బస్తీతో పాటు నగర శివారు ప్రాంతాలు లక్ష్మీగూడ, కాటేదాన్, శంషాబాద్, శ్రీశైలంరోడ్డు, మెహిదీపట్నం, గచ్చిబౌలి తదితర ప్రాంతాలకు రవాణా సౌకర్యం సులభతరంగా మారనుంది రైల్వే ఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో ఈ మార్గంలో నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులు, పాదాచారులు దశాబ్దాల తరబడి ఎంతో ఇబ్బంది పడేవారు. ఈ మార్గంలేకపోతే చాంద్రాయణగుట్ట వైపు లేదంటే ఆరాంఘర్, జూపార్కు ద్వారా నగరానికి వెళ్లాలంటే సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం అధికంగా వెళ్లాల్సి వచ్చేది. ఇక మైలార్‌దేవ్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో ప్రజలు పాత బస్తీతో పాటు ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు సులభతరంగా మారనుంది. మైలార్‌దేవ్‌పల్లిలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గత ప్రభుత్వాలను స్థానికులు పలుమార్లు కోరినా ఎలాంటి పట్టించుకోలేదని స్థానికులు తెలిపారు. ఇక చాంద్రాయణగుట్ట నుంచి మైలార్‌దేవ్‌పల్లి మీదుగా లక్ష్మీగూడ, జల్‌పల్లి, మామిడిపల్లి మీదుగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు మెట్రోరైలు ఏర్పాటు కానునండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

టీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఎన్నో ప్రాజెక్టులు
-టి.ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్యే రాజేంద్రనగర్



టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజేంద్రనగర్ నియోజకవర్గంలో వేల కోట్లతో చేపట్టే అనేక ప్రాజెక్టులు వచ్చాయి. ఈ ప్రాజెక్టులో మైలార్‌దేవ్‌పల్లికి ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం ఆనందించదగ్గ విషయం. మైలార్‌దేవ్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో పాతబస్తీతో పాటు నగర శివారు ప్రాంతాలకు రవాణా సౌకర్యం ఎంతో మెరుగుపడుుంది. అదే విధంగా మెట్రో రైలు, వంద పడలక వైద్యశాల, డబుల్ బెడ్‌రూం ఇంకా అనేక ప్రాజెక్టులు రానున్నాయి. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు.

ఉహించని అభివృద్ధి
-తోకల శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్

మైలార్‌దేవ్‌పల్లిలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో మైలార్‌దేవ్‌పల్లితో పాటు నగర శివారు ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దశాబ్దాల తరబడి మైలార్‌దేవ్‌పల్లి రైల్వే ట్రాక్ వద్ద రైలు వచ్చినప్పుడల్లా వాహనదారులు సుమారు అరగంట పాటు నిలబడాల్సి వచ్చేది. గత ప్రభుత్వాలు ఎవరు పట్టించుకోకపోవడంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పట్టణ పురపాలక, ఐటీ శాఖమంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో మైలార్‌దేవ్‌పల్లి రైల్వే ఓవర్‌బ్రిడ్జికి మోక్షం లభించింది. అంతేకాకుండా చాంద్రాయణగుట్ట నుంచి మైలార్‌దేవ్‌పల్లి మీదుగా జల్‌పల్లి, శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో రైలు మార్గం కూడా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.